శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ

జాతకచర్య

శ్రీతిరుపతి వేంకటేశ్వరులచే

రచింపఁబడినది.

ప్రథమకూర్పు 1,250 ప్రతులు.

బందరు మినర్వా ప్రెస్సునందు ముద్రింపఁబడియె.

1934

కాపీరైటు రిజిస్టర్డు.] [వెల రు 1-8-0

ఉపోద్ఘాతము

జాతకచర్య

చిరకాలముగా నాంధ్రలోక మెదురుచూచుచున్న యీ జాతకచర్యను తొలిసారి ముద్రించుభాగ్యము మా షష్టిపూర్తి కమిటీవారికి కల్గినది. ఇప్పటికి సుమారు **35** సంవత్సరముల క్రితము, అనగా శ్రీకందుకూరి వీరేశలింగంపంతులు గారి స్వీయచరిత్రరచనమున కించుక పూర్వమే, యీ గ్రంథరచన మారంభింపబడినను ఉత్తరార్ధరచనము మాత్రము మొనమొన్ననే జరిగినది. తొలుతటితలంపుగా నీ గ్రంథమును శ్రీరావు గంగాధరరామారావు బహద్దరు వారికి కృతిపెట్టుటయు తటస్థించినది. ఆయీ సందర్భములను రచనాకాలమునుగూడ గ్రంథమే తెల్పగలదు.

తెలుగులో ఆత్మచరిత్రమును రచించుటకు శ్రీవేంకట శాస్త్రులవారే ప్రథములని చెప్పవలయును. అంతియేకాక, ఇట్టి స్వీయచరిత్రములు ప్రచురముగానున్న ఆంగ్లాది భాషలలోగూడ నవి గద్యమయములుగా నున్నవేకాని, దీనివలె పద్యకావ్యములుకావు. స్వవృత్తాంతగోపనము విధించు ప్రాచీనార్య సాంప్రదాయమునకు చెందినవారయ్యు శ్రీశాస్త్రులవారు ఇట్టి కృతికి దారి పెట్టుట వారి యుపజ్ఞకు స్వతంత్రతకు మఱియొక నిదర్శనమగుచున్నది.

అట్లయ్యు, స్వకథాప్రకటనముచే వచ్చుదోషము తమ్ముఘటింపకుండుటకు గాబోలు, శ్రీశాస్త్రులవారు "ఎవరో వ్రాసినరీతిని స్వవిషయము జాతకస్థు మిషచే" వ్రాసిరి.

రాజసభలలో, పండితసదస్సులలో నున్న తామొనర్చిన ప్రతిజ్ఞాదికముల విషయమెట్టులున్నను, ఈగ్రంథమున మాత్రము సాధ్యమైనంత వట్టు స్వోత్కర్షోద్ఘాటనము పరిహరించుచునే రచనము కొనసాగించినట్లు కన్పట్టును. ఆకారణముననే మిక్కిలి రసవంతములగు పట్టులందుగూడ కవితావేశపరవశులు గాక తటస్థభావయుతులై తేల్చివైచుచువచ్చిరి.

శ్రీ శాస్త్రులవారు మొనమొన్న కాశీయాత్రయను పేరుతో కృష్ణాపత్రికయందు ప్రచురించిన గ్రంథమును పరిశీలించినచో నీగ్రంథమెంత సంగ్రహ

ముగా వ్రాయబడినదో తెల్లము కాగలదు. గ్రంథమంతయు నంతవిపులముగా గద్యమయముగ రచించినచో వారి తరమునందలి ఆంధ్రవాఙ్మయమును గూర్చియు ఆంధ్రదేశమందలి మతసాంఘికాచారాదులను గూర్చియు అనేక విషయములను తెలుపు చక్కని చరిత్ర గ్రంథమయ్యేడిది. అట్లు వ్రాసినచో 'నీకథా విధమెల్లఁ పోవులు పోవుల్లుగాఁగ దైవారి, బండ్లపైతోలవలసి వచ్చెడి' దని శ్రీశాస్త్రులవారు గ్రంథమునందే చెప్పిరి. కావున, 'నేవిషయము సంగ్రహముగనే వ్రాయంబడియె నిందు' అనిరి. అందును ఉత్తరార్ధ మిటీవల రచించిన దగుటచే గాబోలు మిక్కిలి సంగ్రహింపబడినది.

గ్రంథమిట్లు సంగ్రహింపబడుటకు మఱియొక కారణమును గద్దు. శ్రీ శాస్త్రులవారీ చరిత్రమును 'జాతకపుమిషతో' గదా వ్రాయబూనిరి. జ్యోతిషమందు వారికిగల శ్రద్ధాభక్తులును, జాతకభాగమందుగల గట్టినమ్మకమును దవ్విమ్మె గ్రంథరచనమునకు ప్రేరేచినవని గ్రంథమున వారు సెలవిచ్చియున్నారు. కావున ఆయాగ్రహములు వానివానిదశలయందిచ్చిన ఫలములను మాత్రప్రాయముగా జేర్కొనుటమాత్రమే యుచితమగును గాన గ్రంథమును బెంచుటకు వలనుపడదయ్యెను. ఈదృష్టితో జూచినచో నిది ఫలజ్యోతిషముపై చక్కని వ్యాఖ్యానగ్రంథమగును.

వర్తమానకవులలో, పండితులలో నెవరిచరిత్రమునుగూడ శ్రీ వేంకట శాస్త్రులవారి చరిత్రమంత సువిదితముగాదు. శాస్త్రులవారు విద్యాశూరులు, సత్యప్రియులు, నిరంకుశులుగావున వారెందఱెందఱనో శత్రువులను సంపాదించుకొని యుండిరి. అట్టిశత్రువుల బారినుండి తమయశో నైర్మల్యమును రక్షించుకొనుటకు వారు భగీరథయత్నములు చేయవలసిన వారైరి. వారి ప్రౌఢనిర్భరవయస్సంతయు నాప్రయత్నమునందే గడచిపోయినది. గుంటూరుసీమ, గీరతము మున్నగు సద్గ్రంథములు నిజయశోరక్షణమునకేగదా వారు రచించినది. కావున నీ జాతకచర్యాగ్రంథ మెంత సంగ్రహముగానున్నను వారి చరిత్రమునందలి ఏయంశమును గూర్చికూడ భావికాలపువారు సంశయమొందఁజలసిన పనిలేదు. పరిశోధించు నోపికయుండవలయునుగాని ప్రతియంశమును గూర్చి సంశయనివృత్తిచేసికొనుటకు వలసిన సాధన సామగ్రియంతయు శ్రీశాస్త్రులవారే తమ గ్రంథముల యందు సమకూర్చియుంచిరి.

కావుననే యిది సూత్రగ్రంథమనియు, వానికి 'వృత్తిం దెలియఁగోరువారు సందర్భనాది గ్రంథములచే సందేహనివృత్తి జేసికొనవచ్చు' ననియు వారీ గ్రంథమున చెప్పిరి. కావున రాజసందర్శనము, శతావధానసారము, కలగూరగంప, గీరతము, గుంటూరిసీమ, వేమవరశతావధానపీఠిక, ఆరోగ్య

కామేశ్వరి, కామేశ్వరి, ఆరోగ్యభాస్కరము, మృత్యుంజయము మున్నగు గ్రంథములన్నియు దీనికి వార్తికములే యగును.

అదియునుగాక, 'పుక్కిటిపురాణ కల్పనములనొనర్చువారు గాక యెల్లెడలను వాస్తవప్రచారమ్ము వచించు శిష్యులు సారమతులుగలరు, వారలు సందర్భములందు వచింతురు' అని కూడ శ్రీశాస్త్రులవారు ఆశించిరి.

నిజచరిత్రమును, యశమును రక్షించుకొనుటకు వారింతగా ప్రయత్నించినను, వారిజీవితకాలమునందే కొన్నికొన్ని చరిత్రాంశములయెడ వారి శిష్యులలో ముఖ్యులగువారే పొరబడుట తటస్థించుచున్నది. శ్రీ వేంకటశాస్త్రుల వారి షష్టిపూర్త్యుత్సవాభినందన వ్యాసమున శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు శ్రీవేంకటశాస్త్రిగా రెచటనో నాడీ గ్రంథమున ఫలము చెప్పించికొనినని యొక వృత్తాంతము వ్రాసిరి. ఇది యంత ముఖ్యవిషయము కాకున్నను, శ్రీశాస్త్రులవారి జీవితకాలమునందే వారినిగురించి యెట్టిచిత్రకథలు బయలుదేరు చున్నవో తెల్పుటకు శ్రీ శాస్త్రులవారు దీనినొక యుదాహరణముగ చెప్పుచు నీమధ్య నొక మిత్రునకు వ్రాసిరి.

శ్రీ అడవిశంకరరావుగారు ఈ మధ్య వేంకటశాస్త్రిగారిని గూర్చి కృష్ణా పత్రికలో ప్రచురించిన వ్యాసములో గూడ నిట్టిప్రమాదములు కొన్ని కలవు. శ్రీ శాస్త్రులవారు విజయనగరములో సంగీతము నభ్యసించిరని వ్రాసిన పొరపాటును గూర్చి శ్రీశాస్త్రులవారే 'కాశీయాత్ర' లో స్పష్టీకరించిరి.

అదికాక, శంకరరావుగారు, 'వేంకటశాస్త్రిగారు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులవారికడ నైదుమాసములు పఠించి' రని వ్రాసిరి. బహుశః వారు గీరతప్రథమభాగములోని 'శ్రీపాద కృష్ణమూర్తి కవీంద్రుకడ నైదుమాసముల్ శుశ్రూష చేసినాడ' అను పద్యమునుచూచి యట్లువ్రాసియుందురు. కాని, యీ బాలకచర్యలో

'అచట శ్రీపాద వంశజుఁ డనఘమూర్తి
కృష్ణమూర్త్యాఖ్యసుకవి వరేణ్యునొద్ద
మొదలిడి కుమారసంభవమునను రెండు
సర్గలు పఠించె మూఁడుమాసములలోన' అనియు

'అంత మేఘసందేశకావ్యమును మొదలుపెట్టి చదువుచునుండఁగ విఘ్నకారణం బుదయమందె', 'గురు నింతి మృతింగనె' అనియు నుండుటచే, నచట చదివిన

తి మాసము లేయని యేర్పడుచున్నది. ఈ వ్యత్యాసమును గూర్చి సందేహమును దీర్చుకొనగోరి, శ్రీవేంకటశాస్త్రులవారికి వ్రాయగా వారిట్లు సమాధానమిచ్చిరి.

“......అచట మూడు లేక నాల్గు అనియుండుట యుక్తము. వారి(శ్రీకృష్ణమూర్తిశాస్త్రులవారి) గ్రామము ప్రవేశించిన మాసము జ్యేష్ఠము. అచటనుండి యింటికి వచ్చినది కార్తికము, జ్యేష్ఠములో వారితండ్రిగారు యజ్ఞముచేసిరి. అనంతరముగాని విద్యారంభము కాలేదు. ఈ లోగా వారితో బుట్టువుకు సన్నిపాతజ్వరపు చిక్కు సుమారు నెలరోజులు, వరదవలన పూర్తిగా గ్రామము మునిగిపోవుటవలన సాగకపోవుట కొన్నాళ్లు, అంతలో శ్రీవారిభార్య స్వర్గస్థురాలగుట, ఇవి యన్నియు విఘ్నములే. ఆపిమ్మట నాకు జ్వరము, పథ్యము పుచ్చుకొని స్వగ్రామమువచ్చుటే. కాన అయిదు అని ఆయన (శంకరరావుగారు) వ్రాయుటకు, నేనే ఆ పత్త్రములో (గీరతము ప్రథమభాగం) వ్రాసినది చూచి వ్రాసినయెడల, అక్కడ నున్నరోజులని సమన్వయించుకోవలెను. చదివినకాలము మూడుమాసములనియు, అటనున్నకాలము యావత్తున్నూ అయిదు మాసములనియు యథాకథంచిత్తుగా సమాధానము చెప్పికోవలెను.’

వెనుక కవితాపత్రికలో గూడనిట్లే వేంకటశాస్త్రిగారు కృష్ణమూర్తిశాస్త్రిగారి కడ నైషధాంతము చదివికొన్నట్లు ప్రకటింపబడినది. దానినిగూర్చి గీరతద్వితీయభాగపీఠికలో చర్చింపబడియున్నది. కావున నీగ్రంథములోని యొక్కొక్క విషయమునకిట్లే యితరగ్రంథ సాహాయ్యమునను, ఆప్తులమూలమునను వ్యాఖ్యానము చేసికొనవలసి యుండునని విన్నవించుచు నిది ముగించుచున్నాను.

ఈ గ్రంథము వేంకటశాస్త్రులవారి పృథగ్రచనమైనను, ‘ఒక్కరు రచియించిరేనియును గాదగు దిర్పతివేంకటీయమై’ యనువారి సమయము చొప్పున నుభయకర్తృకముగానే ప్రకటించితిమి. లేదా, ఉభయులను గూర్చికూడ నీగ్రంథమున జెప్పబడియున్నది కావున అట్లేని సమర్థించుకొనవచ్చును.

బందరు
20-9-34

కాటూరి వేంకటేశ్వరరావు
ప్రచురణ కార్యదర్శి.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

జాతకచర్య

ఆశీర్వచనము.

శా॥ శ్రీగోవిందపదారవిందయుగళీసేవారతున్, నిస్తుల
త్యాగభ్రాజితు నుత్తమోత్తముని, సత్సంతాను, సాంతఃపురున్
మా గంగాధరరామరాయనృపు, సమ్మాన్యార్థునిన్ వేంకట
శ్రీగోత్రేశుఁడు వేంకటేశ్వరుఁడు సుశ్రీలిచ్చి రక్షించుతన్. 1

శా. ఈ గంగాధరరామరాయ లన నెంతేమేటి పీఠీపురీ
శ్రీగంగాధరరామరాయలకు వాసిన్ గూర్చు మన్మండు వి
ద్యాగోష్ఠిప్రియుఁ డెంత లబ్ధియయినం దా వచ్చుఁ గాకేమి, స్వ
ప్రాగల్భ్యమ్మును వీఁడ నేరఁ డసిధారాసువ్రతస్థాయియై. 2

ఉ. ఈనృపు డప్పుడప్డు ధవళేశ్వర మన్ పుర మేగుదెంచి యా
స్థానము మన్ బితామహికిఁ దానకమైనకతమ్మునన్ సమా
ధానముమై నటన్ విడిది దా నొనరించుచునుండు, నెప్పుడో
నేనితనిన్ గనుంగొనఁగ నేగుటయుం గల దప్పటప్పటన్. 3

ఉ. చూచుట తక్కువైనను నిసుంగగునప్పటి నాఁటనుండి నే
నీచతురుం గణింతు మది నెక్కుడు పేరిమితోడ, నన్ను నీ
యాచనృపాన్వయాభరణుఁ డాదరయుచుండు నఖండగౌరవ
ప్రాచురిమై; నిటుల్ జరిగె వత్సరముల్ మఱి యెన్నియేనియున్. 4

చ. అఱువది దాఁటె నాకు నిటు, లాయనయున్ మఱి షష్టిపూర్తి ద
గ్గఱ కరుదెంచె, నిట్టి శుభకాలమునన్ గడియంబుదాపునం
దిరవగుచున్నయట్టి ధవళేశ్వరమం దరుదెంచి యున్న య
న్నరపతిఁ జూచువేడుక మనమ్మునయం దుదయించె నొక్కడన్. 5

తే. గీ. రావు చిన్నరాయని కుమారకులు నేను
గలిసి దర్శనమున కేగి కడు ముదమునఁ
గొంతసే పిష్టగోష్ఠిమైఁ గూరుచుండి
యింటి కరుదెంచునప్పు డా నృపతివరుఁడు. 6

క. గురుభావము సౌహృద మం
కురింపఁ "గవిలోకనాథ ! కొండొకపరి మీ
దరిసెనము గావలయు"నని
పరమాదర ముట్టిపడఁగఁ బలికెఁ, బలికినన్. 7

క. చిత్తమని చేని యానతి
కొత్తిగిలని పేర్మిఁ బలికి యొగి నాత్మపురం
బత్తఱిఁ జని మఱొకట భూ
భృత్తపు డిడు నాజ్ఞ జ్ఞప్తి కెలమిన్ దగులన్. 8

ఆ. వె. మరల బయలువెడలి మహిపాలు దర్శనం
బాచరించి మునుపటట్లఁ గొంత
తడవు ముచ్చటించి తగ నాజ్ఞగొనెడి య
య్యదన రామరాయఁ డాదరమున. 9

క. నూటార్లు సేలువులుఁ గ
ర్పూరపుఁ దాంబూల మెలమి పొంపిరివోవం
గారవము మీఱ నిడి స
త్కారమ్మొనరించెఁ, బిదపఁ గడియము చనుచున్. 10

మ. అవధానం బొనరింపలేద, కవితావ్యాపారమున్ పలే;
దవలోకించితి దర్శనార్హ మగు భవ్యంబైన తేజంబుం;
చవలోకించిన మాత్రి నింతటి వదాన్యత్వంబు లీనాఁటి భూ
ధవులం దుండెనె ! యీవితీర్ణి యభినంద్యం బెట్లు కాకుండెడిన్. 11

ఉ. ఏమి నిమిత్తమున్నదని యీయన నన్ను బహూకరించె ? ని
ట్లే మహిపాలుఁ డిచ్చుఁ ? గలి నిట్టి వదాన్యత లెందుఁజూడ, మే
నీమెయి దీనిఁ గైకొని యథేచ్ఛగఁ బోయినమాత్రిఁ దీర, దీ
భూమిపు నప్పుదీర్చు పనిఁ బూని యొనర్చియె తీరఁగావలెన్. 12

కృతి సమర్పణము

చ. కవినగు నే ఋణంపడితిఁ గావునఁ గావ్యపుఁ గన్యకామణిన్
జవులలరన్ రచించి నృపసత్తము శాశ్వతుఁగా నొనర్చుటే
భవుకము, గాని యట్టి గురుభారము వార్ధకమందు మోయ నా
కవునొకో ! కానిచో నితని యప్పెటు దీరెడి వడ్డితోడుతన్. 13

ఉ. బొబ్బిలిరాణి కావ్యమును బూని రచించుటె కష్టసాధ్యమై
యబ్బె నెటో కృతార్థత; యుపాసితదైవత హేతువై; వృథా
సిబ్బితికిన్ గతంబగునొ, చెప్పఁగ నిప్పుడు పూనుకొన్నచోఁ
గబ్బము; చెప్పకున్నయెడఁ గాదుగదా ఋణముక్తి యెట్లహో ! 14

క. దీని కుపాయం బెంత ని
దానించినఁ గానఁబడ, దధమఋణభావం
బే నెటు లీఁగుదు ననుచున్
మానసమున నెంచుచున్ సుమాళమ్ము మెయిన్. 15

చ. చను నెడ నొల్లిమైఁ బవిలె "జాతకచర్య" యనంగనొప్పు చ
క్కని చరితాత్మకంబయిన కబ్బ మొకండు స్మృతిప్రతోళి, దీ
నిని గృతిగా నొసంగి నరనేతకు మెప్పొడఁగూర్చి కొంత యా
తని ఘనకీర్తికన్యక కుదారత గొల్పెదఁగాక వీఁకమై. 16

ఆ. వె. చాలవఱకు వ్రాసి సంసిద్ధమొనరించి
నట్టిదగుట దీనికెట్టి శ్రమయు
నంత విస్తరించి యుండఁగాఁ బనిలేద
యంచు నాత్మ నిశ్చయంబొనర్చి 17

క. మరల మఱునాఁడు చని యా
దొరదర్శనమాచరించి తోఁచిన విషయం
బఱిమితిఁ బద్యమ్ములతో
నెఱిఁగించితి వాని నిచట నిఱికింతుఁ దగన్. 18

ఉ. శ్రీకర! రామరాయనృపశేఖర! చేతికి నెమ్ము లేని బల్
వీఁక యెలర్ప నిన్న నవలీలగ నన్ను బహూకరించు నీ
ధాకకు నే ఋణంపడి కడంగితి, నేమని లోన నెంచెదో?
నీకుఁ గృతిన్ ఘటింప మది నేఁ దలపెట్టితిఁ జిత్తశుద్ధిగన్. 19

చ. ముసలితనమ్మునందు ముదమున్ గొలుపంగల సత్కవిత్వమున్
వెస ఘటియించి నాకొసఁగ వీలగునే యని కొంకె దేమొ? మున్
కసిగల నాళ్లలోన నొక కబ్బము చెప్పియె డాఁచినాఁడ, బల్
రసయుతమంచు దానిని గరంబును మెత్తురు సత్కవీశ్వరుల్. 20

ఉ. జ్యౌతిషమందు నాకెపుడు శ్రద్ధయు భక్తియు మెండు, దానిలో
జాతకభాగమందున నెసంగెడి నెక్కుడు నమ్మకమ్ము; నా
జాతకచక్రముంగుఱిచి చర్చయొనర్చి లిఖించి యుంచితిన్
"జాతకచర్య" నానలరుచక్కని కబ్బమొకండు భూవరా! 21

క. అది వ్రాయునపుడు గానీ
పదపడి వేఱొకటఁగాని, పార్థివ! కృతివె
ట్టుదమని నే ననుకోలే
దిది నిక్కమొ కాదొ, నీదు హృదయమె యెఱుఁగున్. 22

క. మును శ్రవణానందము నిటు
పొనరింపఁగ దాని నొక్కపుడు భూవర! నీ
జనకుఁ గొనుతెని మంతిరి
తనయుఁడు కృతిగొనియె నిదియుఁ దగ నట్టిదియే. 23

ఉ. నిన్నను నీదు సత్కృతిని నేఁగొని యేగుచుఁ ద్రోవలోన "ని
ట్లున్నతి గొన్నదాత సుకులోద్భవుఁ డూరక యుండరాద, పే
రెన్నిక గన్న సత్కవిత కేడ్గడ యై చిరకీర్తిగాంచి బల్
వన్నెకు నెక్కుటన్న నది పండితసమ్మత మెన్నిభంగులన్." 24

క. అని యాపొత్తము నీకున్
వినిచి భవత్సమ్మతి కది వీసంబేనిన్
గొనముగలదిగాఁ దోఁచిన
ననుకొన్న యటుల్ పొనర్తునని యెంచి యిటుల్. 25

క. చనుదెంచితి నృపవర! పిలు
వని పేరంటమ్ముగాఁగ, వనిత తనంతన్
జనుదెంచినట్టు లెంచెదొ?
ననృతము లే దిం దటంచు ననుమతి నిడెదో? 26

క. ఇందెన్ని యేని విషయము
లందందు నిమిడ్చినార, మాబాల్యము మే
మెందెందుఁ దిరిగితిమొ త
త్సందర్భము లెల్ల దీనఁ దనరు నృపాలా! 27

తే. గీ. రాజుల చరిత్రలును గవిరాజచరిత
ములును గ్రంథమ్ములకు వన్నె గలుగఁజేయు
నందులో నామనమ్మున కరసిచూడఁ
గవుల కతలకు రాజుల కతలు లొచ్చు. 28

వ. అని నొడువుటయు నారావు వంశపావనుండు. 29

క. అవ్యాజమ్మగు పేర్మిని
గావ్యము నాకొసఁగి నన్నఖండజయశ్రీ
సేవ్యునిగఁ జేయు మీదగు
సువ్యక్తావృతి కొనర్తు జోహారెలమిన్. 30

ఉ. ఎందుకు మీకుఁ బుట్టినదొ! యీప్సితమా జతనంబు సత్కవి
త్వేందిర తా స్వయంవరమునే పొనరించెడి పట్లఁ గాదనం
గం దరమే? కవీంద్ర! విధిగాఁ గృతిగైకొన సమ్మతించితిన్;
విందు నొకింత విన్చి తగ విందొనరింపుఁడు తత్కథాంశముల్. 31

ఉ. నావుడు నేను కాశికిఁ జనన్ జతనంబొనరించి యేగుచోఁ
ద్రోవను దారసించు గుణదోషములన్ బయినేగలేక యిం
తేవడి వెన్కకున్ మరలి దేశము త్రోవను బట్టి వచ్చు నా
యావిషయమ్ములన్ వినిచినంతట ఱేఁడు ప్రహర్షమందుచున్ 32

క. "ఎపుడేగినారు కాశికిఁ
జెపుఁడా" యన దానిఁగూర్చి చెప్పిన భాగం
బపుడు వినిపించి పదపడి
నృపువానతి నింటి కెలమినేగి కడంకన్. 33

తే. గీ. మంచి సుముహూర్తమున నృపమణికి నాశి
షంబుగాఁ బద్య మొక్కండు సలిపియుంచు
వంత ఱేఁడంపె వంశవృత్తాంత మదియుఁ
గవుల యాచారమగుట నిక్కడ లిఖింతు. 34

కృతిపతివంశము

క. సిరికి నిదానము వేంకట
గిరి సంస్థానమ్ము దాని కీర్తి నెఱుఁగన
ట్టిరు లేరు గాన నిట వి
స్తరింపఁ బనిలేద, దానఁ దనరు నృపులలో. 35

క. ఇరువదియేడవ పురుషుఁడు
పరఁగు సిరిఁ గుమారయాచపమహీపతి, యా
నరపతికిఁ గుమారకు లే
డ్గురు గల్గిరి వైరివీరకుంభిమృగేంద్రుల్. 36

క. అందొక్కఁడు బొబ్బిలిరా
జ్యేందిరకున్ దత్తుఁడయ్యె, నితరుఁడు జటప్రో
లిందిరకు దత్తుఁడై కీ
ర్తిం దెసలవి తెల్లవాఱ దీపించెఁ గడున్. 37

తే. గీ. ఇందు రెండవసుతు రామకృష్ణయాచ
బహదరును బీఠికాపురీప్రభువు మేటి
రావుకులుఁడు గంగాధరరామరావు
దత్తుఁగాఁ గొనెఁ దనకు సంతతియు లేమి.

క. ఇతఁడేడ్గురు తల్లులకున్
సుతుఁడయి వర్ధిల్లె మిగుల శూరతయు, గుణో
న్నతియు, మతిమత్తయును, ను
ద్ధతమయి యెడతెగని పట్టుదలయుం గలఁడై. 39

క. వేంకటసూర్యమహీప
త్యంకితముగ మొదటి నామ మలరించియు యా
చాంకితమున్ దొలఁగించె శు
భాంకుఁడు దత్తుఁగొను తండ్రి యమ్మహిపతికిన్. 40

సీ. నారయప్పారాయనరవరేణ్యుఁడు మొద లేడ్గురు సోదరు లేసతీమ
ణికి నలరారుదు రకలంకచరితుండు నూజివీడ్రాజ్యంబు తేజ మెసఁగ
నేకాతపత్రసుశ్రీకత నేఁ డేలె నట్టి శ్రీశోభనాద్ర్యప్పరాయ
నృపమణిపుత్రిక నిచ్చి పెండిలిచేసి రీదత్తునకుఁ గృతిపీశ్వరునకు

కృతిసమర్పణము

తే. గీ. నాపె శ్రీరంగమాంబిక యలఘుచరిత
మఱియు నీజంపతులకు నేగురు కుమార
కులుఁ, గొమిరె లిర్వురును నోలిఁ గలిగి రన్వ
యంపు నభివృద్ధికిని మూలమగుచు నెలమి 41

శా. శ్రీ గంగాధరరామరాయ నృపుఁడే జ్యేష్ఠుండు సోదర్యులం,
దీఁగిన్ మేటి, గుణాలవాల మగు నా యీ తీవికిన్ నూజివీ
ట్ప్రిగేహంబగు తేలప్రోల్ నృపుఁడు శ్రీ సింహాద్రిరాట్పుత్రికన్
శ్రీ గౌరీసమ రంగయాంబ నిడి పెండ్లిన్ జేసి సుపుత్రికన్. 42

ఉ. వేంకటరంగయాంబిక వివేకధురీణ దయాలవాల ని
ష్పంకచరిత్ర దీనజనపాలనసువ్రత యప్పరాయ నా
మాంకసువంశజాత పతియందధికంబగు భక్తి పెంపుమై;
నింకిటువంటి సాధ్వి యొటనేనియు లేదని చెప్పనొప్పెడున్. 43

మ. కొడుకుల్ మూగురుఁ గూఁతు లిర్వురును నేగుఁ గల్గి రింటనున్
గడుయోగ్యుల్ గుణవర్ణనీయులు కళాగంభీరు లార్తావనుల్
పెడమార్గంబులఁ గాలువెట్టనిఘనుల్ ధీమంతు లత్యుత్తముల్
సడికిన్ జంకెడి శీలమొప్పెడి ధరేశానుల్ యశఃకాముకుల్. 44

సీ. సారిదిమై వేంకటసూర్యమహీపతి రామకృష్ణారాయభూమినాథుఁ
డీమూగురకుఁ బెద్ద, యీయన హైకోర్టునం "వడ్వకేటు" నిష్పుండబుద్ధి
శాలి, యీనృపునకు శనివారపుంబేటప్రభువు నారయ్యప్పరావు గూఁతుఁ
బార్థసారథిమహాప్రాయని మనుమరాలైన శ్రీ రాజ్యలక్ష్మాంబ నిచ్చి

తే. గీ. పెండ్లిచేసి రిప్పటికి నీపెకుఁ గుమార్త
గలిగె శ్రీ లలితాదేవి సలలితముగ
నాత్మనామధేయముగల యల భవాని
కరుణ నీపె వర్ధిల్లుతఁ గడుసుఖముగ. 45

క. స్తుతమతి "బారిస్టరు," వి
స్తృతసుగుణుఁడు, మేనమామ తెలప్రోలుమహీ
పతి యల్లుఁడు వెంకటమహీ
పతి శ్రీ సింహాద్రిరావుబహాదరు ప్రబలున్. 46

తే. గీ. ఇతఁడు రెండవ కొమరుండు, సతులమేలు
బంతి విజయలక్ష్మమ యీ నృపాలుభార్య;
అలరు నీజంపతులకు మోహనబహదరు
పేరి కొమరుం డితఁడు వృద్ధిఁ బెరయుఁగాక. 47

క. వేంకటమహిపతి నీలా
ద్ర్యంకుఁడు మూఁడవకుమారుఁడల బీ. యే. యం
దింకఁ గృతార్థుండయ్యెడి
శంకరుఁ డీనృపసుతునకు శంకరుఁ డగుతన్. 48

క. ముత్తాతభార్య తన శ్రీ
మత్తన్ శ్రీ సుబ్బయాంబ మహిళామణి స్వా
యత్తంబొనర్చె నీ భూ
భృత్తగు మునిమన్మనికి గరీయఃప్రీతిన్. 49

ఆ. వె. కొమిరెలందుఁ బెద్దకొమిరె శ్రీరాజ్యల
క్ష్మాంబ యీపెఁ దిరరి కధిపతియయి
యొసఁగు నల్ల రాధకృష్ణరాయనికి వె
ల్లంకికులున కిడిరి లక్షణముగ. 50

క. వెంకటరమణయ్యాంబ య
లంకారీభూతసుగుణ లలితశ్రీలన్
బొంకమలరు నీయమ ని
ష్పంకచరిత తనరు రెండవ కుమారికయై. 51

వ. శనివారపుంబేట సంస్థానపతి పార్థసారథియప్పరాద్బహదరునకు మూఁడవమనుమఁడౌవాఁడు నృసింహాప్పరాయని కిచ్చి యీరమణయాంబ నకలంకగతి వివాహమ్మొనర్చిరి;యీమె కొక కుమారిత యిప్పటికిజనించె దోసతోఁటయుఁబోలె భాసిల్లునిట్టి మేల్ సత్కుటుంబమునకు స్వామియైన

తే. గీ. రావుకులుఁడు గంగాధర రామరావు
నకుఁ గృతీశ్వరునకు మహోన్నతియు జయము
నాయురారోగ్యములు గల్గునట్లు సతము
దేవుఁ బ్రార్థింతు;నింకఁ గృతి వినిపింతు. 52

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

జాతకచర్య

పూర్వార్థము

శ్లో॥ శుభమస్త్వవిఘ్నమస్తు శ్రీరస్తు చిరాయురస్తు విజయోఽస్తు।
అస్తు ధనధాన్యపుత్రశ్రీయోవిద్యాయశోంగనాసిద్ధిః॥ 1

క. మంగళపరంపరావ
త్పాంగణ! విద్యావదాత్మభవతోషితహృ
ద్భృంగ! జయలక్ష్మిసంగత!
గంగాధరరామరాయ! కవిజనగేయా! 1

చ. సిరిఁదగు చెళ్లపిళ్లకులసింధువునం దుదయించె వేంకటే
శ్వరుఁ డల కామయార్యునకుఁ జంద్రిమకున్ జిరకాలమేగ న
బ్బరపుఁ గుమారుఁడై యతని పుట్టినవేళను బట్టి దైవవి
ద్వరుఁడు ద్విభాషి వెంకన ముదంబున వ్రాసెను జన్మపత్రికన్. 3

చ. గురుకుజశుక్రరాహువులు గూడి తగన్ జననంపు రాశియై
పరఁగెడి యుగ్మలగ్నమున భానుఁడు కర్కటకమ్మునందు, శీ
తరుచిసుతుండు సింహమున, ధామనిధిప్రభవుండు వృశ్చికో
దరమునఁ, జంద్రకేతువులు దాము ధనుస్సున నుండి రయ్యెడన్.

ద్విభాషి వెంకన్నగారు వ్రాసిన జాతకములోని ముఖ్యాంశములు.

స్వస్తిశ్రీ ప్రమోదూతనామ సం॥ శ్రావణ శు ౧౨ (ద్వాదశి) సోమవా
రము రాత్రి ౯ ౫౫ - ౧. విగడియల వేళ పూర్వాషాఢా నక్షత్ర మిథునలగ్న
మున జననము - మిథునలగ్నభుక్తి 3 - ౮౫ శేషము. ౧-30 బుధ్యాద్యంతము
౫౬-౫౦, పాదప్రమాణము ౧౮-౫౬, చతుర్థచరణశేషము ౧౮-౨౧, పూర్వ

జననకాల శుక్రమహాదశలో శన్యంతరములో గర్భభుక్తిగాక శేషించిన ౧౧ మాసముల ౧౭ రోజులకును ఫలము.

—: ప్రజోత్పత్తి సం॥ ఆషాఢ బ ౧౩ వఱకును :—

క. జననంబందుట యల శు
క్రునిలో శన్యంతరమునఁ గొంచెము దేహ
మ్మున కార్తి గూర్చినను దా
శని సౌఖ్యప్రదుఁడనఁ జెనఁ వర్తించెన్. 1

ప్రజోత్పత్తి సం॥ ఆషాఢ బ ౧౩ మొ॥ భావ సం॥ వైశాఖ బ ౧౩ వ॥

—: బుధాంతరము :—

క. శని యంతర మిటులేఁగ బు
ధుని యంతర మెసఁగె నీ బుధుండొకభంగిన్
జనుచు శరీరమ్మున కా
ర్తిని గూర్చెన్ దద్విధమ్ము దెలియంబఱతున్ 5

క. తమ యూరగు కడియపు గ్రా
మముదాపున నాలమూరు సమాఖ్యను దగు గ్రా
మమునన్ మాతామహ గే
హమునన్ ఘటియించె నార్తి యటుఁ బెండిలిలో. 6

చంద్రునిది. ద్రేక్కాణాధిపతి బుధుడు. నవాంశాధిపతి కుజుడు. ద్వాదశాంశాధిపతి శని. త్రింశాంశాధిపతి బుధుడు- పేరు వెంకన్న- (చిన్నతనములో, తలిదండ్రులు వాడినపేరు వెంకటాచలము. పిదప గురువుగారు బ్రహ్మయ్యశాస్త్రులవారు వాడిన పేరు వేంకటశాస్త్రి- తిరుపతిశాస్త్రియును, ఇతఁడును కలిసిన పిమ్మటి పేరు వేంకటేశ్వరుఁడు అని మాత్రమే) దేహస్థానమునకు అధిపతియైన బుధుఁడు అష్టమమునకు అష్టమమైన తృతీయమందు, అనఁగా నొక ఆయుస్థానమున నుండుటవలనను, గురు శుక్రులు లగ్నమం దుండుటవలనను, ఆయుఃకారకుఁడైన శని షష్ఠస్థితుఁడగుటవలనను, లగ్నము ద్విస్వభావ మగుటవలనను, ఆయుస్థానాధిపతి అనఁగా శని స్థిరలగ్నమందుండుటవలనను, దీర్ఘాయుర్యోగము. గుణదోషసంవాదమువలన ఆయుర్యోగము మధ్యాధికముగా నుండును. భాగ్య రాజ్యాధిపతులకు షష్ఠాష్టకము పట్టుటచే సామాన్యయోగము.

ఉ. ఆ పొరుగూరియందు శిశువార్తని గూరఁగఁ దల్లి దండ్రు లెం
తో పరితాపమంది తమ తొల్లిటి యూరికి నేగ నెంచి 'యీ
యాపదఁ బాపువాఁడు పరమాత్ముఁడు గాక మఱెవ్వఁ' డంచు లో
నా పురుషున్ భజించుచు నిరాశమెయిన్ జనుచుండు పట్టునన్ 7

క. ఒక క్రోశ మేగుపయి జా
తకమును మును వ్రాసినట్టి ధన్యుం డెంతే
నకలంకుఁడు వెంకన యది
స్వకీయమగు గ్రామమగుట సన్నిధిచేసెన్.

ఉ. చేసి 'యిదేమి? రోదనము చేసెద రీ శిశువింత మాత్రలో
మోసము సేయఁ, డేమన; నమోఘము మద్వచనంబు, నేఁ గదా!
వ్రాసితి 'షష్టి' యంచు జనిపత్రికయం దది మీ రెఱుంగరే
వ్రాసిన వ్రాఁత తప్పిన దివాకరముఖ్యులు త్రోవఁదప్పరే! 8

ఉ. బందుగు లిట్టివేళ మిముఁ బంపిరె! మీ రిపు డేడ కేగువా
రిందుల మద్గృహమ్మునన యీనిసిఁ గడ్పుఁడు, తెల్లవారునం
తం దెవు లర్భకున్ విడుచుఁ, దథ్యము పాలను గ్రోలు వీనికీ
మందత మందుదోస,మిఁక మందులు మాకులు వేయమానుఁడీ.' 10

మ. అని తా ధైర్యము చెప్పివెండియును వా రానందమందంద ని
ట్లను దైవజ్ఞుఁడు "సంశయింప నిఁక నేలా? వీఁడు నిక్కమ్ముగా
దనువున్ వీడునయేని నాదగు నిశాంతమ్మందు మిమ్ముండఁ జే
యను నేనంతటి వెఱ్ఱినే! యిదియు యాథార్థ్యంబు చేకూర్పదే 11

జననకాల శుక్రమహాదశా శేషము సం ౮, నె ౧౧, గో ౧౬ జనన కాలము మొదలు యువ సం॥ ఆషాఢ బ ౧౩ నఱకును శుక్రమహాదశ. దీనిలో ఫలము. శన్యంతర్దశ కనుక దేహపీడ. ఈ దేహపీడ ౨ వత్సరముల వఱకును, మఱియు శేషించిన శుక్రదశకును దేహపీడలోనగు మధ్యమఫలము. పైని— వ్యయ సం॥ ఆషాఢ బ ౧౩ పర్యంతము రవిమహాదశ– ఈ రవి తృతీయాధిపతియై వాక్స్థానమున నుంటచే విద్యాభ్యాసమును దేహసౌఖ్యమును ఉపనయనాది సిద్ధియు, పితృమాతృసౌఖ్యమును సోదరాదిలాభమును గలుగును. ఆయీ ఫలములను అంతర్దశానుసారమున నూహించుకోఁదగును –

పైని ఖర సం॥ ఆషాఢ బ ౧౩ పర్యంతము.

క. మును మీపూర్వుల బలెఁ దా
నననూనమగు విద్దెనంది యశముంగని శ్రీ
యును గల్గి యెల్లనృపులుఁ
దనకై తకు వశులుగా నితఁడు వర్ధిల్లుఁన్." 12

చ. అని యతఁడాడు వాక్యములె యర్భకు ప్రాణము లంచు నెంచి య
య్యనఘుని దైవమే యనుచు నాత్మఁదలంచుచుఁ "బూర్వ మీతఁడే
మనకు సుతుండుపుట్టు నను మాట వచించిన పుణ్యుఁ, డద్ది త
ప్పెనె ? యిపు డిద్ది తప్పుటకు? వేదము లార్యులపల్కు లెయ్యెడన్. 13

క. ఐననునస్మ దదృష్టం
బేనియతిన్ దనరు నట్టులే యగు"నని ధై
ర్యానుగతి కొంత గని వా
రా నిశ యాతని గృహమ్మునం దుండి వెసన్. 14

చ. తెలతెల వేగువేళఁ గడు దీనములై వదనంబులొప్పన
య్యలఘునియాజ్ఞగైకొని మృతాయితుఁడౌ సుతుతోడ నూరికిం
దలఁపు లనేకభంగుల నెదంగదియన్ జనుపట్టునన్ వికా
సలలితవక్త్రుఁడై శిశువు స్తన్యముగ్రోలె నొకింతప్రీతితో. 15

ఆ. వె. అటులు పాలుద్రావి యంతకు నంతకుఁ
దేఁకువగ మెలంగ దీనవృత్తి
విడిచి యూరి కంతవిచ్చేసి రానంద
మినుమడింప వారు తనయుఁగొనుచు. 16

—: చంద్రమహాదశ :—

ఈచంద్రునిలో గుర్వంతరములో వివాహము, భ్రాత్రాది శుభకార్య ప్రాప్తి, లోనగునవి జరుగును, పైని- విలంబి సం॥ ఆషాఢ బ ౧౩ పర్యంతము — కుజమహాదశ — ఈకుజుఁడు షష్ఠలాభాధిపతియై దేహస్థానమున నుంటచే శరీరపీడ చేసినను, ఆరోగ్యము కలుగును. కళత్రసంభోగాది సిద్ధి కలుగును.

పైని— విలంబి సం॥ ఆషాఢ బ ౧౩ మొదలు నల సం॥ ఆషాఢ బ ౧౩ వఱకును పదునెన్మిదేండ్లు.

—: రాహుమహాదశ :—

"రాహూచ్చేర్మిధునం భవేత్" అను న్యాయమున రాశి చక్రమున రాజ్యాధిపతి సంబంధము వలనను, అంశచక్రమున భాగ్యాధిపతి దృష్టియుండుట వలనను మఱికొన్ని శుభసంబంధములవలనను పుత్రస్థానాధిపతి యగు శుక్రుని తోడను పుత్రకారకుఁడగు గురునితోడను కలిసియుండుటచేతను పుత్రలాభ ములోనగు ఫలములు అంతర్దశానుసారము గలుగును. పితృపీడాది యోగ మున్నూ కలుగును. పైని:- ఆంగీరస సం॥ అషాఢ బ ౧౩ వఱకును సం ౧౬ టికి ——గురుమహాదశ——ఈమహాదశలో అంతర్దశాను సారమున [illegible] ము, అఱువదివత్సరములు ఆయుర్దాయము, ఆయుర్దీర్ఘమిత్యాశీరాశాస్యతే.

శ్రీరస్తు చిరాయురస్తు ఆరోగ్యమస్తు

అపసవ్యచక్రము







క. అనుజాం డొక్కరుఁడాపై
జనియించి గతించె;నంతఁ జనుదెంచెన్ శు
కుగ్రినిలోఁ గేత్వంతర మిది
యనుకూలంబైన భంగి నందె చెలంగెన్. 17

(ద్విభాషి వెంకన్నగారు గీర్వాణభాషలో వ్రాసిన విషయములను తెలుగులో వ్రాసితిని. ఈయన వ్రాసిన విషయములలో నే స్వల్పమోతప్ప దాఖలాగానే యున్నవని తెలియఁదగును వెం॥ శ॥ శతావధాని)

(అమరవాది వెంకటప్పయ్యగారు వ్రాసినవానిలో ముఖ్యాంశములు)

ఇటీవల సుమారు నలుబది వత్సరముల వయస్సునాఁడు, అమరవాది వెంకటప్పయ్య సిద్ధాన్తిగారు వ్రాసిన సంగతులలో ఆయుర్విషయమైన ముఖ్యాంశములు, శ్లో. అష్టమం మందసం దృష్ట మష్టమాదష్టమం పరం అయమాయుష్కరో యోగః పునర్దంతాన్ వదేద్బుధః॥ ఇత్యాది ప్రమాణముల నుదాహరించి అఱువదిరెండు వత్సరములు వెళ్లేప్రాంతములో ముగియు గురుదశ కాదు గదా, అపుడు ప్రవేశించెడి శని మహాదశకూడ మారకముచేయదనియు, బుధదశవచ్చినతోడనే అనఁగా ఎనుబదియొకటి దాఁటినపిమ్మట వచ్చు బుధునిలో బుధుఁడు మారకుఁడనియు నొక్కి వ్రాసెను. ఇప్పటికి అఱువది మూఁడవ వత్సరము ప్రవేశించుటయే కాక అందు తొమ్మిది మాసములుకూడ జరుగుటచే, మొదట అఱువదివత్సరములే పరమాయుర్దాయ మనియు, గురుమహాదశాచ్ఛిద్రమే మారక మనియు వ్రాసిన ద్విభాషి వెంకన్నగారి వ్రాఁతతప్పిపోయినది. రెండవ సిద్ధాంతిగారి నిర్ణయమే దాఖలాగానున్నది. కేరళరీతిని శుకనాడిరీతిని, కాలచక్రరీతిని, శుక్రకేరళరీతిని, అష్టకవర్గురీతిని, గురునాడిరీతిని బట్టి చూడఁగా ఎనుబదికి మించియే పరమాయుర్దాయమని ఘంటాపథముగా వ్రాసెను. ఇంతియకాక శనిదశ విశేషరాజయోగము, సుఖము, సంతోషము ఇస్త్రాదుభూలాభము, యశోవృద్ధి, పుణ్యకార్యములు చేయుట, దేవతాపూజనము, అన్నదానము, పుణ్యనదీస్నానము ఇత్యాది మంచిఫలములు శని గురునివలెనే కలిగించునని వ్రాసెను. ఇఁదు కొన్ని దాఖలాగా గనుపించుచున్నవి. తక్కిన వాటినిగూర్చి ముందు దాఖలా చూచుకోవలెను. (ఈయన వ్రాసినదానిలోఁ గూడ నే స్వల్పమోతప్ప సర్వమును దాఖలాగానే యున్నది) ఒకప్పుడు

శ్రావ సం॥ వైశాఖ బ ౧౩ మొదలు యువ సం॥ ఆషాఢ బ ౧౩ వఱకును

—: కేత్వంతరము :—

తే. గీ. పిదపఁ గేత్వంతరం బేగు వేళ నొక్క
చెలియ లుదయించి యాయువు సిరియుఁ గలిగి
యెసక మెసఁగె, నాపిమ్మట నినుఁడు దా మ
హాదశానాయకుండయి యరుగుదెంచె. 18

యువ సం॥ ఆషాఢ బ ౧౩ మొదలు వృష సం॥ ఆషాఢ బ ౧౩ వఱకును

—: రవిమహాదశ :—

క. ఆరవిలోఁ రవి దా నొక
తీరున గతియించె, శశియుఁ దెవు లత్తులకున్

శుక్రనాడీ గ్రంథమునుబట్టి చూడఁగా అఱువది యొక్కటి వఱకును [illegible] ర్దాయము తేలినది. ఆవిషయ మిప్పుడు అఱువది నాలుగు ముగియు [illegible] గనుక తేలిపోయినను, అందువలనఁ దేలిన అనేకాంశములు దాఖ[illegible]గానున్న[illegible]. భ్రాతృహీనః గౌరవర్ణ కళత్రవాన్ పతిభక్తిమతీభార్యా, ఏక[illegible] [illegible]నంతరయోగః, రాజద్వారా ప్రసిద్ధిః, విదేశేఖ్యాతకీర్తిమాన్, [illegible] యోగాఢ్యః, యావదాయుస్సుఖీ, వార్ధకే పుత్రయోగః, [illegible], ఇవియన్నియు దాఖలాగానున్నవి. మఱియు నొకప్పుడు [illegible] నొకనాడీగ్రంథములోఁ జూడఁగా నొకకొన్ని సందర్భములు వచ్చినవి. [illegible] ఆయుర్దాయము అఱువదిమాత్రమే వచ్చినది. కనుక ఆవిషయము దాఖలా [illegible] కున్నను, ఈసంగతులు నిదర్శనముగానున్నవి; "సత్కావ్య[illegible] [illegible]వి, రాజజీవకః, గర్వహీనః, వామనాకారః, బాల్యయౌవన[illegible], [illegible] కాలే సంప్రాప్తే దేవక్షేత్రగతిప్రియః నూతనబుద్ధిప్రచారీ, [illegible], [illegible] గోష్ఠిప్రియః, పరమార్థజ్ఞానరూపీ, పరపాండిత్యప్రి[illegible], ఇవి [illegible]ములు [illegible] మన్నవి.

మొత్తముదీనివలనఁ దెలియదగిన దేమనఁగా, [illegible] శాస్త్రము కేవలము కొట్టివేయఁదగినదియును గాదు, [illegible] రింపఁదగినదియుఁ గాదు. : ఎక్కువ పరిశీలన చేయుచో నూటికి [illegible] పాళ్ళు దాఖలాయిచ్చును, అనునది సారాంశము. [illegible]

గూరిచి పయి సుఖమిడె నం
గారకుఁడును దేహపీడ గావించె నొగిన్. 19

క. పిదపన్ భగినీలాభం
బొదవించెను రాహు వాపె యుదయమునకుఁ బూ
ర్వదినంబందు ఘటించెన్
జదువునకున్ మొదలువెట్టు సంరంభంబున్. 20

తే. గీ. అక్షరాభ్యాసమొనరించె నంతెకాని
వాని యంతర మేగెడి వఱకుఁ బాఠ
శాలకేగెడి బుద్ధి యొసంగఁడాయె
నంత సన్నిధిఁ జేసె గుర్వంతరంబు. 21

క. గురువు బడిలోనికిం దా
నరుగంగాఁజేసి విద్య నతిశీఘ్రముగా
జరుగంగఁజేసె శనియు న
మరగురునింబోలె విద్య మన్నించి యిడెన్. 22

తే. గీ. మఱియుఁ గామేశ్వరి యను నామమున నొప్పు
చెలియలికిఁ బెండ్లియును దనకు లలి నుపన
యనమును నొనర్చె; నంతట నరుగుదెంచె
బుధుఁ డితండు కళావృద్ధి పొసఁగఁ జేసె. 23

తే. గీ. పిదపఁ గేతువు నొక భంగి నెడలె; నంత
భృగువు వేఱొక చెలియలి నిచ్చె, విద్య
జరుగఁగాఁజేసె, ఋణము లెసంగఁ జేసెఁ,
బిత్రుశరీరమ్మున కొకింత పీడఁ గొల్పె. 24

తే. గీ. తనకు విద్యాభివృద్ధియు జనకునకు శ
రీరపీడయు దఱిలేని ఋణము గృహము
నందు దారిద్ర్యమును నివి యంతకంత
కతిశయించెను రవిదశయందు నెందు. 25

వృష సం॥ ఆషాఢ బ ౧౩ మొదలు ఖర సం॥ ఆషాఢ బ ౧౩ వఱకును

చంద్ర మహాదశ

దీనిలో చిత్రభాను సం॥ వైశాఖ బ ౧౩ వఱకును.

—: చంద్రాంతరము :—

తే. గీ. అంతఁ జంద్రమహాదశ యరుగుదెంచె
నందుఁ జంద్రునిలోఁ జంద్రుఁ డల్ల ఋణము
కారణమ్ముగ వృత్తుల కాళ్లుగట్టి
స్థాన విభ్రంశ మొనరించె దయయులేక. 26

తే. గీ. యానమను పట్టణమునకు నరుగుటబ్బెఁ
దండ్రికిఁ గుటుంబరక్షణ దప్పకునికి
నందుఁ దమ బంధుగుల యింటియందు నుంట
యును గలిగె నింతకును గస్తి యొండు గలదె. 27

క. తన పూర్వులు విద్యాభూ, ధనులగుటయుఁ దనకు దైన్యదశ గల్గుటయున్
మనమున నెంచుచు జనకుఁడు, దనదు కుటుంబమ్ముఁ బెంచె దారిద్ర్యదశన్.

తే. గీ. ఇట్లు చంద్రునిలోఁ జంద్రుఁ డేగ విద్య
కీతఁడును నంతరాయమ్ము నీయలేదు
గాని హూణభాషాభ్యాసకలనఁ జొనిపె
నంధ్రభాషకు ప్రాధాన్య మనుఘటించి. 29

చిత్రభాను సం॥ వైశాఖ బ॥ ౧౩ మొదలు మార్గశీర్ష బ॥ ౧౩ వఱకును

— కుజాంతరము :—

తే. గీ అంతఁ గుజుఁ డేగుదెంచి తా నంధ్రహూణ
భాషలు సమమ్ముగా నేర్పి పటిమ నలరె
గాని శీర్షమ్మును వ్రణానుకలితముగ నొ
నర్చె; రాహ్వంతరమ్ము మొనసెను పిదప. 30

చిత్రభాను సం॥ మార్గశీర్ష బ ౧౩ మొ॥ తారణ సం॥ జేష్ఠ బ ౧౩ వ॥

—: రాహ్వంతరము :—

తే. గీ. హూణభాషకు విఘ్నంబునొసఁగి యంధ్ర
భాష కొక్కింత ప్రాబల్యపటిమ గూర్చి
యితఁడు తనయంతరం బేగు నింతలోన
బడిచదువు పూర్ణ మొనరించి పరిఢవిల్లె. 31

తే గీ. అంతఁ దాఁ బోవుదెంచుచు నమరమంత్రి
సముని శ్రీ కానుకుర్తి భుజంగరావుఁ
గొల్వఁగాఁజేసి శ్రీ రఘుకులజుల చరి
తమును రఘువంశమును జదువ మతి నిచ్చె. 32

క. అటు సంస్కృతభాషాలం
పటమతి నొనరించి యతఁడు పదపడి యేగెన్
ఘటకుఁడగుచు గురుఁ డంతటఁ
బటుమతి నిడి కావ్యవిద్య బాగుగ జరిపెన్. 33

తారణ సం॥ జ్యేష్ఠ బ ౧౩ మొ॥ పార్థివ సం॥ ఆశ్వయుజ బ ౧౩ వ॥

—: గుర్వంతరము :—

తే. గీ. మధ్యకాలమ్మునందుఁ దా మాతులమర
ణంబు ఘటియించి యాత్మదేహంబునకు వి
శేషరుజ చేసి యారోగ్యసిద్ధియు నిడి
పిదప వేదవిద్యకుఁ గూడ మదినిగొల్పె. 34

పార్థివ సం॥ ఆశ్వయుజ బ ౧౩ మొ॥ సర్వజిత్ సం॥ వైశాఖ బ ౧౩ వ॥

—: శన్యంతరము :—

తే. గీ. అంత శని యేగుదెంచెఁ; బేఁ డల్లనల్లఁ
దనదు నామంబు సార్థకత్వము వహింప
విద్య జరుపుచుఁ జిల్లర విద్యలందు
మధ్యమధ్య మనమ్మును మసలఁజేసె. 35

వ. ఆ విద్య లెవ్వి యన,

కొంచెము గానము, మద్దెల నించుక వాయించుటయు, జయేచ్ఛ మెయి శ్రమం
బెంచక కుస్తీపట్టుట, యంచితముగఁ దిట్టుకవిత నల్లుటయు నగున్. 36

తే. గీ. తిట్టుఁగవనమ్మునకు ఫలస్థితిగ శైదు
గల్గునంతటి యిక్కట్టు గడలుకొల్పి
మాతృపీడ నొనర్చి యిమ్మందుఁ డెన్నియేని
దొసఁగుల నొడఁగూర్చెఁ దాను మొదల. 37

తే. గీ. అంత మూఁడవ చెలియలి నంతరింపఁ
జేసి స్వస్థానమును వీడఁజేసి పిదప
సదనలాభం బొనర్చి విచ్చలవిడిగను
జదువుకొనునిచ్చ గ్రామంబు వదలఁజేసె. 38

సీ. అల్లమరాజాన్వయజుఁడు సుబ్రహ్మణ్య కవిరా జొకానొక కారణమున
సకుటుంబముగను నాత్మకటకమ్మునకు రాఁ గని యమ్మహాభాగు కరుణ వడసి
యక్కవి తనగ్రామ మరిగెడిచో వెంట నరిగె నింటను జెప్ప కతిరయమున
మార్గమధ్యమ్మున మహితమా కాకపురమ్ముఁ జేరినమీఁద నమ్మహితుఁడు

తే. గీ. చదువు మొదలిడ సెంచియు మొదలువెట్ట
కాఁగి మెల్లన నిట్లనె నాదరమున
"నిప్పురమ్మునఁ బండితు లెందఱేని
గలరు, భుక్తియు నిచట సుఖముగ దొరకు.

క. వారమ్ములు దొరకవు మా, యూరను నీ కనియు నిచట నుండియె విద్యా
ధీరుఁడ వయ్యెదుగా" కని, పేరిమి నాశీర్వదించి విడిచి చనె నొగిన్. 40

తే. గీ. పదపడి యితఁడు తత్పురవరమున గణ
పతిసమాఖ్య సెసంగు సత్పండితవరు
కడ కరిగి నాకు విద్దియఁ గఱపుఁ డనుచు
వేఁడికొన నాతఁ డిట్లను విపులకరుణ. 41

తే. గీ. "భిక్షు కుదిరినపిదప జపింపనబ్బు
నది మొదలఁ జూచికొమ్ము, నీ కవుల విద్య
గఱపెద" నటన్న నప్పురిఁ గలయఁదిరుగ
నేరు నొక వారమేనియు నీయలేద. 42

చ. కదలి యనంతరం బచొటు కాటపరంబను నొక్క పల్లెకిం
పొదవఁగ నేగ నయ్యెడల నొందు విధమ్మునఁ గాక భుక్తియున్

జదువును సంఘటించుటయు సర్వసుఖమ్ముగునట్టి యచ్చోటన్
గదలక కొంతకాల మెసకమ్మున నుండెఁ గలార్జనాదృతిన్. 43

తే. గీ. అచట శ్రీపాదవంశజుఁ డనఘమూర్తి
కృష్ణమూర్త్యాఖ్యసుకవివరేణ్యు నొద్ద
మొదలిడి కుమారసంభవమునను రెండు
సర్గలు పఠించె మూఁడు మాసములలోన. 44

ఉ. ఆ యనఘుండు దీక్షితసమాహ్వయుఁడున్ సవయస్కుఁ డౌ సహా
ధ్యాయియుఁ గూడి నూత్నకవితాభ్యసనాదరు లౌట లక్షణం
బేయెడఁ జర్చసేయునపు డీతఁడు దా నొక కొంతకొంత త
చ్ఛ్రియు నెఱింగె వార లది చెప్పకమున్న స్వబుద్ధిపద్ధతిన్. 45

తే. గీ. అట్టి లక్షణలేశసంప్రాప్తి కతన
మున్న యుంచుక కవనంబు మొనసి "యుప్పు
లేని సామెతఁ" జరియించు వీని కంత
నబ్బె నకలంకపదకవిత్వానుభవము. 46

తే. గీ. పదకవిత్వమ్ము చెప్పుట పద్యరచన
కన్న నొక కొన్ని రెట్లు సుఖమ్ముగుటను
భక్తిపూర్వకముగ దైవభజన కుపచ
రించు కీర్తనలను విరచించుచుండె. 47

తే. గీ. అట్లు రచియించి గురువుల కరయఁజేయ
వార లవి గాంచి యొక్కింత పరిహసించి
"యిప్పుడ కవిత్వ మొనరింప నెంచెదేని
చదువు చెడుఁగాన నియ్యది వదలు" మనిరి. 48

క. వదలు మనినను గవనము, వదలఁగలేఁడయ్యె నితఁడు, వామాక్షీసౌ
హృదమాదియైన వ్యసనము, లిదియును నొకవిధమ యనుచు నెంతురు తజ్ఞుల్.

తే. గీ. గురువుఁ దత్సహపాఠియుఁ గూడి తఱచు
నాడుచుండురు చదరంగ మట్టియెడల
లక్షణం బెట్టు లట్ల తల్లక్షణంబు
నితఁడు గ్రహియించె నాదర మెసక మెసఁగ. 50

SRI VEMANA ... NAMPALLY, HYD.

తే. గీ. అంత మేఘసందేశకావ్యమును మొదలు
పెట్టి చదువుచునుండఁగ విఘ్నకార
ణం బుదయమందె, శ్రేయోవలంబనమున
కనుపదం బంతరాయమ్ము లలయఁగాదె. 51

చ. ఎది యెటులైన నేమి, గురునింటి మృతింగనె, నాత్మదేహమం
దొదవె నొకించుకంత జ్వరయోగము; దీనను దాన నింటికే
గెద నని పేర్మి నగ్గురునికిన్ వచియించి స్వకీయవాసమై
పొదలెడి యానమాఖ్యపురమున్ జనెఁ దల్లిని దండ్రినిం గనన్. 52

తే. గీ. ఇంటి కేతెంచినది మొదలెల్లవేళ
నొక్క చదరంగ మాడుటయును నొకింత
కవన మల్లుటయును బనిగాఁగఁ గొంత
కాలము కలాభ్యసనమున నాలసించె. 53

క. ఐనను బద్యకవిత్వం, బీనియతిం జెప్పనొప్పు, నిది తప్పిది యొ
ప్పౌనను జ్ఞానము తనకున్, దానయి యార్జించి కొంత తజ్జ్ఞుండయ్యెన్. 54

క. తన గ్రామమ్మున నెందఱు, ఘనముగఁ జదరంగ మాడఁగలరో యవ్వా
రిని బిల్చి యాడి పంత, మ్మునఁ గట్టెన్ స్వల్పకాలమునఁ దత్పరుఁడై. 55

తే. గీ. కాజులూ రను దాదాపు గ్రామ మేగి
యచటఁ గామసోమాభిఖ్యులైన బుధుల
యొద్ద నితరులయొద్దను నొక్కభంగి
మేఘసందేశకావ్య మామీఁదఁ జదివె. 56

క. ఆయూరఁ జదువుకన్నను, వేయాఱు మడుంగు లొప్పు వృద్ధిగ జనులం
దేయెడలం జదరంగము, ధీయుక్తిగ నాడు తెల్వితేటల కలుముల్. 57

మ. అడుగుం బెట్టినదాదిగా నిచట నియ్యాటన్ బ్రవర్తించు టె
ప్పుడునుం జొప్పడి, విద్యకై కొన లవమ్మున్ గాలమే లేకపో
వుడు "నొజ్జల్ పలుమంది గల్గు టిసియున్ బుస్నెంబసా" మ్మంచు నొ
క్కెడ నెద్దానిఁ బఠించు నేఁ డదియె రే పెందేఁ బఠించున్ వెసన్. 58

క. చదరంగము ముఖ్యమ్ముగఁ, జదు వుపసర్జనము గాఁగ సాగించుచుఁ దన్
వదలని కవితాశక్యకు, నెద నొసఁగి తదనుభవమున నించుక మెలఁగున్. 59

తే. గీ. అట్టు లోక మూఁడుమాసము లరిగెఁగాని
మొదలిడిన పొత్త మది తుదముట్టదయ్యెఁ
గాని చదరంగమున నేర్పుఁ గవనధోర
ణియును బ్రిబలించె వ్యాసంగనియతి కతన. ౮౦

క. కవితాధోరణి గల మన, కు విద్య యిఁక నేటికనుచుఁ గొండొక గర్వం
బు వహించి యింటికిన్ జనఁ, గ వచ్చె బుధుఁ డంతఁ దనదు కాల మ్మరుగన్.

సర్వజిత్ సం॥ వైశాఖ బ ౧౩ మొ॥ సర్వధారి సం॥ ఆశ్వయుజ బ ౧౩ వ॥

—: బుధాంతరము :—

తే. గీ. అంత కొక్కింత పూర్వమ యనుసరించె
దక్షిణాక్షికి నించుకంత యగు వ్యాధి
దానికిఁ జికిత్సయును గవిత్వంపుఁ గృషియు
నెలమిమైఁ జేయుచును నితఁ డింట నుండి. ౮౨

క. యానాపు వేంకటేశుని, పై నొక శతకంబు చెప్పఁ బ్రారంభింపం
గా నందుఁ గొంద ఱొప్పుల, నేనియుఁ దప్పులని పల్కి రీర్ష్యాన్వితులై. ౮౩

తే. గీ. సంస్కృతసమాసగతమగు సంధిగుఱిచి
వారడుగ నాంధ్రమందలి వ్యాకరణము
దక్క నీతఁ డెఱుఁగనికతమున దాని
కుత్తరము చెప్పనేరక యూరకుండె. ౮౪

క. అది యొప్పని తా నెఱిఁగియుఁ, సదుత్తరము చెప్పలేమి సభ నవమానం
బొదవినకారణమున మది, యుదయించెన్ బాణినీయ మొప్పుగఁ జదువన్.

తే. గీ. ఇట్టు వ్యాకరణాధ్యయ నేచ్ఛఁ గాశి
కేగ సంకల్పమునుజేసి యించుకేని
ధనమును సహాయమును లేమి మనమునందు
నొక్క భంగిని యోజించుచున్న యంత. ౮౬

క. తనయీడు బాలుఁ డొక్కఁడు, తనవలె విద్యార్థియగుచుఁ దాఁ గాశికి నే
గను నిశ్చయించికొని మం, తనమునఁ దనుఁ గాంచి "వచ్చెదవె? నీవు"నవన్.

తే. గీ. "వచ్చెదనుగాని చేత ద్రవ్యంబు లేమి
సంశయించెద" నావుడు "సంశయించు

నేల? ద్రవ్యంబు నేఁ దెత్తు నింటనుండి
కట్టుగుడ్డలతో నీవు కదలిరమ్ము." 68

వ. వాఁడు వెడలించుటకై, భావమ్మున నిశ్చయించి పదపడి "నేత్రం బేవిధమున నుండఁగఁ జను, నేవిధి యుక్త" మని యెంచి యొగకయుండెన్.

తే. గీ. అంత నతఁ డేగెఁ బిదప నయ్యక్షిరోగ
మపనయింపఁగ నెన్నెని యంజనములు
సంతరించిన నది యిసుమంతయైనఁ
దగ్గదది యేమి గ్రహచారదశయొ కాని. 70

తే. గీ. అంత వేఱొక్కరుఁడు మిత్రుఁ డన్యదేశ
సంచరణశీలుఁ డత్యంతచంచలుండు
స్వకటకనివాసి "కాశికిఁ జనియుఁ జదివి
కొందమే? మన" మని తన్నుఁగూర్చి పలికె. 71

వ. అన "నక్షిరోగ మిది పో, చ్చను దగ్గను లేక యొక్కచోట్నను ండక జని చదివికొనుటె యుక్తం", బని తా మది నిశ్చయించి యతని కిట్లనుచున్.

వ. "ఏను ను వచ్చెద ద్రవ్యము, లేని మనము కాశి కేగతే" మనుటయు "నం దేనియు సంపాదింపం, గా నగు మార్గమున నంత కావలసినచో." 73

వ. అన నీకొని కొండొక దిన, మున మును బలెఁ "గాజులూరు పోయెద" నని యిం టను జెప్పి మిత్రుఁడును వెం, టను రాఁ బయనమ్మునకుఁ గదంగి కదంలెన్

తే. గీ. కాజులూరి కొగిం బోయి "కన్న కుమరు
దనుక రాఁ దీఱ" దని చెప్పి తనదు నిఖిల
వస్తువులు పుచ్చికొని యడ్డ బయలువెడలి
త్రోవలో నున్న మిత్రునితోడఁ గలిసె. 75

తే. గీ. గొల్లెపూడి సత్రమ్మునకుం జని రాగి
నాఁటి మధ్యాహ్నమున భోజనం బొనర్పఁ;
గల వొక శతంబు మార్జాలములు తదన్న
భక్షణంబున మిక్కిలి బటసి యచట. 76

వ. ఆ రాత్రి కాకపురి, తెల, వారుపిదపఁ బీఠపురము, పైరాతిరికి చోరు లనేకులు గల దన్న, కీరితిగల కత్తెపూడికిం జని పిదపన్. 77

తే. గీ. అచటి కొక్కింత దూరమ యని తలంచి
యన్నవరపు సత్రమునకు నరిగి భుక్తి
సలిపి యప్పుడ శకటంబు సాయ మొదవ
బయలువెడలి నిశీథసమయమునందు 78

క. మఱునాఁ డుదయమ్మునకుఁ జ, నిరి తుని, యట భుక్తిసలిపి నీరజబంధుం
డరిగెడి కాలమ్మునకున్, సరిగాఁ జని నక్కపల్లె సత్రమ్మునకున్. 79

క. అట భుక్తిం గొని నిశ న, చ్చోటు వీడి శకటము నెక్కి సూర్యోదయమ
ప్పటి కొగి నెలమంచిలి కే, గుటయున్ గ్రహణంపుదిన మగుట నాఁ డచటన్

తే. గీ. కడపి మఱునాఁటి మధ్యాహ్నకాలమునకు
నరిగి ఖాసీముకోటయం దన్నసత్రి
మందు భుజియించి వెడలి సూర్యాస్తమయము
కాకమున్న యనకపల్లెఁ గాంచి యచట. 81

తే. గీ. రాత్రిదనుక వసించి సత్రమునఁ గుడిచి
తత్‌క్షణమ లేచి యొకకొంత దవ్వు నడిచి
శకటమొం డెక్కి యుదయంపు సమయమునకుఁ
జాలి నేగిరి వైశాఖ పట్టణంబు. 82

తే. గీ. ఏడు నూతుల వీధిని నెసఁగు సత్ర
మందు మధ్యాహ్నభోజన మాచరించి
రకట! యేమనవచ్చు నాయన్న సుఖము
మాపసూపంబు, దుర్గంధమయము నేయి. 83

తే. గీ. అంతఁ దో నరుదెంచినయట్టి మిత్రుఁ
డిట్లులను "బైని రాఁజాల నేను, నాదు
దేహమున రుజ జనియించెఁ, దిరిగిపోయి
యాత్మదేశమ్మునన విద్య నభ్యసింతు. 84

క. కాయమ్ము గలిగెనేని యు, పాయమ్మున విద్యఁ బడయవచ్చు నది చెడం
జేయునది లే" దనుడు నితఁ, డాయన కిట్లులను వినక కరుగఁగలేమిన్

క. ఇలు వెడలి వచ్చితిమి యి, ట్టు లేనియున్ విద్దె గొని తటుకున స్వదేశ
స్థలకడ కరుగుట తగుఁగా, కల "పుల్లయ వేమవరమ" యగు నిటు చనినన్.

చ. అనవుడు నాతఁ డిట్టు లను 'నర్థ మొకింతయుఁ జేత లేదు, పైఁ
జనినకొలంది సత్రములుఁ జూపడులున్ మఱి లేవు భావయున్
మనయది కాదు నే నిఁక శ్రమమ్మున కోరుపఁజాల నిట్టి లిం
డిని దినుచుంటి మేనియుఁ గడిందిరుజల్ జనియింపకుండునే? 87

తే. గీ. మనకు దిక్కెవ్వ రిచట నామాట వినుము
రైలు మనదేశమున కిఁక రాఁగల దొక
కొంత కాలమ్మునకు నప్పు సంతసమున
నేగవచ్చును గాశి కొక్కింతలోన. 88

తే. గీ. అంతదనుక స్వదేశమ్మునందు చదివి
కొనఁగఁదగుఁ జెప్పఁగలిగిన గురువరేణ్యు
లెందరేనియుఁ గాశికి నెక్కుడుగఁ గ
లారు మన మండలమున నెల్లయెడలందు. 89

తే. గీ. అని యొప్పించి యచట భో
జన మొనరిచి, మొదలనుండి సహచరుఁ డగుచున్
జనుదెంచు ముసలి కోమటిఁ
గనుఁగొని యిటు లనియెఁ గరుణ గడలుకొనంగన్. 90

చ. "మము నల కత్తెపూడిదరి మార్గమునం గనుగొంటి నీవు స
త్తముఁడవు స్నేహపాత్రుఁడవు తద్దయు వృద్ధుఁడ వేల? నీకుటుం
బము విడనాడి యిక్కరణి బాములు చెందెదు కాశి యేడ! నీ
గమన మదేడ! చేత నొక కాసును లేకట లేగ దీవయిన్. 91

క. వెనుకకు రమ్మన నా వృద్ధను "నే నెట్టులేని గాశి కరిగెదఁ, గాదు
న్నను దారిఁ బ్రాణమోచన మొనరించెద నాదె, వెనుక కొగి రా సఖుఁడున్"

క. అన 'నీకర్మం' బని వా, నిని పదలియుం బ్రోలు విడిచి నెట్టన దేశ
మ్మునకుం జనుతలఁపున రయ, మున నిరువురుబయలు వెడలి మునిగి రాతిరిన్.

క. పదునాల్గవ కోశమ్మునఁ, బొదలెడి ఖాసీంకోటపురి చేరిరి; యెం
త దూరమ్మగ నడిచిరో వా, రది యెఱుఁగఁగొంకింతయేని యూడినముందున్.

క. జామున్నర రాతిరికి, ద్దామగతి నచటికి తత్సత్రమునం
దామెయి శిష్టాన్నమ్మును, దాము భుజించి యటు లప్పుఁగదా పూదాన్నన్. 93

తే. గీ. అట్టు లభ్యవహారంబు నాచరించి
శకట మొం డెక్కి తెలవారు సమయమునకు
మరల నెలఘుంచిలికి వచ్చి దురము దనర
నట వెడలి నక్కపల్లెకు నరిగి యచట. 96

తే. గీ. ఎలమి మాధ్యాహ్నిక మొనర్చి యేగి రాత్రి
తుని ప్రవేశించి మఱునాఁడు తోయజాప్తు
పొడుపునకు లేచి రయముగ నడిచి యన్న
వరము యామద్వయం బగువఱకుఁ జేరి. 97

తే. గీ. సత్రముల కెల్ల నుత్తమసత్రమైన
యచటఁ దృప్తిగ భుజియించి యంత లేచి
కత్తిపూడికి వచ్చి చక్కఁగను రాత్రి
యచటి సత్రమ్మునను భుక్తి నాచరించి. 98

తే. గీ. ప్రొద్దుటను లేచి పీఠికాపురికిఁ బోయి
యంత స్వస్థతఁ జెంది యొక్కింత యచట
విద్య చెప్పెడి యొజ్జల వెదకుటయును
వ్యాకరణమును జెప్పెడివారు లేరు. 99

క. మొక మెఱుకగలుగు వైష్ణవుఁ, డొకఁ డటఁ గన్పట్టి "విద్య నొందఁగ మీ కి
చ్ఛ కలదయేనియు సామ, ర్లకోటఁ జనుఁ డచట వ్యాకరణలబ్ధి యగున్.

క. ప్రతివాది భయంకరుం, శతిలకుఁ, డతిశాంతమూర్తి శాబ్దికుఁ డుద్య
న్మతి రాఘవార్యుఁ డటఁ, వ్యుత్పత్తికిఁ బాఠములు సెప్పు నహరహ మెలమిన్"

చ. అనవుడు సంతసించి జగాప్తుఁడు గ్రుంకకమున్న యప్పురిన్
జని కని మ్రొక్కి "మీ సుయశమ్ము కడున్ విని యిల్లువీడి యే
య్యన నిట కేగుదెంచితిని వ్యాకరణంబు పఠించునిచ్చ" నాఁ
గను మహనీయుఁ డప్పరశాంతుఁ డొకించుక నవ్వి యిట్లనున్. 102

తే. గీ. "ఏమి చదివితి రిఱి? కెద్ది వాస?"
యనుడు "గ్రామము కాపుర మనఘ! యీతఁ
డాంగ్లము నభ్యసించె; నా కది యటుండ
మేఘ సందేశమున సాము మిగులు కలదు." 103

పూర్వార్ధము

క. అను పలుకు లచటి శిష్యులు, విని నవ్విరి; యార్యుఁ "డెట్టి విధమున మీకున్
జను వ్యాకరణము చదువఁగఁ బనిగొనవలెఁ బంచకావ్యపఠనమ్మునకున్ 104

క. అని 'నీకు నొక్క భంగిని, జను మొదలిడఁ గావ్య మనెడి శబ్దము లొసఁగన్
తని కేటు మొదలిడనగు నె, వ్వని కేనియు సులభమగు నె వ్యాకరణ మ్మనఁగన్.

చ. కవిత యొకింత తెల్లునఁ దగన్ రచియింపఁగ నేర్చు, మఱ్ఱవి
త్వవిధికి ముఖ్యమౌ కతన వ్యాకరణమ్మని మాకుఁ గావలెన్
దవిలి పఠింతు మెట్లయినఁ దత్పరులై కరుణా[illegible]లై
భవమున శబ్దశాస్త్రమును బాఠము చెప్పఁ డనంగ నాతఁడున్. 106

తే. గీ. "కావ్యపాఠమ్ముతోడ వ్యాకరణపాఠ
మును గలిపి చెప్పెదను నేను, మొదలిడుడు;
భుక్తి కీయూరఁ గష్టము. పోయి రాగఁ
జూచికొం" డన, "సెల" వని లేచి యతఁడు 107

తే. గీ. విడిచి యిల్లిలు గ్రుమ్మరి విసివి తుదకట
నాఁటిరాత్రి దిని మఱునాఁడు పాఠ
మును మొదలువెట్టి బసకేగ మనకు నిచట
భుక్తి ప్రతిదినమును నెట్లు గానఁగునొక్కొ? 108

తే. గీ. అనుచు నాలోచన మొనర్చు నవసరమున
నింటి బ్రాహ్మణుఁ డిట్లను 'నింత యేల?
వారములు మీకు నీయూరి వారలు కుదుర
గాన మా ఘనకనకమునకుఁ గడఁగు డొక్కొ. 109

తే. గీ. ఇంచుమించుగ నొకశత మిచట విప్ర
గృహము లున్నవి, చక్కని [illegible]
చదువుకొనువారలకు; బ్రహ్మచారులైన
మీకు నిది యెట్లు తప్పగు నేలు గాక. 110

క. మాయింటనె వసియింపుఁడు, నేయిదియు మజ్జిగయును నెప్పుడు నే నిచ్చెదనున్
సాయంకాలముఁ బవలును, బాయక చదివికొని భోగుబడుఁ [illegible].

క. అన నిప్పని యేవిధమున, నొనరింతు నటంచు నీతఁ డొక్కింత మన
మ్మునఁ దలపోయుచునుండఁ, గను మిత్త్రుం డిట్లు పల్కెఁ గార్యము విడఁగన్.

క. "చదువేని మానుకొనవలె, నిదియే నొనరింపవలయు నిఁక నిర్వ్యాజ వే
ఱొదవ దుపాయము నీవిటు, లెద నింతగఁ జింతసేయు టేమిటికి సఖా! 113

ఆ వె. ఏన మాధుకరము నెత్తుచు నొకకొన్ని
నాళ్లు నీకు నాకు నడుపువాఁడ
వివర మెఱిఁగి పిదప "భవతి భిక్షాం దేహి"
యనుచు బయలుదేర మదియుమొదలు." 114

క. అన "నభిమానమ్మునఁ గా, దనఘా యెటు జోలెఁ గట్టనగునో? యెటు ప
ట్టనగునో? యను సంశయమున, మన మప్రతిపత్తివార్ధిమగ్నంబయ్యెన్.

ఆ వె. మార్గదర్శివగుచు మన్నించెదేని నే
నవులఁ జేయనేర్తు" ననుడు నతఁడు
జోలెగట్టి చంకఁజొనిపి "భిక్షాం దేహి"
యనుచు బయలువెడలె నమలుఁ డగుచు. 116

చ. పొలుపగు నీరుకావిగల పుట్టము గట్టి విభూతిఁ బూసి యా
వలిమల యల్లుఁడో! యనెడి భ్రాంతి గనుంగొనువారి కబ్బ ని
ల్లిలుఁ జనుచుండె నాతఁ, డితఁ డించుక దవ్వున వక్త్రమందు న
వ్వొలయఁగఁజూచుచుం జనె "నహో! యితఁడెన్నఁడు నేర్చె"నంచొగిన్.

ఉ. చిన్నతనమ్మునుండి కడుఁ జిన్నెలు వన్నె లెసంగ భోగపుం
గన్నెల యిండ్ల కేగుటయు గారముగా గృహసీమ నుంటయున్
మున్నరకంపుఁ జెయ్వులకు ముందటికా లగుచుంటయుం గదా,
యెన్నఁడు వీఁ డొనర్చుపను; లిప్పని యెప్పుడు నేర్చియుంచెనో! 118

క. అని దేశాటనమొనరుచు, జనునకు సకలకృతులందుఁ జాతురిదగు వీఁ
డెనిమిదవ యేఁడుమొదలె, ప్పనియో మిషపెట్టి చేయుఁ బరవాసంబున్. 119

ఆ. వె. దాన వీని కింత ధైర్యంబు గలిగె నం, చాత్మ సంతసించి యతనివెంట
కొంతదనుక నేగి కొండొక యారీతి, దెలిసి మున్న బసకుఁ దిరిగి వచ్చె.

క. ఒకపార నన్నము మఱియుం, గొకపార సూపంబు నింక నొకపారఁ గూరల్
చికిబికి గా కొప్పెడి జో, లె కరమ్మునఁ దాల్చి నెచ్చెలియు వచ్చె నొగిన్.

ఆ. వె. వచ్చుటయును నింటివార లన్నాదిక
ముంచికొనఁగఁ దగిన మంచిచోటు

చూప నిరువు రచట సొంపుగ భుజియించి
వేడ్క మీఱ నొకట విశ్రమించి. 122

తే. గీ. పరికృతచర్యకు నక్కజంపడుచుఁ బట్టి
రాని నగవున బాష్పసాంద్రదృశు లగుచుఁ
గొంతవడి గడ్పుచున్నంత మంతనమున
నాతఁ డీతని కిట్లను నాస్థ యెసఁగ. 123

క. చిఱుదిండి నీకు నాకును, దఱచుగ నభ్యాస మది యొసఁగు [illegible]? నొ
క్కఱకైనను మనయెడ, నరయంగా లేద, కష్టఁ [illegible]

ఆ. వె. కాకినాఁడయందుఁ గలదు మాతోఁబుట్టు
వచటి కరిగి యుంచుకంత ద్రవ్య
మెట్టులేని దత్తు నిప్పుడ వెడలి తే
హృదయమునకు వత్తు నుండు మిచట. 125

క. అని చెప్పి మిత్రుఁ డరుగుట, యును దానొక్కరుఁడ యచట నుండెఁ [illegible] న
య్యనఘుఁడు మఱునటి యుదయ, మ్మునకుఁ గాఁడయ్యె, నెంత మోసము
[illegible]! 126

తే. గీ మాధుకర వేళ వఱకును మాటిమాటి
కతనిరాక నిరీక్షించి యంత జోలె
గట్టికొని ద్విజగృహముల గలయఁదిరిగెఁ;
దనకుఁ దాఁగాక తగునె యితరుల యాశ? 127

తే. గీ. అట్లు మాధుకరవృత్తి నాశ్రయించి
తనకు వేఱొక్కరుఁడు సహాధ్యాయి గాఁగఁ
జదివె నొక మూఁడుమాసముల్ శ్రద్ధ గలిగి
భారవియు లఘుకౌముది పాఠములుగ. 128

తే. గీ. మాధుకరవృత్తి కన్నను మంచివృత్తి
చదివికొను బాలురకు లేద, సత్య మిదియు
వినయ మొసఁగు బుద్ధియుఁ గడు సునిశితమగు
నేటజరుగు విద్దెయు నొకపూట జరుగు. 129

క. సితపక్షద్వాదశికి న, సితపక్షద్వాదశికిని సెలవుంగొని వే
గ తన పురమ్మునకుం జని, ప్రతిపత్పరతిథికి వచ్చుఁ బాఠమ్మునకున్. 130

ఉ. భారవి మూఁడు సర్గలును వ్యాకరణమ్మునఁ బంచసంధు లిం
పారఁ బఠించునప్పటికి నక్షికిఁ బూర్వపువ్యాధికొంత హె
చ్చై రసభంగముంగొలిపి యచ్చొటు వీడఁగఁజేసె; నేరికే
నారయ మేటిసంపద లనంతదురంతమహాంతరాయముల్. 131

తే. గీ. అచట నుండియు నితఁ డంజనాదికములఁ
గంటి కుపశాంతి నొనరించుఁగాని పథ్య
పానములు క్రమకీతిని బరిధవిల్ల
కునికి హెచ్చయ్యె గ్రహచారయుక్తిఁజేసి. 132

క. పదపడి యితఁ డా గ్రామము, వదలి పురమ్మునకు వచ్చి బహ్వంజనముల్
మెదిపి యిడిన వాగోగము, తుదముట్టక హెచ్చుతగ్గ దొడరకయుండెన్;

తే. గీ. ఊరి కొక రెండుకోసుల దూరమందుఁ
గలదు పిల్లంక యనియెడి గ్రామ,మందుఁ
గలఁడు వైఖానసుఁడు లఘుకాముదిని న
యమ్ముమైఁ జెప్పఁదగు ననంతార్యఘనుఁడు. 134

తే. గీ. అప్పుడప్పు డాయూరికి నరిగి రేయి
యచట వసియించి పాఠ మయ్యనఘునొద్దఁ
జాలినంతయుఁ గైకొని సరసిజాప్తు
నుదయమున లేచి తనయూరి కోలిఁ జేరు. 135

ఆ. వె. పల్లెపాలె మనెడి పల్లెయు నొక క్రోశ
మందుఁ గలదు సూరయాహ్వయుండు
సాహితీఘనుండు చతురుండు మధునపం
తులకులోద్భవుండు గలఁ డచటను. 136

ఆ. వె. అచటి కప్పుడప్పు డరిగి భారవికావ్య
మందుఁ దక్కుసర్గ లయ్యనఘుని
యొద్దఁ జదువుచుండు సూరకయుంటక
లార్థి కెందుఁ దగదటంచు నెంచి. 137

క. క్షణమును వృథసేయక ల, క్షణసంగతులుఁ బురాణగాథలు దగ వీ
క్షణమాచరించు; "క్షణశః, కణశశ్చైవ" యని చెప్పఁగా విందుమకా! 138

తే. గీ. ఇట్టు లొకమూఁడు మాసమ్ము లింటనుండి
భారవి సమాప్తినొనరించెఁ, బఠనసేయ
మొదలిడియె మాఘుని లఘుకౌముదియు, మఱియుఁ
గొండొక పఠించెఁ,గొంత తెల్గును గ్రహించె. 139

తే. గీ. విద్యకన్నను వెక్కుడు వేగమలర
నక్షిరోగంబు దా నంత నతిశయించె
నేమి సెప్పుదు దురవస్థ యెంతయేని
పగలు పగలయ్యె, నిసి తన బంధువయ్యె. 140

తే. గీ ఎన్ని కాటుక లిడిన నొక్కింతయేని
తగ్గ, దెచ్చు నదెట్టి దుర్దశయొ! "శత్రు
జనులకేనియు నిది వల" దనుచు గ్లాని
ననుభవించుచు గృహమున నట్టె యుండె. 141

తే. గీ. అట్టు లొక పక్ష మయ్యార్తి ననుభవించి
యరిది యిట్టిది శమియించు టని తలంచి
యాత్మ నిశ్చలమొనరించి యతివిరక్తి
గాంచి విద్యాభ్యసనమునఁ గాం[illegible]నించి. 142

క. ఒక కన్ను వోయినను నే, నొక కంటఁ [illegible]; నొక కన్నును [illegible]
[illegible] కడుఁ జెంచుదు గుర్తిగ, నికిఁ దుల్యమనా [illegible].

తే. గీ. అనుచుఁ దన పిన్నముత్తాత యగు నృసింహ
కవివరుఁడు లిఖియించిన గ్రంథములను
వెదకి సిద్ధాంతకౌముది వెలికిఁ దీసి
విద్యకై యెటకేనియు వెడలనెంచి. 144

మ. కాశీపండితుఁడై కృపాఘుఁడయి ప్రఖ్యాతిసంప్రాప్తుఁడై
యాశీర్వాదముమాత్ర శిష్యులను విద్యాసంయుతుల్ జేయు నే
వైశద్యమ్మునఁ బోల్చు చర్లకులజున్ బ్రహ్మణ్యశాస్త్రిన్ గభా
రాశిన్ శ్రీకడియొద్ద వాను గురుఁ జేరంబోదు విద్యార్థినై. 145

తే. గీ. సంతతాన్నప్రదాత యాశాస్త్రి సేత
కాశికాపట్టణమునుండి కదలి దేశ

మునకు నింతకుమున్న వచ్చెనని వింటి
ననుచుఁ జనె నమ్మహాభాగు నరయఁబొంటె. 14

క. ఒకకంటఁ జూచుచును వే, ఱొక కంటికి గుడ్డ కట్టి యూరు విడిచి మి
న్నక యేఁగఁదొడఁగెఁ గనువా, రికిఁ దాఁ గవియగుటఁ దెల్పురీతి నతఁ డొగిన్.

తే. గీ. కుతపవేళకు నాఁడల కోటిపల్లె
సత్రమున కేగుటయును నచ్చట ద్విజుండొ
కండు తన దురవస్థను గాంచి విదిత
సకలవృత్తాంతుఁడై పల్కె సదయుఁ డగుచు. 14

ఆ. వె. "పాలకొల్లునొద్దఁ బరిఢవిల్లెడిఁ జింత
పట్టు నాఁగ నొక్క పల్లె దానఁ
గలఁడు నేఁతకాఁ డొకండు, నేత్రంపు వై
ద్యమ్ము వాని సొమ్ము తథ్యముగను. 149

తే. గీ. అచటి కేఁగితివేని యీవ్యాధి కుదురు
నిపుడు చదివికొనుటకు నీవేగు టుడుగు"
మనుడు "మంచిది"యని తన యాద్యవాస
మునకుఁ గడియమ్మునకు నల్లఁ జనెడునంత. 150

తే. గీ. "వెదకఁబోవు తీగ" యనెడి విధము దోప
నచటఁ గన్పట్టె శిష్యసంఘాన్వితుండు
బ్రహ్మవిద్వద్వరుండు శుభప్రదుండు
శాంతిగుణభూషణుండు విస్తారయశుఁడు. 151

క. కని యమ్మహాత్ముఁ బెన్నిధి, గను పేద విధమునఁ బొంగి కడుభక్తిని మ్రొ
క్కి నిలిచి బందుగులైనక, తనఁ దా నిటు పల్కెఁ జనవు దైవారంగన్.

క. మీయొద్దఁ జదివికొనుటకు, నై యేఁ జనుదెంచుచుంటి నస్మదదృష్ట
శ్రీ యెట్టిదొ త్రోవన భవ, దీయంబగు దర్శనంబు దీర్చె శకునముగన్. 152

క. అనవుడు "ముఖ్యమ్మగ ర", మ్మనియును "నీ కీడుజోడునై తిరుపతి నాఁ
జను విద్యార్థియొకఁడు మొ,న్నె కౌముది మొదలుపెట్టె"ననియు వచించెన్.

చ. అనవుడు "నక్షిరోగమున కంజనమిచ్చెడి యూరు రేపు నేఁ
జని తమదర్శనమ్మునకుఁ జయ్యన వచ్చెద మీరు నిప్పుడే

గునెడల కేగి యింటికడకుం జనునప్పటి కించుమించుగా”
నని యతఁ డాజ్ఞగైకొని రయమ్మున నయ్యెడ కేగ నేగినన్. 155

క. ఆయూరి కరణ మతిసదు, పాయము తన కాచరించి యధ్యాత్మపు రా
మాయణమును దా నర్థ, శ్రీ యుతముగఁ జెప్ప వినియెఁ జెవులారంగన్.

క. ఆయూరి గేస్తు లెల్లరు, హాయిగను బురాణగాథ లాలించుచుఁ దగన్
బాయక గౌరవ మెలమిం, జేయఁగ నక్షికిఁ జికిత్స సిద్ధించె నటన్. 157

క. ఆసాలెవెజ్జు తొలిఁ దాఁ, జేసినపున్నెం బదేమొ! సేవింతురు త
ద్వ్యాసగృహమువాఁకిలి ను, శ్రీ సంయుతు లెందఱొని గృహాయజమానుల్.

ఆ. వె. తనదు మేనయత్త తన కుపచారంబు
సంతరింప సకలజనులు గొలువ
నక్షి కంతకంత కారోగ్య మొదవంగ
మండె నీతఁ డచట రెండు నెలలు. 159

క. అటు లుండియు విద్యాలం, పటమతి యగుకతనఁ గవనపాటవ మది హె
చ్చుటకై మున్పటి యల వేం, కటేశు శతకంబు పూర్తికై దొరఁకొనియెన్

క. ప్రతిదినము పురాణపుసం, గతి గలుగుటఁజేసి హెచ్చుగా శ్రోతృజన
శ్రుతిపేయముగాఁ జదివెడి, గతి యలవడెఁ బూర్వసుకృతకారణమగుచున్.

చ. కసిరెయొసఁగం బురాణము నఖండగతిన్ వచియించు నేరు పిం
పెసఁగఁగ నింతకున్ మునుపె యేర్పడియుండెను గాని సిగ్గువీ
లొసఁగమిఁ జెప్పఁగాఁదొడరఁ డొక్కఁడనేనియుఁ, దన్నెఱుంగువా
రసదగుటన్ భయం బుడిగి యర్మిలిఁ జెప్పఁదొడంగె నియ్యెడన్. 162

ఉ. అంతకు నేత్రరోగ మది యంజనపాటవహేతుకంబుగా
శాంతికి వచ్చెఁ, బిమ్మట వెసన్ దనయూరికిఁ బోయి జాల మా
వంతయు నేనిఁ జేయక కలాభ్యసనాదరుఁడై కడిద్ద ని
శ్చింతగ నేగి బ్రహ్మగురుశేఖరుఁ జేరి తదీయసన్నిధిన్. 163

తే. గీ. చదువు బాలురయం దెల్లఁ జటులబుద్ధి
శాలియగు నల్ల తిర్పతిశాస్త్రి తనకుఁ
దగిన సహపాఠి గాఁగ శ్రద్ధయును బుద్ధి
గలిగి కౌముదిఁ జదువ మొదలిడె నచట. 164

క. ఆవిద్వాంసుఁడు గృహమున, నే వీరలకెల్ల నన్నమిడుచున్ విద్దెన్
శ్రీవిలసిల్లఁగఁ జెప్పు న, హా! వింటిమె యిట్టి గురువు లుండుట యెందున్!

క. ఘనుఁడైన యమ్మహాత్ముని, ననయము సేవించుచును మహామైత్రి యొసం
గను నిర్వురు వ్యాకరణం, బును జదివిరి బుద్ధిపటిమ పొంపిరివోవన్. 166

శా. పేరిమం బోల్చెడి యిర్వురం దతఁడు దా వెల్నాఁటివాఁ, డీతఁ డా
రామద్రావిడశాఖవాఁడు, మఱి తద్గ్రామంబు జల్లాఖ్యమా
సీమన్ బోల్చెడి యొండగం, డితఁడు తత్సీమేతరంబైన యా
నామన్ గ్రామమువాఁడు, దైవ మెటు సంధానంబు గల్పించెనో! 167

తే. గీ. ఆతఁడు దివాకరాన్వయశీతరోచి;
యీతఁడో, చెళ్లపిళ్ల విఖ్యాతకులుఁడు;
తిరుపతి యతండు, వెంకటేశ్వరుఁ డితండు;
వయసు బుద్ధియు నొక్కటై పఱలుచుండు. 168

చ. నయముఁ గులమ్ము రూపము మనమ్ము గుణమ్ము సమమ్ముగా సహా
ధ్యయనమొనర్చుచున్ జగము దమ్మనిశమ్ము నుతింప నెవ్వరే
నియుఁ దముఁ జూచి సంతసము నెమ్మదినూనఁ జరించుచుండు రీ
యయలకు లేదు భేద మరయంగఁ గుటుంబములందుఁ దక్కనన్. 169

ఆ. వె. "అడవియుసిరికాయ యల సముద్రపుటుప్పు"
గలియురీతి మైత్రిగలిగి వీర
లచటఁ జదువుచుండి; రంతట వచ్చె గ
ణేశ్వరోత్సవంబు తెనయు చవుతి. 170

సీ. "రహిఁ గణేశ్వరనవరాత్రముల్ పచరించు విద్యార్థులకు విద్య వృద్ధిచెందు
ననుచు దేశికుఁడు దా నానతిచ్చిన విని తక్కు సతీర్థులందఱిని గలిపి
కొని యిర్వురును ద్రవ్యమును నార్జనము సేయఁగా మదినెంచి లక్కవరమనెడి
గ్రామమ్మునకు నేగి కలిమిమై నలరెడి కోమటిగేస్తులఁ గొందఱిఁ గని

- తే. గీ. కవితచేతఁ బురాణాదికమున వారి
మిగుల నలరించి ధనమును దగ గ్రహించి
వచ్చి యుత్సవమును గురువైభవమునఁ
జేసి యెప్పటిగతి విద్దె చెందుచుండి. 171

సీ. పదపడి గ్రంథసంపాదనమ్మునకునై రాజమహేంద్రవరమ్ముఁ గాకి
నాఁడయుఁ జని, మహోన్నతులఁ బ్లీడర్ల వైశ్యాగ్రణులను గాంచి, యంచితగతి
బంధచిత్రకవిత్వపద్ధతులను వారి మెప్పించి తమకు వారిచ్చు ధనము
చేత గ్రంథార్జనచేసి యల్లన గురుసన్నిధిఁ జేరి యచ్చంపు బత్తి

తే. గీ. విద్య గఱచుచు సతతాభివృద్ధి దనర
నమితనిర్వ్యాజగురుకరుణాఢ్యు లగుచు
నలరునంతట వచ్చెఁ గేత్వంతరంబు
తత్ఫలం బివ్విధమ్మునఁ దనరె నెలమి. 172

సర్వధారి సం॥ ఆశ్వయుజ బ ౧౩ మొదలు విరోధి సం॥ వైశాఖ బ ౧౩ వఱకు

—: కేత్వంతరము :—

తే. గీ. అప్పుడప్పుడు గురువరుఁ డచటికచటి
కరుచుండెడికతన దేశాటనంబు
నెడతెగక విద్య జరుగుట యించుకంత
కవనకారణమున ధనాకర్షణంబు, 173

విరోధి సం॥ వైశాఖ బ ౧౩ మొదలు వికృతి సం॥ పుష్య బ ౧౩ వఱకును

—: శుక్రాంతరము :—

తే. గీ. పిదపఁ గవి వచ్చి తనదగు పేరు సార్థ
కత్వము వహింప విద్దెకుఁ గాంతి నొసఁగి
యాంధ్రకవనమ్ముకన్న నత్యధికముగను
సంస్కృతకవిత్వమున బుద్ధి సంఘటించె. 174

క. తనలోన మాసషట్కము, చనుపైఁ బెండిలియొనర్చు స్వద్రవ్యము కా
సును వెచ్చఁబెట్టకుండఁగ, వినిచెదఁ దద్విధ మొకింత విస్తృతఫణితిన్.

మ. ప్రతిసంవత్సరకార్తికమ్మునను గిర్లంపూడిభూమీశుఁ డం
చితరీతిన్ దమకిచ్చు వార్షికము వాసిన్ గైకొనన్ మేటి శి
ష్యతతుల్ గొల్వఁగ బ్రహ్మపండితుఁడు తత్సంస్థానమున్ జేర్మి నే
గి తగన్ గైకొని యింటికేగుతఱిఁ జక్కిం గెద్దనాపల్లెలో. 176

తే. గీ. "స్కూలుమాస్టరు" తపమున్న సుతకు భర్త
కానుడు గుకులజుండు ప్రోద్దామయశుఁడు

వేంకటాచలనామంబు వెలయు మహితుఁ
డేగుదెంచెను దమ్ముఁ జూడ నెంచి యటకు. 177

ఆ. వె. ఏగుదెంచి కొంత యీతని ధోరణిఁ
గాంచి బుద్ధిమత్త గలుగువాఁ డ
టంచు నిశ్చయించి యాత్మజ నీనెంచి
మంతనమునఁ జిన్నమామఁ గాంచి. 178

క. "మీ మనుమరాలి నీతని, కీ మదిఁ జనియించె నిచ్చ నితఁ డేమేనిన్
ధీమంతుఁ డగునె"? నావుడు, నామహితుం డిట్టు లనియె నల్లునితోడన్.

తే. గీ. "ఉభయభాషలఁ గవనమ్ము నొప్పఁ జెప్పు
శాస్త్రమునఁ జక్కఁగాఁ బ్రవేశంబు గలదు
బుద్ధిమంతుఁడు నైపుణి పొల్చువాఁడు
తల్లిదండ్రులు గలవాఁ డితండు మఱియు. 180

ఆ. వె. వసతి యన్నమునకు వస్త్రమ్మునకుఁ జాలి
నంతవట్టు గలదు, చింతి తార్థ
మిట్టు లుండవలదె? యీయూహ కడు రమ్య"
మనుడు మామ కిట్టు లనియె నతఁడు. 181

తే. గీ. "నగల నాణెమ్ములను నిచ్చ నాకు లేదు
బొమ్మలకుఁ బెండ్లిచేసెడిపోల్కిఁ గార్య
మాచరించెద నుభయపక్షాభిమాను
లగుట మీ రీశుభముపొంకె నాఁగవలయు." 182

క. అన "నిది చెప్పఁగవలెనే", యని శిష్యుని బిలిచి "నీకు నాత్మజ నొసఁగం
గను నిశ్చయించె నీతఁడు, చనె నక్కన్నియకు నైదు సంవత్సరముల్.

ఆ. వె. పెండ్లి చేసికొనెదొ? పిల్ల చిన్నది యని
సంశయించెదవొ? వెసన్ స్వపురికిఁ
ద్వరగ నరిగి తల్లిదండ్రులతోడ యో
జించి వచ్చెదవొ? వచింపు" మనుడు. 184

క. ఏ ననఁగ నొక్కఁడనె? మీ, మానస మెటు వచ్చు నది సమంజసమగు మీ
రే నాకుఁ దల్లిదండ్రులు, నా నమ్మహనీయుఁ డల్లునకు నిట్లనియెన్. 185

తే. గీ. రయముమైఁ సుముహూర్తనిశ్చయము చేసి
యత్న మొనరించికొను మేము, మనుడు "మంచి"
దని యతం డేగఁ బిదప బ్రహ్మగురువరుఁడు
తాన యీశుభ మొనరింపఁదలఁచి యెలమి. 186

తే. గీ. అట జమీందారురాలు ధర్మాత్మురాలు
బుచ్చిసీతమ కెఱిఁగింపఁబోయి యచట
నెగడు పరిచారికల కధినేత్రి యగుచుఁ
బొలుచు కామాక్షి యను దాసిఁ బిలిచి యనియె, 187

ఆ. వె. "అమ్మగారియొద్ద కరిగి మా శిష్యున
కొకని కిచటఁ బెండ్లి యొదవె ననియు
మీర లీశుభంబు మేకొని చేయింప
వలయు ననియు నాదు వాక్యములుగ. 188

క. మనవియొనర్పు" మటన్నం, జనుచుం దానిట్లు లోనఁ జర్చించె ధనం
బున కింతకన్న ఫల మెం, దును దొరకదు పాత్రమనఁగ దుర్లభమకదా! 189

ఆ. వె. అమ్మయాజ్ఞ నేన యాధనంబంతయు
నిడియుఁ బెండ్లిచేసి యిందు నందు
యశము సుఖము వడయునంతటి దానవై
నెగడుదాన నిదియ సుగతితెరువు. 190

(వివాహమునుగూర్చి కిర్లంపూడి వారిపైఁ జెప్పిన పద్యములు.)

క. శ్రీమచ్ఛుభగుణగణ, ధామా! రామాభిరామ! తతబలభీమా!
శ్రీమదినుగంటివంశో, ద్దామార్ణవసోమ! బుచ్చితమ్మయనామా! 1

ఉ. శ్రీయినుగంటివంశవరసింధుసుధాకర! బుచ్చితమ్మయా
ఖ్యా! యరవిందసుందరముఖా! భవదీయయశోఽమృతంబు న
త్యాయతబుద్ధిఁ గ్రోలి శ్రుతు లచ్చుగ వన్ ద్వరసేయ వచ్చితిన్
నీ యురుదర్శనంబునకు నేర్పున వేడ్కలు పిచ్చలింపఁగన్.

ఉ. అంచితుఁడౌ భవజ్జనకుఁ డాదరమొప్పఁగఁ గాశిలోనఁ జె
ప్పించిన సర్వశాస్త్రములు పెంపుగ నభ్యసనంబొనర్చి రా
జించెడి చర్లవంశవరనీరధిశారదచంద్రు సార్థతో
ద్దంచితబ్రహ్మయాభిధబుధాగ్రణిశిష్యుఁడ వేంకటాఖ్యుఁడన్,

క. అని ధనవతియును ధర్మ, మ్మున బుద్ధిగలదియై నగుటఁ బొలఁతి తన మన
మ్మునఁ గృతనిశ్చయయై రా, ణిని జేరి వచించి యిట్లనియె వినయమునన్.

క. అమ్మా! యీశుభమును మీ, సొమ్మగు నా సొమ్మెసంగి సొంపగుగతి నే
నెమ్మెయిఁ జేయించెద మీ, సమ్మతియొక్కింత చూపఁజనుఁగరుణ మెయిన్.

క. నావుడు రాణియు నెంతే, భావమ్మున సంతసించి "పండితులకు నీ
వీవిధిఁ జేసెద నన్నను, నేవారును నడ్డువెట్ట రిది మే" లనుడున్. 193

ఆ. వె. అది "మహాప్రసాద" మని వచ్చి బ్రహ్మయ
గురున కిట్టు లనియెఁ గుతుక మలర
'నమ్మ యీ శుభమ్మ నంతయు నీవు చే
యింపు మనుచు నాజ్ఞయిచ్చె నాకు. 194

క. ధన మెంత కావలెనొ మీ, యనుమతమున నేన దాని నర్పించెద న
న్నను గారవించి యీ శుభ,మునుజేయింపుఁ'డనగురుఁడుముద మెసఁ దనరన్

తే. గీ. 'ఎపుడు ధర్మకార్యమ్ముల నెఱిఁగి చేయు
రాణిపరిచర్య సల్పెడి రమణి కిది య
నర్హమే? యట్ల కావింపు' మని తగియెడి
రీతి నద్దానితోఁ బల్కెఁ గృపదలిర్ప. 196

చ. పదపడి తల్లిదండ్రులకుఁ బత్రికఁబంపిన వార లెంతయున్
ముదమున వచ్చి, రంత ధనమున్ వెనుదీయక దాసియిచ్చె; న

ఉ. ఓయినుగంటితమ్మయనృపోత్తమ! నీదు ప్రతాపతుల్యుఁగా
నాయినుగంటి నాదుభ్రమ నార! వివాహప్రసక్తిలేమిచే
నాయినుకంటె మీర లధికాఢ్యు లటంచు నుతింప నేను వ
హ్వాయినుగంటి మిమ్మను వివాహముకై దపమధ్యకాంక్షినై. 4

స్రగ్ధర

శ్రీమత్కస్తూరికాసంశ్రితవననిధిపుత్రీఘనోరోజబుద్ధిన్
దా మోహోద్రేక మింపొందఁగ నసితధరోత్తంసకూటమ్ములందున్
బ్రేమన్ గ్రీడించు లక్ష్మి ప్రియుఁ డనవరతప్రీతి నేవేళ మీకున్
రామారామేభరాజద్రథతురగకళారాజితశ్రీ నొసంగున్ 5

(షరా) తత్కాలశైలిని చదువరు లెఱుంగుటకై పైపద్యము లున్నవున్న
ట్టులు ప్రకటింపఁబడియె. సం॥ శా॥

య్యది గొని బ్రహ్మపండితుఁ 'డహో' యని లోకులు మెచ్చఁ బెండ్లి యిం
పొదవఁగఁ జేసె, దాసి మఱియున్ 'దరియించితి' నంచు మ్రొక్కఁగన్.

తే. గీ. ఇఁక నొకటి, పెండ్లికగు వ్యయమెల్ల దాసి
యిడియె, బసయింటియాబిడ యిద్ధచరిత
యన్నపూర్ణ తేజోమూర్తులన్వవాయ
స్నాతకవ్యయము భరించెఁ గౌతుకమున. 198

తే. గీ. మఱియు నీయన్నపూర్ణమ్మ గురుఁడు బ్రహ్మ
పండితుఁడు శిష్యవర్గము బలిసి కొలువ
నచట నున్నంతకాలమ్ము నన్నమిడుచు
భక్తిసేవించుఁ దాఁ బ్రతివత్సరంబు. 199

తే. గీ. గురువరుఁడు కాశిలో నున్నతఱిని నీపె
యాత్ర సేవింప నరిగి బ్రహ్మగురువరుని
దరిసెనమొనర్చినట్టి యా పరిచయమున
నిమ్మహాభాగ యిటు సేయు నేటనేట. 200

తే. గీ. పదపడి నివాసమున కేగె బ్రహ్మగురుఁడు
శిష్యవర్గంబు తనవెంటఁ జేరికొలువ;
మరల నొకమాసకాలము జరుగుమీఁద
వెలయు వృత్తాంత మదియును విస్తరింతు. 201

ఉ. అమ్మహనీయునింట నెల యయ్యెడునంతకు నొక్కపుట్టె బి
య్యమ్ము సుమారు వారుఁ దమదైన కుటుంబముగాక శిష్యసం
ఘమ్మతిథివ్రజమ్మును సుఖమ్ముగ భోజనమాచరింపఁ బు
ణ్యమ్మన బ్రహ్మపండితునికన్న మఱొక్కని కెన్న నున్నదే! 202

ఉ. ఉన్నది రెడ్డిసీమ, తమ కుండెడి దించుక వృత్తి, దాని కె
న్నెన్నియొ యోగముల్ కుదిరెనేని ఫలించు, ఫలించుదానిలోఁ
దిన్నదిగాక తా రయితు దెచ్చియొసంగు ఫలం బదెంత హె
చ్చున్నను వీరి కొక్కనెల యోపునో, యోపదో! సందియంబగున్. 203

క. ఆయనమహాత్ముని భార్యగ, దా! యిల్లాలనఁగ, నాఖ్యయన నేల? నిజం
బే యన్నపూర్ణ యాపె వృథా యుంతురె? యట్టిపేరు లజ్ఞులు పెద్దల్.

ఉ. చెన్నఁటిచూపు చూచి యొక శిష్యుని నేనియు "నేమిరా" యటం
చు న్నిరసించి పల్కు, దిది చోద్యము, దేశికభార్య లిట్టి వా
రున్నది వింటిమే! మఱియు నొక్కటి, లోకులు తన్నుఁ దిట్టినన్
సన్నుతిఁజేసినన్ సమము, సాటి మ ఱెవ్వరు? బ్రహ్మరాణికిన్. 205

తే. గీ. ఇంతమంది శిష్యులకును నింట భుక్తి
జరుగుగతి ధాన్య మొసఁగెడి "జల్లి" కీవు
రాచమండలమును వత్సరమున కొక్క
సారి చూడఁగ నేగు నాధీరవరుఁడు. 206

చ. అది తఱి యాట శిష్యజను లందఱు గొల్వఁగ 'నెండగండి' కిం
పొదవఁగ నేగ నయ్యెడల నుండెడి తిర్పతిశాస్త్రి(తండ్రి) బల్
పదయుఁడు వేదపారగుఁడు సజ్జనమాన్యుఁడు వేంకటావధా
ని దగ బహూకరించి కడు నెయ్యముఁ దియ్యము మిన్నుముట్టఁగన్ 207

తే. గీ. ఎదురు చని పూర్వరీతిని యొసక మెసఁగ
నాత్మగృహమున నిల్ప నయ్యనఘుభార్య
శేషమయి నిందఱికిఁ దాన చేసిపెట్టు
సంతతాన్నదానవ్రతచారుచరిత. 208

తే. గీ. అచట నుండెడికాలమం దాత్మ నుదయ
మందెఁ గాశికి నేగు నుద్యమము తత్క్ష
ణంబ వేఱొక్కరుని సహాయంబు గొనుచు
గురుని వంచించి యేగె సత్వరత దనర. 209

క. నిడమఱ్ఱను గ్రామమునకుఁ, గడుకొని చని యచట నున్న కచ్చేరీ నొ
ప్పెడి యుద్యోగస్థులలో, సడి తెలుఁగని రామదాసు సందర్శింపన్. 210

క. చని శతఘంటాకవన, మ్మను నష్టవధాన మేను బొనరించెద నం
చును బద్యపూర్వకముగా, వినిచిన నాసభ్యులెల్ల విస్మయమయులై. 211

ఆ. వె. 'వయసు హెచ్చు లేదు, పల్కులు చూచిన
మిగుల హెచ్చ' టంచు మించినతమి
సభ నొకండు సల్ప సమకట్టి విద్వాంసు
లైన వారిఁ బిలువనంపునంత. 212

క. ఎన్నఁడును జేయువారలఁ, గన్నారం జూడఁడఁట ! యఖండులు సభలో
నున్నారఁట ! యవధానం, బున్నూఱు వేర్చెనఁట ! పూర్వపుణ్యమొ! యేమో!

క. అటు లవ్వధానంబుల్, ఘటియించిన రామదాసు కడుముదమున "మీ
రెటఁ జనుచుంటి" రనిన "మే, మిటనుండి చనెదము కాశి కేర్వుర మెలమిన్."

చ. ఇపుడు వచించువాఁడ నిజ, మీయవధానవిధానమార్గ మే
నెపుడు నెఱుంగఁ; జిత్ర మిటు లేడియుఁ బన్నకయున్న నూరకే
కృపమెయి ద్రవ్య మీయరని యిట్టి యుపాయ మొనర్చినాఁడ; నిం
దపరిమితమ్ముగా దోసఁగు లయ్యెడ నయ్యెడ నుండకుండునే!" 215

తే. గీ. అనుడు నందలి పండితజనులు "దీన
దోసఁగు గన్పట్ట, దిట్టి వయసున నింత
ప్రజ్ఞ గల్గుట ప్రాగ్జన్మఫలము కాని
కాదు వేఱొండు మీకబ్బుఁగాక జయము." 216

తే. గీ. అనుచు నాశీర్వచించెడి యవసరమున
రామదాసు పళ్ళెరమున రమణ మూఁడు
పదులు రూపిక లుంచి మెప్పొదవ నిచ్చి
"చంద్రునకు నూలుపో" గని సాఁగి మ్రొక్కె. 217

మ. అవి వేడ్కం గొని "గుండుగొ" ల్లనెడి యాఖ్యం బొల్చు గ్రామమ్మునం
దవధానం బొకఁ డాచరించి యట ద్రవ్యప్రాప్తిచే మించి కొం
తవడిన్ శ్రీబెజవాడ కేఁగి యట వింతల్ చూచి రైలెక్కి స్వే
చ్ఛవృతంబైన "సికింద్రబాదునకు" నిచ్చన్ బోయి యాప్రోలునన్. 218

తే. గీ. సంతతాన్నప్రదాత, పుచ్చాకులుండు
నైన లక్ష్మయ గేహమం దతిముదమునఁ
గొన్ని దినములు వసియించి కొంతద్రవ్య
మచట నార్జించి పిదపఁ బ్రయాగ కేఁగి. 219

తే. గీ. అటఁ ద్రివేణికాసంగమమందుఁ దాన
మాడి వైశమ రైలెక్కి హర్ష మెసఁగఁ
గాశి యారాత్రికిఁ జేరి యీశుకృపను
నాల్గు మాసము లట నుండి నయ మెలర్ప. 220

క. వెన శ్రీసుబ్రహ్మణ్యా, ఖ్యనూరికడఁ జదువుచును సుఖమ్ముగ, గంగా
లసమానవారి మునుఁగుచు, "రస నిది స్వర్గంబ"యని కరము మదిఁగనుచున్.

తే. గీ. కాశిపయి నన్నపూర్ణపైఁ గాలభైర
వుపయి విశ్వేశుపయిని గణపతిపయిని
గంగపై సంస్కృతపుబాసఁ గడుమదమున
నష్టకమ్ము లొనర్చుచు నడరునంత. 222

క. తలిదంద్రు లేగి దైన్యం, బొలయన్ దను వేఁడ నొజ్జ యుత్తరమును వ్రా
సె లలిన్ దేశమ్మునకున్, సలలితగతి రమ్మటంచు సద్గురుఁడగుటన్. 223

క. ఆకమ్మభావ "మిఁక నీ, రాక యొలయదేని నిన్ను రప్పించుటకై
వే కదలి తల్లిదంద్రులు, ప్రాకటముగఁ గాశిదనుక వచ్చెద" రనుచున్. 224

క. కనుపట్టిన "నీకుఁ జనకుం, డినఁ దీర" దటంచు నెంచి నెమ్మిన్ దనతోఁ
జనుదెంచిన మిత్రుని "నీ, వును వచ్చెదె?"యన్న నతఁడు పొసఁగక పోయెన్.

తే. గీ. అంతట సహాయు లెవరేని యబ్బుపిడపఁ
జనుదుఁ గాకేమి యనుచు నచ్చటన యుండు
నంత నొకకోమటి సహాయుఁడై తటస్థ
మయ్యె నతఁ డెంతయేని యోగ్యత గలాఁడు. 226

క. ఇరువురును గలిసి కాశీ, పురి విడిచి స్వదేశమునకుఁ బోవుచు మధ్యన్
బరమాత్మ జగన్నాథునిఁ, గరమున్ సేవించి యచోటు గడచియుఁ బిదపన్.

క. శ్రీకూర్మేశ్వరుఁ బొడఁగని, నాకాధీశాదిసేవ్యుఁడై సింహాద్రిన్
జేకొని వెలసిన దేవుని, యాకారము గాంచి మ్రొక్కి యటుపై నెలమిన్.

ఆ. వె. బయలువెడలి కొంత పయనము సాగించి
యుప్పుమాకదేవు నోలిఁ గాంచి

{ బ్రి॥ శ్రీ॥ ద్రావిడ సుబ్రహ్మణ్యశాస్త్రిల వారింట పెండ్లినిగూర్చి
కాశిలో నున్నపుడు చెప్పిన శుభలేఖాశ్లోకము. }

శ్లో. మన్వబ్ధ్యంకేందువర్షే గుణగణమహితే రాధమాసే వళక్షే
పక్షే ఽనంగస్య తిథ్యా మసురగురుదినే మత్సుతాయా వివాహః
ప్రాతర్భావీ బుధేంద్రా మహ ఇహ భవతాం యాచతే సన్నిధానం
శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రీ ద్రవిడకులభవ, స్స్వాహితాగ్ని ర్వినీతః.

యచటనుండి కదలి యరుదెంచి రిరువురు
పీఠికాపురంబు పేర్మి నొసఁగ. 229

ఆ. వె. కాశి విడిచి పిదపఁ గలకత్త వచ్చెడి
దనుక రైలు, దాని దాఁటి కటక
పురికిఁ జనెడిదనుకఁ బొల్చు నౌకాయాన
మది సముద్రమందు నల్పనదుల. 230

తే. గీ. అది మొదలు కాకినాడకు నరుగువఱకు
శకట, మియ్యది మార్గంపుసరణి; దీనఁ
గలుగు దోసమ్ము లెన్నెని గలవు, వాని
విస్తరించిన గ్రంథంబు విస్తరించు. 231

ఆ. వె. వారణాసి విడిచి వచ్చినదాదిగాఁ, దనకు లోటువడిన ధనము నిచ్చి
యంతఁ బోక సేవ నాచరించుచువచ్చె, వైశ్యుఁడతని మఱవవచ్చునొక్కొ.

తే. గీ. విడువలే కట్టి వైశ్యుని విడిచి పీఠి
కాపురమునుండి తనదగు కాఁపురంపు
గ్రామమున కరుదెంచినఁ గాంచి తల్లి
దండ్రు లానందభరితులై తనిసి రంత. 232

క. గంగాసంతర్పణమున, కుం గా సొక్కటియు లేమిఁ గొండొక మదిలో
నం గాంచి కోనసీమకుఁ, బొంగారెడి వేడ్క ద్రవ్యమును నార్జింపన్.

క. చని పండితమండలికిం, గనులగు ముమ్మిడివరంపు గ్రామమ్మున మీఁ
దను నైనాపురమునఁ గే, శనకుర్తిని నాశుకవనసామర్థ్యంబున్.

క. అవధానచ్ఛలమునఁ జూ, పి విశేషయశోర్థలాభవివశుండై తా
నవిరళరయమునఁ బూజా, ది విధుల గంగాంబఁ దనిపి తేఁకువకలిమిన్.

ఆ. వె. మరల బ్రహ్మగురుని మహితకృపామయుఁ, జేరి ధీరుఁడైన శ్రీపతిసఖుఁ
గలిసి చదువఁదొడఁగెఁ గవితావిశేషంబు, ప్రతిదినంబువృద్ధివడయుచుండ.

క. తిరుపతిశాస్త్రియుఁ దనతో, సరిగాఁ గవనమ్ము సెప్ప చతురుండై యీ
వఱకుఁ బృథగ్రచనాబం, ధురుఁ డయ్యును నిపుడు కలిసి చెప్పఁదొడంగెన్.

తే. గీ. అంత నిరువురుఁ గలిసియే యఖిలములగు
గ్రంథములు సేయమొదలిడి, కన్న తల్లి

దండ్రి లొక్కరు గాకున్నఁ,దనరి రన్న
దమ్ములై విద్యయే కారణమ్ముగాఁగ. 239

చ. ఇరువురుఁ గూడియే రచన యెప్పుడుఁ జేయుదు రొక్కవేళ నొ
క్క రొకటి, యొక్క రింకొకటి కైకొని చేయుదు, రందు హెచ్చుత
గ్గొరులకుఁ గానరాక యది యొక్కరు చేసినభంగి నుండు, నొ
క్కరు రచియించిరేనియును గాఁదగు తిర్పతివేంకటీయమై. 240

తే. గీ. అంత ధాతురత్నాకర మనెడి చంపు
వొకటి మొదలిడి పాణినీయోపయోగ
మగు గతి రచించి; రాగ్రంథమందు రామ
కథ క్రమమ్ముగ ధాతువుల్ గ్రాల నలరు. 241

క. ఏతచ్చంపూరచనా, కౌతూహల మొసఁగి రచన కడముట్టకము
న్నే తరలె శుక్రుఁ డీతం, డాతతగతి మధ్యమస్య నార్తియుఁ గొలిపెన్.

తే. గీ. మఱియు నీశుక్రునంతర మరుగునపుడ
బ్రహ్మగురువరుఁ డాత్మీయపాఠశాల
ధవళగిరిపట్టణమునకుఁ దగఁగ మార్చి
కాఁపురమ్మండె నట శిష్యగణము గొలువ. 243

క. గురువరునియొద్ద ధవళే, శ్వరమున నితఁ డుండునంతఁ జనుదెంచెన్ భా
స్కరునంతర మియ్యెడలన్, జరిగిన సంగతులు వినుతు సంక్షేపముగన్.

వికృతి సం॥ పుష్య బ ౧౩ మొ॥ ఖర॥ సం॥ ఆషాఢ బ ౧౩ వ॥

—: రవ్యంతరము :—

తే. గీ. ధాతురత్నాకరమ్ము గొంతవడి పూర్తి
సేయుటయ కాక 'వీధి' నాఁ జిన్ని రూప
కం బొకటి రచియించుట గలిగె, విద్య
జరిగె ననుకూలముగ వీని సమయమందు. 245

ఆ. వె. శిష్యుఁడైన తనకు శిష్యులఁ గొందఱఁ, జేర్చి ప్రతిదినము న శేషభువన
కోటిమాన్యమైన గోదావరీనది, యందుఁ గూర్చె స్నాన మబ్జహితుఁడు.

ఆ. వె. మధ్యకాలమందు మరణంబు జరిగెడి, యంత వ్యాధిచేసి యదియు దాన
నుపశమింపఁజేసి యొయ్యన వేంచేసె, నంత వచ్చెఁ గుజమహాదశయును.

ఖర సం॥ ఆషాఢ బ ౧౩ మొ॥ మార్గశీర్ష బ॥ ౧౦వ॥

—: కుజమహాదశలో కుజాంతరము :—

తే. గీ. వీనిలో వీడు నష్టధనానుగతియు
శాస్త్రసంస్కారవృద్ధియు సత్కవిత్వ
వృద్ధియును వేదవిద్యాప్రవిష్టతయును
గలుగఁగాఁజేసె తన్మధ్యకాలమందు. 248

క. తిరుపతిశాస్త్రి సహితముగఁ, బరమంబగు కాకినాడ పట్టణమునకున్
సురుచిరముగఁ జనఁజేసె వి, పరింతు నచ్చటి విశేషనైఖరు లెల్లన్. 249

క. దురితేతికులజలధిహిమ, కరుఁ డతిసుగుణాన్వితుం డఖండయనుఁడు దా
త రసపమందు కడు వివే, కి రమణ నొప్పారు శేషగిరిరా వచటన్. 250

క. అతఁ డష్టావధానం బొకఁ, డతిముదమునఁ జేయఁజేసి యంచితగతిఁ బూ
జితులన్ జేసె నిరువురన్, వితతంబై పురిని గీర్తి వెల్లడిగాఁగన్. 251

క. బాదము వేంకటరత్నము, సాదరముగ రామశాస్త్రి యనియెడి యొక వి
ద్యాదయితువలన విని స, మ్మోదమ్మునఁ బిలువనంపి మొగి నిట్లనియెన్ 252

క. "అష్టావధాన మది యొక, కష్టము గా దెంచ దేని గావింత్రు కవుల్
కష్టము శతావధానం, బిష్ట మ్మది నాకుఁ జూడ నెన్నివిధములన్. 253

క. అది సేయఁగలరె మీ" రన, నిదివఱ కెన్నఁడును జేయ మెటఁ జూడము మీ
రిది గోరితి రిది చేయం, గఁడఁగుఁ దగ దటంచుఁ దెల్పఁగల మనవి నచల్.

క. అని నొడివి వ్యవధిఁగొని యిం, పుని మన బుద్ధికొక పెద్దపని గా దని, దైవ
నను "నింట గెల్చుగొని ర, చ్చను గెల్చుట" యెరిగేని సౌఖ్యం బిచ్చున్.

క. అని యప్పురమున కొకనై, పునఁ దగు నొక నారికేళభూజాతపుఁ దోఁ
పునఁ గల వృక్షమ్ముల మం, తనమున మనుజులని యెంచి తద్దయుఁ జేర్మిన్.

మ. అవియే గోరినరీతి నందొకఁడు పద్యంబున్ బదార్థంబు దా
ను విధింపన్ మతియొక్కఁ డద్దిగొని యందున్ బాద మొక్కండు చె
ప్పి విరామంబొనరింపఁ బైచరణమున్ వేఱొక్కఁ డాద్యుండు మూఁ
డవ పాదంబు చతుర్థ మింకొకడుఁ గా నాపద్యముల్ పూర్తిగన్. 257

క. విరచించి వాని నన్నిటిఁ, జెటియొక చరణమ్ము గాఁగ శీఘ్రఫణితిమైఁ
బరిశీలనముగఁ జదివి యు, పరిమిత సమ్మోదగరిమ భావం బలరన్. 258

కం. శతమునకఁ గాదిటులు దశ, శతమునకేనియును జెప్పఁజాలుదు మని ని
శ్చితచిత్తు లగుచు వీరలు, ప్రతినం బొనరించి రిటు సభకుఁ జని యెలమిన్.

చ. నిలిచి సహస్రపద్యములు నేర్పలరంగను సంస్కృతాంధ్రభా
షలఁ దగఁ జెప్పనేర్తు మని చాలఁ బ్రతిజ్ఞను బూననేర్తు, మే
మెలమిని నూఱుపద్దెముల నిక్కడఁ జెప్ప టదేమి లెక్కయా
నిల; వరబాదమన్వయనదీశసుధాకర ! వేంకటాభిధా ! 260

చ. అంతట నొక్కనాఁడు మహిమాఢ్యులు పండితులున్ ఘణిక్క లా
కాంతయశస్కులై ధనికులై తగు క్షీడరులున్ దదన్యులున్
బంతులు దీర్చి హెచ్చగు సభం బొనరించి శతావధాన మ
న్వింత గనుంగొనంగ మది వేడుక లెంతయుఁ బిచ్చలింపఁగన్. 261

తే. గీ. ఉన్నయంతట నూర్వ్వర కొక్క చరణ
మొక్కరు పఠించు నాలోన నుష్ణకిరణుఁ
డపరవారిధిదరి కేగె; నంత నచటి
బుద్ధిమంతులు కొందఱు ప్రోవుగూడి. 262

కం. ఇది యిపుడు పరిసమాప్తిం, బొడలుట ఘటియింప దిట్లపూర్ణస్థితిలో
పడలిన వీర లిరువ్వురును, బడపడి యోజించుకొం డుపాయం బేమో ? 263

కం. అని యా కాగితములఁ గై, కొని యందున్ "మధ్యమధ్యఁ గొన్నిటిఁ బూర్తిన్
బొనరించెదరే ?" యనఁటయుఁ, "బొనరించెద" మనిరి సభ్యపుంగవులలరన్.

కం. పదపడి "పది, పదునై, దిరు। వది, యొక్కటి, మూఁడు, నూఱు, పదునాలుగు, తొం
బది, యేబది, యాఱనుచున్, మొదలున్ దుద లేక యడుగ మొదలిడి రెలమిన్.

ఆ. వె. వరుస లేదు, మున్ను పంక్తిని గూర్చున్న
వారు లేరు; బుద్ధిబలమొ, లేక
దైవబలమొ కాని తత్తచ్చరణపూర్తి
సలిపి మించి రెల్లజనులు మెచ్చ. 266

కం. అంత సభవార లెల్లర, నంతానందంబు కలిమి నాహారవ మా
కాంతములు నిండఁ దచ్చర, ణాంతమ్ములు సోఁక మ్రొక్కి యని రిప్పగిదిన్.

కం. ఓయనఘులార ! నరనా, రాయణు లనవలయుఁ మిమ్ముఁ బ్రాకృతు లిట్టుల్
సేయఁగ నేర్తురె ! యింతటి, ప్రాయమ్మున కింత విద్దెఁ బడయఁ దరంబే !

వ. అని "యవధానం బిప్పుడ. యనుమానము లేద పూర్ణమయ్యె మఱియుం ద క్కిన పద్దెమ్ముల పూర్తికిం, బనిం గొని సభ రేపు మరలం బచరింపపలెన్. 269

ఆ. వె. మనుజమాత్రుఁ డేని మఱపు ఘటిల్లుట
యన్యులైనవారి కబ్బు పెట్టు
లనుడు హస్తతాళమాహారవంబును
ఒక్కటిల్లె సభను దిక్కులురుల. 270

వ. నాంటికి సభ సరి, మఱి యా, నాంటికి నేడవ దినమ్మునన్ సభ యీలో మాటికి దోసమ్ముల మది, పాటించెడివారితో వివాదము నెసంగెన్. 271

తే. గ. సెంపరాల వేంకటశాస్త్రి వెనుక మున్ని
డివరమండలి సభలోం గడింది శత్రు
నగుటం దా నాసభకు రాక యాత్మజుల ని
రువుర నంపించె వార లిరువురు పేంక. 272

వ. ఏంబదిమూండవ చోటను, నేంబది నాలుగవ చోట నెక్కెట్టలో దు ర్ధిబహుళతం దప్పులయం, దే బుద్ధి నిగిడ్చియుండి తేంకువకలిమిన్. 273

తే. గీ. ఒక్కండు డుపజాతి, వంశస్థ మొకండుం గోరి;
రందు భూపుత్రి పెండిలి యాద్యవృత్త
మందు, రెండవ వృత్తమునందుం గాకి
నాడలోని ద్విజుల వర్ణనమును వలయు. 274

ఆ. వె. అందు మధ్యమధ్య నడిగిన ప్రశ్నమ్ము
లందుం బడియె మొదటి దక్కతమునం
బూర్ణమగుట దానిం బోరింబోరి వేఱొక్క
కాగితమ్మునందుం గలయ వ్రాసి. 275

వ. తన తండ్రికిం జూపిన నా, యన యాశ్లోకమ్ము* చూంచి యది యుపజాత్యా ఖ్య నెగడు వృత్తము గాదని, యును వర్ణ్యము తప్పినదనియును నెంచి వెసన్-

---

* శ్లో. ఏనా మనూనాకృతి భాసమానాం
మత్పుత్రికాం తే ప్రదదేహి జాయాం
తథాచ కించిత్తు వదామి సంజ్ఞా
శాస్త్రం త్వయైషా విధినేవ మాన్యా.

క. వెనుకటి వైరమ్మును దీ, ర్ప నిదియ సమయం బనుచు సభానాయకుఁడై
తనరెడి వేంకటరత్నముఁ, గనుఁగొని పరిహాస మెసఁగఁగా నిట్లనియెన్. 277

తే. గీ. అహహ ! మీరు చేయించు శతావధాన
సభకు మావాఁడు వచ్చి యచ్చటి దటంచు
శ్లోక మొక్కటి తెచ్చినఁ జూచినాఁడ
వృత్తమును వర్ణ్యమును దోషవేష్టితములు. 278

క. అన "వారి యెదుట మీ రి, ట్లనినన్ వా రిందు కేమి యందురొ ! మాయొ
ద్ద ననిన గుణదోషమ్ములు, గనుఁగొన మా కంత శక్తి గలదే ? చెపుఁడా !"

తే. గీ. అనిన "భయమేమి మీదు సమక్షమంద
వారితో నేను వాదింతు వారిఁ బిలువ
నంపుఁ డొకమా" యటన్న నయ్యలఘుఁ డట్ల
కాక యని సమ్మతించి యొక్క దినమందు. 280

క. తిరుపతి వేంకటకవులన్, ద్వరమెయిఁ బిలిపించి "మీకవనమున దోసఁగుల్
దొరలెనఁట! వింటిరే? మా, పురిఁ బండితులందు, రిదియు బొంకో, నిజమో!"

చ. అనవుడు "నెంతవారికిని నబ్బు దోసంగులు; దానికేమి, మే
మన నొక లెక్కయే ! కవనమల్లుట కష్టము, దానిలోన నె
క్కొని కడునాశుగాఁ గవితగూర్చుట కష్టము, దానిలోన విం
త నియతు లొప్పఁగా శతవధానము సల్పుట మేటికష్టమౌ. 282

క. ఆరయ నవధానంబున, నేరికి దోసంబు లబ్బవే ధ్రువ మిం దె
వ్వా రెయ్యెడ దోసంబె, క్కారణమున నున్నదనిరొ కనుఁగొను టొప్పున్."

చ. అనఁ బ్రతిపక్షి యిట్టులను "నక్కట మీ రుపజాతి యంచుఁ జె
ప్పిన దుపజాతి గా, దచటఁ బేర్కొను వర్ణ్యము సీతపెండ్లియే
యను నెటు ? లేరిదేనియును నా" నన ; "సీతఁడు తప్పుఁద్రోవఁ బ
ట్టె" నని హృదంతరంబునఁ గడింది ముదం బెసఁగన్ గవీశ్వరుల్. 284

తే. గీ. "మొదల వృత్త మేకారణమ్మనను దప్పు
చెప్పుఁ" డన "నుపజాతిని జెప్పుచో ను
పేంద్రవజ్రేంద్రవజ్రాఖ్యవృత్తపాద
ములకు సాంకర్య మది సమముగను వలయు. 285

క. "ఏనా" మను శ్లోకమ్మున, నీనియతికిఁ దప్పి మీర లెక్కఁదనరో సం
ధానించితి రొక పాదము, పై నెల్లయెడల నుపేంద్రవజ్రాకృతిగా. 286

తే. గీ. అని "మహాకవికాళిదాసాత్మరచిత
మగు కుమారసంభవమున నాదిపద్య
"మస్తి" యనునది ఘటియించె నదియు మీరు
చదువలేదొకో!" నావుడుఁ జక్కఁ నగుచు. 287

తే. గీ. ఇట్టు లని రవధాను "లేమేమి మేము
చదువలేద మీరనిన పుస్తకము నమ్మ
హాకవికృతంబ రఘువంశ మందు రెండ
వదియయిన సర్గమున నాద్య మరసినారె? 288

క. దానికిని దీనికిని వ్యా, ఖ్యానం బొనరించె నొకఁడె; యదియును నిదియున్
మానుగ "నుపజాతులె" యని, తా నచ్చట లక్షణంబు దగ లిఖియించెన్.

క. కనుఁగొనుఁ" డని చూపిన నె
ట్టన నది తాఁ గాంచి "యక్కటా! యిది తప్పం
దునె? యేమనినన్ మనకున్
బనుపడు నిట జయ" మటంచుఁ బలుకకయుండెన్. 290

ఆ. అంతఁ గవులు పల్కి "రావృత్త మీవృత్త, మెంతమాత్రమేని యేకమయిన
సత్కవీశ్వరు "లుపజాతి" యటందురు, దీని లక్షణంబు తెలిసికొనుఁడు. 291

క. అనవుడు "నిది ముఖ్యం బని, యనుకొనకుఁడు దీనికిన్ సమాధానము చె
ప్పిన సంతోషించెద వ, ర్ణ్యనియతి సీతావివాహ మగునే? చెప్పుఁడా" 292

క. అనవుడు సభవారలు "మీ, కు నపజయం బిందు మొదలఁ గూరెనొ లేదో
వినిచి పయికిఁ జను టుచితం" బన నాయన మాఱుపల్కఁ డపజయమగుటన్.

తే. గీ. అంతఁ గరతాళరవము మిన్నంటె; నది జ
యాపజయసూచకంబయ్యె ననుగుణముగఁ
గవులు మఱి యిట్లు పల్కి "రేకారణమునఁ
గాదు సీతపెండిలి" యనఁగా నతండు. 294

క. "ఈ నాపుత్రి నొసఁగెద న, నూనాకృతిభాసమాన నొగి భార్యగ ని
ద్దానిఁ దగ నేలుకొ" మ్మని, దీనికి నర్థంబు తేటతెల్లము గాఁగన్ 295

క. ఇది సీతాకళ్యాణా, స్పద మగు టెటు లెపని కొమిరె పరిణయమే ని
య్యది కాకయుండు టెటు లౌ, క, పదమును దద్బోధకంబు వలులదు దీనన్.

క. అన "వ్యాకరణం బది మీ, కు నొకింతయు రాద; తెలిసికో శక్యమె దా
ని నెఱుంగక యీశ్లోక, మ్మునఁ గల యర్థంబు మిమ్ముబోంట్లకు నెందున్.

క. అని "సీతా" మన నర్థము, వినుఁ డింక నకారమునకు విష్ణు 'విన' యనం
గను భర్త సమాసము చే, సిన లక్ష్మీవాచకత్వసిద్ధియుఁ గలుగున్. 289

సీ. అల్ల లక్ష్మికిఁ దండ్రియగు సముద్రుం డాపె నీయకమున్న తా నెనసె విష్ణు
నా మీఁద రుక్మిణి యగునప్పు రాక్షసవిధిచేతఁ గృష్ణుండు పెండ్లియాడె
నుభయత్ర విహితమైయొప్పు కన్యాదాన మనుఘటింపకయుండు టభిమతంబు
పరిష్కృతపద్యమ్మునఁ "బ్రదదే" యను పదంబు దానవాచకము యి తనయకతన

తే. గీ. నెప్పుడుగాని లచ్చిని దాన మెవ్వఁ డిచ్చె
నయ్యాదియ దీని కగు లక్ష్య మదియుఁ గేవ
లము లభింపకయున్కి నాలక్ష్మి ప్రకృతి
గాఁ గలుగు "సీత" యను నర్థగతి లభించు. 290

*క. సీతను రామున కొసఁగిన, దాత జనకుఁడగుట నిది యతని వాక్యం, బీ
సీతయు రుక్మిణిదక్కమ, శ్రీతరుణిగఁ బుట్టె? లచ్చి, యేర్పడఁ జెపుఁడా!

తే. గీ. అదియుఁగాక మీ చెప్పిన యర్థమేని
యొప్పు "సేతా" మని పచింప నెప్పగిది నె
ఱుంగు? వ్యాకరణంబు నెఱుంగని నరుఁ
డిట్టి గోప్యము, లిఁక నది యెట్టులనిన. 301

క. ఒక పని సేయఁగ నెద్దా, నికి గ్రహణం బింక నొక పనిం జేయఁగ దా
నికి గ్రహణంబేనియు దా, నికి సేనాదేశ మొదవు నిక్క మెఱుఁగుఁడీ. 302

క. ఈ నూఱు పద్యములు నొక, దానికి నొక్కండుగాక తనయకతన ని
చ్చో "సన్యాదేశం" బెటు, కా నాద్యంబగు పదంబునం దటిఁగితిరే. 303

ఆ. వె అదియుఁగాక యుత్తరార్థమ్ము మీకన్వ
యించెనే? పచింపుఁ డెవరి నేనిఁ
గొల్చి కొన్నియేండ్లు కొండొకవ్యాకర
ణంబు చదివికొనుఁడు జ్ఞానమబ్బు 304

---

* శ్లో. "రాఘవత్వేఽభవత్సీతా రుక్మిణీ కృష్ణజన్మని" అని విష్ణుపురాణవచనము

చ. అన నరసింహశాస్త్రియు మహామహుఁడౌ నల రామశాస్త్రి త
క్కిన మతికొందఱు "న్నిజ మొగిన్ గన కట్టు లితండు పల్కెరా"
దనియుఁ "గవీంద్రుభావ మది యారయరా" దనియున్ వచించి "యా
య్యనఘుఁడు పెద్దవాఁ" డనుచు నప్పటికిన్ దగుమాట లాడుడున్. 305

క. విని సైఁపక "యిది యెంతే, నిని గ్లిష్టము దీని కొప్ప నేర్తురె? బుధు" లం
చును వారల నెదిరించిన, ఘనుఁడగు నల రామశాస్త్రి కడుఁ గోపమునన్.

తే. గీ. కాంచి 'యాశుగాఁ జెప్పెడి కవనమునకుఁ
గ్లిష్టతాదోష మెందున లెక్కసేయ
రెన్నఁడేనియుఁ జెప్పితివేమొ! యొక్క
పద్దెము వచింపు మది యెంత పటిమ గలదొ. 307

క. అనవుడు 'విను మియ్యదియే,' యని వేంకటరత్నమునకు నాహ్లాదము నె
క్కొన మున్ను చేసియుంచిన, తనపద్దెము చదువఁగా నతం డది వినియున్.

తే. గీ. అందు "వర్ధిష్ణువృద్ధి" యటన్న పదము
శబ్దశాస్త్రవిరుద్ధము శ్రవణములను
మూసికోవలె నని దక్క బుధులు నట్లై
యనిరి సభ్యులు నగిరి "వహ్వా" యటంచు. 309

తే. గీ. అంతఁ గరతాళములు సభయందుఁ జెలఁగ
దానఁ బ్రతిపక్షి కెంతయు దైన్య మొదవె
నెదుటి శక్తియుఁ దమశక్తి నెఱుఁగనట్టి
వార లవమానమును బొందువార లెందు. 310

తే. గీ. అవల నవధానపూర్తికై యఖిలజనులు
గూడి సభసేయుటయు మును గూరుచున్న
రీతి యెల్లను మాఱె; నేరీతిఁ బూర్తి
నేసిరో? యది యెవ్వరు సెప్పఁగలరు. 311

క. 'తలక్రిందుగఁ జెప్పంగా, వలె నిఁక నా' కనుచు నొకఁడు వలుకున్ 'మఱి మీ
రలె చెప్పఁడు నాచరణం, బు' లనుచు వేఱొకఁ డొకరినె పూర్తిని గోరున్.

తే. గీ. వారి కోరికలెల్ల నవారితగతిఁ
గైకొనుచుఁ బూర్తిసేసి రక్కవు లిరువురు

చెఱియొక చరణము వరుసఁ 'జిత్రి' మనుచు
నెల్లవారు నక్కజపాటు నెనసి మెచ్చ. 313

క. ఆనాఁటి సభకు వచ్చిన, మానవుల గణింప శక్యమా ? కేవల మం
భోనిధికిఁ దుల్యమై తత్, స్థానంబగు పాఠశాల తద్దయు నెగడెన్. 134

తే. గీ. సంస్కృతాంధ్రమ్ములం దిటు సమముగాఁగ
నూఱు పద్యమ్ములు రచించి నొడువుటయును
సభ్యు లెల్లరు నానందసాగరమున
మునిఁగి తేలిరి కరతాళములు సెలంగ. 315

క. నాలుగు నూటపదాఱులు సేలువు లొకరెండు మేల్మిచేలమ్ములు మే
ల్మాలిక లత్తరువును దాం, బూలము మున్నగనొసంగి మ్రొక్కు లొసఁగియున్.

ఆ. వె. "పుట్టి బుద్ధియెఱిఁగి, యిట్టి కవీంద్రులఁ జూడలే" దటంచు సూక్తు లలరఁ
గా నుపన్యసించి పై నశ్వశకటంబు, కడు నలంకృతమ్ముగా నొనర్చి.

తే. గీ. అందు నిరువుర నుంచి యానందగరిమ
మొలయ నూరేగఁజేసి రయ్యూర మఱియుఁ
గొన్ని యష్టావధానముల్ కొంతమంది
గేస్తు లొనరింపఁజేసి రుత్కృష్టఫణితి. 318

చ. తిరుపతివేంకటేశకవిధీరు లిటుల్ యశ మర్థమున్ గడిం
చి రమణ శిష్యయుక్తముగఁ జేరి గురు న్నతులాచరించు న
ప్పరమగురుండు దీవన లపారముగా నిడి సంతసించె; నే
గురునకు శిష్యవృద్ధి మదిఁ గూర్పకయుండు నపారమోదమున్. 319
ఖర సం॥ మార్గశీర్ష బ ౧౦ సో॥ నందన సం॥ పుష్య శు ౧౩ వ॥

—: కుజునిలో రాహ్వంతరము :—

తే. గీ. అంత గురుసన్నిధిని బూర్వమట్ల చదువు
చుండ రాహ్వంతరము వచ్చె నోలిఁ గాళి
కాసహస్రమ్ము మొదలిడి కవనపటిమ
మెంతయు నెసంగ రచియించు టిందుఁ గలిగె. 320

క. కవితయుఁ విద్యయుఁ సమముగ, నవిరళగతి జరుగుచుండు నవసరమున వీ
రవధానపర్యటనమున, కు వెడలి యల కోనసీమకుం జని రెలమిన్. 321

క. అట నగ్రహారములలోఁ, బటుమతి నష్టావధానపటిమమ్మున ది
క్తటయశులఁబండితుల నె, క్కటి మెచ్చించుచును మేటికానుకలు గొనుచున్.

తే. గీ. కౌశికాతీరమెల్లను గలయఁదిరిగి
యేపునం బొల్చు నల యనులాపురంబు
చని యచటఁ గాకినాఁడరీతిని శతావ
ధాన మష్టావధానంబు దగ నొనర్చి. 323

క. బంగారపుఁ బతకములు మె, ఱుంగారెడి సేలువులు సరస నూటాఱుల్
రంగారు పద్దెములు కా, న్కఁగొని రాయూర నలరు ఘను లొసఁగఁగన్.

తే. గీ. అంత గురుసన్నిధికి వచ్చి యాస్థ నుండు
నెడల రాహువు దేహార్తి నిడి గతించె;
నాపిదప దేవతాగురుఁ డరుగుదెంచి
కొంతకాలమ్ము చదువొడఁగూర్చి పిదప. 325

వందన సం॥ పుష్య శు ౧౩ సొ॥ విజయ సం॥ మార్గశీర్ష బ ర వ॥

—: కుజునిలో గుర్వంతరము :—

తే. గీ. ధాతురత్నాకరము పూర్ణదశకుఁ దెచ్చి
పిదపఁ గాళీసహస్రిమ్ము విస్తృతమ్ము
గాఁగఁ జెప్పించి తన్మధ్యకాలమందుఁ
జోరబాధయుఁ రుజయును జొనిపి మఱియు. 326

క. వ్యాకరణమహాభాష్య, స్వీకృతికిం జొనిపి పిదప శిష్యులతోడన్
శ్రీకరమగు నేలూరికి, నై కదలంజేసె ద్రవ్యమార్జనసేయన్. 327

తే. గీ. అచట నొండొక్క యవధాన మాచరింపఁ
జేసి కొండొక విత్తసంసిద్ధి గూర్చి
బందరుపురమ్మునకుఁ బంపి ప్రబలధనను
చేలరాంకవసంసిద్ధి చేసె నచట. 328

చ. తిరుపతివేంకటేశ్వరుల దివ్యకవిత్వరసస్రవంతి బం
దరుపురసజ్జనప్రకరతామరసాకరపూర్తిచేసి దు
ర్భరమయి యంతఁబోక వ్రతిరథ్యము దానయి యాదివాకర
స్థిరత వహించెఁ దత్ప్రవిశేషము లెంతయు నేని వర్ణ్యముల్. 329

తే. గీ. అచటి విందులు సభలు గానామృతంపుఁ
జవులు నాటకములు విశేషములు తెలుప
నలవి యెన్నఁటికేనియుఁ గలుగఁబోదు
దాని కయ్యది సాటి నాఁ దగు నిజంబు. 330

కం. శుకరంభాసంవాదం, బొకటియు మఱికొన్ని వచనయుక్తమ్ముగు ప
ద్యకదంబము గలిగిన నా, టకములు నాటకుల కచ్చట నొసఁగి రెలమిన్.

కం. అచ్చటి నాటకు లెల్లరు, సచ్చరితులు సత్కులజులు సాధూద్యోగుల్
నిచ్చలు వినోదముల కు, ద్యచ్చరితమ్ములను నాడునట్టి గుణాఢ్యుల్. 332

తే. గీ. మఱియు నచ్చట విప్రసన్మాన మొందు
గాక హూణసమ్మానంబు గల్గెఁ దలఁచు
నాత్మభాషలలోన వ్యస్తాక్షరి వచి
యించుకారణమున వారి కెసఁగె ముదము. 333

సీ. 'ఆసెబిసం' టను నాఖ్య నొప్పు హూణ విదుషికి శిష్యుండు విదితయశుఁడు
"సి. డ్బ్లి. వి. యొడ్జి" నాఁ జెలఁగు హూణుం డొక్కఁ డయ్యెడ కరుదెంచి
యచటి సభల
సంగతి విని కని చాతురీగరిమకు మెచ్చి పత్రికయిచ్చి మేటిగ నుప
కృతి సేయనెంచి "మీ రీడిసెంబరు నెల నల చెన్నపురి నడియారునందు

తే. గీ. జరుగు సభ కేగుదెంచిన సంతసింతు
ననుచు నానవాలునకయి తనదు చిత్ర
పటము నొండిచ్చి చనియె నప్పటము తమ స
మీపమున నుంచికొనిరి వీ రేగునిచ్చ. 334

కం. పదపడి బందరుపురమును, వదలి గురునివాసమునకు వచ్చి యచటఁగొ
న్ని దినమ్ము లుండి యితఁడు తి, నదుప్రోలికి నరుగునంత నవరాత్రమ్ముల్.

కం. కదిసిన నంబాపూజన్, ముదమలరన్ సలిపి గానమున కుపయోగా
స్పదమగు హరికథ యొక్కటి, మృదుమధురంబైన శైలి యెసఁగ రచించెన్.

కం. అది దైవవశముకలిమిఁ ద, నదగు భవిష్యచ్చరితమునకు సూచకమై
పొదలెన్ లీలాశుకులీ, ల దగన్ దద్వాచ్యమై యలవడినకతనన్. 337

చ. ఇది యిటులుండఁగాఁ బిదప నిల్వ్వడి దేశికునొద్ద కేఁగుచోఁ
సదనముఁ గట్టికోఁదగిన చక్కని స్థలమెందు బ్రాహ్మణా
స్పదమగు "నింజరం" బనెడి పల్లియఁ జిక్కె; ననంతరంబు మే
లొదవఁగ బ్రహ్మసద్గురునియొద్దకు నేగి కలార్థియై తగన్, 338

క. తిరుపతియుఁ దాను బరమా, దరమున భాష్యంబు కొంతవఱకుఁ జదివి బం
దరులో "రెడ్డి" చెప్పిన. తతి యగుటయుఁ జెన్నపురికిఁ దరలి రిరువురున్.

తే. గీ. తరలి ధూమశకటము సాధనము గాఁగ
నప్పురవరమ్ము సొచ్చిదివ్యమగు నొక్క
సౌధరాజమ్మునందుఁ బొసఁగ వసించి
వంటపూటిల్లు భోజనవసతిఁ జేసి. 340

క. వసియించి కొన్ని దినములు, బస గేస్తుల సాయమెలయ బయలువెడలి యిం
పెసఁగు 'నడియారు' చనుటయుఁ బొసఁగెన్ దమ్మనినహాలాణపురుషుఁగనుటయున్.

ఆ. వె. అంత నతఁడు గాంచి యాదరమున మించి
సభ జరుగు దినమ్ముఁ జక్కఁ దెలిపి
యంతవఱకు జగ్గికగు ధనం బిచ్చియు
"బస మఱచ్చుట" నని పలుకుటయును. 342

క. అమ్మయమ్మ గృహమ్మునఁ, గమ్మగ భోజనము చేసి కడు వేడుకమై
నిమ్మగ వాళమువారి గృ, హమ్మున వసియింతు మేము హాయి రయిలగ్వన్.
క. అని చెప్పి పిదపఁ బట్టణ, మునకుం జని కొంత కాలమును గడిపినఁ దాఁ
జను దెంచె సభాదిన మొ, య్యన నడియారునకు మరల నరిగి యిరువురున్.

తే. గీ. ప్రమదమున నుండుచోఁ హాలాణభాషయందుఁ
బరిచయము గల్గువార లపారముగను
నెన్నియో దేశములనుండి యేఁగుదెంచి
రట నుపన్యాసమును వినునాస్థఁ జేసి. 345

సీ. అంత లండనునుండి 'ఆనెబిసెం' టను దొరసాని యటకు హిందూమతోప
యోగమ్ముగా 'లెక్చి' రొసఁగఁగ నేతెంచి సభచేసి శాస్త్రవిశ్వాసమెలయ
నెవ్వ రే మడిగిన నెలమి నుత్తరమిచ్చి భాషాసతిని మించు పటిమ మెఱసి
యన్ని మతమ్ములకన్న హిందూమత 'మెంతయు వర' మని యెన్నియో ప్ర

తే. గీ. మాణ్ణములు చూపి సభలోని మానవులకు
నపరిమితమోదమును గూర్చి, వహవా ! యాపె
శక్తి 'యిద మిత్థ' మని చెప్ప సాధ్యమగునె !
ఫణిపతికినైన నల బృహస్పతికినైన. 346.

తే. గీ. ఆపెతో "యెడ్జి" వీరు శతావధాను
లనుచుఁ జెప్పిన నెంతయు నాదరించి
కొంత పీలిచ్చి యొకనాఁడు సంతసమునఁ
జూచె నష్టావధానవిస్ఫూర్తి నాపె. 347

తే. గీ. చూచి 'మా దేశమున నిట్టి ధీచతురత
మృగ్య' మని చెప్పి పత్రిక యిచ్చి నూఁటు
లార్లు బహుమాన మిడి కడు నాదరించెఁ
దక్క సభ్యులు మిగుల ముదమ్ము గనిరి. 348

వ. ఈ రాజధానిలోఁ గల, వార లితరరాజధానివాసులును సభా
స్తారులఁట ! తత్సభా వి, స్తారము వచియింప నేరి తరమగు నెలమిఁ. 349

తే. గీ. అట్టి యాపె సమ్మానమ్ము నంది వేంక
టగిరి సంస్థానమున కేగుటయును శనియు
నంత సన్నిహితుం డాయె నప్పరమునఁ
బట్టె నొకకొన్ని దినములు వ్యర్థముగను. 350

విజయ సం॥ మార్గశీర్ష బ ౮ మొ॥ జయ సం॥ పుష్య బ ౧౨ వ॥

—: కుజునిలో శన్యంతరము :—

తే. గీ. అందు నల్వురు రాజు లయ్యానఘులెల్ల
దాతలైనను నెక్కుడు దాత యనుచు
ముద్దుకృష్ణయాచేంద్రభూపుని నుతింతు 351
రతనియెడ బట్టుకవి యొకఁడలరుచుండు.

తే. గీ. ఇందు శ్రీ రాజగోపాలకృష్ణయాచ
విభుఁడు జ్యేష్ఠుం డితం డంత వితరణమున
ఘనుఁడు గాకుండియును నాంధ్రికవనమందు
మంచిచెడ్డలు కనిపెట్టు మర్మవేది. 352

తే. గీ. తక్కుఁగల యిర్వురును భ్రాతృదాతృతాను
సరణము గ్రహించి తద్దృష్టానుసరణమును వ
హించువారలు వేంకటకృష్ణయాచ
వేణుగోపాలయాచాఖ్య వెలయు ఘనులు. 353

ఆ. వె. అందుఁ బెద్దవిభున కర్జీ నొసంగిన
నతఁడు పద్యసరణి నలరు దానిఁ
గాంచి దర్శనంబు గా దిప్పు డని రూపి
క లొకకొన్ని పంపి గారవించె. 354

తే. గీ. మద్దుకృష్ణయాచేంద్రు సముఖమునకును
బంపినట్టి యర్జీ కల బట్టుసుకవి
గ్రామమున లేకయుండిన కారణమున
'నస్తి' యని 'నాస్తి' యనియుఁ రాదయ్యె బదులు. 355

క. అట సత్రమ్మున భోజన, మఁట! కందయుఁ జేమ దక్క నన్నం బట లే
దఁట! యా భోజనమును దు, ర్ఘటమఁట! తత్స్వప్టచంబు కనితీరవలెఁ.

క. ఒకనాఁడు సత్రభోజన, మొకనాఁడు స్వహస్తపాక మొకవింత సుఖ
ప్రకటనమొనరింపఁగ నాత్మకు విసువుజనించి యచోటు వదలి రయమునఁ.

క. నెల్లూరు చనుటయును నట, నెల్లరుఁ గడు గారవించి యింపుగ సభ న
త్యుల్లాసమ్మునఁ బొనరుప, జిల్లాజెడ్జియును దద్విశేషము వినియెఁ. 358

క. విని యాతం డొకరోజున, ఘనమగు సభ నొకఁడు గూర్చి కాంచియు నింతిం
తనరాని ముదముఁ గని విం, దు నొకం డొనరించెఁ జేర్మి తోరముగాఁగఁ.

క. పురిఁగల యుద్యోగుల నె, ల్లరఁ బిలువంబంచి విందు లక్షణయుతమా
సరణి జరిగించి పరమా, దరమున బహుమాన మిడి ముదం బెదఁ బొదలఁ.

తే. గీ. యోగ్యతాసూచకంబగు నొక్క పత్రి
మొసఁగెఁ బదపడి యాపురినుండు సుజను
లెల్ల విందుల నొనరించి యెంతయేని
గారవించిరి ధనలబ్ధి తోరముగను. 361

క. లీలమెయి గంటలోపల, మూలస్థానేశ శతకమును జేసి కళా
లోలురగు సుధీశులచే, బాలసరస్వతు లనంగఁ బరఁగిరి యచటఁ. 362

క. ఇంకొకటి వీరలకుఁ గల, కింకవిగజసింహబిరుదు కేవలము స్వద
త్తాంకము; విద్వత్కవ్యా, ద్యంకములకు దాత లితరు లని యెఱుఁగఁదగున్.

క. ఇప్పరి నష్టావధానము, లెప్పు డెవరుఁ జేయఁదగని యేర్పాటులతో
నొప్పె నొకొక్కకవర్ణము, చెప్పుట నియమంబు కవిత చెప్పెడిపట్లన్. 364

క. చేలము లాభరణమ్ములు, చాలినద్రవ్యమ్ము సభల సంపాదన కాఁ
గా లేచి యుండెడకుఁ బోఁ, గా లో నూహించునంతఁ గడు వినయమునన్.

క. ఉత్తర మొక్కటి మిత్రుం, డిత్తెఱఁగున వ్రాసె 'మీర లేగిన మఱునాఁ
డుత్తరగుణుండు ముద్దుకృ, ష్ణోత్తముఁ 'డరిగిరె?' యటంచు నొగిఁబలికెఁజుఁడీ.

తే. గీ. బట్టుకవి యట ముఖ్యుఁడై పరఁగుకతన
నతనితోడ యోజింపక యవనిపతియుఁ
గవుల సమ్మాన మొనరింపఁగడఁగఁ డతఁడు
వచ్చె, వచ్చినతోడన వార్త నంపె.

ఆ. వె. వార్త నంపినంత వారలు నిన్న నె
ల్లూరు వోయి రనియు నొక్క మాస
మునకు మరల మీ సముఖమున కరుదెంతు
మనుచు నొడివి రనియు నంటి మేము. 368

క. నెల్లూరిలోన మీకున్, జిల్లాజెడ్జిప్రభృతులు సేసిన బహుమా
నోల్లాసంబులు మాప్రభు, వుల్లమలర వినియె నిదియు నుపయోగ మగున్.

సీ. అదికాక పెద్దరా జాత్మరాజ్యం బెల్లఁ దమ భావుకుండును దాతృతాది
గుణగరిష్ఠుండును గోవిదుండును రాజఋషియును సత్యవర్తియును నైన
చెలికానికులవార్ధిశీతకరుండగు గోపాలరాయని గోపనమున
నిడి తాను గాశికి నేగె; నీ గోపాలవిభుఁడు పండితుఁడన్న విడువఁ డెపుడు

తే. గీ. కాన మీర లీ నృపవరుకాలమంద
యిచ్చటికి నేగుదెంచిన హెచ్చుగాఁ ద
టస్థమగు గౌరవము వేంకటగిరినృపతు
లెల్ల నీతనికి విధేయు లింతనిజము.'' 370

క. అని వ్రాయుటయును దత్క్షణ, మున ధూమశకటము నెక్కి ముదమున నటకుం
జని రిర్వురు గోపాలవి, భుని దర్శనమయ్యె సులభముగఁ జనుమాత్రన్. 371

తే. గీ. అంతగోపాలవిభుఁడు సహజకలావి
శారదుండగుకతనఁ దచ్ఛక్తిఁ గాంచి
మెచ్చియవధాన మొక్కటి మించుగతి ర
చింపఁగాఁజేసి గారవించి యిటు లనియె. 372

క. ఏనంతద్రవ్యవంతుఁడఁ, గా నిప్పని కిది బహుమతి గాఁదగునె? ధనా
నూనులు మర్త్యులకు లే, మైనను మీ కీ సమర్థు లది నేఁ గూర్తున్. 373

క. అనిపలికి నూఱు లాఱులు, ఘనరుచిఁ దగుభూషణములు గానుక లొసఁగఁ ద
క్కిన పండితులును ఘటరా, జును బద్యమ్ములు రచించి స్తుతియించి రొగిన్.

క. ఆమీఁద ముద్దుకృష్ణయ, భూమీరమణునకుఁ జెప్పఁబోవుటయు నతం
డామోదింపక యిట్లను, మోమోటము విడిచి గోపభూమీపతితో, 375

క. "వీరలు మన కర్జీ నిడి, వారక మనసెలవుగొనక వడిఁ బోయిరి నె
ల్లూరి కటుగాన నిఁక నే, వీరలసభఁ జూడ నంత వీఱిఁడినొక్కో!" 376

క. అన గోపావనిపతి చ, క్కని యుక్తుల నతని మనము గఱఁగించి యొకిం
తన సుముఖుఁ జేసి సభ నే, య నిశ్చయముగొల్పె నతని యావృత్తి యనదే!

తే. గీ. అప్పు డెట్టులో యొప్పి యయ్యవనిభర్త
యటు లొనర్పక మిషలఁ గాలాతిపాత
మాచరించుడు గోపాలుఁ డర్జి యొకటి
పద్యములతోడఁ గూర్పించి పంపఁజేసె. 378

క. ఆపద్యమ్ములు మృదులము, లై "పృథ్వీపతులు కవుల కతి గౌరవమున్
జూపవలయు" నను సంగతి, యేపుమెయిన్ బోధసేయు నెయ్యెడఁగనినన్.

ఆ. వె. పిదప ముద్దుకృష్ణపృథివీంద్రుఁ డొక సభ, చేసి రెండునూర్లు సేలువులును
నొసఁగి గౌరవించె; వెస నంతఁజనుదెంచెఁ, బెద్దవిభుఁడు శాశివిడిచిపురికి.

క. వచ్చినఁ బ్రసంగవశమున, నచ్చటి వారెల్ల వీరి యవధానములన్
హెచ్చుగ నుతియించుట విని, పొచ్చెము లేనట్టి కూర్మి పొలుపున నొకటన్.

క. తనయంతన పిలిపించి సు, జనహితముగ సభ నొనర్చి సంతోషమ్మం
గని తమ్మునిబలెఁ దానును, బొనరిచె గౌరవము గోపభూపతి యలరన్.

ఆ. వె. అన్న సభకు వచ్చి యరసిన వేంకట, కృష్ణయాచవిభుఁడు కేవలాద
రమున నన్నరీతి రాంకవాదిక మిచ్చెఁ, దదవరజుఁడు నట్ల తనిపెఁ గవుల.

సీ. ఆమీఁద గోపాలభూమీశుతోఁ దిరుపతివేంకటేశ్వరు పర్వతమ్ము
చూడఁగా నేగి యచ్చోఁ గొన్నినాళ్లుండి యాతనికిఁ బ్రధానమౌ తిరూరి
కటనుండి చనియు నచ్చటఁ గొన్నినాళ్లుండి సెలవుగైకొని మీఁదఁ జెన్నపురికి
నరిగి రెంటాలాన్వయజు సుబ్బరాయనిఁ గని యవధాన మొక్కఁడు చేసి

తే. గీ. తత్సహాయమ్ముఁ గొని యటఁ దగినయెడలఁ
గొన్ని యవధానము లొనర్చుకోర్కి నున్న
యంతఁ దిరుపతిశాస్త్రికళ్యాణమహము
దరి కరుగుడెంచుటయుఁ బ్రస్తుత మటఁ గదలి. 384

తే. గీ. మరల రావచ్చు నని యెంచి తిరుపతియును
వేంకటేశుండు నాత్మీయవిషయమునకు
నేమముగ వచ్చి రానందసింధుమగ్ను
లైరి తలిదండ్రులును నుపాధ్యాయవరుఁడు. 385

తే. గీ. అవల యానాముపురమున కతిసమీప
మైన యల క్రొత్తపల్లెలో నయ్యెఁ బెండ్లి
మేళతాళమ్ము లెల్ల సమీప మగుట
యానమున నుండియే యట కరుగుదెంచె. 386

చ. జరిగె వివాహ మద్భుతరసప్రసరత్కలకంఠకంఠభా
స్వరతరుణీమణీనటనసంగతమంగళవాద్యఘోషవి
స్ఫురితదిగంతశాగతవిశుద్ధచరిత్రధరాసురాధిరా
జరుచిరమంగళశ్రుతిరసప్రథితప్రమదప్రదమ్ముగన్. 387

క. శ్రవణానందాహ్వయకా, వ్యవిరచనకు వలయునంత బహుళమ్మగు వ
స్తువు తిరుపతి పెండిలిలోఁ, గవి వేంకటశాస్త్రి కబ్బెఁ గవితకుఁ దోడవై.

సీ. శ్రీమహాలక్ష్మీవిశిష్టుఁ డానయశాలి శ్రీమహాలక్ష్మీ విశిష్టుఁ డితఁడు
నీలాచలాదరాన్వితుఁ డాచమత్కారి నీలాచలాదరాన్వితుఁ డితండు
విబుధరాజస్తవ్యవిభవుఁ డామహితుండు విబుధరాజస్తవ్యవిభవుఁ డితఁడు
బ్రహ్మగురుత్వవైభవుఁ డాయశోరాశి బ్రహ్మగురుత్వవైభవుఁ డితండు

తే. గీ. నిగతతిరుపతివిరచితాదరుఁ డతండు
నిరతతిరుపతివిరచితాదరుఁ డితండు

వేంకటేశ్వరుఁ డాతండు వేంకటేశ్వ
రుం డితం డన నప్పుండితుండు తనరె. 389

క. ధవళాచలమం దుండియుఁ, గవి నీలాచలవిహారకథలనె తలఁచుచున్
నవరసభావం బెచ్చటఁ, గవగూడునొ కవుల కదియ కాఁపురమగుటన్. 390

తే. గీ. ఇది యిటు ఘటించి వెండితా నినసుతుండు
స్వగృహమును తోడఁబుట్టుల పరమొనర్చి
యింజరమునకు వాసమ్ము నెలమి మార్చి
మఱియు విద్యార్థిభావంబు మానిపించె. 391

క. అవధానాదులఁ దక్కినఁ, గవనం బాంధ్రమునఁ జెప్పఁ గడఁగని యితనిన్
స్వవిశేషమ్మున నాంధ్రపుఁ, గవిగా నొనరించి మొదటి కవనము నిలిపెన్.

క. రసికానందంబను చిన్ని సొగసుపొత్త మ్మొకండు నెఱిఁ జెప్పించెన్
వెస శుకరంభావాదం, బు సంస్కృతము తెల్గొనర్చు బుద్ధి నొసంగెన్. 393

తే. గీ. మఱియు శృంగారరసమున మనముఁ జొన్ప
కతన ననుభవ మెక్కుడు కారణముగ
నలరె నెన్నియొ పద్దెము లవియుఁ గొన్ని
కబ్బములఁ జేరె నింకను గడకు మిగిలె. 394

తే. గీ. అవల వైశాఖపట్టణ మరుగఁజేసి
యచట నవధానకారణమైన ద్రవ్య
లబ్ధి ఘటియించె నొక్కింత లాఁతి హేతు
వున మతికిఁ దన మందత ననువుపఱచె. 395

తే. గీ. మఱియు నాయేఁడు నవరాత్రమహము చేయఁ
జేసె వెండియు గురుని నివాసమైన
ధవళగిరియందు నష్టావధాన కార
ణముగ ధన మొనఁగూర్చి ధర్మమున కిడియె. 396

క. అమలాపురమం దవధా, నము మరలన్ జేయఁజేసె నవరసయుతమై
కొమరారి కవిహితంబై, యమరెడి కాళీసహస్రి మది చెప్పించెన్. 397

తే. గీ. ఇట్టు లా యీ విశేషమ్ము లెలమిఁ గూర్చి
యుంచుక శరీరరుజ సేసి యోగ శనియుఁ;

వంతట బుధుండు వచ్చి రయమ్మ మీఁది
వెడలఁగాఁ జేసె గద్వాలవిభునిఁ జూడ. 398

జయ సం॥ పుష్య బ ౧౩ మొ॥ మన్మథ సం॥ పుష్య బ ౧౦ వ॥

—: కుజునిలో బుధాంతరము :—

తే. గీ. వేళ కన్నమ్మ లే దాత్మవిధము రాజు
నకు వచించినను౯ దన్మనంబు చొరదు
తగిన గౌరవమును లేదు ధనము స్వల్ప
మకట ! యేమనవచ్చుఁ బ్రియాణమహిమ. 399

క. వినను నారాజుం గనఁ, గా నేతెంచిన ప్రసిద్ధగాయకుల మహా
గానం బొకఁ డది నెల యొం, డైనను జేయునని చెప్పనగుఁ దజ్జ్ఞులకు౯ 400

తే. గీ. అచటనుండి దేశమ్మున కరుగుచెంచు
తఱిని బెజవాడ నొక సభ జరిగె ధనము
స్వల్పముగ నందు లభియించెఁ జనిరి యచట
నుండి బందరుపురమును వెండి చూడ. 401

క. అందలివా రందఱు నా, నందమ్మున గారవించి నయమొప్పఁగ మేల్
విందు లొనరించి యొక సభ, పొందుగ నొనరించి పేర్మి పొంపిరివోవ౯.

ఆ. వె. వెనుకఁ బోలె నంత విస్తారమును గాక, మిగులఁ దగ్గుగాక తగినమాత్ర
ధనము వీరి కిడిరి తదనంతరం బాత్మ, పురములకు నిరువురుఁ బోయి రెలమిం

సీ. అంత దంగేరునకట్టి గ్రామమున శ్రీ బులుసు పాపయశాస్త్రి పుత్రపుత్రి
కర్యొఁ బెండిలి మఱి యావివాహమునకు నీ మండలమ్మున నెసఁగు నెల్ల
పండితజనులకుఁ బత్రికల్ పంపిన నందఱుఁ జనుదెంచి రపుడు వీర
లును నేగి రయ్యెడ ననుపయ్యెను వివాద మిందుఁ బండితులెల్ల నేకమైరి

తే. గీ. గాయకుండును నించుక కవియునైన
యల యుపద్రష్టకులజుఁ డత్యల్పబుద్ధి
సుబ్బరాయమనీషికి నబ్బె వీరి
కతులితంబైన కలహ మయ్యది వచింతు. 404

తే. గీ. "వలచి" యనఁదగు చోటను "వలసి" యనియు
"నేత్ర"యనఁదగు చోటను "నేత్రి" యనియుఁ

బలికి స్వరచితమౌ నొక వర్ణమందు
వీర లది తప్పనుటఁజేసి వైర మొదవె. 405

తే. గీ. ఆసభ నెసంగు పండితు లందఱును న
సూయ కారణముగ వీరి నాయతగతి
నెదిరి యవి యొప్పులని వచియించి కొంత
పోరి వహియించి రపజయమును దమంత. 406

ఆ. వె. ఇది యిటుండ నంత నేగిరి విజయన, గరపురంబు కేనిఁ గాంచు నిచ్చ
నచటి సభల చిత్ర మట్లుండ గానంపు, వినికి యొకటి కోటివేలు సేయు.

క. మును పమలాపురమున వీ, రొనరుచు నవధానమునకు నొగిఁ బ్రేరణచే
సిన ఘనుఁడు లక్ష్మినరసిం, హనామకుఁడు ప్రాడ్వివాకుఁ డటఁ గన్పట్టెన్.

తే. గీ. రమణ నయ్యనఘాత్ము దర్శనము చేసి
"విభుని సెలవాయె" నని తమ పేర నచటి
పండితులు బూటకమ్మను బన్ని వ్రాసి
యట్టి యుత్తరమును జూపి యిట్టు లనిరి. 409

తే. గీ. ఈమహారాజుదర్శన మేరికేని
యగుట "దుర్లభ" మని యెంచి యాత్మ నెపుడు
నిటకు రాఁజూడ మెవ్వరో యిట్టి యుత్త
రమును వ్రాసిరి "వేవేగ రం" డటంచు. 410

ఉ. "రాయఁడు శాస్త్రి వ్రా" లని భరమ్ముగ దీన నెసంగుటన్ దగం
బోయి తదీయ సన్నిధికిఁ బొచ్చె మొకింతయు లేక యుత్తరం
బాయన కిచ్చి "మీ దయిన యాజ్ఞకు బద్ధులమై మిమున్ గడున్
రోయుచు వచ్చినార మన రోజుచు నాతఁడు మాకు నిట్లనెన్. 411

తే. గీ. ఇదియొకఁడు బూటకము పన్ని యిట్లు వ్రాసె
నంతియే కాని యేనేడ! నవనిపాలుఁ
డేడ! నీయుత్తర మదేడ! నిదిగో, నాదు
లిపిని జూడుఁ డటం చాత్మలిపిని జూపి. 412

సీ. గతవత్సరము మీరు కదలి విశాఖపట్టణ మేగుదెంచి యట బహుదినము
లవధానకారణమగు వాస మొనరించి పదపడి యిప్పురవరము రాక

వెనుక కేగుటఁజేసి విద్వజ్జనులు కొంద ఱది తమ భయమున నంచు నెంచ
మతిగొంద ఱవ్వారి కరిపక్షము వహించి మీవిశేషములు పేర్మిని గణించి.

తే. గీ. రిదియ కారణమంచు నే నెంతు దీని
కింత యేల? తనంతన సృష్టికర్త
మీకుఁ బొడకట్టు నాతని వాకు గట్టఁ
గలరు మీర లతండును గవిత నల్లు. 413

క. అవధాన మొనర్చెద నా, కవనిన్ సా టెవ్వరంచు నతఁ డస్మాదృ
క్సవిధమున విఱ్ఱవీఁగు నొ, క విషయమే? మీకు నిట్టి గర్వ మడఁచుటల్.

తే. గీ. ఏది యెట్లైన మీ రిట కేగుదెంచు
టస్మదాదుల కెల్ల మోదావహంబు
దైవవశమున మీ కిటఁ దగిన లాభ
మబ్బె నేని నిమిత్తంబ నగుదు నేను." 415

క. అని యాబుధవర్యుఁడు వ, ల్కెను నాతఁడు దోషి గాఁడు కృత్రిమ మిదియొ
ల్లను "గాశినాథ" నామం, బునఁ బగు పండితుని దనియుఁ బొల్చె నతఁ డొగిన్

క. అనఁ బ్రాడ్వివాకుఁ డను "మీ, కినదర్శన మగుట భ్రాంతియే? యది నేనే
పొనరించెదఁ దమ దర్శన, మును మరలం జేయఁగంటిఁ బున్నెము కలిమిన్."

క. అని యెంతే నాదరమునఁ, దన గృహమున నుండఁగోరి ధరణీపతి ద
ర్శనకారకుఁడగు నల మం, త్రి నివాసమ్మునకు వీరిఁ దీసికొని తగన్. 418

చ. చని కని మైత్రి యొప్ప "నృపసంతతికిం దలమానికంబు మీ
జనపతి, యిక్కవీశ్వరు లసాధ్యులు నేఁటి కవీంద్రులందుఁ గా
వునఁ దమ నేర్పు కల్మి నల భూపతి దర్శనమున్ ఘటించి కీ
ర్తి నెగడు టొప్పదే?" యని విధించిన నా సచివాగ్రగణ్యుఁడున్.

తే. గీ. మీరు మిన్నక చెప్పెడివారు గారు
వీర లట్టిరె"యని తన వెనుక ముందుఁ
గొలువుదీర్చిన విద్వజ్జనులను గాంచి
"వీరి నెఱుఁగుదురే?"యన వార లనిరి. 420

తే. గీ. అనఘుఁడై ధవళేశ్వరమందు సత్ర
ముంచి నిర్వ్యాజకరుణ శిష్యులకుఁ జదువు

చెప్పు బ్రహ్మసూరికిఁ బ్రియశిష్యు లనియుఁ
దలఁచు వినియుంటి మే మవధాను లనియు. 421

తే. గీ. వీరి యొజ్జయు మేమును విద్దెలో స
తీర్థులము చిన్ననాఁ డని తెల్పుటయును
రమణ నిట్లనుఁ గోదండరామమూర్తి
కవుల దిక్కయి మిగుల వక్రంపుభంగి. 422

ఉ. "అక్రమభంగి నిచ్చ కగున ట్లొనరించితిరే నచుంబిత
ప్రక్రియ, పూర్వకల్పనలు పట్టుట చర్వితచర్వణంబు స
మ్యక్కృతికర్త లిప్పు డది" యంచు వచించెద నాఁగ, వీరున
వ్వక్రవచఃప్రసంగి సచివప్రవరుం గని నేర్పుమీఱఁగన్. 423

ఉ. "ఈ రసమాట నిక్క మిటులేనిఁ బురాతనుఁడైన కాళిదా
సూరక యాత్మకల్పనము లోలి రచించెనో? లేక పూర్వులౌ
వారల గ్రంథపద్ధతులఁ బట్టి రచించెనో? వాని కాలమం
దేరను నిట్టు లాడు ఘనులే యసదో? వివరింపుఁడా" యనన్. 424

తే గీ. అతఁడు యుక్తికి సంతసమంది వీరిక
విత్వమున శ్లోకములు గొన్ని వినఁగవలయు
ననినఁ గాళీసహస్రమ్ము నందు శ్లోక
మొక్కఁడు పఠించి యర్థము నొగి వచింప. 425

క. అతఁడును జట్టును గల పం, డితులున్ సంతసము నంది "నేర్పరులును బం
డితమాన్యులు సుకవిత్వ, స్థితి నెగడెడువారు" నని నుతించిరి పిదపన్. 426

తే. గీ. ఆశుకవితావిశేషసామర్థ్య మరయఁ
దలఁచి యిరువురచేతఁ బద్యములు రెండు
సంస్కృతాంధ్రభాషలయందు సలుపఁజేసి
యనియెఁ గోదండరావు మోదాబ్ధిఁ దేలి. 427

క. మీ యవధానం బొకపరి, మా యీ పండితులదగు సమక్షమ్మున ను
శ్రీయుతముగఁ గావలెఁ బై, నేయది కర్తవ్య మదియు నే వచియింతున్.

క. నా వుడు "వల్లె" యనిరి; పై, నావిభవము జరిగెఁ బండితావళి యది "మో
దావహ" మనియొప్పిరి; పై, భూవరమంత్రి యిటువల్కెఁ బోలిమి మెఱయన్,

క. మీరు సమర్థులు మా విభుఁ, డేరికి దర్శన మొసంగఁ డేనే యత్నుఁడై
ధీరవరులఁ బూజించెద, నారీతిగ మిమ్ముఁ గూడ నారాధింతున్. 430

క. అనవుడు నుత్తరమును నా, తని కేమియు నీయరైరి తదనంతర మా
మునసబుగారును గాలే, జిని దనరెడి మాస్టరులును జేసి రొక సభన్. 431

సీ. తనపిన్ననాఁ డవధానంపు నేర్పు చూపఁగ నేగుదెంచి యప్పార్థివేంద్రు
దర్శించి తన యవధానపుశక్తిని జూపి యదృష్టంపు సొంపుకలిమి
“నింగ్లీషు చదువరాదే?” యను నా రాణి యానతి గొని ద్రవ్య మాతఁడొసఁగ
నెమ్ యే బి యల్ దాఁక నింగ్లీషుచదివి యాయ్యాలఘు కారుణ్యమ్మునందియుచటి

తే. గీ. పాఠశాలను “ప్రినిసిపల్” పదవి గాంచె
నతులుఁడు కళాంబికులుఁడు రామావతార
మెంతయేని యానందమ్ము నెనసె వీరి
దైన యవధాననైపుణి నరసి; యితఁడు, 492

ఆ. వె. అట్లు సంతసించి యనుకూలమగు రీతి, సత్కరించి బిరుదొసంగి పిదప
రాజుతోడ వీరి రాణ నెల్లను జెప్ప, నెంచి యిట్టు లనియె నెసక మెసఁగ.

తే. గీ. “ఇచట రాణిదర్శనము చేయింప మీకుఁ
గలరె? యెవ్వారలేనియుఁ గారకు” లనఁ
“గారకుం డల్ల మంత్రిశేఖరుఁ” డటంచుఁ
జెప్ప “మంచిది” యని తాను జెప్పకుండె. 434

తే. గీ. పైని గోదండరావు సన్మాన మాచ
రించి పంపించుటకును యత్నించుటయును
“దర్శనంబీని మీ రాజు ద్రవ్య మొల్ల”
మనిరి వీరలు సరసమై యలరు పగిది. 435

తే. గీ. అంతఁ గోదండరావు “నాదైన జాత
కంబు మీ జాతకము ధరాకాంతు జాత
కంబు మూఁడుచ్చరీతిని గ్రాలునేని
ఇది సఫలమగు” నని వచియించి పిదప. 436

తే. గీ. అనఘు రామావతారసమాఖ్యుఁ గాంచి
“కవులు మన రాణి దర్శనకాంక్షఁ జేసి

యుంట మీరు నెఱుంగుదు రొప్పికొనరు
దర్శనముఁ లేని సన్మానదశకు వారు. 437

తే. గీ. మీరును శతావధాను లావారు గాన
వారి శక్తి నెఱింగినవార లట్లు
గాన మన రేఁడు మీమాట కాదనక గ్ర
హించు నిఁక నొక్కమాటది యే వచింతు. 439

క. నవుకరు లయ్యును మీరలు, మిపులఁ జనవు గలిగినట్టి మిత్రులు; మేమో,
నవుకర్లమె, కావున మీ, రు వచించితి రేని యిది జరుగు నిక్కముగన్." 439

తే. గీ. 'నల్లె' యని యత్న మాతండు వలయునంత
సలిపి విఘ్నము లెన్నని గలిగినను దు
దకు నొకానొక దినమున దర్శనం బొ
సంగఁగాఁ జేసె నా రాజచంద్రు చేత. 440

క. ఆనందగజపతీంద్రుఁడు, గానమ్మున హబాణభాషఁ గవనమునందున్
నానాశాస్త్రములందున్, దా నిపుణుఁడు వేఱొకరుఁడు తత్సముఁ డగునే.

తే. గీ. సరసపండితమండలీసహితుఁ డగుచు
నతఁడు తనమీఁది పద్యము లన్నియు విని
సంతసించి శాస్త్రంపుఁ బ్రసక్తియుఁ గని
కవుల కిట్లనె నాదృతి చవుకళింప. 442

క. రామావతార మెవ నెం. తే మోదము చెంది మీకు నిచ్చెఁగదా! యీ
హేమంపుబిరుదు; లియ్యది, సామాన్యము గాదు మెచ్చఁజను మీశక్తిన్.

క. అని ప్రతివత్సరమును రం, డని యానతి యిచ్చి నూఱులాఱు లొసఁగి స
న్మానఁ జేసె నట్టి ఘనిం, గనఁబోల, దతండు ఘనుఁడు కళలం దెల్లన్. 444

తే. గీ. రాజనఁగ నతఁడే, మంత్రిరాట్టనంగ
నతఁడే, మునసబనంగ నతఁడె, వితత
సకలవిద్యలకు నిదానసదనమైన
పురమనఁగ నయ్యదియ, యొండు పుడమి లేదు. 445

సీ. తదనంతరమునఁ జిత్రాడనివాసుఁడు బ్రహ్మయశాస్త్రికిఁ బట్టుఁగొమ్మ
శ్రీ పీఠికాపురీనృపతికి శ్వశురుండు చెలికానివంశాబ్ధిశీతకరుఁడు

సంస్కృతాంధ్రకవిత్వసారస్య మెఱిఁగిన జాణ దాతృత్వవిస్తారకరుఁడు
శ్రీ జగన్నాథరాట్ఛేఖరు సమ్మాన మంది కొండొకకాల మరుగునంత

తే. గీ. శ్రోత్రపల్లెనివాసి సుగుణుఁడు రావు
జగ్గభూపతి సంపూర్ణ శతవధాన
మును నొనర్పించి యిచ్చిన ధనము గొని
మరల గద్వాల కేగిరి మహిపుఁ జూడ. 446

తే. గీ. అంతఁ గేతువు చనుదెంచి యతిరయమున
నచటి విద్వాంసుతో వైర మబ్బఁజేసి
యట జయము గూర్చి శతవధానాతితుష్టుఁ
డైన నరపాలు సమ్మాన మనుఘటించె. 447

మన్మథ సం॥ పుష్య బ ౧౦ మొ॥ దుర్ముఖి సం॥ జ్యేష్ఠ బ 3 వ॥

—: కుజునిలో కేత్వంతరము :—

తే. గీ. అతఁడు శ్రీరామభూపాలుఁ డతివితరణ
శాలి ప్రతిమాఖమాసంబు సత్కవులకు
గాయకాదులకును విద్యఁ గాంచి ధన మొ
సంగుఁ గార్తికమున వేదశాస్త్రములకు. 448

తే. గీ. అచ్చటి పరీక్షకుఁడు వైష్ణవాన్వయజుఁడు
శాస్త్రి యగుఁగాని కవిగాఁ, డసత్యమునకు
జంకక నృపాలుసన్నిధి బొంకు లెన్ని
యేనియును నూటిపోయుచు నెలమి నుండు. 449

తే. గీ. శని యనెడి నామ మితనికి సంతరించి
తొలమిఁ జెప్పిన పద్యము లితని గుణగ
ణమ్ముల వచించుఁగాన వైష్ణవుని నితని
విస్తరింపక యింతతో విడుచుటొప్పు. 450

తే. గీ. మంచి శాంకవములును, హేమంపుబిరుదు,
లరిది జయపత్రికయు, నూఱులాఱు, లివియు
నెట్టు లుండఁగఁ, బ్రతిపక్షియెదుట నోడు
'తగిన కవిచంద్రు' లని సారె పొగడు టొకటి. 451

క. ఆ యీ బహుమానము లం, త్యాయతగతి స్వీకరించి యచోటు విడిచి సు
శ్రీయుతులై దేశమ్మున, కీ యిరువురు నేగుదెంచి రెసక మ్మెసఁగన్. 452

తే. గీ. అంతఁ గొన్ఱాంతరము సగమాయెఁ బిదప
వ్యాధిపీడయు బంధుశుభప్రసక్తి
సలిపి రాజసమ్మానమ్ము సంతరించి
యవుల నరసాపురమ్మున కరుగఁజేసె. 453

దుర్ముఖి సం॥ జ్యేష్ఠ బ ౭ సొ॥ హేమలంబి సం॥ శ్రావణ బ ౭ వ॥

—: కుజునిలో శుక్రాంతరము :—

తే. గీ. అచట సభఁజేసి సమ్మాన మందుపిదప
శుక్రుఁ డేతెంచి తనువున సుఖము గూర్చి
మొగలుతుర్తినృపాలు సముఖమునకును
వెడలఁగాఁ జేసె నెంతయు వేడ్కఁ యలర. 454

తే. గీ. అతఁడు లక్ష్మీనృసింహ సమాహ్వయుండు
సరసుఁ డతిదాత సాహిత్యసరణి నెఱుఁగు
మహితుఁ డాతనిఁ బోలెడి మహిపుఁ డొకఁ
విజయనగరాధిపతి వేనవేలయందు. 455

క. సామాన్యమైన దశ నా, భూమిపతి యుండియున్ విపులమా ధనమున్
హేమంపు బిరుదములు తా, నామెయి నవధానమైనయపు డిడె నెలమిన్.

ఆ. వె. పాలకొల్లునందుఁ బదపడి యవధాన
మొకఁడు జరిగె నిది యటుండఁ గొణితి
వాడ" ప్రాపర్టియిటరు" బ్రాహ్మణకులజుండు
తా నొసంగెఁ గొంత ధనము నెలమి. 457

తే. గీ. ఇరువురును నిండ్ల కేగి యభీష్టసుఖము
లనుభవించుచు విజయపురాధినాథు
మరలఁ గనుఁగొను వేడుక నరుగుచుండు
నంత నొగిఁ గాకినాఁడ నున్నట్టి హితులు. 458

క. కొంద ఱవధానమును మఱ, లం దగఁ జూడవలెనంచు లలి నిలిపి మహా
నందమ్మున నవధానము, పొందుగఁ జేయించి పూర్వపువిధం బెసఁగన్. 459

తే. గీ. బహుమతి నొసంగి మఱియును బ్రబలభక్తిఁ
జిన్నచిన్న సభలు గొన్ని సేయుచుండ
విజయనగరేశ్వరుని జూడ వెడలు టుడిగి
యుండి రప్పురవరమున రెండు నెలలు. 460

తే. గీ. రమణ వాడ్రేవు వేంకటరత్నమంత్రి
యంతఁ బిలిపించి యవధాన మాచరింపఁ
జేసి నూటాఱు లిచ్చె విశేషగౌర
వం బెసఁగఁ బీఠికాపురవరమునందు. 461

కం. శ్రవణానందము పూర్తిం, దవిలించుట యిహపరప్రదము దేవీభా
గవతముఁ దెలిఁగించుటకై, యవలంబించుటయు శుక్రునందు ఘటించెన్.

ఆ. వె. వంటపూఁటి విందు, వారాంగనల పొందు,
దానఁజేసి కందు, దానఁ గుందు
స్వపరపురుల నందు సారెసారెకుఁ గందు
కంబు భంగి యుందుఁ గలిగె నెందు. 463

కం. తన యింటన్ శుభకార్యము, లనూనముగ జరుగుటయును సద్వ్యయమున్
ధనలబ్ధియు సంగీతం, బను పదమును వినుట దీనియం దెపుడొప్పెన్. 464

తే. గీ. ఇట్లు శుక్రాంతరము సగం బేగుబిదప
మరల గద్వాల కేగి యమ్మహిపుఁ డొసఁగు
వార్షికము గైకొని సమీపవర్తి యైన
యాత్మకూరిరాజ్యమ్మున కరిగి చెలిమి. 465

తే. గీ. అచటి ఱేఁడు సీతారాముఁ డనెడి ఘనుఁడు
గద్దవాలాధిపుని బోలె విద్దెలెల్ల
రహిఁ బరీక్షించి ప్రతివత్సరమును వార్షి
కము లొసఁగు; నటఁ బండితుల్ గలరు పెక్కు. 466

తే. గీ. అందు శ్రీనివాసాచార్యుఁ డధికుఁ డితఁడు
చదివికొన్నది తర్కమ్ము, సంగ్రహించి
నయది వ్యాకరణమ్ము వైష్ణవుఁడు గాన
నన్ని విద్దెలు నే నేర్తు నని వచించు. 467

తే. గీ. గద్దవాల నృసింహాచార్యకన్న నితఁడు
కవిత నధికుఁడు తెల్గను కర్మ మించు
కయు నెఱుంగక యద్దానఁ గలియఁబడిన
కారణమ్మున సికపట్లు గలిగె నిచట. 468

క. అది యెట్టులన్న వివరింతుఁ దగన్ దన్నృపతి మొదలఁ దోరపు భక్తిన్
సదమలమగు చిత్తమ్మున, గదియించి విశేషముగను గౌరవ మిచ్చెన్. 469

తే. గీ. ఇచ్చి వీగల గ్రంథమ్ము లెల్ల వినుచు
శ్రీనివాసవిలాసమ్ము చేతి కిచ్చి
"దీనిఁ దెనిఁగించి మాకుఁ గృతిగ నొసంగుఁ
డనుచుఁ గోరె విద్యాసక్తి యినుమడింప. 470

తే. గీ. అది సహింపమి శ్రీనివాసార్యుఁ డెట్టు
లేని "వీగల కవనమ్ము మాననీయ
శ్లాఘ్యమైనది కా" దని యంతరాయ
మును ఘటింపఁగఁ దనమనంబునఁ దలంచి. 471

వ. వేద్యమైఁ బతికి దేవీభాగవతమును వినిపించు పట్టున నెదకి తప్పు
పట్టెడి తలఁపుతో నెట్టనఁ గూర్చుండి యచ్చటచ్చట నడిగి కొలుకఁ
బడమికిఁ జింతించి దుదుకున నొక పద్యమందు "గుణాలయ" యనెడి పదము
"త" ప్పని వాదంబు తద్దయుఁ జేయుచు "నిది తప్పు గా" దని రిక్కవీంద్రు

తే. గీ. లంత "నిది యే సమాస" మటంచు నడిగి
"తత్పురుష మన్న" "నిప్పుడు తప్పు దిది య
థార్థముగఁ దప్పు త" ప్పని యతఁడు పలుకఁ
గవు లతని కుత్తరము సెప్పఁగడఁగి రిట్లు. 472

వ. "నిత్యపుంలింగమై నెగడు సంస్కృతమున నియ్యది తెలుఁగున నిపుడు తత్స
మంబయి డిగి యంత మహిళావిశేషణమయి మహాత్మను నమహాత్మ గామి
డు ము లు చెందక సులోపము మాత్రమే చెందె, నిదిగాక తెల్గున నెల్లయెడలఁ
దఱచు లింగం బర్థతత్పరమై యుండు భారతాదులనిది స్పష్ట" మనుడు

తే. గీ. "భారతకవిత్వ మది దోషభాజనంబు
గాన నే నొప్ప ననియె" నాథుఁడు పిదప

భారతం బొప్ప నను టంత పాడి గా ద
టంచుఁ బార్థివుఁ డది యొప్పన ట్లొనర్చె. 473

సీ. తదనంతరము "దేవతలు ధర్మవర్తు" లనియెడి ప్రయోగంబు నయమెసంగ
నిచ్చి "తెల్గున నర్థమే ప్రధానం" బని సాధింప "నచట నక్షరము తప్పు
వడె, 'ధర్మవృత్తులకు 'బాఠంబు సాధు'' వటంచు నొడువుటయు నట్టివెన్ని
యో ప్రయోగమ్ములనొక్కుమ్మడిగ నీయ "నవియున్నియునునచ్చునందుఁబడిన

తే. గీ. తప్పులే'' యంచు మొండి వాదమ్ము సేయఁ
బూనె నీరీతి నొక మూఁడు పూట లాయె
వాద మటుపిమ్మటను మధ్యవర్తు "లిట్లు
పలుకఁదగ" దని యాతని వా దుడిపిరి. 474

సీ. అట జరిగిన వాద మంతయు వివరింప గ్రంథవిస్తర మగుఁగాన దాని
విడిచి ముఖ్యాంశంబు వినుతుఁ బిమ్మట "మీఁదు మొదటనిచ్చిన గ్రంథమును దెలుఁగొన
రించి యార్నెలల కేతెంచిన మీకు విశేషసత్కారంబు సేయుదు'' నని
తగఁ బ్రతిజ్ఞ నొనర్చి తాంబూల మిచ్చెఁ బదంపడి వీరును ద్వరయొలర్ప

తే. గీ. దేశమున కేగుదెంచి యెంతే ముదమున
నెవరి యిండ్లకు వారేగు నింతలోన
దారి గుంటూరిలో నవధాన మొకటి
జరిగెఁ గాని ధనప్రాప్తి జరుగలేదు. 475

తే. గీ. ఇంటికేగిన తత్క్షణ మితని దేహ
మందు నొక్కింత పీడ దా ననువుపడియె
దానిపై ఋణబాధయుఁ దారసించెఁ
గాని యెందును లోపంబు గలుగఁబోదు. 476

తే. గీ. ఆత్మకూరినృపాలకుఁ డావతిచ్చి
నట్టి గ్రంథంబు తగ నల్లనల్లఁ దెలుఁగొ
నర్చుచును గాకినాడలోఁ గూర్చు నొక్క
యిల్లు గాపురముగ నీతఁ డెలమి నుండె. 477

తే. గీ. వాడకట్టువంశమ్మునవాఁడు బుల్లి
రాజనెడి వైశ్యవర్యుండు రమణఁ దనదు

సౌధమున బస యిచ్చి విస్తారమైత్రి
యొసఁగ నితఁ డేమి యడిగిన నిచ్చునదియుఁ. 478

తే. గీ. అప్పు డొసగినయట్టి ద్రవ్యంపుఁగోసు
యనెడి సంద్రమునఁ బీఁద నీ యలఘుఁ డొక్క-
తెప్పయై యుంచుకేనియుఁ దేజ మెడల
నీక గాపాడె మఱచుట యెట్టు లితని.

చ. మును పవధాన మొక్కటి సమున్నతిఁ జేయఁగఁజేసె,నంత నిం
ట నయినయట్టి పెండ్లికి హుటాహుటి ద్రవ్యము పంపె, నాత్మకూర్
చనుటకు ఖర్చొసంగె;నిటు సారెకుఁ దా నుపకారకారియై
తనరెడి బుల్లిరాజునకు దైవ మొసంగుఁ జిరాయురున్నతుల్. 480

క. సోమన్న యనెడి శిష్యుఁడు, ప్రేమమెయిన్ వంటఁ జేసిపెట్టఁగ ద్రవ్యం
బీమెయిఁ బులిరాజిడఁ గవి, తామహిళాసౌమనస్యతత్పరుఁ డయ్యెన్. 481

తే. గీ. అంత రెండవ భగిని లోకాంతరగత
యగుట లోనగు మఱికొన్ని యాపదలు త
టస్థమై దేహమందును స్వస్థత చెడె
నవల రవి వచ్చి సుఖము దేహమున కిడిరి. 482

హేమలంబి సం॥ శ్రావణ బ॥ ౨ మొ॥ మార్గశీర్ష బ॥ ౧౩ వ॥

—: కుజునిలో రవ్యంతరము :—

తే. గీ. రమణ వాడ్రేవు వేంకటరత్నమంత్రి
సౌధమునఁ గూరుచుండి ప్రశస్తగతిని
శ్రీనివాసవిలాసంబు చెప్పి రతఁడు
సర్వవిధముల మర్యాద సలుపుచుండ. 483

తే. గీ. అంతఁ గిర్లమపూడికి నరిగి చిన్న
రాయనృపశేఖరుని నవరాత్రమఖను
దీక్షితుని గాంచి నూటార్లు దీసికొని ర
యమ్ముమై నాత్మకూరికి నరిగి రెలమి. 484

సీ. ఆనృపాలుం డప్పు డంబాపురమ్మునఁ గురుమతి గిరిపతిఁగూర్చి గొప్ప
యుత్సవమ్మును జేయనూహించి తనదగు సేనతో నటకు విచ్చేసియుండ

వీరును రయమునఁ బృథ్వీశ్వరునిఁ జూడ నట కేగుదెంచి యుచ్చాటను శ్రేనిఁ
గాంచి యాయుత్సవకాలమ్ము నెల్ల నాతనియాజ్ఞ నక్కడుండెదరిని గడపి

తే. గీ. రా కుసుమతీశుమహిమ మత్యద్భుతంబు
మఱియు నయ్యుత్సవం బతిమానుషంబు
వేయి చెప్పఁగ నేల? యావేడ్కఁ జూచి
తీరవలెఁగాక లేకున్నఁ దెలియ నెట్లు! 485

తే. గీ. ఆకుసుమతీశుఁ డనెడి రమాధినాథుఁ
డీనృపాలుని యిలువేలుపై నకతనఁ
దగఁగఁ బ్రతివత్సరమ్ము నుత్సవము లిట్లు
చేయుచుండును భక్తిసుశ్రీలు నెలఁగ. 486

తే. గీ. ప్రకృత మాంధ్రీకరించిన గ్రంథమందు
వర్ణ్య మద్దేవుప్రత్యబ్దవైభవంబు
గాన నేఁ డీకృతిని వినఁగాఁదలంచె
నుత్సవపుఁగాలమున దేవునొద్ద నుండి. 487

క. ఆ కారణమున వీరికిఁ, జేకూరెన్ గొండదరి వసించుట మహిత
శ్రీకాంతోత్సవ మెంతయు, నేకాలము మదికి వేడ్క లెసఁగింపంగన్. 488

తే. గీ. ఉత్స[illegible]చే నృపాలోత్తమునకు
గ్రంథమును వినుటకుఁ దగుకాల మబ్బ
దయ్యెఁ బదపడి యేఁడుదా నాత్మకూరు
పురమునకు నేగ నొక మాసమునకుఁ గడఁగి. 489

తే. గీ. అంత వీరును శ్రేనితో నాత్మకూరు
పురమునకు నేగి మిగుల నాదరముతోడ
నృపుఁడు మన్నింప గ్రంథమ్ము నెపుడు విన్కి
చేయుదు మటంచు నచట వసించుటయును. 490

తే. గీ. కొన్ని యంతరాయము లొడఁగూడుటయును
గ్రంథమును వినుటకుఁ దగ్గకాల మా నృ
పాలునకుఁ గల్గదయ్యె నాప్రోలియందు
వంత నెల్లెడ జ్వరబాధ లలమఁ దొడఁగె. 491

తే. గీ. వంట బ్రాహ్మణునకును దిర్పతిక వికిని
జలియు జ్వరమును బాధింపసాఁగె వేంక
టేశ్వరుండును విద్యార్థి యీయిరువుర
దానిబారిని బడకుండఁ దక్కి రెలమి. 492

తే. గీ. రాజు సర్వవిధముల మర్యాద సేయఁ
దమకు విద్యార్థి సోమన్న తగువిధమున
నెల్లయుపచారము లొనర్ప నిట్లు లుండు
నంతఁ జంద్రాంతరము వచ్చె ననుగుణముగ. 493

హేమలంబి సం॥ మార్గశీర్ష బ ౧౩ మొ॥ విలంబి సం॥ ఆషాఢ బ ౧౩ వ॥

—: కుజానిలో చంద్రాంతరము :—

తే. గీ. అంతఁ దిరుపతిశాస్త్రి దేహమునఁ గొంత
కలిగె నారోగ్య మది రాజు గాంచి గ్రంథ
మును వినంగ మొదల్ పెట్టె ఘనులు పండి
తులు తనకు మంచిచెడ్డలు దెలుపుచుండ. 494

తే. గీ. గ్రంథమును వినిపించెడి కాలమందుఁ
గలిగిన వివాదముల నెల్లఁ దెలుప నొక్క
భారతంబంత యగుఁగాన వదలి ముఖ్య
మైన యంశంబు దెల్పెద దాని వినుఁడు. 495

క. పదునైదు దినములకు నె, మ్మదిగా గ్రంథమ్ము విని సమగ్రానందా
స్పదుఁడై భూపతి యెంతయు, సదయుండై వీరి నిట్లు సన్మానించెన్. 496

సీ. మంచి విలువగల్గి చంచలాకాంతులఁ బురుడించు మేల్ జరీపుట్టములును
కనులకు మిఱుమిట్లు గలిగించు సొబగున వాలాయమును బొల్చు సేలువులును
పదియాఱువన్నెకుఁ బైవచ్చు బంగారుతో రచించిన చంద్రహారములును
"వర్ధాంగులకునివి" యంచు మేల్ చీరలు పైరెండునూటార్లు బహుమతిగ నొ

తే. గీ. సంగి యేనుఁగు నెక్కించి సకలపండి
తులును వెనువెంట రాఁగ శత్రులకు ఖేద
మెల్ల మిత్రులకును మోద మినుమడింపఁ
జేర్చి యూరేగఁజేసెఁ బృథ్వీధవుండు. 497

తే. గీ. అదియునుం గాక ప్రత్యబ్దమందు రెండు
నూర్లు వచ్చెడి భూమియును నిడి సముచి
తమ్ములగు భాషణమ్ముల నమ్మహీపతి
గారవించెను మోదంబు తోరముగను. 498

సీ. గద్వాలలోపల ఘనుఁడు శ్రీరామభూపాలుఁ డొసంగెడి వార్షికంబు
గైకొంట, యానందగతిని వర్తించుట, యపురూపమౌ మనోహరపు గాన
రసము గ్రోలుటయు, సరసమగు రీతి దేవీభాగవతమును వేడ్కఁ దెల్గు
సేయుచునుంట, వాసిగ శ్రవణానందకావ్యమ్మునను మార్పు గలుగఁజేయు

తే. గీ. టయును, శ్రీలక్ష్మణాపరిణయము నూత్న
గతి రచించుటయును నింతకన్న మున్న
గలిగె నీరీతిఁ జంద్రుని కాల మర్ధ
మరిగెఁ బై సంగతులు వినుఁ డాదరమున. 499

క. కరి నెక్కి డిగినదాదిగఁ, దిరుపతి వేంకటకవులకుఁ దీఱనిగతిఁ దా
జ్వర మది ప్రారంభించె, న్నరపతి "యిదియేమి"యని మనంబునఁ బొగులన్.

తే. గీ. జ్వరమునకు లక్ష్యపెట్టక చయ్యనఁ దమ
దేశమున కేగునిచ్ఛ మదిని గలంప
రాజునానతిఁ గొని యప్పురంబు విడిచి
చనిరి రంగాపురం బట జ్వరము హెచ్చె. 501

సీ. అచ్చటి నరపాలుఁ డతియోగ్యుఁ డీవరపాలురఁ బోలెఁ దాఁ బండితులకుఁ
బ్రతివత్సరమ్మును వార్షికమ్ముల నిడు; నయ్యెడఁ బండితు లనఘమతులు
వారిలో నుత్తమప్రఖ్యాతి నొప్పు రంగాచార్యుఁ డనియెడి యనఘుఁ డితఁడు
వైష్ణవుఁడయ్యును బరమతంబునయందు నెఱుఁగఁ డసూయ నొకింతయేని

తే. గీ. ఇతఁడు వీరల సంగతి యెల్ల నాత్మ
కూరియందు నెఱింగిన కారణమున
రాజుతోఁ జెప్పి మిగుల గౌరవ మొనర్చు
నట్లు ఘటియించె యోగ్యత కదియ గుఱుతు. 502

క. జ్వరబాధాపరిభూతులఁ, దిరుపతివేంకటకవికులధీయులఁ గని య
న్నరపతి యిట్లనుఁ బండిత, వరుల సమక్షమునఁ బేర్మి వడ్డికిఁ బాఱన్. 503

సీ. గద్వాలలో మీకుఁ గల్గిన వాఁడును, నాత్మకూరున మీకు నైన గౌర
వమ్మును బండితుల్ పరిపరి చెప్పఁగా వింటకుచున్న మి మ్మెంతేఁగనాఁ జూడఁ
గాని మీ రీదేశగమనంబు మొదటనే నాకేఁమేలయ్యెను నన్నుఁ జూడ
రాకుండి, రిప్పటి రాకచే నానంద మబ్బె మీదైన శతావధాన

తే. గీ. మరసి మీచేత నొక గ్రంథ మాత్మకూరు
నృపతియుం బోలెఁ గొనఁగ నే నిచ్చగింతు
నదియునుం గాక మీదైన యాశుధార
మొదల విని సంతసింప నెమ్మదిఁ దలంతు. 504

క. ఏదేని యొక్క పద్యము, మోదముమైఁ జెప్పఁ డనుడు భూమీశునితో
నాదరదైన్యము లొప్పఁగ, నాదం బొక భంగిరైయి కనంబడ వీరల్. 505

క. పలికె రిటు లోనృపాలక!, తలమునిఁగె జ్వరంబు వాక్కు తడఁబడియెడి మా
తలమే ? యాశుకవనమును, జలుపుటకును మీకు ముదము సమకూర్చుటకున్. 506

క. అవధానరచన గానీ, కవనవిధానంబు గాని కవివరులకు బు
ద్ధివిశేషం బారోగ్యము, దవులనిచో నెట్లు పొసఁగు ధరణీశమణీ. 507

సీ. అని చెప్పి యచ్చట నానృపాలకుఁ డిడు విత్తమ్ము గైకొని వేగ దేశ
మువ కెట్టు లెట్టులో చని యాత్మవాసంబు లిరువురుఁజేరి ; రిట్లిల్లు చేరు
టకుఁ బూర్వమే వీరి కొకకొంత జ్వరము మార్గమ్మున శమియించెఁ గాని కేవ
లమ్ము నిశ్శేషమై లావణి కప్పుడప్పుడు పీడగొల్పఁగ మొదలు పెట్టెఁ

తే. గీ. జంద్రు నుత్తరఖండమ్ము జరుగుదనుక
జ్వరము మఱికొన్ని పీడలు సందడింప
నితఁడు వానిని లెక్కింప కెల్లవేళ
హేలగాఁ గాలయాపన మొనఁగఁజేసె. 508

సీ. కలఁడు పరిభాకరాఖ్యు నెసంగు కవిమణి గద్వాలలోపల ఘనుఁ డతండు
తిరుపతివేంకటేశ్వరులకుఁ బరమోపకారంబు గద్వాలకాంతు నొద్దఁ
గావించెను ; న్నట్టి కారణమ్మున వాయలఘునకు వీరి కలవడె మైత్రి
యాతఁ డీయెడల దేశాటనాదరుఁడయి యీదేశమును జూచునిచ్చ వీరి

ఆ. వె. తోనిడ నేగుదెంచి పోడిమి వేంకటే
శు నివాసమునకుఁ జనవు మీఱ

వచ్చి యీతఁ డిట్లు జ్వరపరీతుం డగు
టకు మనమ్మునందు వికలుఁ డగుచు. 509

తే. గీ. ఇతని యాదృతి మైత్రియు హేతువులుగ
నింజరమ్మున వసియించె నితని యింట
నిక్కవివతంను సహవాస మొసఁగుకతన
వ్యాధిబాధ యీతని కగుపడఁ బోయె. 510

విలంబి సం॥ ఆషాఢ బ ౧౩ మొ॥ నల సం॥ ఆషాఢ బ ౧౩ వ॥

—: రాహుమహాదశ :—

ప్లవ సం॥ చైత్ర శు ౧౦ వఱకును ఇందు రాహ్వాంతరము.

విలంబి సం॥ మార్గశీర్ష బ ౯ వ॥

—: రాహ్వాంతరములో రాహువిదశ :—

తే. గీ. అంత రాహుమహాదశ యనుగమించె
దేహసౌఖ్యమ్ము క్రమముగా దీటుకొనియె
వ్యాధిపీడ యొక్కింత తా నడఁగుకతన
నింటనే కాలయాపన మితఁడొనర్చె. 511

తే. గీ. పిదపఁ గిర్లమపూడి పృథ్వీధవుండు
జనహితుం డతిదాత విశాలహృదయుఁ
డైన శ్రీ చిన్నరావు తా నాచరింపఁ
జేసె నష్టావధానంబు శ్రీ యెసంగ. 512

తే. గీ. ఆవిభుఁ డొసంగు వార్షిక మంది పీఠి
కాపురము వచ్చి యచ్చట ఘనులు మెచ్చ
నూటులాటులు భూమియు నూత్నవస్త్ర
ములును గైకొనుటబ్బె సలలితరీతి. 513

మ. శ్రవణానందము వాడ వేవుకులభాస్వజ్జ్యోతి యాసక్తి లోఁ
దవులన్ వేంకటరత్నమంత్రి కృతిగాఁ దాఁ గైకొనెన్ భూమిలో
నవు సమ్మానము లాతఁడే యొనరిచెన్, వ్యాపించె శ్రీ దేవి భా
గవతం బాంధ్రియొనర్చు పూనికయు నిశ్చాలమ్మునందే తగన్. 514

విలంబి సం॥ మార్గశిర్ష బ ౯ మొ॥ వికారి సం॥ వైశాఖ శు ౮ వ॥

—: రాహ్వంతరములో గురువిదశ :—

కం. గురువిదశ యంత వచ్చియు శరీరరుజ మొదటఁ గూర్చి సరగున నారో
గ్యమం గూర్చి పదంపడి, స్వరమణితోఁ గాఁపురపుఁబ్రసక్తి ఘటించెన్.

తే. గీ. రమణ నేలామహాత్మ్యవిరచనకు మొద
లిడుట, మిత్రగృహమ్ముల నెసఁగెడి శుభ
కార్యముల కేగుటయు, దీనఁ గలిగెఁ దలఁచు
రాజబంధుల మైత్రి, దారసుఖసక్తి. 516

కం. వీరవరగ్రామమ్మున, ధీరులు మెచ్చ నవధానధీ నెఱపిరి పై
పాలసబంధుతనూజుఁడు, తారసమయ్యెన్ విదశకుఁ దరుణం బగుటన్. 517

వికారి సం॥ వైశాఖ శు ౮ మొ॥ ఆశ్వయుజ శు ౭ వ॥

—: రాహ్వంతరములో శనివిదశ :—

తే. గీ. ఆదికాలమ్మునందు వీఁ డాత్మమంద
తను గనంబడచేసి యంతఁ దగురీతిఁ
బోలవరపు జమీందారు నోలి మిత్రుఁ
గా నొనర్చె మహోన్నతికారి యగుచు. 518

తే. గీ ఆతఁ డింగ్లీషుభాషలో "నారవాల్డు"
కవి రచించిన బుద్ధుని కతను దెల్గుఁ
జేసి కృతితన కిమ్మని వ్రాసి యలరఁ
గోరెఁ దిర్పతి వేంకట ధీరకవుల. 519

తే. గీ. రమణ నిది గాక రామచంద్రపురమందు
నాలమూరునఁ గపిలేశ్వరాఖ్యపురిని
గొత్తపేటను ధనము చేకూరె శతవ
ధాన మష్టావధానంబు దవులుకతన. 520

తే. గీ. అంత నమలాపురమునకు నరుగుటయును
నచట నివటూరికులజుఁ డయ్యన్నమంత్రి
పౌత్త్రమొక్కండు రసయుక్తముగ నొనర్చి
తనకుఁ గృతిగా నొసంగఁ బ్రార్థన మొనర్చె. 521

వికారి సం॥ ఆశ్వయుజ శు ౭ మొ॥ మాఘ బ ౧౧ వ॥

—: రాహ్వంతరములో బుధవిదశ :—

సీ. బుధుఁ డంతఁ దా వచ్చె, బుద్ధచరిత్రంబు రచియింప[illegible]ర్వేశ్వరగృహమందుఁ
దలఁచు నుండుటయునుదండిప్రకి [illegible] గురుఁడ [illegible] బుస్తకమును బొందుటయును
ఈజాతకగ్రంథ మెలమిమై మొదలిడి వ్రాయుచుండుట దేవిభాగవతము
నందలి తరువాయి యప్పుడప్పుడు శ్రద్ధ ప్రేరేప నాంధ్రీకరించుటయును

తే. గీ. ఉన్న గృహమును వీడి వేఱొక్కయెడను
చేగుటయు నిల్లుగట్టుట కెలమి మొదలు
వెట్టుటయు గద్ద[illegible] [illegible] త్రోవ
లోన రుజహేతువుగ మరలుటయుఁ దొడఁగె. 522

వికారి సం॥ మాఘ బ ౧౧ మొ॥ శార్వరి సం॥ చైత్ర బ ౭ వ॥

—: రాహ్వంతరములో కేతువిదశ :—

తే. గీ. అంత దేహమ్ములో సుఖ మనువుపడియెఁ
బిదపఁ గేతువిదశ వచ్చె; వీఁడు గేహ
నిర్మితికి యత్న మెంతయేనియును బోనఁగఁ
జేసి భూధనలాభముల్ చేసి మించె. 523

శార్వరి సం॥ చైత్ర బ ౭ మొ॥ ఆశ్వయుజ శు ౫ వ॥

—: రాహ్వంతరములో శుక్రవిదశ :—

తే. గీ. అంత శుక్రుండు చనుదెంచి యమరవిభు స
మానుఁడైన శ్రీ చిన్నరాణ్మానవేంద్రు
తోడ శ్రీపాలతేరను వీడు చూడ
వెడలఁగాఁజేసి గౌరవవిభవ మొసఁగె. 524

క. ఆట నవధానం బొకఁ డు, త్కటమగు గతి జరిగె నచటఁగల వెలమదొరల్.
పటుమతులు కళాచతురులు, ఘటకులు ధనికులును సుకవికల్పద్రుమముల్.

తే. గీ. మఱియు నయ్యెడఁ జిన్నరాణ్మానవేంద్రు
కతన నెంతయు హేలగాఁ గాలయాప
నమ్మొనర్చు టొదవె నరనాథులందుఁ
గలఁడె తత్సాదృశుండు సఖ్యమ్మొనర్ప! 525

క. నిజదేశమ్మున కేగుచు, గజపతినగరమున సభను గావించిరిఁ బై
విజయనగరముం గని యం, తఁ జనిరి వైశాఖపట్టణముఁ గనుఁగొనఁగన్.

తే. గీ. అచట విక్రమదేవవర్మాఖ్యు నతియు
దారుఁ గవితావిధిజ్ఞు నుదాత్తచరితుఁ
గాంచి యవధాన మొనరించి కదలి పీఠ
వరమునకు నేగి రిర్వురు త్వర యెలర్ప. 52

క. అట నేలామాహాత్మ్యము, పటుమతియగు సర్వరాయపాదజునకు ను
త్కటయశునకుఁ గృతి నిడి వేం, కటతిరుపతికవులు భూమిఁ గైకొనిరెలమిన్.

ఆ. వె. అంతఁ గాకినాఁడ కరిగి శ్రీ పోలవ
రపు జమీనుదారు నపరిమితవ
దాన్యుఁ గాంచి కృతిగఁ దమ్ము మున్నడిగిన
బుద్ధచరిత మెల్ల బుధులు మెచ్చ. 580

క. వినిపించి బ్రాహ్మణప్రభు, వనన్యదుర్లభుఁడు నైన యాకృష్ణారా
యనియొద్ద నొక్క రుండిరి, ఘనమగు పండితపదంబు గైకొని యెలమిన్.

తే. గీ. ఇట్లు శుక్రవిదశ సగమేగ వేంక
టేశ్వరకవీంద్రునకు రుజ యేరుపడియె
మొదలిడిన యింటిపని తుదముట్టదయ్యె
మఱియు నెన్నేని చిక్కులు వరుస నలమె. 582

తే. గీ. అంత నాకొండివంశజుఁ డలఘుబుద్ధి
యైన శ్రీరామమూర్తి యా వ్యాధిపీడ
తనదు శక్తికతమ్మునఁ దరలఁజేసి
సౌఖ్య మొనఁగూర్చె నతని మెచ్చవలె నెపుడు. 583

తే. గీ. శుక్రు నుత్తరఖండంబు చొచ్చినయది
మొదలు తుదిదాఁకఁ బీడయు మూర్ఛకోప
మును నకారణకలహము మూలధనము
వ్యయమగుట యను నియ్యవి వదలవయ్యె. 584

క. అది యేమొ కాని చిక్కులు, మొదలున్ దుది లేక తోడఁ దొడరి యుంచుటకై కా
మదను గనుచుండినను దీ, నదశకు రాఁ డితఁడు కారణము చింత్య మిటన్.

శార్వరి స॥ ఆశ్వయుజ శు ౧౫ మొ॥ కార్తిక బ॥ ౯ వ॥

—: రాహ్వంతరములో రవివిదశ :—

తే. గీ. ఇట్టు లాయాయిపీడల నెల్లయపుడు
మున్గుచును దేలుచును నుండ మొనసె సూర్య
విదశ యయ్యది యొక్కింత ముదము గూర్చి
యిచ్చె నారోగ్యమును గృహ మెసఁగఁజేసె. 536

తే. గీ. అప్పుడప్పు డించుక పీడ యనుఘటించి
నను రవి యొకింత సుఖవిధానంబు చేసెఁ
గాని తరలుచు నొకనాఁడు కష్టపెట్టె
యొదవఁగాఁజేసె వాహనయోగగరిమ. 537

తే. గీ. అట్లు తత్తరమున వైద్యుఁడైన రామ
మూర్తి వసియించునట్టి యపోలవరము
చనినయంతన పీడ యల్లన శమించె
నతని సామర్థ్య మది వర్ణ్య మనఁగఁ దగదె. 538

శార్వరి సం॥ కార్తిక బ ౯ మొ॥ మాఘ శు ౧౪ వ॥

—: రాహ్వంతరములో చంద్రవిదశ :—

తే. గీ. అంతఁ జంద్రుఁడు చనుదెంచి వ్యాధి నూఱు
వంతులు శమింపఁజేసి యానల నొకష్ట
రామమూర్తిపెత్తండ్రి సద్ధామమునను
దగ జరుగఁజేసె నష్టావధాన మొకటి. 539

క. సంగీతసాహితులతో, డంగడు రమ్యమ్ముగాఁ దటాలునఁ గాలం
బుం గడపుటబ్బె వ్యాధియు, నుం గృశియింపంగఁజొచ్చెనూల్కొనె బలముల్.

తే. గీ. అట్లు కొండొకకాల మయ్యనఘుఁడైన
రామమూర్తి గృహమ్మున రమణ వాస
మును బొనర్చి యారోగ్యము గని స్వకీయ
వాసమున కేగుదెంచె సంతోస మెసఁగ. 541

తే. గీ. తీర్థయాత్రకుఁ దిరుగుట దేహమునకు
స్వస్థత యొసంగుటయు మైత్రి వఱలు జనుల

నరయఁగల్గుట యుద్యోగమందఁగను బ్ర
యత్నమొనరించుటయుఁ జంద్రునందుఁ గలిగె. 542

తే. గీ. గేహనిర్మాణమునకుఁ దగిన ప్రయత్న
మాచరించుట యానంద మనుగమించు
టయును రాజదర్శనమునకయి వెడలుట
యును గలిగె వీనియందు మహోత్సవముగ. 543

శార్వరి సం॥ మాఘ శు ౧౮ మొ॥ ప్లవ సం॥ చైత్ర శు ౧౦ వ॥

—: రాహ్వంతరములో కుజవిదశ :—

ఆ. వె. ఇందు బంధుజనుల గృహముల జరుగు శు
భముల కరుగుటయును బంధుకలహ
మవల రాజకలహ మందు నిందును జయం
బంది మించుటయును ననుఘటించె. 544

—: రాహుమహాదశలో రాహ్వంతరమున కంతకును ఫలము :—

తే. గీ. ఊరక ధనవ్యయము ఋణయోగ మప్ర
తిష్ఠ తేఁదగు రుజయును తీఱని వెత
ఇంచుక ధనార్జనమ్మును గృహకలహము
ప్రాణసంశయమును రాహువందుఁ గలిగె. 545

ప్లవ సం॥ చైత్ర శు ౧౦ మొ॥ శోభకృత్ సం॥ భాద్రపద శు ౮ వ॥

—: రాహుమహాదశలో గుర్వంతరము :—

ప్లవ సం॥ చైత్రి శు ౧౦ మొ॥ శ్రావణ శు ౫ వ॥

—: గుర్వంతరములో గురువిదశ :—

తే. గీ. అంత గుర్వంతరము వచ్చె నందు గురుని
విదశలోనన గృహప్రాప్తి వేగఁ జేయఁ
దగిన యత్నమ్ము జరిగె యథాసుఖముగ
స్వపురమందు వసించుట సంభవించె. 546

తే. గీ. అంతఁ గలవకుఁ బోలవరాఖ్యగ్రామ
మునకుఁ బోవుట యవధానమును నొనర్చు
టెగుపని శాకయుండుట యిందుఁ దొడర
నంత శని విదశానాథుఁ డగుచు వచ్చె. 547

ప్లవ సం॥ శ్రావణ శు ౫ మొ॥ మార్గశీర్ష బ ౬ వ॥

—: గుర్వంతరములో శనివిదశ :—

తే. గీ. ఇంటివేల్పుగునట్టి కామేశ్వరిని గు
ఱించి తన దుర్దశను దెల్పికొంచు శతక
మొండు రచియించుటయు ఋణ ముండుకతనఁ
దూర్పునకు నేగుటయును నిందు ఘటియించె. 548

క. తిరుపతిసత్కవి శ్రీ పో, ల్వరభూపతియొద్ద నుంటవలనఁ దనకుఁ దో
డరుదేరఁడయ్యె "సభ నాఁ, డరుదెంచెదఁ దంతివార్త నందింపు" మనెన్

ఆ. వె. ఈవు రాకయున్న నే నొక్కఁడనె యవ, ధాన మాచరింపలేనయేని
అట్లె తంతివార్తనంపింతుఁగా కని, మనమునందుఁదలఁచి చనియె నితఁడు.

తే. గీ. అనకపల్లెయు శ్రీకాకుళాఖ్యనగర
మవుల నుర్లాముసంస్థాన మన్నిచోట్ల
సభ లొనర్చి ధనమ్ము యశమ్ము గాంచు
నంత బుధవిదశయు వచ్చె సంతసమున. 551

ప్లవ సం॥ మార్గశీర్ష బ ౬ మొ॥ శోభకృత్ సం॥ చైత్ర బ ౭ వ॥

—: గుర్వంతరములో బుధవిదశ :—

తే. గీ. మందసా కేగి విభుని సన్మాన మంది
గ్రహణిచే బాధపడి యరోగతను గాంచి
సుఖముగా నింటి కేతెంచి చూడ నేగె
నవల గద్వాల వేంకటకవి యొకండ. 552

తే. గీ. అంతఁ దిరుపతి కవి గూడ నటకు వచ్చి
కలిసికొనిరి యుభయులును గనకభూష
లచట లక్ష్మణాపరిణయ మంకితముగ
నిచ్చుటంజేసి బహుమాన మెనసి రెలమి. 553

క. ఆ మీఁద నాత్మకూర్పని, భూమీశుఁడు మున్న యిడిన భూమికిఁ బట్టా
కై మేలుకొలుపి కుకవి, స్వాముల నోడించి చనిరి వనపర్తిపురిన్. 455

తే. గీ. ఆ నరేంద్రుఁడు గూడ నుదారుఁడయ్యు
వీరి నిర్లక్ష్యభావంపుతీరు విన్న

యట్టిఁ డయ్యును నితరులయట్లె వీరిఁ
గూడ మానింపఁ దలపూనెఁ గొసరి కొసరి. 555

ఆ. వె. అట్లు కొసరి కొసరి యల్పాల్పముగ నిచ్చి, నృపునియీవికిమది సేవపడుచు
నాశుధారలోన నాత్మనున్న విధంబు, పద్యరూపమున నృపతికిఁ దెలిపి.

ఆ. వె. మరల నాత్మకూరు మహిపాలుఁగనవచ్చి, యాతఁడొసఁగు భూమికైనపత్ర
మడిగి పుచ్చుకొనెడియప్పుడు శౌనితోఁ, గలహ మించుకంత గాంచిపిదప.

తే. గీ. "సస్యగర్భమ్ముగా నున్న సమయమందు
మీకు నచ్చిన భూమిని మేలుదానిఁ
గైకొనుఁ" డటన్నఁ బదపడి కదలి గద్ద
వాల తోఁ౹వను దేశమ్ము వచ్చునంత. 558

తే. గీ. రాణి తనభర్త సంవత్సరంపు దినము
దాపుగావున నందాకఁ దాళి యేగు
టుచితమని యాఁప నయ్యెడ నుండు దినము
లందుఁ బండితకలహమ్ము క్రిందుకొనియె. 559

తే. గీ. కారణం బేమి యన వెనుక నొకనాఁట
నాత్మకూరునృపాలు మేనల్లుఁడైన
శ్రీనివాసుఁడు పచ్చిగాఁ జేయఁదగిన
యట్టిది సమస్య నిచ్చె వీ రపుడు దాని. 560

తే. గీ. తగుగతిని బూర్తిచేసి రద్దాని నతఁడు
వ్రాసి యిడఁబోలు నొరుల కప్పద్యము గని
వీరి రిపులగు వైష్ణవధీరు లెల్లఁ
దమక యది యన్వయించు నంచు మది నెంచి. 561

తే. గీ. అపజయమ్మున నే మున్ను గుపితులగుట
దీనిచే నది హెచ్చఁగఁ దెలివిఁ దక్కి
శేరిడియె బూతుపద్దె మంపిరి రచించి
దాన వారికి నవమానదశ ఘటించె. 562

తే. గీ. తాము చేసినయట్టి పద్యమ్మునకును
గర్తగా శిష్యు బట్టు నొక్కనినిఁ గల్ప

నమ్మ సేసిరి వానికి నమ్మగారు
క్షౌరశిక్షను విధియించి కలఁచుటయును. 563

తే. గీ. అపుడు నిజ మొప్పికొని వాని నట్లు సేఁత
మమ్ముఁ జేయుటయే యని మఱియు మఱియు
దైన్యమొందుడు నాయమ దయను జూపి
వాని విడుఁడని సెలవిచ్చె భటుల కంత. 564

తే. గీ. రామభూపాలు సంవత్సరంపు దినము
నాఁట నిప్పని జరిగె నానాఁడు వేల
కొలఁది బ్రాహ్మణు లయ్యెడఁ గూడికొనిరి
యందఱును గాదనిరి వీరి యహితబుధుల. 565

తే. గీ. అటనె మధ్వయతీశ్వరు నంతికమునఁ
గల్గిన వివాదమున గెల్చి కందనోలు
మార్గమున దేశ మేతెంచి మఱి శరీర
రుజ నోకించుక గనినంతటఁ జనె బుధుఁడు. 566

శుభకృత్ సం॥ చైత్ర బ ౧ మొ॥ జ్యేష్ఠ శు ౧౩ వ॥

—: గుర్వంతరములో కేతువిదశ :—

తే. గీ. పిదపఁ గేతువు తా నది వృద్ధిచేసెఁ
గాని యయ్యది శమియించెఁ గష్టకృప్తి
శాంతిఁజెందినయట్లుండి సరగ మరలఁ
దిరుగఁబడె నంత శుక్రుఁ డేతెంచె మఱియు. 567

శుభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ ౧౩ మొ॥ కార్తిక శు ౧ వ॥

—: గుర్వంతరములో శుక్రవిదశ :—

తే. గీ. శుక్రదశ నది యెంతేని వక్రిత గని
బాధ గొల్పుడు వేవేగ వైద్యుఁడైన
రామమూర్తి గ్రామమునకు రహిని వాహ
నంపుయోగమ్ముతో నేగె నయ మెలర్ప. 568

తే. గీ. అతని యౌషధబలమున నదియుఁ గొంత
యుపశమింపుడుఁ బిమ్మట నుదపసిలము

నకును దారువు లంపించెఁ బ్రకటయశుఁడు
పోలవరపు జమీందారు పుష్కలముగ. 569

తే. గీ. అంత నింటికి వచ్చి గృహమ్ము పూర్తి
గడలుకొనెడి ప్రయత్నమ్ము నడిపి సర్వ
సిద్ధ మొనరించి యటఁ బ్రవేశించుటకు ము
హూర్తమునకయి వేచుచునుండి మరల. 570

శుభకృత్ సం॥ కార్తిక శు ౧ సొ॥ మార్గశీర్ష బ ౬ వ॥

—: గుర్వంతరములో రవివిదశ :—

తే. గీ. మొగిని వైద్యమ్మునకు రామమూర్తియనారి
కేగ నతఁ డిడు మందులో నించుకంత
భ్రాంతివశమునఁ బ్రాణ మపాయదశకు
వచ్చి యెట్టెటులో నాఁగవలసెఁ దుదకు. 571

తే. గీ. పైని దనబంధువులు వృథా వైరమూని
యితరశాఖీయులగువారి కెగ్గొనర్పఁ
గడఁగుటయు న్యాయ మయ్యది గామి వారి
నితఁడు వారించెఁ గవితచే హితము గఱపి. 572

శుభకృత్ సం॥ మార్గశీర్ష బ ౬ సొ॥ ఫాల్గున శు 3 వ॥

—: గుర్వంతరములో చంద్రవిదశ :—

తే. గీ. అంతఁ బీతపురమునుండి యరుగుదెంచె
జాబు శ్రీ యెడపర్తి నుత్సవ మటంచు
దానికై యేగి యచటి యుత్సవము చూచి
శ్వశురవసతి లక్ష్మీనరసపురి కేగ. 573

ఆ. వె. నూజివీటినుండి రాజుశ్రీ రామచం, ద్రాప్పరావు వార్త నంపుటయును
నేగి యచట సూర్యరేకత్రఁ గూర్చుండఁ, గా పధాన మొకఁడె కడిమిఁజేసె.

తే. గీ. అతఁడు రెండు నూటాఱులు ననఘమైన
సేలువులు పట్టి చీరలు నోలి నొసఁగి
"నూటపదియార్లు వార్షిక మ్మొసఁటనేఁట
మీ" కనుడు సంతసించి యమ్మోటి విడిచి. 575

క. వచ్చుచు నేలూర్పురమున, సచ్చరితుఁడు శంకరుండు సఖ్యమ్మునఁ ద
న్నచ్చట నిలువంజేయుడు, నిచ్చమెయి వసించెఁ; గురుఁడు నేతెంచె నొగిన్.

తత్ప్రభృతి శోభకృత్ సం॥ చైత్ర బ ౯ వ॥

—: గుర్వంతరములో కుజవిదశ :—

క. నారాయణదాసనియెడి, ధీరుఁడు వైద్యుండు తనదు దేహమ్మునకై
యారోగ్య మిడియె నిదియే, కారణమాయూర నుండఁగా నొప్పుటకున్.

తే. గీ. శంకరుని సానియును వల శంకరుండు
సకలవిధముల నాదృతి సలుపుచుండ
వలని యింటఁ గుటుంబసహితముగాఁగ
నెలమి నుండ ఖాసిముకోట కేగవలసె. 578

తే. గీ. ఆట వసంతనవరాత్రము లరసి తిరుప
తియును దానును సమ్మానదీప్తులగుచుఁ
జిన్న యవధాన మొనరించి యున్నయెడల
తిరుపురును జేరి రానంద మినుమడింప. 579

శోభకృత్ సం॥ చైత్ర బ ౯ మొ॥ భాద్రపద శు ౮ వ॥

—: గుర్వంతరములో రాహువిదశ :—

ఆ. వె. అంతరాహువిదశ నల శంకరుని యింటఁ, గొంతకాలమెంతొ సంతసమున
వఱలు నెడలఁ దోట్లవల్లూరిలోనఁ బ, ట్టాభిషేకమగుట నరుగవలసె. 580

క. తిరుపతిశాస్త్రియు నచటికి, నరుదెంచెన్ సభయు జరిగె నధిపుఁడు నూతా
ల్తిరువురకు నిచ్చె నేలూ, ర్పురి మరలన్ వచ్చి ముదము పొంపిరివోవన్. 581

ఆ. వె. కొంతకాలముండి కొండొక యారోగ్య, మంది సభయు నచట నలరఁజేసి.
గౌరవమ్ము నంది పేరిమి స్వగ్రామ, మేగుదెంచె నీతఁ డెసక మెసఁగ.

తే. గీ. గృహముపని పూర్తిచేయించి మహితులైన
తల్లిదండ్రుల నందు విద్వద్ధితముగ
సుప్రవేశమ్ము చేయించి సుఖచిరగతి
బంధుగుల గారవించె సంపత్తికలఁది. 583

తే. గీ. ఇల్లు గట్టుటకొఱ కెందఱెందఱో వెఁ
జేసిరి సహాయ మందులోఁ జెప్పఁదగిన

యతఁడు నిర్వ్యాజవాత తా నచ్చిరెడ్డి;
యతని తర్వాత విరవ నూర్యప్రభుండు. 584

తే. గీ. కలప సకలమ్ము నొసఁగిన ఘనుఁడు పోల
వరవిభుఁడె కాని యీ యీవి ప్రతిఫలమ్ము
బుద్ధచరితమ్ము గలది యప్పుణ్యకతన
నే గృహము నెఱవేఱెను నిశ్చలముగ. 585

శోభకృత్ సం॥ భాద్రపద శు ౪ మొ॥ పరాభవ సం॥ ఆషాఢ శు ౧౦ వ॥

—: రాహు మహాదశలో శన్యంతరము :—

మఱియు,

శోభకృత్ సం॥ భాద్రపద శు ౪ మొ॥ మాఘ బ ౨ వ॥

—: శన్యంతరములో శనివిదశ :—

తే. గీ. అంత శన్యంతరము వచ్చె నల్లనల్ల
వీఁడు తనసౌఖ్యమునఁగూర్చి వేశ్మమునన
తనదు విదశను గడపి యంతటను 'గార్డ్న
రను'గనఁగఁ గాకినాడకుఁ జనఁగఁజేసె. 586

వ. అట జ్వరము వచ్చె నది పి, మ్మట నెల దినములకుఁ దగ్గ మఱి యాపైనె
క్కటి నూజివీడు నామక, కటకమునకు నప్పరావుఁ గననేగుటయును.

వ. బందరు పురమున నొప్పెడి, హిందుకళాశాలనుండి యేతెంచెను జా
బందు "నుపాధ్యాయత్వము, నొందుట కంగీకరింపుఁ డొగి మీ" రనుచును.

తే. గీ. రమణ శ్రీరామచంద్రాప్పరావుతోడ
యోజనంజేయ "నొకచోట నుంట కిదియు
మంచి సదుపాయ" మంచు నమ్మాన్యుఁ డనుడు
వార్షికము గొని బందరు వైళ మరిగె. 587

శోభకృత్ సం॥ మాఘ బ ౨ మొ॥ క్రోధి సం॥ ఆషాఢ శు ౧౪ వ॥

—: శన్యంతరములో బుధవిదశ :—

తే. గీ. అంత బుధుఁ డేగుదెంచె నాయహమునంద
పాఠశాల నుపాధ్యాయపదమునందు

సుప్రవేశమ్ము నంది, శిష్యుండు వండి
పెట్ట నట నుండు టబ్బె నిక్కట్టు దొడర. 590

తే. గీ. అంత మృతశిశువును గని యాత్మగృహిణి
యెంతయును డస్సి జీవించె; నింతలోన
సెలవుదినములు రాఁగఁ జెచ్చెర స్వదేశ
మేఁగుట తటస్థమయ్యెఁ బై నేగె సెలవు. 591

తే. గీ. పిదప నర్ధాంగియును దాను బేర్మి బంద
రుపుర మేగి, వసించి రం దపరిమితము
దమ్మమై; నోలి నప్పుడ్డ తనురుజ నొక
కొంత సేసియు సుఖ మొనఁగూర్చె బుధుఁడు. 592

క్రోధి సం॥ ఆషాఢ శు ౧౪ మొ॥ భాద్రపద శు ౧౩ వ॥

—: శన్యంతరములో కేతువిదశ :—

తే. గీ. అంతఁ గేతువు వచ్చె; వీఁ డప్పుడప్పుడు
దేహరుజ చేసియును సుఖదీప్తి నొసఁగె
స్కూలుబాలురు గాక పైబాలకులు ప
లువురు విద్యార్థు లెపుడు చదువుచునుండిరి. 593

క్రోధి సం॥ భాద్రపద శు ౧౩ మొ॥ ఫాల్గున శు ౪ వ॥

—: శన్యంతరములో శుక్రవిదశ :—

తే. గీ. కవిత యెక్కుడు జరుగుట, కడు ముదమగు
గతిని నవరాత్రమహమునఁ గాలగతుని
యింతిఁ బూజించుటయు, శాస్త్ర మెపుడుఁ బాఠ
ములు పఠించుటయును దీనఁ గలిగెఁ దఱచు. 594

క. అవధాన మ్మొక్కఁడు రా, జవరుండగు నప్పరాయచంద్రుని సభలో
సవిశేషమ్ముగఁ జేయుట, దవిలెన్ బహుమతియు నం దొదవె నెక్కుడుగన్.

తే. గీ. మతములం గూర్చి మఱికొంతమందితోడఁ
గలిగెను వివాద మయ్యెడ నొలసె జయము;
పిదప నిసశీకుజులును ముద మొనెంగు
చును గ్రమమ్ముగఁ జనిరి; పై మొనసె రోహు. 596

క్రోధి సం॥ ఫాల్గున శు ౮ మొ॥ విశ్వావసు సం॥ చైత్ర బ ౧౦ వ॥

—: శన్యంతరములో రవివిదశ :—

నాఁడు మొదలు ఆషాఢ బ ౫ వ॥

—: చంద్రవిదశ :—

నాఁడు మొదలు భాద్రపద బ ౫ వ॥

—: కుజవిదశ :—

విశ్వావసు సం॥ భాద్రపద బ ౫ మొ॥ మాఘ బ ౯ వ॥

—: శన్యంతరములో రాహువిదశ :—

తే. గీ. పీఁడు పండితకలహముల్ విస్తరించి
యందు విజయమ్ము నిడి పయి నంబికామ్ర
తని బొసంగించి నృపసభ ఘనత నొసఁగి
మిశ్రఫలదాయకుండయి మెలఁగెఁ బిదప. 597

విశ్వావసు సం॥ మాఘ బ ౯ మొ॥ పరాభవ సం॥ ఆషాఢ శు ౧౦ వ॥

—: శన్యంతరములో గురువిదశ :—

క. గురువిదశయు ననుగుణముగ, సరిగఁ బుధుఁ డంత వచ్చె వ్యవహారమునం
గర మాదర మొదవెఁ గవి, త్వరమయు వృద్ధిం దనర్చెఁ దగ నప్పట్లన్.

పరాభవ సం॥ ఆషాఢ శు ౧౦ మొ॥ కీలక సం॥ పుష్య బ ౧౩ వ॥

—: రాహుమహాదశలో బుధాంతరము :—

తే. గీ. స్వయముగా వండికొనుట, పుస్తకపు వర్త
కమువలని ద్రవ్యలాభమ్ము, క్రమముగాఁగఁ
బుస్తకము లెల్ల ముద్రితమ్ములుగఁ జేయు
తలఁపు, రాజసన్మానంబు దవిలెఁ దఱచు. 598

తే. గీ. వానమామల శ్రీగురువరుఁడు నూజి
వీటి కరుదెంచుటయు నట విభుఁడు రామ
చంద్రనృపతి ప్రసంగవశమున వీరి
వినిచె; విని స్వామియును గనుఁగొనఁగ నెంచె. 599

తే. గీ. రామచంద్రాప్పరాయలు రయము మీఱ
"రాక తీర" దటంచు వార్త నొగిఁ బంపె

నిరువురును గూడ నరిగిరి యోలమి స్వామి
సంతసించె వధానంపుసరణి నరసి. 601

క. నూటార్ల నేలువులు నిడి, గౌరవ మొసఁగుటయు కాక కడఁగి విజయవి
స్ఫోరకమగు పత్రంబును, గూరిమిమై నొసఁగెఁ బీఠగురువరుఁ డపుడున్.

క. కవితావ్యాసంగములో, నవు సువిశేషములతోడ నరిగె బుధుని య
య్యవసర మెల్లను జనువే, ళ విశేషముగా నొసఁగెఁ గళత్రపుఁ బీడన్.

క. తక్కువ చెడ్డయు, మిక్కిలి యెక్కువమంచియును గూర్చియే బుధుఁడు,పై
నెక్కను కేత్వంతర్దశ, చక్కని యోగం బిఁతం డొసంగెఁ గ్రమముగన్.

కీలక సం॥ పుష్య బ ౧౩ మొ॥ సౌమ్య సం॥ మాఘ బ ౧ వ॥

—: రాహుమహాదశలో కేత్వంతరము :—

ఆ.వె. విస్తరించి కావ్యవిరచనమ్మును, వీని
ముద్రణమ్ము, కడు వినిద్రగరిమ
ద్రవ్యలబ్ధి, స్వల్పతనుపీడ, రాజస
మ్మాన మిందుఁ దొడరె భూనుతముగ. 605

సౌమ్య సం॥ మాఘ బ ౧ మొ॥ పరీధావి సం॥ మాఘ బ ౧ వ॥

—: రాహుమహాదశలో శుక్రాంతరము :—

ఉ. ఎంత కవిత్వ మిందు రచియింపఁగఁబడ్డదొ చెప్పఁజాల, న
త్యంతవివాదముల్ ప్రబలె నన్ని వివాదము లేకమాచు వి
శ్రాంతి యొకింతయే నిడక వ్రాయఁగఁజేసె ననేకకావ్యముల్
"చింత కవీశులం" దనుచుఁ జెప్పుట సార్థకమయ్యె నయ్యెడన్. 606

క. గీరతకావ్యము శిష్యుల, కై రచియింపంగవలసె నటుపిమ్మట గుం
టూరి వివాదములకుఁగా, శ్రీరుచి గుంటూరుసీమ చెప్పఁగవలసెన్. 607

ఉ. కాకరపర్తి కేగుటయు గందరగోళ మటన్ ఘటింప బ
ల్వీఁక యథార్థమున్ దెలిపి విశ్రుతి గాంచి విపక్షపక్షమున్
లేకితనంబు సర్వ మవలీల బయల్పడఁజేసి శత్రువుల్
ప్రాకఁగఁజేసినట్టి యపవాదలతల్ తెగఁద్రెంచెఁ గైతచే. 608

క. పై రెండు కావ్యములె కా, దారయ మఱి వీనితోడ నంతో యింతో
చేరికగల పాత్రము లే, న్నో రచియింపంగఁబడె నన్యతము నడంపన్. 609

ఆ. వె. అరుల సంఖ్యకన్న నధికమై మిత్రుల
సంఖ్య సకలగతుల సాయపడి వి
పక్షులాచరించు బహుళానృతవ్యాప్తి
దొలఁగఁజేసి యశము గలుగఁజేసె 610

తే. గీ. పాఠశాలకు సెలవును వ్రాసి మూఁడు
మాసములు శిష్యవర్గసమన్వితముగ
భార్యతోఁగూడ గుంటూరుపట్టణమున
నుండె నీతండు శత్రుల గుండె లగల 611

తే. గీ. శత్రువుల మాటకేమి, విశాలహృదయు
లెంతటో మిత్రులై యిందు లెలమిఁ జేయఁ
దిరుపతియు వేంకటేశుం డుదీర్ణగరిమ
నొప్పి రవధానసభల కాహూతులగుచు. 612

కం. ధనమునఁ యశము ననూనము, గను సంభావన మొనర్చి కదలి యచోటు న్నై
జనివాసము బందరు పురి, కి నరిగె సకుటుంబముగ నోగిన్ వెంకనయున్.

తే. గీ. ఆపురము వీడివచ్చిన యపుడుఁగూడ
మరల వాదోపవాదముల్ మానవయ్యెఁ
'బశ్యశబ్దవిచా'రాది బహుళపుస్త
కములు తద్వాదరీతి చక్కఁగ వచించు. 614

తే. గీ. అపజయము రాఁదగినయట్టి యంశములును
జయమునకుఁ గారకమ్ములై శత్రుపక్ష
మునకుఁ దలవంపు ఘటియించి ముదముఁ బెంప
జరిగె శుక్రునంతర్దశాసమయ మెల్ల. 615

కం. ధనమున యశమున లోపం, బనునది లేశమును లేక యత్యంతముదం
బునఁ బొదలునంతఁ బినత, ల్లినందనుఁడు వ్రాసె నిట్లు లేఖ తనంతన్. 616

తే. గీ. "పురుడు వచ్చెను మాయింటఁ బుత్రుఁ డుదయ
మందె నీనందనుని నీకు నర్పణంబు
చేయవలెనని నా మనస్సీమ నెంత
యేనియుఁ గుతూహలము కల; దేమి యనెదొ? 617

క. నెలపురు డరిగెడి యాలో, వల శిశువున్ దల్లిఁగూడఁ బంపఁదలఁచి యి
ట్లు లిఖించితి నీసమ్మతి, కేమి యెదురుచూచుచుందు నిది మొద"లనుడున్.

క. సంతానము లేదనియెడి, చింత లవమ్మైనిలేని శేముషిగల యీ
యంతర్వాణి యెదేనిఁ ద, నంతన్ రా సమ్మతించు నట్టిందగుటన్. 619

తే. గీ. "మంచి దట్టులె చిన్నికొమరుని బంపు"
మనుచుఁ బ్రత్యుత్తరం బిచ్చి ధనము కొంత
దారికర్చులకై పంపి దారకాగ
మనమును బ్రతీక్షసల్పు సమయమునందు. 620

మ. ఒక జ్యోతిష్కుఁడు జాతకాంశములఁ దానొక్కింతయుం జూడకే
మొగమున్ జూచియె భావికాలపు ఫలమ్ముల్ భూతముల్ జెప్ప ని
ర్వ్యాకలప్రజ్ఞకుఁ డేగుదెంచె నొకటన్ శ్రీ వేంకటేశావధా
నికిఁ బ్రజ్ఞన్ గనఁజేసి బందరు జనానీకంబు మెప్పంగనన్. 621

క. జిల్లాజెడ్జీ "సత్కవి, తల్లజుఁడగు వేంకటేశు దర్శించియుఁ బ్రి
జ్ఞోల్లాసిఁ జేయఁగలవే, నెల్లరు నిను మెచ్చి యిత్తు రిష్టార్థంబుల్" 622

క. అన నాయన యుపదేశము, విని యాతం డేగుదెంచె వెంకనకడ క
య్యనఘునకు నిసువుజాతక, ము నిడి "వచింపుండు దత్తపుత్రుండగునే."

క. అన "వీఁడు దత్తుఁడున్ గాఁ, డనఘా! నీ జాతకమున కల యోగంబున్
గనరాద, నీవు సంతతి, గనియెద వద్దాన సుఖము గాంచెద" వనుడున్. 624

ఆ. వె. "అస్మదీయ జాతకాంశమ్ము లవి నాకుఁ
గూడఁ దెలియుఁ గొంతకొంత వఱకుఁ
దెలియఁగాక సంతు గలిగినఁ గలుగుఁగా
కిపుడు వీనిఁ గొందు నింత నిజము." 625

వ. అని నొక్కి పలుకుటయు.

తే. గీ. "ఇంత నిజ" మని మీరలు పంతమూని
పల్కునప్పుడే నేమని పల్కనేర్తు!
జరుగఁగూడదు మీ వినిశ్చయము శతవి
ధాల, జరిగిన నేమి, సంతతియుఁ గలుగు."

క. అని "యొకపని నేఁ జెప్పెద, నినుపశకలములు పదా తిదే గయిని బా
లను నానఁబెట్టి విప్రున, కు నిందు రే పుదయమునఁ దగున్ దక్షిణతోన్."

ఆ. వె. అనుడు "నినుము దానము నొనర్పు టవిదయుం సా
మాన్యమగునె! మనుజమాత్రు లెల్ల
నాచరింప నర్హులా! గొప్పదక్షిణ
యిడినఁ గాని ఫలము నీయ దదియు. 628

తే. గీ. వేలకొలఁది దక్షిణలిచ్చు పృథివిపతులు
దక్క నీదాన మీఁజాలు ధన్యు లెవరు!"
నాఁగ నతఁ డనుఁ "బాలలో నానఁబెట్టి
యుదయమున నూతిలో వేయుఁ డిదియుఁ హితము." 629

క. "మంచి"దని యతని సమ్మానించి యనిపి యాతఁడు చెప్పినయటి విధము గా
వించి, శిశు వరుగుదెంచునో, యంచుఁ బ్రతీక్షించుచుండె నాద్యతిథియుసఁగన్.

పరీధావి సం॥ మాఘ బ ౧ సొ॥ ప్రమాదీచ సం॥ పుష్య సు ౧౦ ప॥

—: రాహుమహాదశలో రవ్యంతరము :—

తే. గీ. శిశువు రాలేద, యంతట సెలవుదినము
లరుగుదెంచె, స్వకీయమైనట్టి గ్రామ
మునకుఁ గడియమ్మనకు యథాపూర్వముగను
వేంకటేశ్వరుఁ డరిగె; రవియును బోసఁగె. 631

క. పినతల్లి కొమరుఁ డచ్చటి, కిని దనయూ ర్దాపగుట నొగిన్ శిశువును జే
కొని వత్తు ననుచుఁ గబురం, పెను; జనకుం డన్యగోత్రమిది వలదనియెన్.

క. వలదని వారించియుఁ "గా, వలసినఁ గానూరుపేర వఱలెడి నూర
వ్వాల నిల గోదావరి కి, మ్మల నట నొక యగ్రహారముం గల, దందున్. 633

క. మన యింటిపేరు గోత్రం, బును గల పండితకుటుంబము పఱలు దానన్
దనరుదురు శిశువు లెందఱొ, కొను మం దొక్కరుని నీకుఁగుతుకం బున్నన్."

తే. గీ. అంత నది యడ్డె; నితనికి యత్నపూర్వ
కముగ నేకార్యమును జేయుకాంక్ష లేమిఁ
దండ్రిగారు చెప్పినయట్టి దత్తుఁ గూర్చి
కూడ యత్నింపమియు నొడఁగూడెఁ బిదప. 535

క. తన పినతండ్రికుమారుం, డనఘుఁడు వెంకన్న స్వర్గమరిగె; నతఁడు నం
దినులఁ గనెఁగాని యొకనం, దనుఁ గనఁగాలేద, యపు డితం డెదనెంచెన్.

తే. గీ. "ముగురు తండ్రులు, తండ్రులు మూఁగు రందు
నొక్కరుఁ డపుత్రకుఁడె యతఁ డోరుని దత్తుఁ
గొన్న వాదత్తతయు శాస్త్రవిన్నియతికిఁ
జాల వెలియాట నది లెక్క సలుపరాద. 637

తే. గీ. ఔరసుండు పితృవ్యకుమారుఁ డేగఁ
బుత్రసంతతి యతనికిఁ బొడమలేద;
ఏను నిప్పటి కుంటి, సంతాన మింక
నెప్పుడో పుట్టునను నాశ యెడఁదఁ గలద. 638

క. పది యేఁడుల దాదాపున, నొదవె నపత్యంబు నదియు నుండద యాపై
మదయించుటొండె, సూచన, యొకవుట యదియుండె లేద యొక్కింతేనిన్.

క. కడచిన శుక్రాంతర మె, క్కుడు బలవత్తరము దానఁ గూఁతురొ, కొడుకో
పొడమవలసినట్లుగఁ దా, నొడువున్ శాస్త్రంబు నొక్కి నొక్కి యది చనెన్.

క. సంతానమునకు మాఱుగ, నెంతయుఁ బుస్తకపు సంతు నిడె శుక్రుం, డా
యంతర్దశఁ జెప్పు కవిత, నెంతేఁ దోలంగవలయు నెన్నే బళ్ళున్. 641

క. నలువదికిఁ బైని మూఁడే, ళ్ళలమిన్ జనె వయసు; భార్య కేగన్ దాపై
యొలసెను మూఁడు పదులు నే, నలసత దత్తుఁ గొనకుంట యర్హమ్మగు నే."

తే. గీ. అనియు నానాఁడు జ్యోతిష్కుఁ డన్నమాట
లన్ని బుజువిచ్చె; నటుపయి నమరవాది
వెంకటప్పయ లిఖియించె "శంక లేద
కలుగు సంతాన మింత నిక్క"మని మరల. 643

క. మాతండ్రిగారి కిట్టులె పో తొలి నేఁ బొడమినట్లు ముసలమ్మలు నా
కేతతి వచియింతురు నా, జాతకమునఁ గానఁబడెడి సంతానమ్మున్. 644

తే. గీ. కుల మనూచానముగ నిట్లె వెలయుచుండెఁ
గానఁ దొందరపడి దత్తుఁ గైకొనంగఁ
దగదనియు జాతకమ్మున భృగుసుతుండు
ముఖ్యుఁ డతఁ డేల సంతానము నిడఁ డొక్క. 645

క. అని కొంకుచు మున్ననుకొను, తన గోత్రపుఁ బిల్లవాని దత్తుఁగొనుటకై
యనుఁగుల నటకుఁ గబురం, పిన నొప్పిరి వారు, వచ్చి వెన్నెలగామున్.

ప్రమాదీచ సం॥ పుష్య శు ౧౦ సౌ॥ రాక్షస సం॥ ఆషాఢ శు ౧౦ వ॥

—: రాహుమహాదశలో చంద్రాంతరము :—

తే. గీ. సర్వమును సిద్ధమయ్యె వేసఁగి నెలవుల
తఱిని గడియమ్మునం దల దత్తతయును
జరుగ ననుకొనుచుండ నత్తరుణమందు
అనువుపడియె వేఁకటియు వెంకనవడఁతికి. 647

తే. గీ. ఇంత కొక్కింతయును వెన్క తీఁట వేరు
వరపు నగ్రహారమ్మున వైదికవరి
కొందు లవధానమున కిడఁగాఁ దలంచి
నట్టి కంకణసమ్మాన మందికొనిరి. 648

క. ఎన్ని సభ లేని జరిగిన, వెన్ని వివాదమ్ములేని యేర్పడినవి ము
న్నన్నియు నొక తల వేమవ, గొన్నత్రిశతావధాన మొకతలయుఁ జూఁడీ 649
క. అయ్యవధానవిశేషము, లయ్యా! చదువరు లెఱుంగుఁ డప్పాత్రమునం
దియ్యెడ నవి యెత్తినచో, వెయ్యాఱుల కన్నఁ బద్యవితతియుఁ బెరుఁగున్.

ఆ. వె. అమరవాది వెంకటప్పయ సిద్ధాంతి
గారు వ్రాసెఁ గొన్ని కాలములను
"సంతు గలుగఁదగిన సమయమ్ము లివి" యని
యందుఁ జంద్రుఁగూర్చి యాతఁడు మిగుల. 651

తే. గీ. నొక్కి నొక్కి లిఖించెఁ "జందురుని యంత
రమ్మునఁ గుమారుఁడే యుదయమ్మునందుఁ
గానిచోఁ గూఁతురేనియుఁ గలుగు నిక్క"
మనుచు; నది నిక్కముగఁ బుట్టె నాత్మజుండు. 652

తే. గీ. ఈతఁడే వెంకనకుమారు జాతకమ్ము
వ్రాసి యిచ్చె; నాతఁడు వ్రాయు ఫలము లెల్ల
జరుగుచుండె ఋజువు గాఁగ; మఱియు నితఁడు
వేంకటేశ్వరు జాతకవిధము నరసి. 653

క. అఱువది యేఁడులనుచు బుధ, వరుఁడగు వెంకన ద్విభాషివంశ్యుఁడు మునుదా
నఱిమితి వ్రాసిన వ్రాఁతను, సరి గాదని, యెనుబదేండ్లు సరియని వ్రాసెన్.

క. అఱువదిమూఁడవ దిప్పుడు, జరుగుచునికి నితని యూహ సరి యని చెప్పం
గరము కుతూహల మయ్యెడి, నెఱుఁగుం డీయనఘుప్రజ్ఞ నీవిషయమునన్.

క. ఆరోగ్యభాస్కరమ్మున, సారంబగు నితని ప్రజ్ఞఁ జర్చింపఁబడెన్
ధీరుఁ డితఁడు జాతకసం, స్కారమ్మున నిట్టివారు కడు మృగ్య లిలన్.

క. "మారకశాస్త్రి" యనుచు నీ, ధీయనకుం బేరు గలదు, తెలివి యితనికిన్
మారకనిర్ణయమందు న, పారం బని కొందఱట్లు వాడుదు రెలమిన్. 657

క. కొమరునకు బారసాలను, గ్రమముగ జరిగించుచోఁ గడియము స్వగ్రా
మమునఁ జనిరొ వెంకటేశుఁడు, ప్రమోదముగ నదియుజరిగె బంధువులలరన్.

క. అది మొదలు కడియమునందే, పదిలముగఁ గుటుంబ ముండె బందరు వారల్
వదలమిని వెంకటేశుఁడు, ముదమున వసియించె నబ్దము నొకండచటన్.

రాక్షస సం॥ ఆషాఢ శు ౧౦ మొ॥ నల సం॥ ఆషాఢ బ ౧౩ వ॥

—: రాహుమహాదశలో కుజాంతరము :—

తే. గీ. అంతటఁ గుజాంతరము వచ్చె నఖిల మితని
యంతరము బందరున నుంట యనుఘటించు
కతనను గుటుంబ మొక్కట నితఁడు నొకట
వేఱువేఱుగ నుండుట యేరుపడియె. 660

తే. గీ అచట నుండెడినాళ్ళలో హైదరుపుర
ప్రముఖు లాహ్వానమును బంపి ప్రబలమైన
గౌరవము నాచరించి; రక్కడ నితనికి
జ్వరమువచ్చి యెట్టెట్టులో శాంతిఁ జెందె. 661

తే. గీ. మఱియు నెల్లూరుపురమున మంత్రిప్రగడ
శ్రీ భుజంగరాట్ఛేఖరు చెల్మికతనఁ
గోర్టులో సాక్ష్యమునకు నేగుట ఘటించెఁ
బ్రకట శ్రీనాథ వీధినాటకముకొఱకు. 662

తే. గీ. అందసభ్యమ్ములయిన వాక్యముల కెల్ల
మంచి యర్థమ్ము గల్పించి యంచితగతిఁ

గోర్తునధికారినెమ్మది గూడఁ బనదు
నైపునకుఁ ద్రిప్పె నీతఁ డవార్యగరిమ. 663

కం. ఆ యూరక మోతేనా, రాయాతవాగు ... గూర్చి యం దవధాన
శ్రీ యొసఁగం జేయించి ధ, నాయామము గలుగఁజేసి యర్చించి రొగిన్.

కం. తలత్రి ప్పధికమ్మై తన, కలసట గోలిపినను బంద రది తన్నుఁ గడున్
వలచిన కారణమున విడు, దల గలుగమి నుండవలసెఁ దా నొక్కరుఁడున్.

ఆ. వె. అప్పుడపుడు కొమరు నన్నంపుఁ బ్రాశన
మాదియైన మిషల కాత్మవాస
మునకుఁ జనుచు మగల మొగి నేగుచును గాల
మెట్లొ గడపె నెలవు లేగుదనుక. 666

తే. గీ. అంత వేసవి చనుదెంచె; నాత్మవాస
మునకుఁ గడియమ్మనకు నేగి ముదము మిగులఁ
గడపి యక్కాలమును, స్కూలు గడలుకొల్పు
కాలమునకు బందరు వచ్చి యోలి నచట. 667

కం. నాలుగొ మూఁడో రోజులు, స్కూలునఁ బనిచేసి పిదప స్కూలుపనిన్ దాఁ
జాలించి యేగునంతటఁ, గాలము కుజునకును నిండఁగా నతఁ డరిగెన్. 668

తే. గీ. దాన రాహుమహాదశ దవిలెఁ బూర్తి
వీని దశలోన వ్రాయక మానినట్టి
వింక నెన్నియొ గలవు బల్ పొంకమైన
యంశములు, వానిలోఁ గొన్ని యనువుపడితు. 669

సీ. మైలవర శ్రీ మహీపాలు కోర్కెపై నవధానమున మెప్పునందు టొకటి
చెన్నపురం బేగి శ్రీవెంకటగిరిప్రభుని కోర్కె శృంగార పుస్తకముల
విల్పపూనిక శాస్త్రనియమమ్ము లడరంగ నెలమి నుపన్యాస మిచ్చు టొకటి
శ్రీరావుచెల్లాంబగౌరవార్థమ్మపై షష్టిపూర్తికిఁ గడు జ్వరితుఁడయ్యె

తే. గీ. నేగి తిరుపతియును దాను నెల్ల సభ్యు
లలర నవధాన మొనరించి పలువిధముల
నల జమీందార్ల బహుమతులందు టొకటి
గాక యిం కెన్నియో చేర్పఁగలవి గలవు. 670

క. ఆ యీ సందర్భమ్ముల, నేయెడ నెవి చేర్చు టొప్పొ యెఱుఁగుదురు మహా
ధీయుతులు; జాతకజ్ఞు లు, ప్రాజ్ఞు లెఱుఁగరాని యంశము లున్నే! 671

క. ఈ రాహుమహాదశ దాఁ, బ్రారంభము మొదలు గొంతవఱ కెటులెటులో
గాటియ వెట్టియుఁ గడు యో, గారూఢి నెసంగె మందునంతరము మొదల్.

క. ధనవృద్ధియు, శ్రీవృద్ధియుఁ, దనువున నారోగ్యవృద్ధి, తతకవితానం
దనవృద్ధియు, వేయేటికిఁ, దనచరితకు నిష్కళంకతయు రాహు విడెన్. 673

తే. గీ. రాహు పరిగెడి తటిని స్వగ్రామమందు
మొదలునెట్టించె వ్యవసాయమునకు నెలమి
నాఁడు శస్యాంతరమ్మున నాటఁబడిన
యంటుమావి తోఁటయుఁ జేతి కందివచ్చె. 674

క. ఈరీతిఁ బలు శుభమ్ముల, నారూఢి నొసంగి రాహు పరఁగెఁ బిదపఁ దా
స్వారాడ్గురుండు శుభవి, స్తారకుఁడై డిగె మహాదశానాథుండై. 675

సమస్తసన్మంగళాని భవంతు

క. ఎవరో వ్రాసినరీతిని, స్వవిషయమును జాతకపుమిషన్ వ్రాసెను దాఁ
గవియగుట వేంకటేశుఁడు, భువినిది పూర్వార్ధ మగుచుఁ బొలుచున్ దానన్.

జాతకచర్య పూర్వార్ధము

సమాప్తము

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

జాతకచర్య

ఉత్తరార్ధము

క. సంగీతసాహితీమృదు, ళాంగికమనాతిభేయ ! హరిహరభేదా
నంగీకార శుభాహ్వయ !, గంగాధర రామరాయ ! కవిజనగేయా ! 1

వ. అవధరింపుము

స్వస్తి శ్రీ నల సం॥ ఆషాఢ బ ౧౮ సో॥ ఆంగీరస సం॥ ఆషాఢ బ ౧౮ స॥

—: గురుమహాదశ :—

నల సం॥ ఆషాఢ బ ౧౮ సో॥ కాళయుక్తి సం॥ భాద్రపద బ ౨ వ॥

—: గురుమహాదశలో గుర్వంతరము :—

క. శ్రీమీఱఁగ గురుఁడంతట, నామెయి రాన్నూలు విడిచి యదుగుతలఁపుతో
ధీమంతుఁడు వెంకన స్వగ్రామముపై దృష్టి నిగుడఁగాఁజేయుటయున్.

చ. అది పురమెల్లఁ బ్రాఁకి యట నందఱ మానసముల్ గలంచి "యే
మిది, మన వేంకటేశకవి యేగెడినే! యిట నేమి లోపము
న్నది యని యెంచెనో క్కా! యిఁక నక్కట! యిట్టి గురుండు చేకుఱం
డెదిగెఁ గవిత్వ మీతఁ డిట నెప్పుడు కాలిడె నాఁట నుండియున్. 3

క. ప్రతి కుఱ్ఱవాఁడు కవితా, సతికిన్ హితుఁడయ్యెఁ, జెప్ప శక్యమె మన సం
తతి కీతఁడు చేసిన యుప, కృతి; యిది మరలించుకొనుట కేదితెరవో క్కా!

ఆ. వె. "తెలుఁగుక్లా" సటన్నఁ దేలికగాఁ జూచు
టాంగ్లపాఠశాలలందుఁ గలదు;
ఈయవస్థ మనదు హిందుశాలాల
యందు లేద, యిదియె నక్కజంబు. 5

మ. తెనుఁగుం గ్లాసను వేళఁ గాన్గుతరులందే కోఁతికొమ్మచ్చులన్
బనిగా నాడెడి బాలు రీతఁ డిచటం బాదం బ దేనాఁడు వె
ళెనొ నాఁడాదిగఁ గ్లాసు కేగి తగుమాడ్కిన్ బాఠముల్ జెప్పెఁ గో
వినయంపుంగను లై [illegible] బల్ వింతొఁ గదా! యీస్థితుల్. 6

ఆ. వె. ఆంగ్లపాఠశాలయందుఁ దెలుంగు పం
తులుగఁ జేరుటన్నఁ దొలిభవంపుఁ
బాపమంచుఁ దలఁచు పల్కువాక్యమ్ము లీ
తనికి నన్వయింప" వనుచు మఱియు. 7

క. ఏమేమొ యతనియెడఁ గల, ప్రేమపునుడు లాడికొనుచుఁ బెద్దలుఁ బిన్నల్
దా మొక సభగాఁ గూడి మ, హామోదము పిచ్చలింప నాగురుసభకున్. 8

తే. గీ. శ్రీ సెడింబికులశ్రేష్ఠుఁ జిరయశు నధి
పతిగ వరియించి, పల్లూరి వరకులుండు
సూర్యనారాయణుఁడు మొద లాద్యు లిట్లు
చర్చ చేసిరి వేంకటశాస్త్రిగుఱిచి. 9

తే. గీ. "పదియు రెండేండ్లు దాఁటె నిప్పండితుండు
మనకు లభియించి; స్కూలునఁ దనరు బాల
కుల నొకం డెవ్వఁడో దక్కఁ గలరు తెలుచు
కవిత రచియించువార లెక్కడలఁ గన్న. 10

క. గోదావరి సీరే కవి, తా దాయిని యనియుఁ గృష్ణ తగదు కవిత్వా
స్వాదంబు పట్ల నను నవ, వాదం బది మనకు నితనివలనఁ దొలంగెన్. 11

తే. గీ. ఇంత యుపకృతి చేసిన యితఁడు జన్మ
భూమియందలి వాత్సల్యమున స్వకీయ
వాసమున కేగనుండె నిప్పట్ల మనకృ
తజ్ఞతను జూపుటకు నేవిధంబు సెపుఁడు." 12

క. అనవుడుఁ దత్సభఁ దమతోఁ, చినవిధమున నొక్కరొక్కరు చెప్పఁదొడఁగి రీ
యన గౌరవించు టిట్లని, విని యధిపతి తనకుఁ దోఁచు విధముం దెలిపెన్.

తే. గీ. అందఱును జేతులెత్తి రానందగరిమఁ
దమమదికి సమ్మతం బను క్రమము దెలుప

వెనుక నొక రెవ్వరో వినూతనపురుషుఁడు
పలికె నిర్భీకుఁడై సభాపతినిగూర్చి. 14

సీ. "వేంకటశాస్త్రిగా రనఁ బ్రవీణులు వారిని గౌరవించుటే
వంకనుగాని కూడదనువా రెవ రుందురు? నిక్కమింత; నా
కొంకు వచింతు, నాకు నల గుంటురిసీమ నివాసభూమి ని
వ్వంకనియోగివంశజుఁడ, శాస్త్రపుఁ బట్టా మఱి నేను పరికిఁగా

తే. గీ. ఏను మాత్రము కాదుసుఁడీ! నియోగు
లెల్ల నీతని కరిపక్షమే యటంచు
నాడు నూహ; నియోగిజనంబు దీనఁ
బాలుగొనరా దటంచు నేఁ బలుకువాఁడ." 16

తే. గీ. అనుడు శ్రీ సూర్యనారాయణాభిధానుఁ
డాదియైన నియోగు "లీయంశ ముక్క
కొన్ని వ్యక్తుల కగుఁగాక, కులము సకల
మిందులకు గుఱి గాఁదగ; దింత ధృవము. 17

తే. గీ వ్యక్తిగతమైన యీయాయి వైరములను
జాతి కంటఁగట్టుట యనఁ జాలఁ దప్పు;
ఎవ్వనికి నరిగాకుండు టెందుఁ బొసఁగు?
నంతమాత్రాన నిటు లాడు టనుచితంబు." 18

[illegible]. అను మాటలతో సభ ముగి, సెను బిమ్మట నితని కిట్లు చేయుట తగునం
చును నిర్ణయించి గౌరవ, ము నొనర్చెడి పనికి యత్నము నొనర్చు నెడఁగా.

[illegible]. అరిపక్షమూను నల గుం, టురి ప్లీడరు యత్నమున నియోగి జనులఁ గొం
దఱఁ దనపక్షమునకు నే, ర్పడఁ ద్రిప్పి కలంచె వారి తియ్యమితనిపై. 20

[illegible]. తిరిగినవారలలోఁ గొం, ద ఱుదాసీనులయి రింకఁ దక్కిన మఱి కొం
దఱు ప్రతియింటికిఁ జని "మన, మఱుగం బనిలేద దీని" కని చెప్పి రొగిఁ గా.

ఆ. వె. "బ్రదుకుఁ దెరువు లేక బడిచదు" వను టెవ్వ
రెఱుఁగ, రిట్టి పనికి నింత యేల
నాకుఁ జేయఁబూనినారు పౌరు లటంచు
సిగ్గుఁ జెందె లోనఁ జెళ్లపిళ్ల. 22

తే. గీ. సడియఁ జప్పుడు లేకుండఁ జక్కఁబోవు
టుచితమని వెంకనయు మది నూహసేయు
చుండె, నంత సమ్మానంపుఁ బండుగు దిన
మరుగుదెంచె దాదాపుగ; కట్టియెడల. 23

ఉ. పాండవరాజసూయ మను భవ్యచరిత్రము నాటకమ్ము నొ
క్కండు రచించె నీతఁ డెసకమ్మున నాశువులోన నప్పు, డం
దుండు నవాంతరార్థములు యోజనచేసెడి బుద్ధిశాలి త
త్ఖండనమండనంబుల ప్రకారము సర్వ మెఱుంగనేర్చెడిన్. 24

క. తదనంతరంబ యుత్సవ, మది జరిగెన్ వర్ణనీయమై యాచరితల్
ముదమునఁ గృష్ణాపత్రిక, చదివినఁ దెలియునని యది పొసంగింతు నిటన్.

1916 సం॥ ఆగష్టు 12 తేదీ కృష్ణాపత్రికనుండి

—: కవిపూజ :—

"...ఈనిబిడాజ్ఞానాంధకారపటలమును జీల్పఁదొడంగిన ప్రముఖులలో తిరుపతివేంకటేశ్వరులు గూడ నగ్రస్థానమున వెలయుచున్నారు. భాషాప్రపంచమున నెక్కడఁ జూచినను వీరి సాక్షాత్కారము తప్పదు. ఆధునికాంధ్రకవులలో ననేకులకు గ్రంథరచనాప్రోత్సాహము వీరివలనఁ గలిగినది. వీరి శిష్యసమూహము భారతసైన్యము వలె ననంతమైయున్నది. వీరి గ్రంథములు గూడ నగణ్యములై దేశమునం దెల్లయెడల వ్యాపించియున్నవి గాని ప్రకృతిధర్మము ననుసరించి వీరి గ్రంథములనుగుఱించియు నభిప్రాయభేదములు ప్రబలియున్నవి. తిరుపతివేంకటకవులకు సంఘటిల్లిన సంఘర్షణము మఱియొకరికి సంభవించినచో మనము మఱియొకరీతిని వినియుందుము. నలువైపులనుండియు నిశాతఖడ్గములు వీరిపైఁ దాండవము చేసినవి, గాని వీరు ధైర్యచ్యుతులుగాలేదు, అడుగు వెనుకకుఁ బెట్టలేదు. అన్ని కత్తులను వీరు తిరిగియు నెదిరించిరి. ఈభయంకరసంగ్రామము ఇంకను చల్లారలేదనియే చెప్పవచ్చును. అయినను లోకము వీరిని జూచి చేతులెత్తి "ధన్యులు ధన్యులు" అని పొగడుచున్నది. వీరి వీరాధివీరత్వము అంగీకరింపబడినది. భావగంభీరుల కెప్పుడును బ్రతిస్పర్థ తప్పదు. ఎవరివల్లను ఎదిరింపఁబడకుండ నుండవలెనన్నచో అభావము నాశ్రయించుట తక్క వేఱు మార్గంబు లేదు. వివాదాంశములను విడిచిపెట్టి సర్వసమ్మతములగు వాక్యరత్నములను బురస్కరించుకొని కవివీరులను బూజిం

చుట ఆంధ్రలోకమునకు విధి, దీనిని గుర్తించి ఆచరణమునఁ బెట్టిన మాపుర వాసులు వివేకమహితులు.

తిరుపతివేంకటేశ్వరులు ఆధునికాంధ్రకవు లెవ్వరును బడయని గౌరవములను బడసినారు. అనేకులు కవీంద్రులు రాజులచేఁ బూజింపఁబడినారు గాని బహుళజనానురాగమును బడసినవారు వీరే. బందరుపౌరులు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారికిఁ జేసిన పూజ ఆంధ్రకవులకు ఆనందప్రదము. ఆంధ్రకవితకు గౌరవకారణము ... వేంకటకవులకు ఉత్తరవయస్సు ప్రారంభమైనది. ఉత్తరవయస్సు అయినను పూర్వవయస్సు అయినను ఈనడుమ కొంతకాలము కలహమార్గమునఁ గడచిపోయినది. ఇఁక వీ రామార్గమునందలి గమనమును వెంటనే ఆపివేయవలయును. మరల సద్గ్రంథరచనము ప్రారంభింపవలెను...... ప్రమాదములు ఉన్నవని తోఁచినచో దిద్దుకొనవలెను. లేవని ధైర్యమున్నచో నూరకుండవలెను... పూర్వపక్షసిద్ధాంతముల కంతముండదు...............

వేంకటశాస్త్రిగా రిప్పుడు పొందఁబోవుచున్న విశ్రాంతి సర్వాభీష్టప్రదం బగు నూతనకావ్యరచనలకు ఆలంబమగుఁగాక! ...... ఇవన్నియు నొక్కచోఁ జేరినఁగాని కవితాసంపద సంభవింపదు. మతప్రవక్తలు సంస్కరింపలేని, తత్త్వశాస్త్రకోవిదులు కనిపెట్టలేని, రాజ్యాంగనిర్మాతలు నిర్మింపలేని సంఘధర్మములను, తత్త్వరహస్యములను, రాష్ట్రసంస్థలను, రాజ్యశాసనములను కవులే కనిపెట్టఁగలరు; కవులే నిర్మింపఁగలరు; కవులే శాసింపఁగలరు.

కవులు చూపిన త్రోవనే జగము నడుచుచుండును ......విద్యార్థులు కవిపూజ నారంభించిరి. ఏదివ్యవాణి నన్నయతిక్కనాదిమహాకవులనుండి నేఁటికిని ధారావాహికముగఁ బ్రతిధ్వనించుచు ఆంధ్రవాఙ్మయప్రపంచమును సృష్టించి పాలించి పోషించుచున్నదో, ఆవాణినే నేఁడు వేంకటశాస్త్రిగారి రూపమున బందరు పౌరులు గొల్చిరి. ఈయాంధ్రవాణి నేఁడు తిరిగి విజృంభించి ... సమస్తకళ్యాణములను గూర్చుచు, ఆంధ్రజాతి నుద్ధరించుఁగాక.

క. పరిపూర్తిగఁ గైకొన వి, స్తరమగునని సగము సగము జాలివిడుచు మ
త్కరగతమగు లేఖినిఁ గృ, ష్ణరావు ఘటూన్నరికులుఁడు సైఁచుంగాతన్.

మఱియు నానాఁటి కృష్ణాపత్రికనుండియే మఱికొన్ని యంశములు.

—: శతావధాని వేంకటశాస్త్రిగారికి వీడుకోలు; బందరు పౌరులు సమ్మానించుట :—

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారిని గౌరవించు నిమిత్తము బందరులో నీ నెల 5 తేదీ సాయంకాలము పురమందిరమున గొప్పసభ జరిగెను... చల్లపల్లి కుమారరాజుగారును న్యాయవాదులును ఉపాధ్యాయులును వర్తకులును సభ నలంకరించిరి. సభలో విశేషభాగము విద్యార్థిబృందము.

ఈ సభ కధ్యక్షత వహించుటకు కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు ప్రత్యేకముగ నాహూతులై...వచ్చిరి.

అగ్రాసనాధిపతులు ... "వేంకటశాస్త్రిగారి కుశాగ్రబుద్ధియు...సంస్థానములయందు పండితప్రవరులతోఁ గావించిన వాదప్రతివాదములను బట్టియే... వెల్లడి యగుచున్న" దని నుడివిరి; "శాస్త్రిగారి ప్రబంధములయందును భారత నాటకములయందును గనుపడు పదముల పొందికయు రసౌచిత్యమును అతిశ్లాఘాపాత్రము" లనియు "వారి కృతులు ఆంధ్రభాష యున్నంతకాలము చిరస్థాయిగ నిలుచు" ననియుఁ జెప్పిరి. సభాధ్యక్షు లుపన్యాసమును ముగించినపిమ్మట పురజనుల పక్షమున వేంకటశాస్త్రిగారికి నేలను పట్టించు వస్త్రములను కాశ్మీరపు సేలువును కింకిణీ కంకణమును కరమునకుఁ దొడిగిరి... పిమ్మట వేంకట శాస్త్రిగారు లేచి సభాధ్యక్షుల పాదములకు మ్రొక్కి బందరు పౌరులు తమకుఁ గావించిన గౌరవమునకుఁ దగిన యాధిక్యము తమయందు లేదనియు వారి యవ్యాజానురాగమే దీనికిఁ గారణ మనియుఁ గడునమ్రతతో నుడువుచు బాల్యమున నిల్లు విడిచి గురువులయొద్ద కెట్లు శుశ్రూష చేసినదియు బహుహృద్యముగ నచ్చటచ్చట పద్యములను జిల్కరించుచు నుపన్యసించి సభాసదుల రంజింపఁజేసిరి. తా మెవ్విధమున వారములు చేసికొనియు మాధుకరము నెత్తికొనియు అధ్యయనము గావించినదియు... మొదలగు విశేషముల నెల్లను... వెల్లడించుచు ఆవిషయములను ముఖ్యముగ విద్యార్థులను గమనింపఁగోరిరి. సభాధ్యక్షులైన కృష్ణమూర్తి శాస్త్రిగారియొద్ద నాలుగు మాసములు కుమారసంభవమును మేఘసందేశమును జదివినను వారు తమ్మును శిష్యులుగ భావించక మిత్రులవలె నాదరించుట యుక్తముగ లేదని

సూచించిరి. కానుకుర్తి భుజంగరావు పంతులుగారు, రేగిళ్ల కామశాస్త్రులుగారు పప్పు సోమనాథశాస్త్రిగారు, ప్రతివాది భయంకరం రాఘవాచార్యులుగారు, పిల్లంక అనంతాచార్యులుగారు, మధునాపంతుల సూరయ్యశాస్త్రిగారు మొదలగు వారియొద్ద కొన్ని నెలలచొప్పున అధ్యయనముగావించి తుదకు చర్ల బ్రహ్మయ్యశాస్త్రిగారియొద్ద వ్యాకరణశాస్త్రమును కృషిచేసినవిషయమును జెప్పిరి.... పిమ్మట కడచిన పదుమూఁడు సంవత్సరములనుండియు బందరునందుంటచే బందరు పౌరులై తాము గ్రంథముల రచించి ముద్రింపించి విక్రయించి ధనార్జన గావించితి మనియు బందరునందే తమ గృహస్థాశ్రమమును గడపితిమని చెప్పవచ్చుననియు తమ స్వస్థలమగు కడియమునందు తాము వేయించిన తోఁటకు నరుగుచుంటచే నిఁక వానప్రస్థ మారంభించుననియు తమ్ము నింతకాలము గాపాడుచు వచ్చిన బందరు పౌరుల సౌహార్దమును మఱువఁజాల మనియుఁ జెప్పి తుద [illegible] పద్యములను జదివిరి.

మ. కడియంబా, వినుమమ్మ! నీవు జననగ్రామంబ [illegible] నిన్
గడుబాల్యమ్మున నే త్యజించితిని; నన్ గప్పించి [illegible]చి తే
లాఁడియంబట్టి నిజాంకసీమ నునుపన్ యోజించి యున్నావు మా
ర్లడియాసంపడిపోతి వింక నటు గాదమ్మా! యిదే వ[illegible]

ఉ. బందరు పౌరులార? యిదె వందనముల్ పచరింతు మీకు నా
యందలి గౌరవమ్మున మహామహుఁ గృష్ణకవీంద్రు మద్గురున్
జందనభూజసన్నిభుని సత్కృతిమై నిటఁ దోడితెచ్చి నా
రిందలి సభ్యు లెల్లర కహీనముదమ్మును గూర్చి పేర్చఁగన్. 2

నాఁటి రేయి వేంకటశాస్త్రిగారికిని వారి మిత్రులకును పురాణం సూరిశాస్త్రిగారు విందొసఁగిరి. మఱునాఁటి దినము ఆదివార ముదయమున నగర సంకీర్తనము గావింపఁబడెను. శ్వేతపతాకములపై పురాతనాధునిక కవుల పేళ్లు లిఖింపఁబడెను. మకరతోరణమున "జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః" అను నార్యోక్తి స్వర్ణాక్షరములతో భాసిల్లుచుండెను. సరస్వతీ విగ్రహము కదళీస్తంభములతో నలంకరింపఁబడిన పీఠముపై నమర్పఁబడెను. ముందు గాయకులు భజనలు సల్పుచుండిరి. వెనుక విప్రులు స్వస్తివాచకంబులను బఠింపుచుండిరి... తుదకు గొడుగుపేటలోని శాంతమల్లేశ్వరస్వామి కోవెలకుం జనెను.

అచ్చుట వేంకటశాస్త్రిగారు యథోక్తముగ సరస్వతీపూజ గావించి సరస్వతీదేవి యొక్క ఆధ్యాత్మికతత్త్వమును గూర్చి యుపన్యసించిరి...కవులెల్లరు తమకుఁ గల వాగ్విభవమును ఈశ్వరదత్తమనియే నమ్మిరనియు......తమ యపూర్వ ఫణితిని జదివి శ్రోతల కర్ణపుటముల నమృతముతో నింపిరి. మధ్యాహ్నము వేంకటశాస్త్రిగారికిని వారి మిత్రబృందమునకును కూనపూడి లక్ష్మీనారాయణగారి యింట విందొసఁగఁబడెను. తదనంతరము గొడుగుపేట నాటకశాలలో సంగీత విద్వాంసులగు హరి నాగభూషణముగారు తమ ఫిడేలునకు జీవముపోసి అందు త్యాగరాజాఖ్యుని అమృతవాణిని బలికించిరి. సాయంకాలము హిందూహైస్కూలులో గొప్పసభ అతివైభవముగా జరిగెను. స్కూలు హాలులో సభను జరుపుటకసాధ్యమగుటచే ముందున్న ఖాళీస్థలమున సభ జరిగెను... ఈ మధ్య నీయూరిలో నింతసభ సమావేశము కాలేదని చెప్పవచ్చును ... తిరుపతివేంకటకవుల ప్రబంధరచనాచతురతయు...కేవలము ప్రాచీనభక్తిని గాక వర్తమానకాలమున కనుగుణమగు రీతిని స్వాతంత్ర్యలక్షణములతోఁ దనరారుచున్నవని చెప్పిరి... పురాణం సూరిశాస్త్రిగారు కొంతసఱకు సూచించి ఈలోపమున్నను మొత్తము మీఁద తిరుపతివేంకటకవు లాంధ్రకావ్యప్రపంచమున నూతనయుగప్రవర్తకులుగాఁ బరిగణింపఁబడుదు రనిచెప్పి తమ కథనమును ముగించిరి...పిమ్మట స్కూలు విద్యార్థులును తదితరశిష్యులును వేంకటశాస్త్రిగారి గ్రామమునువదలి పోవుటవలన తమకుఁ గలిగిన దుఃఖభారమును వెల్లడించు పద్యములను జదివిరి. వేంకటశాస్త్రిగారు సయితము ఆపద్యములను విని కంట తడిపెట్టిరి......ప్రస్తుత మాంధ్రదేశమున కవులని చెప్పఁదగినవారు ముగ్గురు నలుగురి కంటె నెక్కువ లేరనియు వేంకటశాస్త్రిగారు వారిలో నొకరనియు...సభాధ్యక్షులు (మానవల్లి రామకృష్ణకవి ఎమ్. ఏ. గారు) నొడివిరి. పిమ్మట వేమూరి వెంకటసుబ్బారావుగారు లేచి ......భక్తిభాజనముగఁ జేసినందుకు స్కూలుకమిటీపక్షమున వేంకటశాస్త్రిగారికి అభివందనముల నర్పించిరి జయజయ ధ్వానములతో సభ ముగిసెను. ఆకసమున కారుమబ్బు లల్లుకొనియున్నను వర్షము కురియక సభ జయప్రదముగ జరుగుట అదృష్టము. ఆరాత్రి పదిగంటలకు దేశీయనాటకశాలలో రాయల్ హిందూ థియేటరు వారు శాస్త్రిగారి గౌరవము నిమిత్తము పాండవోద్యోగమును ప్రదర్శించిరి. ఒక అంకము ప్రదర్శించినపిమ్మట నాటకసభ్యులలో ప్రముఖులగు బసవయ్యనాయఁడుగారును పింగళి లక్ష్మీకాంతముగారును...వేంకటశాస్త్రిగారి కోసం

నుటకు గండపెండేరమును విద్వాన్ శిష్టా నరసింహశాస్త్రిగారి కిచ్చిరి. నరసింహశాస్త్రిగారు సంస్కృతాంధ్రములలో తమనిరుపమానమైన అనర్గళధారతో కవిసంప్రదాయమును ప్రశంసించి వేంకటశాస్త్రిగారి కవితాధిక్యమును కడురమ్యముగ నభివర్ణించి గండపెండేరమును వెంకటశాస్త్రిగారి కొసంగిరి. వేంకటశాస్త్రిగారు అచ్చట సభకు వేంచేసియున్న తమ గురువులగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు ఆశీర్వదించి సెలవొసంగినఁ గాని తాము ధరించుటకు అర్హులు కామనిరి. అటు పిమ్మట శ్రీకృష్ణమూర్తిశాస్త్రిగారు లేచి "వారర్హులే" యని సెలవిచ్చినపిదప నాటకసభ్యులు ఆగండపెండేరమును వేంకటశాస్త్రిగారిపాదమునఁదొడిగిరి...ఇవ్విధమున నీ రెండు దినములును శాస్త్రిగారికి పలుజనులు పలువిధముల గౌరవ సూచకంబులగు కార్యములను జేయుచుండిరి......కంతేటి రామకృష్ణయ్యగారు వేంకటశాస్త్రిగారికి అమూల్యములగు నూతన వస్త్రములను బంగారు అంగుళీయకము నొసంగిరి. ప్రసంగి రంగయ్యగారు శాస్త్రిగారికి బనారసు పట్టుసేలువును వస్త్రములను బహూకరించిరి. కాంచనపల్లి నరసింహారావుగారును తగురీతిని గౌరవించిరి. కాశీపల్లి రజతగిరిపతిగారి కుమారులు వెండియుద్ధరిణెను సమర్పించిరి. బందరుపుర వాస్తవ్యుల సత్కారాశీర్వచనములతో జన్మస్థానమున కేగుచున్న వేంకట శాస్త్రిగారు చిరాయువులై ఆరోగ్యైశ్వర్యములతో వర్ధిల్లెదరుగాక !

———

క. ఇటుఁ లాయాయివిశేషము, లటఁ గైకొని కడియ మేగునల్లంతట న
వ్వటి 'హెడ్మాస్టరు' శ్రీ వెం, కటి నరసింహమ్మగారు పరమాదృతితో.

క. ఇఁక నాల్గురోజులేనియుఁ, సుకముగ నిట నుండి యేగుచొప్పున కీ రి
య్యకొనుట నా కోరిక యన, నకళంకమనీష నొప్పె నందుల కితఁడున్.

ఆ. వె. అంతలోన వచ్చె నాత్మసోదరికిఁ గా
మేశ్వరమ్మ కెంతయేని ప్రాణ
భయము గలుగునంతపాటి జ్వరమ్మంచు
దానఁజేసి యేగెఁ దక్షణంబు. 23

తే. గీ. ఆపె స్వర్గస్థురాలయ్యె; నకట! భవము
రీతి గన్గొంటిరే మహాఖ్యాతికరమ

హోత్సవము వెంబడినె యెట్టి యోగ మబ్బె!
సుఖము దుఃఖము నను నివి జోడు లెండు. 29

ఆ. వె. మఱియుఁ బిదప రెండు మాసమ్ములకె బంద
రరుగవలసె; నేటికనఁగఁ, దోఁట్ల
వల్లురి ప్రభుండు భాష్యకారుల పుత్రుఁ
డపుడు పిలువనంపె నాదరమున. 30

తే. గీ. అతని పట్టాభిషేకమహంబు గాంచి
ఆనృపతి యిచ్చు బహుమతు లందికొనియుఁ
దిరుపతియు వేంకటేశుండు వరిగి రాత్మ
వాసములకు సంతోషవిభాసురముగ. 31

సీ. ఆమీఁదఁ గడియమ్మునందు నూతనగృహనిర్మితి, పూర్వ మెన్నేని నాళ్ల
క్రిందటి యింజరగృహపు విక్రయమును, శ్రీయినుగంటివంశీయుఁడైన
యల్ల ప్రకాశరాయనికిఁ గూర్చెడి వేలు పన్నవరేశు కళ్యాణమునకు
నాహూతిమై నేగి యట నవధానంబు సలిపి యచ్చటి ధర్మశాసకుండు

తే. గీ. శ్రీ ప్రకాశరాయని కోర్కెఁ జేసి స్వామి
వారి యాస్థానకవివర్యపదము గొనుట
బహుమతిగ నూఱు లాఱులు వడయుటయును
దఱచు పండితగోష్ఠియు వఱలె మఱియు. 32

ఉ. గంపలగూడెపుర్ విభుఁడు కైతకు మిత్రుఁడు కృష్ణరావుగా
రంపె "కుమారి నామకరణాత్మక ముత్సవ" మంచు లేఖ; త
త్సంపద గాంచి యాతఁ డిడు సత్కృతి గైకొని వచ్చునంతలో
నింపుగఁ జెన్నెక్రొత్తపలె కృష్ణుఁ డనంతపురమ్ము రమ్మనెన్. 33

సీ. ఈతఁడు సామాన్యగృహమేధియే యయ్యుఁ గవితకొండొక చెప్పఁగలుగుయోగ్యుఁ
డది కతమ్మనఁ జేసి యాత్మతనూజాత పెండిలి కెల్లెని వేంకటతిరు
పతికవులను బిల్చి కుతుకమ్మమై వీరికతమునఁ దమప్రోలి కతులితమగు
పంతసంబును గూర్ప జతనంబు చిరకాలమునుండి చేయుచు ననిపె నూఱు

తే. గీ. రూపికలు కర్చులకును వీరు నోగిఁ జనిరి;
కాని యప్పుడు పెండిలి గాక యడ్డ

సభ నుపన్యాస మొక్కటి సలిపి యింటి
కరుగుదెంచిరి వెంకన తిరుపతియును. 34

తే. గీ. అంత రెండవ సంతాన మనుఘటించెఁ
గాని యయ్యది నిలుచుట కలుగదయ్యె;
నింతలోఁ గ్రొత్తయిలు పూర్తి నెనయుటయు గృ
హప్రవేశోత్సవం బయ్యె నంచితముగ. 35

ఆ. వె. ఆప్రవేశమునకు నరుదెంచె హరి నాగ
భూషణుండు: గానభూషణుండు
అతఁడె కాక కొంద ఱరుదెంచి రాత్మీయ
పూర్వశిష్యు లెలమి పొలుపు దనర. 36

సీ. పదపడి నగసరాట్పట్టణస్థుల కోర్కె నక్కడి కేగి శతావధాన
మాచరించియు గౌరవాతిశయము గాంచి వచ్చుత్రోవను జగద్వంద్యుఁడైన
మంగళగిరి దేవునిం గని యప్పు డాస్వామిసన్నిధియందు జరుగుచున్న
యల శేషగిరిరాయఁడను శిష్యు పెండిలి కనులారఁ గనియు దీవనల నిడియు

తే. గీ. వానితోడ బందరుపురవరము గూడఁ
జని గృహప్రవేశమ్మున జరుగు వేడు
కలను దిలకించి యతఁడు మున్ సలిపినట్టి
యుపకృతికి నిష్కృతి నొనర్చె నొగి నితండు. 37

క. అతఁ డేమిచేసె నుపకృతి, నితనికి నన సంతులేనియెడ దత్తుఁగొనన్
మతి నెంచునెడల వలదని, యితండు వారించి మందులిచ్చెన్ భక్తిన్. 38

క. జ్యోతిష్కుల జ్యోతిషమున, కీతని వైద్యప్రభావ మెలమిం దోడై
స్వాతికతన ముత్యముబలె, నీతనికిం గలిగెఁ గొమరుఁ డెసకం బెసఁగన్. 39

ఆ. వె. అదియు మొదలు వాని నాత్మీయసుతునితోఁ
బాటు చూచు నితఁడు బహుళకృపను
నతఁడు వీరిఁ జూచు నాత్మీయజననీజ
నకులఁ బోలె భక్తినమ్రుఁ డగుచు. 40

సీ. రాజమహేంద్రవరమ్మునఁ గృష్ణభారతముపైఁ గొందఱోర్వంగలేమి
గడుఁ జొప్పదంటుశంకలు సేయ మొదలిడ నవ్వారి వాదంబు నడఁచుటకయి

గురుఁడైన కవిరాజుఁగూర్చిన సభ కీతఁ డగ్రాసనాధిపత్యము వహించి
గురువిపక్షుల వాదసరణిని ఖండించి గురునకు మోదవిస్తరత గూర్చి

తే. గీ. గురువరుని యాశిషముగొని మఱియు శిష్యు
లైన రామకృష్ణులు చేసినట్టి పూర్వ
సుకవిదూషణమును గని సకలజనులు
తన్నుఁ బ్రశ్నింప నంత నీతండు గడఁగి. 42

క. మాకు విరుద్ధులు శిష్యులు, చేకొని యొనరించినట్టి చెట్టకు నిక్కృతిఁగా
వాకొను భారము మాపై, నేకతమున నైననేమి, యుడిగిరి మీరల్. 43

తే. గీ. కాన వినుఁడని విజ్ఞలోకమ్ముఁ గుఱిచి
యొగి "క్షమాపణ" యను వ్యాస మొకఁడు వ్రాసి
కొంత శాంతి లోకమ్మునఁ గూర్చెఁగాని
శిష్యు లటఁ జేరమిని బనిసేయదయ్యె.

క. అటు రగిలి రగిలి తుద క, చ్చట నచ్చట సభలు సలిపి సత్కావిభక్తుల్
పెటిలిపడ సారెకుఁ ది, ట్టుటకుఁ మొదలిడిరి కడుఁగడుఁ రుషయొసఁగఁగ.

తే. గీ. రహిని రాజమహేంద్రవరమున జరుగు
సభకు నీతఁ డధ్యక్షుఁడై చనియె, నందు
నెందఱో పూర్వకవుల నదలించుటకును
నేవపడి రీతఁడుం గూడ నేవపడియె. 45

క. ఆయావిధమున శుభసం, ధాయకమై తఱచు గురునిదశ గురునంత
శ్శ్రీ రొసఁగెఁ బిమ్మటఁ శని, నాయకుఁడై యంతరమ్మునకు నింపెసఁగన్

కాళయుక్తి సం॥ భాద్రపద బ ౨ సొ॥ రౌద్రి సం॥ ఫాల్గున బ ౧౪ వ॥

—: గురుమహాదశలో శన్యంతరము :—

తే. గీ. ఇతఁడు వచ్చినవెంటనే యేగఁజేసెఁ
దోట్లవల్లూరినృపుని సుతునకు జరుగు
శారసాలకు, నచట ద్వీపమ్ము నెక్కు
టాడియగు గౌరవమ్ముల ననుఘటించె. 47

సీ. ఆ త్రోవ నూజివీ డరిగి శ్రీరామచంద్రాప్పరాయనిసుతు ననఘచరితు
నారయప్పారావు ధీరు సింహాద్య్రప్పరావు గోపాలాప్పరావుఁ గాంచి
ప్రతివత్సరముఁబోలెఁ గుతుకమ్ముమైఁగొన్ని నాళ్ళు విద్యాగోష్ఠి నడిపి పిదప
వార్షికమ్మును గొనివచ్చుచో నేలూర జ్వరము ప్రారంభించెఁ జయ్యన గృహ

తే. గీ. మరుగునంతట నది యతిభరము నెసఁగ
మఱియు వెనువెంట జనకుఁడు జ్వరితుఁడయ్యెఁ
గొమరుఁడును గూడ జ్వరమునఁ గొంత డస్సెఁ
బలుకులు కేల? గృహమెల్ల జ్వరమయంబ. 49

క. అపు "డిన్ ఫ్లూయింజా" జ్వర, విపరీతపుఁ గాలమగుట వీడెల్ల జ్వరా
తిపరీతము వీడనసే, ల, పడిరి దేశంబ జ్వరవిలయమునఁ బేలుచన్. 50

క. ఎనుబదిమూఁడేడులపైఁ, జను వృద్ధుఁడు దక్కఁ దక్క సకలకుటుంబం
బును జ్వరమును నిర్జించి ను, ఖనియతి నలరారెఁ దండ్రి గనె స్వర్గంబున్.

తే. గీ. ఆసమయమందె శ్రీనారయప్పరావు
గా రిరువదెన్మిదేఁడులు గడచుప్రాయ
మలరు ధీశాలి విద్వాంసుఁ డనఘకీర్తి
స్వఃపురికి నేగి యితనికి వంతగూర్చె. 52

తే. గీ. ప్రాణమిత్త్రుండు శ్రీ పోలవరపు రేఁడు
గూడ స్వర్గతుఁడై వంతఁగూర్చెఁ బిదప
జనకు మృతికారణమున స్వసదనము విడి
పొరుగుటింట నుంటయుఁ గూడఁ బొసఁగె నపుడు. 53

క. పొరుగింట నున్నయప్పుడె, జరిగెన్ మఱికొన్ని యిట్టి సందర్భమ్ముల్
మరల గృహమ్మరుదెంచిన. మఱునాఁడుదయించె నొకకొమరుఁడుజ్జ్వలుఁడై.

తే. గీ. మఱియు గుంటూరిసీమలోఁ గరము పేరు
గలుగు చేబ్రోలు పురమున నెలమి నట్టె
పేరుకలపూడి నవధానకారణమునఁ
గలిగె ధనయశోలాభముల్ కడిమి మెఱయ. 55

తే. గీ. అపుడె కృష్ణానదీతీరమందు వెలయు
నగ్రహారం బనంతవరాఖ్య మరిగి

యచటివారలచే గౌరవాతిశయము
లొరసి వెలసిరి వెంకన తిరుపతియును. 56

సీ. శిష్యసాలగ్రామ చింతామణి కుమారు పెండ్లికి నేగి యప్పెండ్లిలోన
మండపేటపురాన నిండారు సభ నవధానంబు సల్పుట, ధన్యతముఁడు
చెలికాని లచ్చరాట్ప్రభుఁడు డెలమిమైఁ జిత్రాడలోఁ జేయు శ్రీకరంపు
సభ నుపన్యాసంబు సల్పుట, వేట్లపాలెము తాళ్ళపూఁడి గ్రామమును నేగి

తే. గీ. పుస్తకంపుభాండాగారముల సభలకు
నాధిపత్యంబు సల్పుట యాదిగాఁగఁ
దఱచు విద్యావినోదముల్ తారసించి
యచటి కిచటికిఁ దిరుగుట యనుఘటించె. 57

ఆ. వె. పైని చంటిపిల్లవానికి బారసా
లను నొనర్ప నెమ్మదిని దలంచు
నంత దైవనియతి నాకుఱ్ఱఁడు మశూచి
చే గతించె మనసు చెడియె దాన. 58

తే. గీ. పిదప దేహమ్ము రుజకు నాస్పదమునయ్యె;
నట్టితఱి మున్నె పత్తు నన్నట్టికతన
నల సికిందరాబాదున కరుగవలసె
నాత్మశిష్యుని కొమిరె కళ్యాణమునకు. 59

క. సతితో సుతుతో శిష్యుని, తతితో నట కేగ నచటఁ దత్కళ్యాణ
స్థితిఁ గనఁ గొంత హృదయపు, వెత దొలఁగె శరీరరుజయు వెనుకంజయిడెన్.

తే. గీ. కొన్నినాళ్లుండి దేశానకుఁ జనుదెంచు
త్రోవ శ్రీనూజివీడు చేరి దొరకుటుంబ
మును బరామర్శించి యా ప్రోలియందుఁ
గొన్నినాళ్లుండి గ్రామానకుఁ జనుదెంచె. 60

క. ఆరోగ్య మప్పటప్పట, ధారాళము గాక తప్పుదారులు ద్రొక్కం
గా రోజు లెట్లొ గడుపం, గా రహి నేర్పడియె సౌఖ్యగరిమం బవలన్.

ఆ. వె. అంతఁ గొమరుఁ డొక్కఁ డావిర్భవం బందె
విజయవాడ దుర్గ వేఁడి మున్న

తల్లి మ్రొక్కునక్కతమున దుర్గాభిఖ్య
వాని కుంచఁబడె నహీనగరిమ. 63

క. ఇలువేలుపు కామేశ్వరి, యల యంబిక పేర పెద్ద యతని, దితనిన్
యల యంబనామములయం, దలిదే యిర్వురను దేవినామమువారే. 64

తే. గీ. అవల మంత్రిప్రగడ భుజంగావనీశు
కొమిరె పెండ్లికి నేగు టెక్కుడు ముదమ్ము
గదియ సంగీతసాహిత్యకవనగోష్ఠి
కతనఁ గాలమ్ము హేలగాఁ గడపు టౌదవె. 65

ఆ. వె. కాని పెద్దపిల్లవాని కష్టప్పుడు
తనుసుఖమ్ము చెడుకతమున మదికిఁ
దగినయంత స్వస్థతయు లేకపోవుట
యును ఘటించె దైవయుక్తిఁజేసి. 66

ఆ. వె. అంతఁ బ్రాణమిత్రుఁడైన శ్రీ తిరుపతి
శాస్త్రి స్వర్గ మేగె; సగము దాన
బుద్ధిబలము దేహమున బలంబును గూడఁ
దగ్గె దైవనియతి దాఁట వశమె! 67

క. ధనభూసంపాదనమును, దనయావాప్తియును హితసదనశుభసంద
ర్శనమును నృపసమ్మాననన, మును శని ఘటియించె మొత్తమున నెసకమునన్.

శాద్రి సం॥ ఫాల్గున బ॥ ౧౪ మొ॥ రుధిరోద్గారి సం॥ ఆషాఢ శు ౫ వ॥

—: గురుమహాదశలో బుధాంతరము :—

తే. గీ. అంత బుధునంతరము వచ్చె నాత్మదేహ
మునకు నారోగ్యము నయత్నమున నృపాలు
రాణివాసంబు కతమున ద్రవ్యలబ్ధి
మొట్టమొదటనె ఘటియించె నెట్టులనిన. 69

సీ. చిత్రాడవాసి ప్రసిద్ధుండు కవితకై సర్వస్వదానంబు సలిపి స్వల్ప
కాలమ్ములోన నఖండభూమండలాఖండలు లార్జింపఁగానని యశ
మార్జించినట్టివాఁ డంతొ యింతొ కవిత్వ మల్లెడివాఁడు గానాభిరతుఁడు
పోలవరంపు భూపాలుపిమ్మటఁ దిరుపతిశాస్త్రి నేలిన భవ్యగుణుఁడు

తే. గీ. రమణఁ జెలికాని శ్రీలచ్చరావు తలఁచు
వార్తలంపఁదొడంగెఁ దప్ప కకసారి
"దర్శన మొసంగుఁ" డనుచు నెంతయును నాద
రంబు భయభక్తులును సంభ్రమంబు మిగుల. 70

ఆ. వె. ఇల్లు గదలుటన్న నెంతో యత్నము మీఁదఁ
గాని గలుగనట్టి కాల మప్ప
టికి నొకింత మున్నె సుకవి వేంకటశాస్త్రి
కబ్బుకతన నరుగు టబ్బదయ్యె. 71

తే. గీ. అంతలో వచ్చె నన్నవరాధిదైవ
మైన శ్రీ సత్యదేవు కళ్యాణమహము
అచట సంస్థానపండితుఁ డొంటఁజేసి
యరుగుచును ద్రోవఁ జిత్రాడ కరిగె నితఁడు. 72

క. అరుగుడు లచ్చారాయుం, డతిముదిఁ జెప్పంగరానియంత ముదమ్మున్
బొరసి కడు గౌరవించియు, మరల నరుగు వేళఁ బలికె మంతనమందున్. 73

క. మా తోఁబుట్టువు రామాం, బా తరుణీతిలక మిట్లు మన్నన యొసఁగన్
మీతోడఁ జెప్పుమనియె ను, ధా తాత్పర్యముగ వినుఁడు తద్వచనములన్.

చ. ఇరువదియైదు రూపికల నేనెల కానెల మీకుఁ బంపుచున్
గరము బహూకరించెద మొకానొక యప్పుడు గాని మీకు మా
పురి కరుదేర నన్నియమమున్ గొనఁగాఁ బనిలేద, మీర లు
త్తరపు వయస్సునందునికిఁ దద్దయు నే నిటు చేయనెంచితిన్. 75

క. ఇది మీకు 'నౌకరీ' గా, చెదిరియేఁ బనివడినయప్పు డేమే మిముఁ గో
రుదు మెవరినేని బంపి, స, హృదయులు మిము గౌరవింపరే భూమీశుల్?

తే. గీ. అంత రాఁ బనివడినప్పు డదనముగను
రాకపోకల వ్యయమిడి రమణ ననిపు
నట్టి యేర్పాటు చేసితి మనుచుఁ జెప్పి
యిమ్మనియె దీని నని జీత మిచ్చె నెలకు. 77

క. కలి నిట్టి వదాన్యత్వము! కలి మాత్రమ కాద పైని గలికి గదా! యీ
బలవంతపు గౌరవ మి, య్యుమ్మల నలిపెడి ప్రభ్వి కడు నపూర్వం బడియున్.

క. అని యిది సర్వమ్మును నీ, యనఘుని ప్రోద్బలము కాని యన్యము గా దీ
యన కవితాదరుఁడౌటను, మనతోఁ బనిపడుచునుండు నాటికి నెపుడున్.

తే. గీ. దాని కిట్టి యుపాయమ్ము దగ నొనర్చి
యుండునని దానిఁ గైకొని యాలి నన్ను
వరమునకు నేగి కళ్యాణవైభవంబు
గాంచి స్వగ్రామమునకు వెంకనయు నరిగె. 80

ఉ. బందరు ప్రాంతమందుఁ జలపల్లిజమీన్విభుఁ డంకినీఁడ్ బి. యే.
యందుఁ గృతార్థుఁ డీయనకు నయ్యె ననర్ఘమహాభిషేక మా
సందడి కానృపాలకుఁడు సత్కవి వెంకనఁ బిల్వనంపె నా
నందముమై బహూకృతి ఘనంబుగఁ దా నొసఁగెన్ యథోచితిన్. 81

ఆ. వె. కాచమేని జేయఁగాఁబోని నీచశా
త్రవుల కారణమున రచ్చ కరిగి
యందు విజయమందు టట్లుండఁ గడు యోగ్యు
లైన ఘనుల మైత్రి నందె నెలమి. 82

క. "వా రెన్వ" రనిన విప్సాన్, ప్పారావును సోమినాన్వవాయుఁడు కడుగం
భీరుఁడు కామేశ్వరరా, వారయ నల పద్మనాభ మల్లచయనులున్. 83

క. ఆనందం బలరఁగ ఛా, త్రానీకము బలసి కొలువ నాగ్రమవణమునం
దే నెలల కొలఁది విడియుట, వానప్రస్థాశ్రమంపు వైభవ మచ్చెన్. 84

సీ. మురుమండ వెంకటగిరి యువరాజు రా నయ్యనఘాత్ముని నారయుటయు
స్వగ్రామమునఁ బాఠశాల నొకఁడు నిల్పి విద్యాభివృద్ధి గావించుటయును
మిత్రుల గృహముల మేల్మిమై జరుగు శుభాదికమ్ములు చూడ నరుగుటయును
తన పెద్దకొమరున కనుకూల మగురీతి వేడ్కమై వడుగు గావించుటయును

తే. గీ. నలిఁ బ్రభావతీప్రద్యుమ్ననాటకంబు,
నెలమి నారోగ్యమిడెడి కామేశ్వరినుతి,
హేయములను మందలించు మల్లేశువినుతి
యును రచించుట బుధునంద యనుఘటించె. 85

రుధిరోద్గారి సం॥ ఆషాఢ శు ౫ మొ॥ రక్తాక్షి సం॥ జ్యేష్ఠ శు ౧౧ వ॥

—: గురుమహాదశలో కేత్వంతరము :—

తే. గీ. అంతఁ గేత్వంతరమ్మున, జయంతి రాము
యార్యుని గృహమ్మునం దుపనయమహోత్స
వమున కరుగుట యట బహుపండితప్ర
కాండమండలిచే మెప్పుగనుట మఱియు. 86

తే. గీ. ఆగృహస్థు సమ్మానంబు నందుటయును,
ద్రోవ ముమ్మిడివరమునందున సదస్సు
నం దుపన్యాస మిచ్చుట, యచట వారి
గౌరవము గాంచు టాదిగాఁ గలిగె దీన. 87

క. వేంకటసుబ్రహ్మణ్యా, ఖ్యాంకితుఁడగు బంధుముఖ్య యాగముఁ జూడన్
వెంకనకుఁ దటస్థించె న, లంకృతవిప్రమగు నింజరగ్రామమునన్. 88

తే. గీ. మఱియు సకుటుంబముగ నన్నవరము దేవు
దర్శనమ్మున కరిగి వ్రతమ్ము సలిపి
స్వపురి త్రోవ లక్ష్మీనరసపురి రాణి
గా రిడిన నూఱులార్లు వెంకన గ్రహించె. 89

రక్తాక్షి సం॥ జేష్ఠ శు ౧౧ మొ॥ క్షయ సం మాఘ శు ౧౧ వ॥

—: గురుమహాదశలో శుక్రాంతరము :—

క. భృగునంతర్దశయందున, భృగువిదశన్ గొమిరె పుట్టె పెంపొందె ముద
మ్ము గలిగె మిత్రగృహమ్ముల, నగు శుభకార్యములకరుగు సత్కారణమై. 90

ఆ. వె. ఆత్మకూరి ఱేని యనుఁగు నిల్లాలు పి
ల్పించెఁ బీసపాటి వేంకటరమ
ణాఖ్యుద్వారమునను హైదరాబాదుకు
గౌరవం బొనర్పఁగాఁ దలంచి. 91

తే. గీ. ఆపురిని నింకనుం గొన్ని యయ్యో సభలు
నూఱులార్లు సేలువులు విస్తారముగ ల
భించె; నాయె నెన్నెన్నియో పెద్ద విందు;
లాత్మకూర్నృపసుతుఁడు సత్యాదరమున. 92

కం. మును తన జనకుం డిడు భూ, మిని గైకొనఁ దన నగరికి మేకొని రమ్మం
చును గోరెఁ గాని చనకయె, తన గ్రామమ్మున కరిగె నితండు కడంకన్.

ఆ. వె. దండనాధికారి దైవతభక్తియు
క్తుండు లింగమన్నయుండు కవిత
యన్నఁ బ్రాణమిడు జగన్నాథరాట్పుత్రు
పెండ్లి కరిగి గౌరవింపఁబడియె. 94

కం. శ్రీరాజితంబు విస్సా, ప్రారాయని సూఁతు పెండ్లివైభవము మనం
బారఁ గాంచుటయును స, త్కారమ్ముల నలరుటయును గాంగం బిదపన్.

తే. గీ. కాటరావులపల్లె భూకాంతుఁ గలిసి
కొనుట, లక్ష్మీనరసపురి ననుకొనసిని
మూఁడు నూటార్లు చెల్లఁబ మొగిని రామ
యాంబయూ నొసంగఁ జేకొను టబ్బె నిందు. 96

తే. గీ. అంత నించుక రుజచేసి యది శమించె;
నప్రయత్నమ్ముగాఁగ సుక్త్యాల వ్రాసి
రెడ్డి చంద్రమౌళీశ్వరనృపతివరుఁడు
పిలువఁగానంపి కడు గౌరవించె నెలమి. 97

కం. అది యెక్కడి దాతృత్వమొ!, యెదియు నిమిత్తమ్ము లేకయే నూటాఱుల్
ముదమున మూఁడును బట్టెనఁ, బొదలెడి వస్త్రములు మౌళిభూపతియొసఁగెన్.

తే. గీ. వడ్లమూర్గ్రామమునకు శివప్రతిష్ఠ
కరుగుటయు నట బహుమాన మందికొనుట,
వంగవోలేగి యట గౌరవంబు మిగుల
నూటులా ర్లందికొనుటయును దగె దీన. 99

కం. హంసలదీవికి నరిగి ప్ర, శంసాపాత్రమగు క్షేత్రసంగతిఁ బాప
ధ్వంసకమగు కృష్ణానది, మాంసలమగు భక్తిఁ దానమాడెఁ గడంకన్. 100

తే. గీ. ఆంధ్రపత్రికావ్యాపకుఁ డతివదాన్యుఁ
డెలమి శ్రీ కాశీనాథ నాగేశరావు
పిలువఁ జెన్నపురికి నేగి పెద్దసభలు
చేసి గౌరవముంగొనె వాని మిగుల. 101

తే. గీ. మఱియు నల్లాడి కృష్ణస్వామయ్య పిలువ
నంపి యాత్మీయసౌధమునందుఁ గొంత
గోష్ఠి కెడమిచ్చి నూటార్లు గొప్ప గౌర
వముగ నాగేశ్వరుఁడువోలె వాసి నొసఁగె. 102

తే. గీ. ఆసభకు వేంకటగిరీశుఁ డరుగుదెంచి
తమ విడిది కొక్కసారి రాఁగ నొగిఁ గోరెఁ
గాని యదియేమొ యచటి కేగకయున్న
తలఁపనితలంపుగా రుజ దారసించె. 103

క. వెనువెంటనె స్వగ్రామ, మ్మునకుం జనుదెంచె; వ్యాధి ముమ్మరమ్మై పీ
డనుగొల్పి యెట్టకేలకుఁ, దన దుర్దర్పమ్ము విడిచి తనుసుఖ మిడియెన్. 104

ఆ. వె. అంతఁ గొమిరె యొకతె యావిర్భవంబందె
సంతసముగ బారసాల జరిగెఁ
బెద్దకొమరు పెండ్లిబేరమ్ములకుఁ గన్య
కల జనకులు వచ్చుకలిమి బలిసె. 105

తే. గీ. అంత బందరుపురికి సభార్ధ మరుగ
వలసె నయ్యెడ సమ్మానవైభవంబు
జరిగి యింటికి వచ్చియు శరదృతు నవ
రాత్రిపూజల నల్ల శర్వాణిఁ దనిపె. 106

క. సుకముండునంత దేహమ్ము, నకు మరలన్ వ్యాధిపీడనము ద్విగుణంబై
తికమకలు పెట్టఁదొడఁగి య, పకృతిన్ గావించుటకును బ్రారంభించెన్.

తే. గీ. అట్టి సమయమ్మునందు "దేశాంతరముల
నెంతయో గౌరవముసేయు నిక్కవీంద్రు
మనము గూడఁ జేయఁగరాద" యనుచుఁ బౌరు
లెలమి నూరేగఁగాఁ జేసి రితనిఁ బేర్మి. 108

ఆ. వె. శుక్రునంతరమ్ము సురుఁగునంతటిదాఁక
పీడగొల్పి వ్యాధి వెనుకఁబట్టె;
నంత రవియు వచ్చె నంతర్దశానాయ
కత్వమునకు, నవలి కత వచింతు. 109

క్షయ సం॥ మాఘ శు ౧౧ సొ॥ ప్రభవ సం॥ కార్తిక బ ౧౪ స॥

—: గురుమహాదశలో రవ్యంతర్దశ :—

సీ. అన్నవరంపుఁ గళ్యాణానకరుగుట, మురుపాండ దేవుని పరిణయంబున
కరుగుట, యిటనటజరుగు నుత్సవములఁ గనులారఁ గాంచి యొక్కొంబ్రకాశ
రాయఁడింకొకట సూర్యారాయఁడును జేయుసత్కారముల నెనకొంబుగనుట,
వ్యాఘ్రేశ్వరపు వివాహమ్మున కరిగి యయ్యెడ సెంద కొండతో యుద్ధపాండి

తే. గీ. తీకులఁగువారి దర్శించి తేఁకుసమెయి
వారి మెప్పును గనియు గపరయ మంగి
పూడికులఁ డిడు గౌరవమును గొనుటయు
నమలపురమున మర్యాదనందుటయును. 110

ఆ. వె. అవలఁ బాలకొల్లుకరిగి శ్రీకృష్ణభా
రతము కృతినొసంగు రమ్యసభను
మఱియు నొక్కసభను మంచి యుపన్యాస
ముల నొసంగి యంతఁ బోక మఱియు. 111

క. నరసాపుర పౌరుల యా, దరమున నట సభయు జరిపి తజ్జ్ఞు లటనిటన్
విరివిగ నిడు నూటాలుల, నజిముటి సేలువులఁ గొనియు నలరుట యొదవెన్.

తే. గీ. మఱియు "యునివర్సిటీ బోర్డు" మండలమున
మెంబరగుట విజయవాడ మేల్మి నరుగ
నచట నున్న బందరు శిష్యులప్రపత్తి
సత్కరించిరి నూటార్లు సాలుజోడు. 113

క. గుడివాడపురమునం దో, క్కెడ బందరు శిష్యవర్గ మిట్టులె సభ నొ
క్కఁడు గూర్చి నూటులాటులు, నిడి సత్కారంబొనర్చి రెంతయు భక్తిన్.

క. ఇట నొక్క శంక, రవి యే, మిటికిన్ యోగింపవలయు మేలుగ మన వేం
కటశాస్త్రిజాతకమున కొ, కటియు నిమిత్తంబు గానఁగారా దనుచున్. 115

తే. గీ. జాతకజ్ఞు లనేకులు శంకగొందు
రక్కతమ్మునసే మారకాఖ్యశాస్త్రి
గూడ యోగింపఁడని వ్రాసెఁ గొంకు దక్కి
యైనయోగించుటకు హేతు వరయుఁడయ్య. 116

తే. గీ. కుసుమరాజయోగగ్రహకూటమందు
రవి యొకరుఁ డౌటఁజేసి, తా రాజయోగ
కర్తగా నుండె వేఱొక్క కారణంబు
గానఁగారాదు కనుఁడు విజ్ఞాను లిట్లు. 117

క. మారకశాస్త్రులు కడు వి, స్తారపు రుజ గొల్వ ననియుఁ దా వ్రాసెను గా
నీ రుజ సైతము కొంచెం, బే గగిలి శమించె నింత యెఱుఁగుఁడు తజ్ఞుల్. 118

తే. గీ. యోగ మెక్కుడుగా, నవయోగము గడుఁ
దక్కువగఁ జేసి సూర్యసంతరము తరలె;
నవుల నరుదెంచెఁ జంద్రుని యంతరంబు
శుభపరంపర లెల్లెడ సొబగు గొలుప. 119

ప్రభవ సం॥ కార్తిక బ ౧౮ సో॥ విభవ సం॥ ఫాల్గున బ ౧౮ వ॥

—: గురుమహాదశలో చంద్రాంతరము :—

తే. గీ. శ్రీకరంబుగఁ బట్టాభిషేక సుసుము
హూర్తనంపించె బొబ్బిలి పార్థివుండు
కొమరునుపనయనంపు మూర్తము సమీప
మగుట రానని వ్రాసె వెంకన నృపతికి. 120

చ. పదపడి పార్థివుండు "చనుదెంచు ముహూర్తము కన్న మున్న మీ
రెద నిట సందియంపడకుఁ డెద్దెల ని స్మృతివేగ మంపితి
రెద" మని వ్రాయఁజేయుటయు జేని ముదంబున కన్యథాత్వ మొ
ప్పదనుచు వేగ బొబ్బిలికి వారక శిష్యగణంబు గొల్వఁగన్. 121

చ. చని యట నుత్సవంబుల పసందు సమస్తము కన్నులారఁ గ
న్గొని తన కైతచేత నలకుంభినిభర్తకు నింపు నింపి యా
జనపతివల్ల మేల్మిపని సాలువు లర్ధసహస్రరూప్యముల్
కనకమయంబు గంకణయుగమ్మును సత్కృతిగాంచి వచ్చెరన్. 122

చ. స్వపురికి నేగుదెంచి తనుజన్మని రెండవవానిఁ జేర్మిమై
నుపనయసంస్కృతున్ జలిపి యుచ్చతరంబుగ బంధువర్గ మీ
నెపమున సత్కరించి,పయి నెట్టన నాల్గవ మాసమంద పెం
డ్లి పొనరిచెం దటాల్న నవలీలగ జ్యేష్ఠునకున్ ముదంబునన్. 123

తే. గీ. ఇట్టు లుత్సవములపైని నెప్డు నుత్స
వములతో సగమేగఁ జంపత్రిముని యంత
రంబు, మఱి యట్టిరఱిఁ 'గలరా' స్వపత్ని
కనుసటించియు మరలె నయ్యంబ పదును. 124

తే. గీ. నూజివీటికి వార్షికం బొఁజఁ గొనఁగ
నేగి సింహాద్రి యప్పారాయనృపుని చేత
నిమ్ముమీఱ యథాపూర్వకమ్ము గాఁగ
గౌరవము నొంది వెంకన కడియ మరిగె. 125

క. ఇఁక నొక్కటి; పెద్దకుమా, రకుని వివాహమ్మునకల రామాంబిక యూ
పిక లైదునూఱు లంపి తె, సకుఁ గల తాత్పర్యమును గనంబడఁజేసెన్. 126

తే. గీ. మఱియుఁ ముక్త్యాల శ్రీ చంద్రమౌళినృపుఁడు
నూటపదియాఱు లంపెను; నూఱులార్లు
గాక వస్త్రాదులంపెఁ బ్రకాశవిభుఁడు
అన్నవరసత్యదేవధర్మాధికారి. 127

క. ఒక కొమరునకున్ వడుగిం, కొక కొమరునకున్ వివాహ మొగిఁజేసియుఁ ద
క్కక యుత్తమర్ణుఁడైయు, సుకవియొసంగెన్ ఋణమ్మునంతయుఁ గొనమిన్.

తే. గీ. ఉత్తమర్ణపదంబున నోలి నిల్చి
సకలవిధముల శుభములు సంతరించి
తనదు చల్లదనంపుఁ జందమ్ము నెల్ల
వెంకనకు శీతరుచి చూపి నెడలె నవుల. 129

విభవ సం॥ ఫాల్గున బ ౧౪ మొ॥ శుక్ల సం॥ ఫాల్గున శు ౫ వ॥

—: గురుమహాదశలో కుజాంతరము :—

క. మంగళుఁ డరుదెంచెఁ గడున్, మంగళసంధాయకుఁడయి మఱువఁదగద స
త్సంగతుఁ డితఁ డిచ్చిన స, న్మంగళముల నితని పేరు మంగళుఁడె కదా.

క. కుజమంగళనామమ్ముల, నజుఁ డీతని కిడియె; రెంటియందా ద్యాఖ్యన్
గజిబిజి, రెండవదానన్, బ్రజకున్ ముదమబ్బుటయును బ్రకృతిగతంబుల్.

ఆ. వె. ఏను మొదల నితనిదైన యాద్యాభిఖ్యఁ
బట్టి తప్పు దితఁడు భంగమేది

యో ఘటించితీలు యుక్తి మిప్పట్ల జా
గ్రత్త యనుచు నెంచి కడు రయమున. 132

తే. గీ. గృహిణిచే నొక్క "విల్లు" వ్రాయించి యాపె
పేర నున్న సొత్తెల్లఁ గుమారకులకుఁ
జెల్లు నట్లందు నేర్పాటు చేసి మఱియుఁ
జేయఁగల సదుపాయముల్ చేసికొంటి. 133

ఆ. వె. కాని కుజుఁడు మొదట గడబిడ యొక్కింత
కలుగఁజేయునట్లు గానఁబడియు
సకలగతులఁ దుదకు సన్మంగళావాప్తి
సలిపి యెంతయేని గొలిపె ముదము. 134

క. మోకాలియొద్దఁ గురుపై, యేకొంచెము పీడవెట్టె; నిది తక్కిన నిం
కేకష్టము నితఁ డిడలే, దేకడ శుభలాభజయము లెసఁగంజేసెన్. 135

క. ఒక కొమరుండుదయించె, మ,ఱొక కొమరుని పెండ్లియున్ మహోన్నతగతిఁబు
త్రికల కిరువురకుఁ బెండిలి, యిఁక నెన్నియొ శోభనమ్ము లితఁ డొసఁగించెన్.

క. విరివిగ లక్ష్మీనరసా, పురపు జమీందారురాలు పూర్వమువలె ను
త్తరమగుగతి ద్రవ్యంబిడి, మరియాదనొనర్చె రామమ పొరింబొరిగన్. 137

తే. గీ. తేలప్రోలి జమీందారు, ధీరసుకవి
యల్ల యయ్యారి వేఁడు, చెల్లాంబ గన్న
వరపుశేలిక, ముక్త్యాల వల్లభుండు
వలసినంత ధనంబు సొంపలర నిడిరి. 138

చ. వెనుక నుదాహరింపఁబడె విశ్రుతుఁడా చలపల్లి వేఁడు; త
జ్జనపతి కూర్మిపుత్రికకు సత్కవి గేయున కయ్యెఁ బెండ్లి, మిం
చినగతి నీనృపాలునభిషేకము గూడ నెసంగెఁ బెండ్లి వెం
టనె; పిలుపబ్బి వెంకన హుటాహుటి నేగెను జల్లపల్లెకున్. 139

చ. కనమొకో! మున్ను భూపతుల కాన్పుల పెండిలు లెన్నియో, యొన
ర్చిన యభిషేకముల్ గనమొ! శ్రీయుతమా చలపల్లెలో నొన
ర్చిన యభిషేకమేమి, యటఁ జెన్నలరారిన పెండ్లియేమి క
న్గొనవలెఁ గాని యేకవులకున్ వివరింప నశక్య మాగతుల్. 140

ఉ. ఎందఱు వచ్చిరో సుకవు! లెందఱు గాయకు లేగుదెంచిరో!
విందుగ నాటకమ్ము లవి వేఁబడి వెంబడి యెన్ని యైనవో!
యందును గోటచుట్టు నల యామిని భాగవతంబు లెన్ని యెం
పొందినవో! వచింప నెవఁ డోపెడిఁ! జూచియొ తీరఁగాఁవలెన్. 141

తే. గీ. పెండ్లి మొద లభిషేకంబు వెంపుదనుక
నొక్క నెల పట్టె దాదాపు నిక్క మిన్ని
నాళ్లు విందులు మఱియు విన్నాణమైన
సభలు జరుగుచునుండె నిశ్శంకగరిమ. 142

క. పదికిన్ దక్కువ, వేయికి, నదనమ్ముగ గాని తక్కువ సంపదవలెన్ మె
ప్పొదవఁగ బహూకృతుల నిడి, యదియునుం గాక పయి నిడి సనర్ఘ్యపుఫలువల్.

తే. గీ. ఎవ్వనికిఁగాని ముట్టలే దింతటన్న
యపయశము లేశమును లేద, యహహా! యిట్టు
లేర్పఱుపన కయ్యెఁ బెండిలి! యే ధరాధి
పతికిఁ బట్టాభిషేకంబు పరిఢవిల్లె! 144

తే. గీ. నోరుగలయట్టి కొండఱు కేరికేని
నెక్కుడుగ నిచ్చి పంపుట, యితరులకును
శుద్ధశూన్యంబగుట యెందుఁ జూచుచుంటి;
మిచట సర్వాంకషం బీవి యింత నిజము. 145

క. ఇఁక నొకటి యర్థానకు ము, ట్టకపోవుట లేద, యొక్కఁడ ననర్హుఁడవా
నికిఁ గూడ ముట్టెనేమో, సకలం బిది నిజము, యిందు సాక్షు లనేకుల్.

ఉ. అమ్మవ నీయసత్కృతులయం దధికారము వాసిరెడ్డిసం
శమ్మనకున్ విభూషణము సద్గుణగణ్యుఁడు చంద్రమౌళి, తా
జ్య మ్మిరపు డేలుచుండిన రసాపతిమౌళికి మేనమామ హ
స్తమ్మున నుంటఁజేసి యది తద్దయు శోభిలెఁ గీర్తిహేతువై. 147

తే. గీ. "ఐనవారల కాకులు కానివారి
కెల్లఁ గంచమ్ము" లను మాట యించుకేని
ప్రజలగోష్ఠులలో వినఁబడకయుండ
నఖిలమును నిర్వహించె మహాత్యాలవిభుఁడు. 148

క. వేయున్నూటాఱుల సగ, మీయధిపతి యొసఁగె వేంకటేశున కిటులే
సాయము శుభకార్యములకు, నాయెడ లభియించె యత్నమది లేకుండన్.

తే. గీ. మఱియు దొడ్డముపేట భూవరుఁడు వాఁడ
రేవు విశ్వసుందరరావు, నృపతి శ్రీ భు
జంగరావు, గూటాలరస కధినేత్రి
యైన శ్రీ మహాలక్ష్మాంబ యదియుఁ గాక. 150

క. బాకురుపండాగ్రహాను, శ్రీకుఁడు వేంకటరమణుఁడు చేసిరి సాయం
బీకార్యములకు, వీరల, నేకాలము మఱవరామి నిందు నొడివితిన్. 151

తే. గీ. రామచంద్రాప్పరావు పూర్వమునఁ జేయు
వార్షికము నిప్పటికి ననవద్యగరిమ
నతని రెండవసుతుఁడు సింహాద్రి యప్ప
రా విడుచునుండెఁ బరమాదరంబుతోడ. 152

క. వీగినను నేగకున్నను, రాఁగల యావద్ధనము కరముఁబోల్కి మహా
భాగుఁడు రానుతుఁ డంపెడి, నీగరిమయు వర్ణనీయ మిది యిటు లుండెన్.

శా. ఈసింహాద్రివిభుండు వెంకనకుఁ దా నిప్పట్లఁ గొంకం డొగిన్
జేసాపన్ మఱి యెంత ద్రవ్యమయినం జేయుంగదా! సాయమున్
జేసాపన్ బనిలేద మానమయినంజేకొన్న వెంకన్నకున్
దా సర్వస్వము ధారవోయుననుటల్ తథ్యంబు ముమ్మాటికిన్. 154

తే. గీ. అట్టితఱి వెంకనకుఁ దోఁచె నాత్మ నింత
వింతదాత మనయెడల వేఱొకరుఁడు
లేఁడుగాని ద్రవ్యంబంత లే దితనికిఁ
బ్రకృత మిట్లౌట నిటఁ గొనఁ బాడిగాదు. 155

క. ధనమదియొందఱొయిచ్చిరి, ఘనముగశుభకార్యముల కిఁకన్ గొనుటదియున్
జన; దీద్రవ్యము నిలువకుఁ, గొను టుచితముగాద యిట్లగుంగా కనుచున్.

ఆ. వె. నృపునితోడఁ బలికె "నెపుడు మీ రిడెడి వా
ర్షికము చాలు నాకు రేపు వచ్చు
వత్సరమును గలిపి యుత్సాహమున నిప్పు
డిందు వేఱ యిడిన నే గ్రహింప. 157

తే. గీ. ఎంత యిమ్మన నంతయు నీ వొసఁగుదు
వే నెఱుంగుదు నాయెడ నెట్టి ప్రేమ
మీకుఁ గలదో ? యట్లౌటనే మిమ్ము నిట్టు
లేను యాచింతు నాకోర్కె యిదియె నిజము.'' 158

క. అనఁ గవియెడ గురుభావం, బునఁ జేసియు నప్పు డట్లె యొంపిరివోవం
జనుప్రేమ నొసఁగె సింహా, ద్రి నరేశం; డతనిఁ జెప్పి చెప్ప నితరులన్.

మ. అవిభాజ్యమ్ముగ నూజివీడ్విపులరాజ్యంబున్న సింహాద్రిరా
డవనీభర్తకె యేకచక్రిముగఁ బాల్యంబాట నిక్కంబ, యే
యుపయోగమ్ములు దైవకల్పితములై యావిర్భవంబందకు
న్నవిభుం డీకృతిభర్త పీఠపురపు న్నానెంపు రాజ్యానకున్. 160

చ. గతమున కేమి, యిప్పుడు నఖండసదాన్యత యోగ్యతావగా
గ్యతల నెఱింగి యీవి వినయంబు నయంబు మొదల్ గుణమ్ము లీ
ద్వితయమునందు మిక్కిలిగఁ దేజరిలున్, సుకులోద్భవుల్ కవి
ప్రతతికి వర్ణనీయు లను భావమునన్ లిఖియింతు నింతగన్. 161

తే. గీ. పష్టలాభాధిపతి యయ్యు సహజునుగను
గ్రూరుఁడయ్యుఁ గుజుం డాత్మగుణము విడిచి
విపులముగ నీతనికి నెట్టు లుపకరించె
ననెడి యంశ మిచట విచార్యంబు సుంత. 162

క. శుభులం గూడిన పాపులు, శుభమును, బాపులను గూడు శుభు లశుభంబున్
ప్రభవింతు రనుట నాకు న, నుభవమునకు వచ్చె నిదియు నూనం బరయన్.

తే. గీ. మఱియుఁ గొన్ని కారణములు మహిసుతు నెడఁ
గలవు గురుదశ నింత యోగము నొనర్చు
పొంటె, నితఁ డాత్మదశఁ గూడఁ బూర్ణతరము
గాఁగ యోగించె భిద సుంత గలదు దాన. 164

తే. గీ. ఎంత యోగంబొ రోగంబు నంతఁ జేసె
వెనుక నిపు డట్లుకాక యార్జనము, దేహ
మున ననామయభాగ్యమ్ము నొనరఁగూర్చెఁ
గాన నింతగఁ జర్చింపఁగడఁగవలసె. 164

క. యావత్కాలము శుభదం, బై వెలయఁగఁ గుజుఁడు తనదు నధికారంపుం
బ్రావీణ్యము నెఱపి చనియె, నావెనుకన్ వచ్చె రాహునంతర్దశయున్.

శుక్ల సం॥ ఫాల్గున శు ౧౫ సో॥ ఆంగీరస సం॥ ఆషాఢ బ ౧౪ వ॥
—: గురుమహాదశలో రాహ్వంతర్దశ ;—

క. తన కొమిరెల పెండ్లిండ్లకు, ననుబంధములైన శుభము, లనఁగా మఱియున్
మనుగుడుపులు లోనగు శుభ, వననిధి నీఁదంగ శిఖి యవారణఁ జేసెన్. 167

తే. గీ. ఘనుఁడు శ్రీ యినుగంటి ప్రకాశరావు
షష్ఠిపూర్త్యుత్సవమ్మును సలుపఁదలఁచెఁ
గాని యది సఫలత్వము గాంచదయ్యె
ననుగుణమ్మగు నారోగ్యమందకునికి. 168

క. మోతేవంశ్యుఁడు కడుఁ బ్ర, ఖ్యాతుండగు గంగరాజు ఘనముగ నూతా
ర్తితని కిడె నేలూర్పురి; నీతం డిడె నిట్లు మునుపు నెన్నియొ సారుల్. 169

తే. గీ. అంత నవరాత్రిములు వచ్చె నమ్మహమున
కేగుదెంచిరి యల్లుండ్రు నెసక మెసఁగ
జరిగె నవ్యుత్సవంబు ప్రశస్తగరిమ
యంతలో దేహమున కార్తి యనువుపడియె. 170

తే. గీ. స్వల్పకాలమ్మునన యది శాంతిఁజెందె;
నవుల బొబ్బిలి ఱేఁడు మున్నడిగినట్టి
యాత్మపట్టాభిషేకకావ్యమ్ము పూర్తి
చేయ మొదలిడె వెంకన శ్రీదలిర్ప. 171

తే. గీ. ఇట్టితఱిఁ బెద్దకొమరున కెంతయేని
జ్వరము మొదలిడి యది దేవికరుణకతనఁ
దుదకు శాంతించె, నంతట నదనువచ్చె
బొబ్బిలికి నేగి కృతి యిచ్చుపొంటె నవుల. 172

క. వెంకనకు దేహమునఁ గడుఁ, బెంకెతనపువ్యాధి పొడమి బింకమ్మెసఁగన్
శంకాసంకులుఁ జేయుడుఁ, బంకజహితుఁ గవితఁ దనిపె భాస్కరదేవున్.

ఆ. వె. ఆదిశేషుకరుణ నారోగ్య మేర్పడె;
నంత శిష్యవర్గ మాత్మజాలును

బలిసి కొలిచిరింగఁ బయనంబు సాఁగించె
బొబ్బిలికిని బొత్తము వినిపింప. 174

సీ. ఈకృతినాథుఁడై యొసఁగె స్మృతసంగు గంగాధరరామరాట్కులుఁడు రెండ
వ కుమారునకు సప్తద పరిణయంబగుచున్న సమయమున, స్మృతిరెుయుఁ గాక జనవిభుండు
బొబ్బిలిరాజన్య సభ్యులంపు సమరోదధిమాళికిని నప్పుడే మహోద
యంబుమైఁ బెండ్లి యాలరాయుమండ సప్తోంతరయు శుభముల నేవుమీఱ

తే. గీ. నట్టి తఱి బొబ్బిలిని గొన్ని యాసము లుండి
పైని సమయంబుఁ గాంచి ధరాపతియు రాజ
బంధువులతోడ వినఁ గావ్యబంధమును స
నోహరముగ వెంకన్నయును వినిపించె. 175

తే. గీ. వేయిపై నూఱు నాఱును విలువ మిగులు
సేలుజోడును భూపాలశేఖరుండు
గౌరవమొనర్చి యొసంగెఁ గవికి నూఱు
లార్లు పంపించు నేరుపా టమరఁజేసె. 176

ఆ. వె. అంతఁ బోక శిష్యులందఱ కొక్క నూ
టా ఱొసంగి యిట్టు లఖిలగతుల
నాదరించి పంపె నవనీశ్వరుం డాత్మ
వితరణంబు సుకవితతి పొగడ. 177

క. అటు గౌరవింపఁబడి వేం, కటకవి తన గ్రామమునకుఁ గడియమ్మున సు
త్కటమదముతోడఁ జనె, మిక్కుటముగ నరపాలు మెచ్చికొనుచుఁ బేర్మిన్.

తే. గీ. ఆంధ్ర 'యునివరిసిటిఁ' బరీక్షాధికార
మున్న హేతువునంజేసి యొక్కకొంత
ధనము లభియించె నీగతిఁ దద్ద శుభవి
ధాయకంబుగ రాహునంతర మెసంగె. 179

క. స్థిరవసతియుఁ జరవసతియు, మఱికొంత లభించెఁ, గొంత మాతాపుత్రసు
స్థిరయుఁ గలిసె; నీగతిఁ దా, మరతంపరగా ధనాప్తి మతిమతి యొనరెన్.

క. రెండవ కొమరునకుం గడు, గండుమిగులు జ్వరము వచ్చి కడ కది యొంతో
గండముగఁ బరిణమించియు, బెండుగతిన్ మరిఁగె నింటివేలుపు కరుణన్.

ఆ. వె. అమితధనము కుజాని యంతరమ్మున లభి
యించుఁగాక యంత కెచ్చుగాఁగ
వ్యయము నయ్యె; వీని యంతరం బటుగాక
వ్యయము తగ్గ, లాభ మధిక మిడిరె. 182

చ. అఱువది యేఁడు లాయువని యల్ల ద్విభాషికులుండు వేంకటే
శ్వరబుధుఁ డప్డు వ్రాసె, నది జాతకమం దపు డేగుడెంచె, నీ
శ్వరకృపఁ దల్లికడ్పుచలువన్ మరణంబు ఘటింపకుండఁగా
కఱిమిటి గండగండముగ నత్తటి వెంకన కేగె నెట్టులో. 183

కం. ధనభూసంపాదనము లి, తనకి ఘటించుటయు కాక ధనభూదానం
బున నీతఁ డొరులఁ దన్పుట, యును జేకుఱె రాహుని నం దనూనప్రీతిన్.

తే. గీ. ఒక్క రాహ్వంతరమునఁ గా దిక్క వీని
జాతకమునకు గురుదశ సంఘటిల్లి
నది మొద లెసంగె సంతతం బన్నదాన
మన్నపూర్ణామహాదేవియతులకరుణ. 185

తే. గీ. తాను నూటార్లు గైకొను తజ్ఞుఁడగుట
నొరుల కప్పడు నూటాఱు లొసఁగు భాగ్య
మితనికి ఘటించె గురుదశ, యిది యె కాదు
రాహుదశ గూడ నీ యుదారత ఘటించె. 186

క. ఈయీవి తనకుఁ గొమరుల, కాయత మారోగ్య మిడిన యాయుర్వేద
శ్రీయుతుఁడు వేంకటేశున, కా యలఘుఁడు రామమూర్తి కని యెఱుఁగఁదగున్.

తే. గీ. బహుమతికిఁ గాని పద్ధతి బహుళధనము
గురునిలోఁ జందురుఁడు రాహు గూడ వైద్య
మునకుఁ గర్చుపెట్టించెను; బూర్వపు దశ
లేవియును గర్చుపెట్టింప విట్లు ధనము. 188

తే. గీ. నూజివీటి ఫార్సికమున కోజఁ జని క
రంబు సింహాద్రి శ్రీ యప్పరావుచేత
గౌరవింపఁగఁబడి యింటి కరుగుదెంచు
నంతఁ జీరాలపురిఘామ్ము లటకు వచ్చి. 189

ఆ. వె. స్వపురమునకు గౌరవపురస్సరమ్ముగాఁ
దీసికొనుచుఁ జనియు ద్విపమహోత్స
వంబుఁ జేసి గట్టి వైభవంబున మించి
యింటి కేగుదెంచె నితఁడు పిదప. 190

ఉ. కాఁకరపర్తి బంగరుసునౌకరసబంధుల కోర్కి మీఁదఁ దా
నీకవి ఛాత్రబృందసమేతముగాఁ జనె; నేగినంత వా
రేకముఖమ్ముగాఁగ నెదురేగియు నూరున నేగఁజేసి ర
స్తోకపు మేళతాళములతో ససపద్యతరాదరంబుతో. 191

తే. గీ. ఆత్మబాంధవులగువారి యాదరమున
నప్పురమ్మున సభ నుపన్యాసము లొక
రెండు మూఁడిడి తగ నలరించి వారి
నింటి కేతెంచె నీకవి యొసక మెసఁగ. 192

ఆ. వె. సోమెనాస్వామజుండు శ్రీకామేశ
రా వొనర్చెఁ బెండ్లి రాణ్మహేంద్ర
వరమునందు మేటి వైభవం బలరార
నతని పేర్మిఁజేసి యరిగె నటకు. 193

క. సకుటుంబమ్ముగ నిటు పెం, డ్లికిఁ జని యట జరుగు నక్కడింది మహాము త
కృక గని యాగేస్తాఁగిన, ప్రకటతరపు గౌరవమ్ము వడసియుఁ బిదపన్.

క. మురుమండ దేవుకళ్యా, ణరమకుఁ దత్పురవరంపు నరనాథుని యా
దరముకతనఁ బూర్వముపలె, నరిగి యచటి యుత్సవమ్ము లరసియుఁ బిదపన్.

తే. గీ. అన్నవరమున సత్యనారాయణునకు
జరుగు పెండ్లికిఁ జని యట సకలగతుల
నుత్సవమ్ములఁ బాల్గొని యొుగిఁ బ్రకాశ
రావుతోఁ గాలయాపన రహి నొనర్చె 196

తే. గీ. బంధులవియును స్నేహసంబంధులవియు
నుత్సవము లట్టి లెన్నెన్నియో కనంగఁ
జేయుటయు కాక తనయింటఁ జేయఁజేసె
రాహువు శుభమ్ములను గడురాణ యొసఁగ. 197

తే. గీ. అరుగుదెంచుచు రాహు తా నల్ల లక్ష్మి
నరసపురపుజమీందారు గరిమ నొసఁగు
నూఱులాఱులు **మఱియు** ననూనమైన
యయ్యధిపు నాదృతియును సొంపారఁ గూర్చె. 198

తే. గీ. బంధుసంబంధమైన యాపత్తు, లింట
నప్పుడప్పుడు దూరుజ లలము, టాత్మ
దేహమున వార్ధకత్వప్రదీప్తి తక్క
సకలవిధముల రాహు వొసంగె సుఖము. 199

తే. గీ. రాహునంతర మొకటి మాత్రంబ కాక
గురుమహాదశ సర్వ మిక్కరణి నెగడె;
ధన మొసఁగె, ధాన్యవృద్ధి సంతానవృద్ధి
నొసఁగె, భూవృద్ధి గోవృద్ధి నొసఁగె నెలమి. 200

క. అవయోగము గడుఁ దక్కువ, సవిశేషంబుగ సుయోగసంఘటనంబుల్
దవిలించి గురుమహాదశ, కవి వెంకన జాతకమునఁ గడచె శుభగతిన్. 201

ఆ. వె. సమయమునకు జ్ఞప్తిచాలక యీగురు
దశను జేర్పఁదగిన తత్తదంశ
ము లవి యెన్నియేని గల వందులో ముఖ్య
ములగువానిఁ గొన్ని దెలియ వినుతు. 202

ఆ. వె. అన్నవరపుదేవు నంతికమ్మున నిను
గంటివంశ్యుఁ డల ప్రకాశరావు
కొమిరె పెండ్లియుత్సవము కడు వైభవ
మలర జరిగె దాని కరిగె నితఁడు. 203

తే. గీ. అతఁడు నూఱార్లు నేలువు లితని కిడి బ
హూకరించె; నిది యిటుండ నొకట నరస
పురమునందు శాకుంతల పుస్తకమును
గూర్చి జరిగెఁ గొండొక సభ కుతుక మలర. 203

క. దానికి నితఁ డధ్యక్షుం డై నరసాపురపు సభ్యు లానందింపం
గా నది కృతిగొను పానపలి, శ్రీనిలయుఁడు సోమయాజిచేఁ గొనెఁబూజల్.

ఆ. వె. తణుకులోన నొకటఁ దగ నాంధ్రభాషాప
రిష దమానసభకు నరిగె నితండు
అపుడు మండపాకయందలి సైగిసల్
పిలిచి సత్కృతులను సలిపి రెలమి. 206

క. శ్రీరుచిర మోతె సంస్థానపు, నారాయణరావు పిలిచి నాటకపుమినకా
దా నొసఁగె నూటపదాఱు, శ్రీనెగడఁగ మృచ్ఛకటి రచించినకతనన్.

తే. గీ. మఱియుఁ బాండవవిజయమ్ముఁ దఱచు నాడు
బందరు పురీనటకు లొక్కపరిఁ బ్రబద్ధ
నమున కాహ్వానమును బంపి ప్రమనమెసఁగ
నూటపదాఱు లొసంగిరి గౌరవముగ. 208

తే. గీ. పాలకొల్లున మును పాక భారతంపుఁ
గృతిసభకు నేగి కొనె బహూకృతు లితండు
వెండి శ్రీకృష్ణభారతం బొండొకండు
కృతిగొనుచు నీతనికి బహూకృతు లొసంగె. 203

తే. గీ. మఱియు గుంటూరిసీమను గరను పేరు
గల్గు శ్రీ వేటపాలెపు గ్రామమున నె
సంగు పౌరు లొండొకపరి సభకుఁ బిలిచి
గౌరవించిరి పేరిమి గడలుకొనఁగ. 210

సీ. సుప్రసిద్ధుండు పూర్ణప్రజ్ఞకవివరుం డాంధ్రీకరించె బాణాభిధాన
కవికృతంబౌ నల కాదంబరీగ్రంథ మద్దానిఁ దన మామయైన కాశి
కృష్ణార్యసుకవి కంకితమిడెఁ దత్సభ కితఁ డధ్యక్షుఁడై యేగె నప్పు
డాసభగూర్చిన యనఘుఁడు రత్తయ్యపంతు లీతని కిచ్చె బహుమతులను

తే. గీ. మొగి నటకు వచ్చి జాగర్లమూడి కమ్మ
వంశ్యు లెంతయు భక్తిప్రపత్తు లలరఁ
దముదు సూరికి రప్పించి తగినభంగి
సత్కరించిరి కొండొక సభ నొనర్చి. 211

ఆ. వె ఆప్రయాణమందె యనఘశిష్టాకుల
జుండు హనుమదాఖ్యపండితుండు

బహుమతిగను రాంకవప్రదానంబున
సత్కరించె భక్తియుత్కటముగ. 212

క. ఏఁటేఁట గణపతికి నొక, నాఁటన్ శ్రీరాజమహేంద్రనగరకళాశా
లాటకులగు విద్యార్థులు, పాటించి యొనర్తు రుత్సవము భక్తిమెయిన్. 213

తే. గీ. బందరును వీడి కడియము వచ్చుటాది
యింతవఱకుఁ దత్సభ కీతఁడే యధీశుఁ
డగుచు నేఁటేఁట నట నుపన్యాస మిచ్చు
ఘనుఁడు విస్సాప్పరాయని కారణమున. 214

ఆ. వె. మఱియు రాజమహేంద్రవరమున శ్రీ చల్ల
పల్లి యారువేలవారి యింటఁ
బరిణయమున నొకట జరిగె నెక్కుడు సభ
తిరుపతియుఁ గలండ దీనియందు. 215

తే. గీ. గుండ్లపల్లె సాంబమూర్తియుఁ గొమరితె పెండ్లి
చేసెఁ దూరమునుండి వచ్చెనెఁ బెండ్లి
కొమరుఁ డగ్రహారికుఁడును భమిడిపాటి
కులుఁడు, వీ రవధానంబు సలిపి రపుడు.

తే. గీ. ఆంధ్రభాషాపరిషదాఖ్యమైన సభ యొ
కంట నెల్లూరిలోఁ జరుగంగ దాని
కీతఁ డధ్యక్షపదవికి నేగె సభ్యు
లట్టు లెన్నుకొనుటఁజేసి యాదరమున. 217

క. నాళము కృష్ణారాట్కవి, శ్రీలలరఁగఁ గూఁతు పెండ్లిఁ జేసి పిలిచి యు
ద్వేలగతి సత్కరించెన్, హేలగ వెంకనను రాజమహేంద్రపురమునన్.

తే. గీ. విజయనగరపురమునుండి విట్కులజులు
తరలి వచ్చిరి రాజమహేంద్రవర మొకట
నప్పు డాహ్వానమంపి వెంకనను సభకు
నర్చి రెక్కుడు సత్కార మర్చ యొలయ. 219

తే. గీ. మొల్లమగు పేర్మి గద్దనాపల్లెలోని
సుప్రసిద్ధుఁడు పంతముసుకులజుండు

శ్రీదుఁ బోలెడి కాపు విశిష్టగుణుఁడు
సూర్యరావు బహూకరించుటకుఁ బిలిచి. 220

క. "మీ రెప్పుడో పెండ్లికి నిట, నూరేగితిరంట! పుట్టమంటిని సే సె
ట్లూరయఁగల్గుదు నది? యిపు, డూరేగింతు"నని చెప్పి యూరేగించెన్. 221

తే. గీ. ప్రత్తిపాడు 'మేజస్ట్రిటు' పదవి నలరు
నల జగన్నాథరావు లింగాన్వయుఁడు
కొమరునుపనీతికయి గౌరవముగఁ బిలిచి
సత్కరించె సభను భక్తి యుత్కటముగ. 222

తే. గీ. ఉండిలో భీమవరములో నొండు సభలు
జరిగె; గుడివాడ మునుపటి సభయు కాక
మరలఁ దుమ్మలపల్లె పేరఁ బరఁగు శిష్యు
నింటి పెండిలి కేగెను నీతఁ డెలమి. 223

తే. గీ. పెండిలికి నేగుటయ కాక భీమనాథ
దేవుకళ్యాణమునకు నంతేవసత్ప్రి
యత్నమునఁ జాలసార్లితఁ డరిగి ధర్మ
కర్తయౌ శిష్యుఁ డిడు పూజఁ గనె నితండు. 224

ఆ. వె. ఇంక నెందరెందరేనియు నిటు లాచ
రించు గౌరవములు మించి యెన్ని
యేని గలవు జ్ఞప్తి కెలమి మైఁ దవిలిన
వట్టు సంగ్రహముగ వ్రాయఁబడియె. 225

క. ఏవిషయము సంగ్రహముగ, నే వ్రాయంబడియె నిం; దిటే కాకున్నన్
బోవులు పోవులు గాఁగన్, దైవారు నెలుంగుఁ డీకథాకథనంబున్.

తే. గీ. ఒకటి మచ్చునకై యిందు నొక్కకొంత
విస్తరించి వచించెదఁ; బెండ్లి తనదు
కొమిరెలకు వెంకన యొనర్చెఁ బ్రమదమెసఁగ
ననుచు వ్రాసితి నట నెంతయైనఁ బెరుఁగు. 227

క. ఎటులందురేని మన వెం, కటకవి కొమిరెలకుఁ బెండ్లి గావించుటకై
స్ఫుటముగ నిర్ధారకును నొ, క్కటిగా సుముహూర్త ముంచఁగా నప్పట్లన్,

తే. గీ. ఏమిచెప్పుదు దైవేచ్ఛ! యింకఁ బెండ్లి
యాఱు రోజులలో నున్నయపుడు రెండ
వ కొమిరె వరుండు మోటారువలని బల్ ప్ర
మాదమునకు లోనయి ప్రాణ మూఁడియుండె. 229

తే. గీ. ప్రాణభయము లేకున్నను నంగభంగ
మబ్బునో యేమొ 'హాస్పట'లందుఁ గట్లు
గట్టుచున్న యావ్యానికిఁ గన్నె నొసఁగ
నీతఁ డొప్పిన నొప్పుట యె ట్లితరులు. 230

తే. గీ. మునిఁగిపోయినదేమి, యాతనికి నిచ్చు
కన్నె పెండ్లి యప్పటి కాపి చిన్నివరుఁడు
దుస్థితికిఁ దప్పుపిదప నెందుల కొనర్ప
రాదనుచుఁ బ్రాజ్ఞులైనవారలు వచింతుర్. 231

తే. గీ. కాని యది "శారదాబిల్లు" కాలమగుటఁ
గన్యకలఁ దల్లిదండ్రులు కాళ్లుగడిగి
ధారవోసెడి కాలము దాఁటిపోవు
ననెడి భయమునఁ దొందర గొనఁగవలసె.

క. కన్నియకు నాలుగవయేఁ డెన్నఁగ వరునకుఁ బదేఁడు లీ బిల్లేఁ లే
కున్నన్ దొందరయే లే, దున్న నితం డేల దీని కొడఁబడె నన్నన్. 233

తే. గీ. ఇతఁడు "శారదాబిల్లున" కించుకేని
జంకఁ డది యేమటన్న, సంస్కర్తృపక్ష
పాతి గాఁ డితఁ డీతని భావ మిచట
విస్తరించెదఁ బ్రాజ్ఞులు విందురు గాక. 234

తే. గీ. దేవునాజ్ఞయు రాజునాదేశ మివియు
రెండెకద తప్పకే యాచరింపఁదగిన;
వందు రాజాజ్ఞఁ దప్పి యిహమున, దేవు
నాజ్ఞఁ దప్పి పరంబున నందు ఫలము. 235

క. పరదండనమ్మ్ర కన్నను. బరమభయావహ మిహంబుపట్టున నగు న
న్నరక, మ్మకృతమున ని, న్నరు లెంతయు జంకుదురు జనవరున కెందున్.

తే. గీ. ప్రౌఢయగు కన్నియను వివాహంబు సేఁత
నరకహేతువె యగుఁగాక ధరణినాథు
శాసనమ్మున నందుకు సమ్మతించు
నరులు తత్పాపఫలమును బొరయఁబోరు. 237

క. ఏమన్న, రాజశాసన, మేమానవుఁడేని దాఁట నెటు శక్తుండౌ ?
నీమెయిఁ బాపం బది యా, భూమీశుఁడె పొందు నంతఁ బొందవలసినన్.

తే. గీ. ఇట్టి దృఢనిశ్చయం బున్న యతఁడు పెండ్లి
బిల్లునకు జంకు ననుకొంట పిచ్చిమాట
ఐనచోఁ "గొంతకాల మెట్లాఁగఁడయ్యొ"
ననెడి మాటకు నుత్తరం బవసరంబు. 239

క. తనకు నిరువురే కూఁతులు, కనుక నిపుడు పెండ్లిచేసి గండమ్మది దాఁ
టినచోఁ బిల్లువలని యా, తన తన కుండదని యతఁ డెదం దలపూనెన్. 240

తే. గీ. దాని కంతరాయ మ్మిట్లు తారసించె
వ్యవధి లేదని యెంచి యావరుని తాత
గారు సోమయాజులఁ బిల్చి ఖండితముగ
వేంకటేశ్వరకవి మదిఁ గొంకు దక్క. 241

క. పలికె నిటు, "తే వచించెడి, పలుకుల యర్థంబు మీరు బాగుగ నెలమిన్
దల కెక్కించుక యుత్తర, మొలసినగతి నొసఁగ మిమ్ము నోగిఁ బ్రార్థింతున్.

తే. గీ. మొదట మా పెద్దకుఱ్ఱ కిమ్మగను మీదు
మనుమరాలిని జేసికొమ్మనుచు వాని
వడుగునకు వచ్చినప్పుడు కడుఁగడున్ బ్ర
యత్నపూర్వకముగ మీర లంటి రెలమి. 243

క. అంతటి యదృష్ట మది భగ, వంతుకరుణ మాకుఁ గలుగువట్టిన నెంతో
సంతోషమ్ముగ మీపత్రి, చ్చింతితకార్యప్రసిద్ధి చేకురుత మొగిన్. 244

క. అని చెప్పియు నటుజరుపక, తనయున కింకొకరి కన్యఁ దగఁ బెండిలిచే
యను సిద్ధమైన తతి మీ, ర్నను గట్టిగఁ బట్టు పట్టినారు కడంకన్. 245

తే. గీ. అపుడు సేనంటి "మీకు వియ్యమ్ము నెట్టు
లేని మాతోడ నందుచే యిచ్చయేని

నాకొమారిత మీదు మన్మనికి నిత్తు
నెవ్వనికి నేనిఁ జేసికొం డెలమి ననుడు. 246

తే. గీ. మంచిదని పెద్దకొడుకు కుమారునకు ఘ
టింపనెంచితి రట్లె ఘటింప నేను
సమ్మతించితి దానికి సమయమునకు
నంతరాయ మ్మొదవె దైవ మట్టిదగుట. 247

క. మంగళసూత్ర మ్మే చే, తం గట్టన్వలెనో యదియె తద్దయు నిపు డుం
డెం గట్టఁబడిని, నెటు లి, త్తుం గన్యక నతని కేను తొందరపడుచున్. 248

ఆ. వె. ఆఁగి చేతమన్న నధిపుశాసన మది
పెద్దపులియుఁ బోలె వేచియున్న
దక్కృతమున నిట్టు లాచరింపుఁ డుపాయ
మొకటి నాకుఁ దోఁచె నుల్లమందు. 249

తే. గీ. మీకుఁ గొమరులు నల్వు రమ్మెటు లంద
ఱికిని గలరు కుమారు లర్మిలిని వారి
యం దొకనిఁ బెండ్లికొమరుఁ జేయంగ మీకు
సమ్మతమ్మేని నే నట్లు సమ్మతింతు. 250

తే. గీ. ఆదియందు నే నాడినయట్టి మాట
మన్మలని మాత్రమేకదా! మాట కిపుడు
నన్యథాత్వంబు గలుగమి నవుల నాకు
నంతగా నపయశ మబ్బ దనియుఁ దలఁతు" 251

తే. గీ. అనవుడును సోమయాజులు నట్లె సోమి
దమ్మయును సమ్మతించి తత్తనయులందు
"రెండవ కుమారుకొమరున కిం" డటంచుఁ
బలికి రట్లనె యని యొప్పఁబలికె నితఁడు. 252

క. జరిగె వివాహము పిమ్మట, సురుచిరగతి, నిట్టె యన్నిచోటుల వ్రాయం
బెరుఁగున్ గ్రంథము కావున, నటిముజీఁ గ్లుప్తముగ సకల మల్లితి నిందున్.

తే. గీ. పిదప ఘోటాయనం బడ్డ పెండ్లికొమరు
నకును బెండిలి తనకూఁతు నాకబలిమ

హమ్మనాఁడె యెటో నిశ్చయంబొనర్చి
జరుగునటు చేసె వేంకటేశ్వరుఁడు ప్రేమ. 254

ఆ. వె. అవులఁ గొన్నినాళ్ళ కాగాయములు మాని
చక్కనుండె మొదల సంశయమునఁ
జిక్కికొన్న వరుఁడు, చేయఁగమానఁగ
నోరుఁ దెరవండు పైన మొకఁడు దక్క! 255

క. ఇంతలి సూత్రములకు వృ, త్తిం దెలియంగ గుణాయు తేటను నలరా
ట్సందర్శనమ్ము చదివిన, సందేహనివృత్తి కొంత జరుగఁగవచ్చున్. 256

తే. గీ. పుక్కిటిపురాణకల్పనముల నొసఁచు
వారు గాక యెల్లెడలను వాస్తవప్ర
చారము వచించు శిష్యులు సారమతులు
గలరు వారలు సందర్భములు వచింత్రు. 257

క. అని యెంచి కడుంగడుఁ గ్లు, ప్తనియతి నిడికూర్చఁబడియె బహుళశుభములెం
దు నొసఁగి గురుఁడేగుటయున్, శనిదశ ప్రారంభమయ్యె సంతసమెసఁగన్.

ఆంగీరస సం॥ ఆషాఢ బ ౧౮ సో॥ ఖర సం॥ ఆషాఢ బ ౧౮ వ॥ శనిమహాదశ.

ఈ శనిమహాదశాప్రారంభమునకు వయస్సు
౬౧ వత్సరము పైని ౧౧ మాసముల ౧౭ రోజులు.

యువ సం॥ శ్రావణ శు ౨ వ॥

—: శనిమహాదశలో శనస్యంతరము :—

ఆంగీరస సం॥ ఆషాఢ బ ౧౮ సో॥ పుష్య బ ౫ శ॥

—: శనస్యంతరములో శనివిదశ :—

ఉ. శ్రావణభౌమవారపుమిషన్ భగవత్యవతారమైన శ్రీ
దేవి ననామయంబు సిరి దీప్తియు నాయువు కీర్తి నిచ్చు బల్
పావనిఁ గొల్చు నాత్మజులభార్యలుఁ గూఁతులు సంతసంబిడన్
దైవతభక్తియుక్తిని ముదంబునఁ గొండొకరోజు లేగుడున్. 259

ఆ. వె. ఇంట జ్వరపుఁబీడ లేర్పడెఁ గాని భ
గవతికరుణ శీఘ్రమవియెఁ దగ్గె
నంత బంద రీతఁ డరుగఁగావలసె న
గ్రాసనాధిపత్య మధికరింప. 260

ఆ. వె. అరుగు మార్గమున ననారోగ్య మేర్పడెఁ
గాని యదియుఁ గొంత కష్టపెట్టి
నను గ్రమక్రమమున వెనుకదగ్గుటఁజేసి
సభ జయప్రదముగ జరిపె నితఁడు. 261

క. పింగళి లక్ష్మీకాంతున, కుం గలిగినయట్టి వృద్ధిగూర్చి సభలో
సంగతముగఁ జర్చించి యొ, సంగి రతని కెలమి నొక విజయపత్రమ్ముల్.

తే. గీ. అతని వృద్ధికి నితని శిష్యతయె ముఖ్య
హేతు వని చెప్పి యీతని నెంతయేని
గౌరవించిరి వస్త్రాదిక మ్మొసంగి
జరిగె మతికొన్ని సభలు నచ్చటను బిదప. 263

క. హేరంబచతుర్థికి నితఁ, డారల్ స్వగ్రామమునకు నరుదెంచె శరీ
రారోగ్యము మరలఁ జెడియు, నారోగ్యముగలిగెఁ గొన్నియహములలోనన్

ఆ. వె. అంతఁ జిన్ని కొమిరె యారోగ్య మది చెడి
మిగులఁ జిక్కుపెట్టి భగవతీకృ
పాకటాక్షమున నభయమబ్బె నది గల్గ
నెట్టి రోగమేని యేమి సేయు. 265

క. పదపడి దేవీపూజా, స్పదములు నవరాత్రములు శుభప్రదములు స
మ్మదమిడుచు వచ్చె శక్తికి, లఁదిగ సపర్యంబొనర్చె లలితాంబికకున్. 266

తే. గీ. సన్నిహితబంధుమృతిఁజేసి కొన్నినాళ్ళు
మది ముదము దక్కెనను దన సదనమందు
నెపుడు బంధుజనులు నిండి యెలమిగొల్వ
నతన సత్కాలమును సుఖకరమె యయ్యె. 267

తే. గీ. అపుడుఁ బ్రద్యుమ్నభూమీశుఁ డంపె వార్త
"బొబ్బిలినృపాలకుఁడు తన పోలి కేగు
దెంచుఁ గావున రాకున్న దీర" దనుచు
నరిగె లక్ష్మీనరసపురి కంత నితఁడు. 268

క. అనుకొన్నయట్టు లపు డా, జనపతి చను దేరలేద, దయ్యనఁ బిలిపిం
చిన ప్రద్యుమ్నమహీపతి, యనిపెన్ సత్కృతి నొనర్చి యాదృతిమెఱయన్.

ఉ. బందరు కేగినప్పుడె సభఁ "దమ కోటకియందు షష్టిపూ
ర్తిం దమి నెవ్వరో నృపవరేణ్యుఁడు చేయఁదలంచినట్టుగాఁ
గొందఱు చెప్ప వింటి, మది కొంచెపుఁగార్యము గాన, దైనచో
నిందఱిలోనఁ గొందఱము యేనియు వచ్చియయుండు మందుకున్. 270

క. కాన జరుగలేదనియే, మానమ్మిక" యనుచు నడుగు మాటకుఁ "గాఁదే
దేనే కారణ మందుల, కైనే ననుకొంజయుఁటిరి ననసుస్థత చే. 271

తే. గీ. దాని కన్నియు మంత్రతంత్రములును జప
హోమములు నుపోషణములు నుండు టట్టు
లుండ నఱువది యేఁడులు నిండునపుడ
కావలయునన్న నియమంబు గలదు గూడ. 272

ఆ. వె. అట్టి నియమములకు నాబాల్యమే నెప్డు
కట్టుపడుచునుండు కార్యములకుఁ
బూనఁజాల నిఁక నిపుడు వృద్ధదశ యాట
మఱియుఁ బూనలేనిమాట నిజము. 273

తే. గీ. ఇంతకును షష్టిపూర్తికి నేమి ఫలమొ
యనియుఁ గూడ విచారింప నాయు వధిక
మగుట కనియు నత్యల్పమ యానతిచ్చె
నందుకు యతించుటయుఁ గడు నజ్ఞమతము. 274

తే. గీ. అదియుఁగా కట్టి కామ్యకర్మాచరణము
జరుపుటన్న యథావిధి జరుపవలయుఁ
గానిచోఁ దక్కలంబును గాంచు టరిది
యందుకు మహాధనాఢ్యులే యర్హు లెందు. 275

తే. గీ. కల్పమునఁ జెప్పఁబడిన తత్కర్మమునకు శ
తాంశమేని గావింప ననర్హులైన
వార లిట్టి కృతులు సేయువారలేని
యంతకన్నను పరిహాస్య మన్య మేది? 276

తే. గీ. సస్యగర్భభూదానంబు సలిపెనంట
వెనుక నొక యాపె యది మీరు వినఁగలేదె?

యిందుఁ బదియాఱు దానమ్ము లిడుటగూడ
విధి యదియు లేమి సర్వ మవిధియ యగును. 277

క. అకరణతఁ బ్రత్యవాయజ, నకములు సంధ్యాభివందనము లోనౌ బల్
సుకరపుఁ గర్మము లవియె మ, నకు జరుగవు షష్టిపూర్తి నగుఁబోచేమో.

తే. గీ. ఇంత కాసమయమ్మున కేను దగిన
యంత యారోగ్యమున లేమి నాచరణను
దాఁటె"నన నప్పుడైన సదస్సులోని
శిష్యులుఁ బ్రశిష్యు లిట్లు వచించి రెలమి. 279

క. "మీ రనినది వైదిక మిపు డారయఁగా వారివారి కగుచుండిన యా
తీరు సమస్తము లౌకిక, మీరహిఁజే షష్టిపూర్తికృతి మీ కెలమిన్. 280

తే. గీ. జరుపనెంచితి మిపు డిట్లు జరుగు" ననుచుఁ
గొన్ని యంశములను నందుఁ గొంద రెలమి
ముచ్చటించి రాసమయపు ముచ్చటలను
బలపఱచి కృష్ణ ప్రకటించె భాసురముగ. 281

తే. గీ. అప్పటప్పటఁ బత్రికలందుఁ దఱచు
షష్టిపూర్తిని గుఱించి ప్రసంగ మెత్తి
కొని దిగంతములందలి కొంద ఱేమొ
వ్రాయుచుండిరి యత్నము సేయుచుండ్రి. 282

క. ఇది యిట్టులుండె మఱి శ్రీ, పద శ్రీయుత కృష్ణమూర్తి భారతకృతిసం
పద కలరి యాంధ్రలోకము, ముదమున సత్కృతి యొనర్పఁబూనెఁగడంకన్.

తే. గీ. మఱియు విక్రమ దేవవర్మ మహిపాలుఁ
డల్ల సత్కారసభకు నధ్యక్షుఁడగుచు
నెలమి దయసేయుననుచును నెల్ల పత్రి
కలను బ్రకటితమయ్యె నఖండరీతి. 284

క. ఆనృపు డేకారణమో, గాని యటకువచ్చు భాగ్యగరిమమ్మునకున్
దా నోఁచఁడయ్యె నప్పునిఁ, బూనె నితఁడు రాణ్మహేంద్రపుర మసఁగుటచే.

ఆ. వె. అట్లు పూని గురుని యంఘ్రికి గండపెం
డరము దొడిగి గురునెడంద నున్న

సందియమ్ము దీర్చి జగమును సన్నుతికి నీ
తండు పాత్రుఁడును గృతజ్ఞుఁ డయ్యె. 288

క. గురు నెడఁద నున్న యయ్యలు, మఱ యొట్టిదటన్నఁ గొంతెమంది గురువరు
న్నిరసించి వ్రాసి యందే, త్తిరి వెంకన పేరు దాని తెలుఁగిట నిడుదుర్.

శుక్ల సం॥ మాఘ శు ౭ శనివారము నాఁటి కృష్ణాపత్రికనుండి.

—: కవిసార్వభౌమ సమ్మానము. :—

“............ కవిసార్వభౌమ బిరుదము శ్రేష్ఠార్థవాచకమా? అట్లే యైనచో కవిరాజపదమునకు మాఱు సార్వభౌమపద మేల? లేక “సర్వభూము లందును కవి” యను నర్థమా? అటులైనచో బ్ర॥ శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి ప్రభృతులకుఁ గల స్థాన మెయ్యది......ఒకవేళ భారతాంధ్రీకరణవ్యాజమునఁ గాకున్నను, కేవల సాహితీపరముగనైనను కృష్ణమూర్తిశాస్త్రి గారు ప్రస్తుత కవిసార్వభౌమ బిరుదమునకు ఎంతవఱకు అర్హులు కాఁగలరా అని యోజింపఁ బూనినను కృష్ణమూర్తిశాస్త్రి గారు సంస్కృతభాషావిశారదు లనఁబడు ప్రసిద్ధ పురుషులలోఁ జేర్పఁదగినవారుగఁ గన్పట్టరు. ఏయొక్క శాస్త్రమునం దైనఁగాని పారీణులైనవారుగనైనను భావించుట కవకాశము గన్పట్టదు. అదిగాక సుప్రసిద్ధ శతావధానులైన బ్ర। శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారి యందున్నంత కవితాలాలిత్యము గాని వ్యంగ్యప్రాగల్భ్యము గాని రామణీయకత గాని వీరియం దంతగాఁ గానరా దని చెప్పనగును. ఇంతకును చెళ్లపిళ్ల వెంకటకవిగారి కేమన యెప్పుడో యే మేఘసందేశశ్లోకద్వితయమో చెప్పినందున వారికృతజ్ఞతాస్వభావమునకు పాత్రుఁడగుచున్న గురుత్వమే వీరిని గాపాడికొనివచ్చుచున్నది. కాని యంతకంటె వీరి ప్రతిభావిశేషము కాదని నేను జెప్పఁగలను.” బ్రహ్మశ్రీ పరిమి నరసింహశాస్త్రులు గారు మాతో నిట్లు చెప్పిరి. “అయ్యా శ్రీ శిష్టా నరసింహశాస్త్రులు గారు కవిసార్వభౌమస్వర్ణాభిషేకవిషయమునఁ జెప్పిన వాక్యము లన్నియు నాకును నభిమతము లయినవియే. ఈయూరిలో జరిగిన సభకు న న్నెవ్వరును పిలిచియుండలేదు కావున నానాఁటి సభలో నాయభిప్రాయమును వెలువరించుట కవకాశము కలుగలేదు.”

క. ఇది యొండును "వైకర్తన", పదార్థమును నిర్వచించుపట్టునఁ "జింత్య"
మ్మిది యని గురుఁడే నంటయు, నదియు నిట నుదాహరింప నతివిస్తృతమౌ.

(1923 సం॥ మార్చి 24 తేదీ కృష్ణాపత్రికలోని జలతాడనము చూడుఁడు.)

తే. గీ. ఇదియునుం గాక గురువుగా రెవరి నుప్ర
యోగములనో యెదో కోపమాని యెవరి
పేరనో తప్పులని వ్రాయ వారు వచ్చి
యితనిఁ గోరిరి "సత్య మిం దెంత" యనుచు. 289

తే. గీ. దానిపై నున్నవట్టు యథార్థ మితఁడు
వ్రాసియిచ్చెను నద్దాని వారు ముద్రిం
తంబొనర్చిరి తక్కు విద్వద్వరేణ్యు
లిడినవానితోఁ బాటుగ; నిది యొకండు. 290

క. కలిసి గురుమానసమ్మును, గలఁకపఱుప నచ్చటచటఁ గడుఁ బరుషంబుల్
వలుకుటయ కాక యారక, విలిఖింపఁ దొడంగి రదియు వివరింప నిటన్.

(దురుద్ధరదోషశృంఖలము అను శ్రీవారి పుస్తకపుఁ బీఠికలో చూడుఁడు)

క. శ్రీవారి యక్కరము లవి, దైవారఁగ నున్నచోటు తగఁ దెల్పితి నిం
కా వారి యనుచరులవో, నా వాక్కులుఁ గూడ నిందు నతుకక విడుతున్.

(హైదరాబాదు డక్కన్ ఓగిరాల సుబ్బారావుగారి యుత్తరములో చూడుడు)

క. అతివిస్తర మెందుల కీ, ట్లితరకోపమున దేశికాగ్రణి మదిలో
నితికర్తవ్యం బరయక, కృత మెఱిఁగిన శిష్యుపై వికృతిఁ జూపింపన్. 291

క. వెంకనకు దీనికతనఁ గ, శంకము రాకుండుఁగాక; లాఁతులు గురుపైఁ
గొంకక తిరుగఁబడెడి యా, ప్పంకము పైఁచు టది తనకుఁ బాపమ యనుచున్.

క. చేయునది లేక శాంతికి, నై యొక వ్యాసంబు సంగ్రహమ్మును బుద్ధిన్
బాయక లిఖించి పత్రిక, కై యిడెఁ బ్రకటింప నదియు నతివిస్తృతమౌ.

(11 ఏప్రియల్ 1931 సం॥ కృష్ణాపత్రిక చూడుఁడు)

తే. గీ. [illegible]డినయప్డు సుగుణసంపదను జెప్పి
తీగవలె నతఁ డొక్కట వైరియౌచు,
గురువరుం డేవి దోషవిస్ఫురణ మున్నఁ
జెప్పెయే తీరవలె నిది శిష్టమతము. 297

క. శూన్యతమగు నిది గన్గొని, పై నెది వ్రాసినను నంత బాగుండమి చే
మేనియు వ్రాయకయే యా, పై నొకకొన్నాళ్లు జరుపుపట్టున నెలమిన్.

ఆ. వె. అన్నవగపుఁ గొండయుం దివ్వయనుగూడఁ
గలిసికొనిరి యప్డు కడుఁ గఠినము
గాఁగ మనవిసేయఁగాఁ గల సంగతుల్
మనవిచేసి నిలఁడు మఱియు మఱియు. 298

ఆ. వె. అట్లు మనవిచేసినట్టి సిమ్మటఁ గూడఁ
బూర్ణశాంతి మదికిఁ బొడమనయ్యె
నాఁటి వ్రాఁత తను గుణంబులు మాత్రమే
తెలుపనేని యనుమతింత్రు వారు. 299

క. అని యూహింపఁగనయ్యెడి, వినువారల కట్లు వ్రాయువిధ మెటు నచ్చున్
గొనమును దోసము న్యాయము, గను జూపి విమర్శ సలుపఁగాఁదగు నెందున్

తే. గీ. వ్రాయ నవకాశమూ లేదు, వ్రాయకున్న
మదికి నూఱటయును లేదు, పదకి పదకి
మీఁద మూఁడు మాసమ్ముల కేదొ కొంత
ప్రస్తుతంపైనఁ గాకున్న వ్రాసి తిట్లొ. 301

(1931 సం॥ జూను 25 తేదీ ఆంధ్రపత్రికలోని శాంతివ్యాసచర్చ చూడుఁడు)

ఆ. వె. విస్తరంబిఁకేల "విప్రుల యలుకయుఁ
దృణహుతాశనమ్ము దీర్ఘమగునె ?"
అన్నమాట కస్మదాచార్యవర్యుండె
ప్రథమమగు నుదాహరణము తెలియ. 302

ఆ. వె. ఇట్టి గురునిపాద మెలమి సభావేదిఁ
బట్టి తొడిగఁ బరమభక్తియుక్తి
నెలమి వేంకటేశుఁ డెల్ల రామోదింప
గండపెండరమ్ము కనకమయము.

క. మనమున నెఱమర దీఱం, గను తెండర మపుడు దొడిగెఁ గవి వెంకన; దీ
నినిగూర్చి యెల్లపత్రిక, లను మోదము నెఱపి యిట్టు లానందించెన్. 304

(ఆంగీరస సం॥ ఆశ్వయుజ బ 30 శనివారము కృష్ణాపత్రిక, 1932 సం॥ నవంబరు 12 తేదీ ఆంధ్రపత్రిక, ఆంగీరస సం॥ భారతిలోని కవిపూజ చూడుఁడు.)

తే. గీ. అంత కొక్కంతపూర్వమం దల్ల రాజ్మ
హేంద్రపురమున వసురాట్కవీంద్రునకును
జరిగె సమ్మాన మప్పుటి సభకుఁ గూడ
నరిగి వెంకన తగునుపన్యాస మిచ్చె. 305

తే. గీ. పిదప బందరు పురమునఁ బేరువెలయు
గాయకాగ్రణి పండితశ్రీయుఁ గల్గు
నల్ల హరి నాగభూషణు నెల్లవారు
గూడి మానించి రందులకుఁ జనె నితఁడు. 306

క. ఇటు పది పదేను నాళ్ళ, చ్చటఁ జూచినఁ గవులకేమి చర్చింప మహో
ద్భటులైన గాయకులకే, మటు జరిగెఁ గౌరవమ్ము లతివర్ణ్యములై. 307

తే. గీ. షష్టిపూర్తికి నాటి బీజమ్ము నాఁడు
నాఁటి కభివృద్ధి చెంది యత్నము నొనర్పఁ
బత్రికలలోన వ్రాఁతలు ప్రబలఁజొచ్చెఁ
దద్విధము కొంత యిందు నుదాహరింతు. 308

(ఆంగీరస సం॥ భాద్రపద శు॥ 3 శనివారము కృష్ణనుండి సంపాదకీయము)

శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి
షష్టిపూర్తిమహోత్సవము

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి షష్టిపూర్తిమహోత్సవమును జరిపి బందరు పౌరులు శ్రీవారికిఁ జిరకాలముగఁ బడియున్న విద్యాఋణమును దీర్చుకొనవలయునను సంకల్ప ముదయించినది. శ్రీ వెంకటశాస్త్రిగా రొక బందరునకే గాదు. ఒక విధముగ జూచినచో నాంధ్రదేశ మంతటికిని గూడ కవితాగురువులు. శాస్త్రిగా రొక యభినవకవితాసంప్రదాయమునకుఁ గూటస్థులు. శ్రీమూరురాయరగండ కృష్ణదేవరాయలవారి యాస్థానమున కవితాసతి యష్టదిగ్గజములపైఁ బరిఢవిల్లిననాటినుండి యీనాఁటివఱకును గవితాసతి కింత మహాప్రతిభ గడించిపెట్టినది తిరుపతివేంకటేశ్వరులుదక్క మఱియొకరు కానరారు. దైవదుర్విపాకముచే నాపుమాకార సరస్వతీయుగములో నేఁడు మన కొక్కరే మిగిలినారు ఆంధ్రకవితాప్రియులు వారి నొక్కరినైనఁ బూజించి ధన్యులయ్యెదరుగాక.

"అభినవరామలింగబిరుదాంకుఁడ నాకవనమ్మునందు నీ। యధమపుగాండ్రు తప్పులిడ నర్హులె"

ఇత్యాదిగా గర్జిల్లిన యీకవిసింహము నేఁడు వార్ధకమునఁ జిక్కియు పూర్వతపఃఫలతేజస్స్ఫారముచేఁ జేవచెడకయున్నది. వ్రాయవలసివచ్చినచో శ్రీశాస్త్రిలుగారి కవితావిశేషములనుగూర్చి మఱియొక భారత మగును. కాని యిది సమయము గాదు, స్థలమును లేదు. కవితాభిషేచనముగనక యొంటి బీడువారియున్న కేదారభూములలో నీమహాకవిమేఘము కాళీపాదమంజీరనాదాదేశంబున గర్జిల్లుచు నమృత వర్షధారలు గురిపించి సారస్వతజననీశరీరమును నిలువెల్లఁ బులకితమొనర్చి నవ్యకవిజనాంకురముల నపారముగ వర్ధిల్లఁజేసి నేఁటికి పూవులతో పిందెలతో కాయలతో తనరారున ట్లొనర్చినది. నేఁ డీనవాంకురము లన్నియుఁ బెరిగి పుష్కలావర్తసన్నిభమైన యీ కూటస్థమేఘమూర్తికి పుష్పాంజలు లీయవలదా! శాస్త్రిలవారి షష్టిపూర్తిమహోత్సవము నాఁటికి వారి కావ్యనాటకము లన్నిటిని సంపూర్ణసంపుటములుగా నచ్చొత్తించి శ్రీవారికి పాదపూజగా సమర్పించుటకు సంకల్పించిరి. ఇది సామాన్యముగ షష్టిపూర్తి జరిగిన వారి కెల్ల నిదివఱకు చేసిన సన్మానమే. శాస్త్రిలుగారి విషయమున విశేషమేమైనఁ జేయఁదగునేమో శిష్యలోక మూహింతురుగాక. ఇట్టి షష్టిపూర్తి మహోత్సవములలో ప్రాచీనసంప్రదాయము నెఱిఁగి ప్రవర్తింతురుగాక—

—:ఆంగీరస సం॥ కార్తిక శు ౧౦ శనివారము నాఁటి కృష్ణనుండి షష్టిపూర్తి:—

బ్ర॥ శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారు—ఆధునికాంధ్రకవిపుంగవులలో శ్రీ తిరుపతివేంకటకవు లగ్రస్థానమున కర్హులను విషయము నిర్వివాదాంశము. దురదృష్టవశమున నీజంటకవుల నిరువుర నొకటిగా గౌరవింపగలిగిన అదృష్టమాంధ్రులకు కలిగినది కాదు.......ఈ మహాకార్యమునకై పూనుకొనిన బందరు పౌరుల కాంధ్రు లెల్లరును తోడ్పడఁగలరు. ఈ సన్మానసభవారి యుద్దేశము లెవ్వియో ముందుగా పత్రికాముఖమున తగుగడువొసంగి ప్రకటింపఁగలుగుచో వివిధప్రాంతముల వారును వారి వారి శక్త్యనుసారము తోడ్పడుట కవకాశ ముండఁగలదు. ఇందు నా దొక మనవి కూడఁ గలదు. ఇవ్వఁగలిగిన బిరుదు లన్నిటిని ఈవఱకే తగువారి కిచ్చివైచిరి. ఇప్పు డట్టి బిరుదములనే వీరికిఁగూడ తగిల్చి గౌరవింపఁజూచుట బిరుదముల నిచ్చువారికిని పొందువారికిని గూడ

విలువ యుండఁజాలదు. మా కీదేని తగు రీతిని నూతనశక్తి నవలంబించుట కర్తవ్యము. ఆంధ్రలోకమున వీరి శిష్యులు, వీరిపై నభిమానముచే వీరి శిష్యులమని చెప్పికొనువారును వేనవేలు వివిధప్రాంతములఁ గలరు. వీరందఱును తప్పక ఈ మహాకార్యమునకు తోడ్పడఁగలరు ఈ ప్రాంతములఁ గూడ పెక్కురు విద్యాభిమాను లుత్సాహమును జూపుచున్నారు........ఇట్టి వాటి కన్నిటికిని తగువ్యవధి యుంచి యేర్పాట్లు గావించిన బాగుండునని కమిటీవారికి నే జేయు మనవి.

పిశుపాటి వెంకటరమణయ్య,
హైదరాబాదు. (అని యున్నది.)

(అంగీరస సం॥ మాఘమాస సంచిక భారతినుండి)

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారి
—: షష్టిపూర్తి మహోత్సవము :—

పందొమ్మిదవశతాబ్ది చివరపాదమున జీర్ణప్రాయముగా నుండిన యాంధ్ర కవితాసామ్రాజ్యము నుద్ధరించి దేశమునందంతటను విజయపతాకములను నెలకొల్పిన పండితకవిసార్వభౌములు శతావధానులు శ్రీ తిరుపతివేంకటకవులు. వీరిసరసశిల్పనైపుణిచే కవితాలతాంగి నవ్యాలంకారభూషితయు నూతనోత్సాహభరితయు నై క్రొత్తపోకడలతో సహృదయహృదయరంగముల కెక్కి నర్తనము చేయఁదొడఁగినది, ఆంధ్రదేశమున పలువు రీమహామహులకు పరిచర్య సలిపి తదనుగ్రహమున కవులు పండితులు నై పేరునకెక్కిరి. నేఁడీనాఁట శ్రీ శతావధానుల శిష్యులు, ప్రశిష్యులు, ననంఖ్యాకులు గలరు. ఇట్లాంధ్రవాణికి పుష్టిని గూర్చి, యాంధ్రులకు సాహిత్యకవిత్వసంపదల ననుగ్రహించి శకపురుషులన మించిన శ్రీ తిరుపతివేంకటకవుల పవిత్రనామములు ఆంధ్రుల కెల్లరకును నిరంతరస్మరణమననయోగ్యములు ...ప్రకృతము బందరు పౌరులు శ్రీ వేంకటశాస్త్రి గారికి షష్టిపూర్తి మహోత్సవమును సంకల్పించియుండుట హర్షింపఁదగినది. సకలాంధ్రప్రపంచమును నీయెడ తత్సంకల్పమునకు దోహదమునుగూర్చి దానిని సర్వలక్షణసంపన్నముగా నిర్వహించి కృతకృత్యతను గాంచవలసియున్నది. ఈ మహోత్సవముతోపాటు ఆంధ్రవిశ్వవిద్యాలయములో శ్రీ వేంకటశాస్త్రి గారి పేర నొక పతకమును నెలకొల్పుటకును, వారి గ్రంథములను సంపుటీ

ములుగా ప్రకటించుటకును, కొందఱి సూచనలు [illegible] ఈ సూచనలన్నిసామం
జస్యమును జెప్పఁ బనియుండదు శతావధానులు [illegible]ఱించిన మహోప
కృతికిని తమకు వారియందు గల యసామానగురుభక్తికిని అర్హ[illegible]
చిహ్నము నీరీతి నెలకొల్పుట సముచితము ధర్మము, కాని ఈ షష్టిపూర్తిమహో
త్సవము దక్కఁ దక్కిన యే స్మృతిచిహ్నమైనను తిరుపతి వేంకటకవు లిరువుర
పేరను వెలయవలయుఁ గాని యొకరి పేర మాత్రము వెలయుట సముచితము
గాఁజాలదు. తిరుపతి వేంకటకవుల యవినాభావ మాంధ్రవిద్వల్లోకము గుర్తింప
నిది కాదు. "భాషోచ్ఛిష్టం జగత్సర్వమ్" అన్న రీతిని ఆంధ్రలోక
మంతయు తిరుపతి వేంకటకవిద్వయోచ్ఛిష్ట మనఁదగును శిష్యులును ప్రశిష్యు
లును తత్పరంపరలోని వారను అనువారు నేఁ డాంధ్రలోకమున వందలాదిగాఁ
గలరు. వారిలో పలువురు శ్రీమంతులును శతావధానులవలన సాహిత్యకవిత్వ
సంపదలను గొల్లఁగొనినవారు. వీరలును వారి పేర నొక పతకమును నెలకొల్పుట
పుస్తకముల నచ్చొత్తించి యిచ్చుట యనునది అల్పమాత్రాభ్యర్హణము కాఁ
గలదు. మీఁదుమిక్కిలి యుభయుల తాహతునకును చాలునది కాఁజాలదు.
కనీస మేఁటేఁట, రెండు విద్యార్థివేతనములైనను నెలకొల్పుట సముచితము.
ఇది యిరువురు విద్యార్థులకు. ఒకటి ఉభయభాషాపరీక్షలకు, మఱియొకటి
తెలుఁగు బీ. ఏ. కు ఆంధ్రసాహిత్యకవిత్వతత్త్వపరిశీలనమునకై యుద్దేశింపఁ
బడవలయును, దీని నేఁటేఁట, నియమిత విద్యార్థులను సాహిత్యకవిత్వతత్త్వ
పరిశీలనమున తరఫీదు చేయుట సమకూరును. ఆంధ్రవాఙ్మయమును మఱింత
యభివృద్ధిని గాంచుట కవకాశము లేర్పడఁగలవు. తిరుపతి వేంకటకవిశతావధాని
ద్వయము నామమును దేశము, వాఙ్మయము నున్నంతకాలము నిలిచియుండఁ
గలదు; ఇట్టిది శతావధానులు వాఙ్మయమున కొనరించిన సేవకు తగిన ఫలము.
ఇట్టిది తచ్ఛిష్యప్రశిష్యపరంపర కావింపఁదగిన గురుపూజనము."

తే. గీ. ఎంత తగ్గించి కైకొని యుందుదాహ
రించినను నిప్పటికి విస్తరించెఁ గాన
సాంధ్రపత్రిక లోనగునవి యుదాహ 309
రింపలేదని జనులు తెలియఁగవలయు.

చ. ఇది యిటులుండ నెయ్యదియొ రిక్కుఁడు లాభము గల్గునంచుఁ దా
మొద లనుకొన్నదే తుదకు ముప్పున కియ్యది హేతువౌ నటం

చెద భయమందఁ దగ్గదయి యెట్లొ భవానికృపన్ లవంబు నా
పద గలిగింపకే సురిఁగెఁ బై శనిలో బుధుఁ డేగుదెంచుడున్. 310

ఆంగిరస సం॥ పుష్య బ॥ ౨౫ సో॥ శ్రీముఖ॥ సం॥ జ్యేష్ఠ శు॥ ౧ వ॥
శన్యంతరములో బుధవిదశ

మ. ఒగిఁ దానీ బుధుఁ డేగుదెంచుటయుఁ గానూరగ్రహారంబు పే
ర్మిగ శిష్యుం డొకరుండు "పుత్రునకు నెమ్మిన్ బారసా" లంచు నొ
ప్పుగ వెంకన్నను వెంటఁబెట్టికొని సమ్మోదమ్ముమై నేగ నూ
రఁ గలారెల్ల బహుప్రవర్షమలరారన్ సత్సభాసీనులై. 311

తే. గీ. ఇతనిఁ గోరంగ వారల కెల్లగకును
హర్షముప్పొంగ నొక యుపన్యాస మొసఁగి
యందుఁ బెద్దల యాశీస్సు, లట్లె పిన్న
లైనవారి నమస్కృతు లంది పిదప. 312

తే. గీ. శిష్యుఁ డొసఁగు బహూకృతి చేకొని కడి
యమున కేతెంచు మార్గమ్మునందు నిడద
వోల్పురిని రామమూర్తి నవల్పవైద్య
బొమ్మగంటికులుని గాంచి సమ్మదమున. 313

తే. గీ. అతఁ డొసఁగినట్టి మధురసాయనము స్వీక
రించి సుఖముగ నింటి కేతెంచుపిదప
రామచంద్రపురము సభాగ్యముగ నేగ
వలసెఁ "బ్రసిడెంటు" గూర్చి యుపన్యసింప. 314

క. కాకర్లపూడివంశజు, శ్రీకర గోపాలరాజుఁ జెన్నొందఁ గవి
త్వాకలితుఁ జేసి పౌరుల, దా కోరిక మఱుచటి దిన మం దెసకమునన్.

క. పేర్కొన్న యుపన్యాసము, దారగతి నొసంగి యచటి తజ్ఞు లిడు నమ
స్కారములకుఁ బాత్రుండై, చేరెన్ గడియమ్మ సుఖము చెన్నలరారన్

క. మంత్రిప్రగ్గడవంశ్యుఁ డ, నంతాపరిపాలనమ్మునం దధికృతులౌ
మంతిరుల నొక్కరుఁడు శ్రీ, మంతుఁడు నరసింహుఁ డెలమిమైఁ బిలువంగన్

తే. గీ. రాజరాజనరేంద్రుపురమున నైన
యతని కొమరువివాహార్థ మరిగి యచటి

సభలు దిలకించి తా నొక సభ నుపన్య
సించి సత్కృతిగాంచి విచ్చేసె గృహము. 318

ఆ. వె. అగ్రసరము నుండి యరుదెంచి యొక రాజు
తన కుమారు పెండ్లి తతియుఁ గాన
రాకతప్పదని భరముమెయి (గోరంగ
మాట తీయరామి మంచి దనియె. 319

ఆ వె జీడిగుంటనుండి చెచ్చెర వెలమగో
త్రాకరుఁ డేగుదెంచి ప్రకటభక్తిఁ
గొమరు పెండ్లిగానఁ దమరు రావలెనని
కోరెఁ గోరుటయును గొంకు మిగుల. 320

క. "మీ రతిభక్తిం గోరితి, రారోగ్యము తక్కువౌట నరుదెంతునో, లే
దో; రహి యత్నించెద మన, యారంభము నెగ్గ దైవ మది తోడ్పడినన్."

వ. అని సందియమ్ముగాఁ బలుకుటయు

తే గీ. అగ్రవరపురాజన్యున కర్థి జీడి
గుంట వెలమగోత్రునకు నన్నుసవుఁ డౌటఁ
బాదముకులుండు బుద్ధ్యయ పట్టుపట్టి
రాకతీరద టనియె మర్యాద మిగుల. 322

ఆ. వె అంతె కాక తనదు సముఁగుఁ దమ్ముండు శ్రీ
రాము నంపి తుదకు రమణ రెండు
పెండిలులకుఁ గూడఁ జేర్మిమైఁ బయనంబు
సాగఁజేసె నచట సభ్యు లలర. 323

క. ఆ రెండు గ్రామములఁ బెం, పార సభలు చేసి వారి యత్యాదృతి స
త్కారములంగైకొని యిలు, సేరెన్ వెంకనయు సుతులు శిష్యులు గొలువన్.

క. ఈ పెండిలులకుఁ బూర్వము, యీపొత్తము కృతిని గొనెడి నృపుసత్కృతియున్
బ్రాపించెఁ దత్ప్రసంగ, వ్యాపృతి కృత్యాదియందు వర్ణింపఁబడెన్. 325

క. కాన నిట విస్తరింపక, మానితి నటఁ బూచికొన సమస్తము దెలియున్
శ్రీనెగడ నింటి కేగిన, యానాఁడే పయనమబ్బె నది యెట్లన్నన్. 326

క. శ్రీ లక్ష్మీనరసాపుర, పాలుఁడు ప్రద్యుమ్న భూమిపాలుఁడు పట్టం
బోలిం గట్టికొనుచుఁ గవి, తాలోలుం డగుట వార్త దా నంపె వెసన్.

ఆ. వె. ఆటకు వేంకటగిరి యాదిగాఁ గలుగు భూ
పతులు పెక్కుమంది వచ్చి చెలిమి
జరిగె నుత్సవంబు శాస్త్రోక్తరీతిగా,
నచట నుండెఁ గొన్ని యహము లితఁడు 328

క. నూతాఁటులు సేలువు లిడి, యారాజన్యుండు పంప హర్ష మెసఁగ ను
శ్రీ రంజిలఁ గొమరులతోఁ, జేరెన్ గడియమ్మఁ గవియు శిష్యగణముతో.

తే. గీ. బుధవిదశ వచ్చుటాది యీకథను మున్ను
వ్రాసియుంచినదాని సపరణయుఁ దరు
వాయి వ్రాయుట పీఠిక వ్రాయుటయును
జరిగెఁ దత్త్వంబు దైవజ్ఞు లరయఁగలరు. 330

తే. గీ. రాహుదశలోన రాహ్వంతరమ్ములోన
బుధవిదశయందు దీనిని మొదలుపెట్టి
ముప్పదాఱేండ్ల కథను సంపూర్తిగ లిఖి
యించి యిన్నాళ్లవఱకు కట్టెయుంచి దీని. 331

క. శనిదశలో శన్యంతర, మునఁ గూడన్ బుధవిదశనె పునరారంభం
బొనరించుట,యొగి వ్రాయుట యనుఘటియించుటకు హేతువూహింపవలెన్.

ఆ. వె. 'సాపు' వ్రాసి కడమ సంపూర్తిఁజేసి పై
నెప్పు డేని జరుగు నప్పు డదియె
వ్రాయ వీలటంచుఁ బలుసారు లనుకొంటె
కాని పట్టలేద కలము నెపుడు. 333

క. ఓపిక లేకయొ శ్రద్ధా, లోపమొ స్వకృతి యిది యాట లోకములో పా
ఠీపురుషునకు ననాస్థయొ, యాపాదింపుటయొ యుక్తమగు నటులైనన్.

తే. గీ. వేఱు కారణ ముండియే తీరవలయు
బుధునియం దిట్టి సందర్భమునకుఁ గొన్ని
కారకత్వాదు లూహింపఁగనగుఁ గాని
యవియుఁ గన్పట్టు శుక్రగ్రహమునఁ గూడ. 335

క. ఇఁక నొకటి శుక్రుఁ డెంతయుఁ, బ్రకటించుఁ గాని కవిత, వైరంభాదవిం
పకమానుఁడు తనకు జయం, బు కలుగునట్లును ఘటించుఁ బోరిఁ బోరి నెందున్.

క. ఆ యీ నూత్నాంశంబుల, నే యయ్యలో కాని యెల్ల నెఱుఁగరు శాస్త్ర
గ్రీయుతులగు దైవజ్ఞులు. కై యీ సందియముఁ దీని యుదాహృతము లిటుల్. 337

క. పలువురు శిష్యులుఁ గొమరులు, నలతిగనుఁ గని సేవలను జమయఁగ శ్రీమ
ల్లలితాంబయు నారోగ్యం, బెలమిన్ గడుఁ జేసె వేంకటేశ్వరుఁ డిట్టుల్.

క. కాలక్షేప మొనర్చుచు, నోలిఁ దెలుఁగుఁ బరిషదమున కేగి యచట స
భ్యులు రిడు నుపన్యాసము, లాలించె స్వయముగ మాటలాడెం బిదపన్. 339

తే. గీ. అందు ముఖ్యాంశ మియ్యది యల్ల పూస
పాటి దేవేంద్రు నిప్పటి పలువురు కవు
లలఁతిగా బొబ్బిలినిబట్టి యాడు టదియుఁ
గూడ దను వాదు సభలోనఁ గొంత జరిగె. 340

చ. అని కవులందు లేదనియు నమ్మహనీయుఁ చరిత్రమందు నయు
న్నదనియుఁ జెప్పి బొబ్బిలికి నాయన మాత్రము కాక 'ఫ్రెంచి బూ
సి' దొరను బై నిజాంప్రభుని సేనను దోడుగఁ గొంచుఁ బోవుటే
విదితము చేసె నాన్నృపుఁడు భీరుసటం చితఁ డాడె నేర్పెలన్. 341

తే. గీ. అవలఁ గొన్ని దినములకు నన్నసరపు
దేవుకళ్యాణమహ మరుదెంచె; నచటి
కరిగి మునుపోలెఁ గొన్నినాళ్లచట నుండి
యింటి కరుదెంచె నూతారు లెలమిఁ గొనుచు. 342

క. ఆరోగ్యలోప మొండొక, తీరునఁ బొడసూప దానిదెస లక్ష్యము లే
కరహిఁ గాలక్షేపం, బారంగ నొనర్చుచున్న యవసరమందున్. 343

తే. గీ. కీర్తిశేషుండు శిష్యుండు కేవల సుగు
ణఖని సుకవి పద్మనాఁటికులుఁడు
నైన నరసింహశర్మ జ్యేష్ఠాత్మజాత
పెండిలికి నేగుదెంచెను బిలుపు పేర్మి. 344

చ. పలువురు శిష్యు లుండినను బందరు పట్టణమందు వీనికిం
దుల యొకరుండు గామిఁ దటితో నల శిష్యుని కూఁతు మేల్మి పెం

డిలి కోగి బంద శేగి కడు నెమ్మి దలిర్పఁగఁ బెండ్లికూఁతుఁ బెం
డిలి కొమరున్ గడుంగడుఁ గడిందిగ దీవనలన్ బొనర్చియున్. 345

క. హరి నాగభూషణుండటె, మఱి మార్దంగికుఁడు రామమూర్తియు రసమున్
గుఱియ నొనర్చిన సభ న, య్యిరువుర నాశీర్వదించి యెలమి మిగులఁగన్.

ఆ. వె. పెండ్లివారు మఱియుఁ బెఱశిష్యులు నొనర్చు
సత్కృతుల గ్రహించి సంతసమున
నింటి కరుగుదెంచె నీ బుధవిదశను
భూమి కొంత కొనుట పొసఁగె నెలమి. 347

శ్రీముఖ సం॥ జ్యేష్ఠ బ ౭ మొ॥ శ్రావణ బ ౧౨ వ॥ శనిలో

—: శన్యంతరములో కేతువిదశ :—

ఆ. వె. అంతఁ గేతువిదశ యారంభమయ్యె వీఁ
డరుగుదెంచినట్టి యల్పకాల
మునకె గేహమందు మొనసె జ్వరపు బాధ
వెంబడిగ నరోగవిభవ మొదవె. 348

తే. గీ. హాని వాటింపకున్నను నప్పుడప్పు
డింటిలోనేమి వంటిలోనేమి వీఁడు
కొంత యస్వస్థుఁ గాకుండుగ నుండి
వెడలుచు శుభాప్తి సూచింపఁదొడఁగెఁ గడఁక. 349

శ్రీముఖ సం॥ శ్రావణ బ ౧౨ మొ॥ మాఘ బ ౧౨ వ॥

—: శనిలో శన్యంతరములో శుక్రవిదశ :—

తే. గీ. ఇంటిలో కన్న వంటిలో నీతఁ డెక్కు
డుగను గల్పించెఁ బీడ యట్లు గలిగించి
యును జనుచుఁ జాలభాగ మత్తనువుపీడ
కిచ్చెను బ్రశాంతి భృగువు పై నేగుదెంచె. 350

క. ఇతఁ డరుదెంచినదాదిగ, సతమై యారోగ్య మెసఁగె సకలమ్ములు దు
స్స్థితియుఁ గ్రమక్రమముగ నడ,లి తనూబలమొదవె ధనపులేమియుఁ దొలఁగెన్.

తనకు నితరు లీవలసిన, ధనము 'వసూ' లగుచో నా వుదారుండును శ్రీ
ఖనియు నగు బొబ్బిలి విభుం, డనిపెం బత్రికకు గ్రతము నర్చినట్టి ధనమ్ముల్.

తే. గీ. ఇతఁడు పట్టాభిషేకంబు కృతిని గొని యు
సంగ జేయు నూతనాలులు సత్కృతిగను
మఱియు నేఁటిఁట నూతనార్థ దర్శనమున
కరుగనున్న నొసఁగునట్టు లానతిచ్చె. 353

ఆ. వె. ఆనతిచ్చెఁ గాని యా వార్షికము పంపఁ
డయ్యె వత్సరద్వయమ్ము దాఁటు
నెలలు జరుగుచుండు నేని వేంకటకవి
మదిని దలఁచుచుండె మఱచె ననుచు. 354

ఆ. వె. అట్టితతిని బంపె నా పద్మపురరాష్ట్ర
మంత్రి యైన నృపతిమానసమున
నెంత ష్టష్టి కప్పలయెడ నున్నదో చదు
వరు తెలియంగ నిందు వ్రాసినాఁడ. 355

ఆ. వె. అట్లు శుక్రవిదశ యారంభమై షష్టి
పూర్తి చేగుపాటి యార్తిశాంతి
నిడఁగ బంప రీతఁజేగ సతీసుతుల్
బంధుశిష్యగణము బరిసి కొలువ. 356

క. జరిగె నట షష్టిపూర్తి వి, వరముగ నట యుచట నెత్తివ్రాసినచో వి
స్తర మగును గానఁ బత్రిక, లగయుటకై చదువరులను బ్రార్థింతుఁ గడున్.

తే. గీ. అందుఁ గొన్నిటిలోఁ గొన్ని యంశములను
వ్రాయుచున్నాఁడ నిటు, లిట వ్రాయకున్నఁ
బత్రికల పేళ్లు మన చదువరుల కెల్లు
తెలియ నిమ్ముసినని మదిఁ దలఁచి తలఁచి. 358

క. కడుఁ బెద్దయుపన్యాసము, లిడి రలవారలకు నతుల నిడుచుఁ మఱి నా
రొడ గురుత నెఱపువారల, కిడుదుఁ దీవనలు సర్వకృతిసమ్మతిగన్. 359

(శ్రీముఖ సం|| ఆశ్వయుజమాసపు భారతినుండి)

ధన్యవాదము.

ధన్యమైనది, ఆంధ్రదేశము ధన్యమైనది, జీర్ణప్రాయముగనుండిన యాం
ధ్రకవితాసామ్రాజ్యము నుద్ధరించి దేశమునందు నలుకెలంకుల విజయపతాకలను-

ప్రతిష్ఠించి, యాంధ్రకవితకు శకపురుషులన మించిన నిక్కపు కవిసార్వభౌమునకు సంకల్పించిన షష్టిపూర్తి మహోత్సవాభ్యర్హణను సర్వలక్షణసంపన్నముగ మహావైభవముతో నిర్వహించి సకలాంధ్రప్రపంచము కృతకృత్యమైనది. శతావధానము లొనరించిన మహోపకృతికిని, వారియందుఁ గల అనూనగురుభక్తికిని, ఆంధ్రుల యీయభ్యర్హణ అర్హమై వెలసినది, ఆంధ్రప్రపంచ మీ తెలుఁగున తన కర్తవ్యమును నిర్వహించి ధన్యతగన్నందుకు విశ్వభారతి సంతసించినది, కామితప్రదాయిని దేవి కామేశ్వరి ఈ మహనీయునకు, ఇతోధికాయు రారోగ్యముల నొసంగి, తెలుఁగు కవితకు మఱింత సొంపుపెంపుల నొసంగునట్లు, అనుగ్రహించుఁగాత మని యాశంసనము. ఈ షష్టిపూర్తి మహోత్సవముతో పాటుగనే శ్రీ వేంకటశాస్త్రిగారి- కాదు కాదు తిరుపతివేంకటకవుల, మా యానేత్రములకు వీరొక్కరే సాక్షాత్కరించుచున్నారు, శాశ్వతస్మృతిచిహ్నముగ వీరి రచనలనన్నింటిని సంపుటములుగ ప్రచురించుటకును ఆంధ్రవిశ్వకళాపరిషత్తున బహుమతిపతకము నేర్పాటు చేయుటకును నిర్ణయింపబడినది. ఇవి రెండును, అచిరకాలములోనే వారి శిష్యులు ప్రశిష్యులు, తత్పరంపరలోనివారు, అభిమానులు ఈవరుసకు రాని వారు నున్న - అందఱి యాదరమున రూపుగొని తిరుపతివేంకటకవుల శాశ్వతస్మృతిచిహ్నమై వెలయఁగలదు, ఆంధ్రభారతికి ఈడురాని సేవ సల్పి శాస్త్రిగారు ధన్యులైనారు. అట్టిమహనీయునకు ఉడుతభక్తిగ పూజగావించి తెలుఁగు మాగాణమును ధన్యమైనది.

శ్రీముఖ సం॥ ఆశ్వయుజమాసపు అభినవసరస్వతి నుండి షష్టిపూర్తిమహోత్సవము

ఈ యుత్సవము బ్ర॥ వెంకటశాస్త్రిగారి శిష్యులగు పింగళి లక్ష్మీకాంతము మున్నగు బుద్ధిమంతులచే రెండుదినము లొక వివాహమహోత్సవమువలె నాచరితము. శాస్త్రిలుగారు పుత్రపుత్రికాకళత్రసహితులయియే గాక యల్లుండ్రతోడను కోడండ్రతోడను వారి జననీజనకులతోడను స్వబం[illegible]తోడను వివాహమునకుఁ బోలెఁ దరలివచ్చిరి. తత్కుటుంబమునంతయు మోటారు కారుపై నధిరోహింపఁజేసి ప్రథమము బందరుపట్టణము నంతయు నూరేగించిరి అనంతర మక్కుటుంబ మభినవాంబరభూషణాలంకృతిపురస్సరంబుగా వాసీనంబై యనేకశతవైదికబ్రాహ్మణవర్యుల మహదాశీర్వచనమునకుఁ బాత్ర

మయ్యెను. ఆ బ్రాహ్మణులకు యత్కించిత్సంభావనము సల్పఁబడియె. ఉత్సవ ద్రష్టల రుచితాతిథ్య మొసంగఁబడియె. ఈయది శాస్త్రీయమైన షష్టిపూర్తి గావున్నను కవితాలోలురగు నవనాగరికులకే గాక విద్వత్కవులకును వేడుక కలిగించెననుట అతిశయోక్తి గాదు. .... యుపకవులు పెక్కండ్రు తదుత్సవసందర్భమునఁ దమపద్యములను సభకు బఠించి యుత్సవకర్తలకు సమర్పించిరి. పఠనావకాశము లభింపకపోయినను మఱికొండఱు తమపద్యంబుల తత్సభవారికిచ్చివేసిరి. నేనును గొన్నిపద్యముల వ్రాసితిని, వాటి నీదిగువ తిలకింతురుగాక.

శా. విద్వత్కల్పసధాని సత్కవికలల్, వేయింటికిన్ మించి శ్రీ
మద్వాగంబుని సిద్ధమైననుట సామాన్యోక్తి; వేయేల! భూ
భృద్వర్యుండగు భోజరాజగున మిమున్ వీక్షించు మాత్రింగవి
తోద్వేగంబది కల్గుగాదె సుకవీ! యో వేంకటేశ ప్రభూ!

సీ. త్వద్గ్రంథములఁ జదివి తమ సదభిప్రాయములనిచ్చి బుధజనుల్ ముదితులైరి.
బాలసరస్వతి ప్రభృతి సత్కవుల దారి గనేసి సత్ప్రభుల్ దానులైరి
గండపెండేరముల్ గాళ్ళకిన్ దొడిగి యీబంధువు జనులు సానందులైరి
షష్టిపూర్తిమహోత్సవంబు సాగించి ప్రస్తుతం బడఁబడుఁగూడఁ గృతార్థులైరి

ఆ. వె. అడిగినాఁడ మీఁదు యాత్నించినాఁడ స
మాశ్రయించినాఁడ యందుకొఱకు
తావకీనసుకవితాచంద్రికాతృప్త
మైన జనమె హేతు వంతటికిని.

(శ్రీముఖ సం॥ ఆశ్వయుజ బ॥ ౮ శనివారము కృష్ణాపత్రికలోని
గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారి వ్యాసమునుండి)
"శ్రీ తిరుపతి వేంకటేశ్వరుల ప్రశంస"

శ్రీవెంకటశాస్త్రిగారి షష్టిపూర్తిమహోత్సవ సందర్భమునఁ ప్రకటించుటకుఁగా నలుగురితోపాటు ఒకటిరెండుమాటలు వ్రాసి పంపుటకు సాహసించినాను. శ్రీశాస్త్రిగారియెడల నాకుఁ గల గౌరవమునకు సూచకముగా ఈలేఖ వ్రాయడమునకు అవకాశము నాకు దొరికినందుకు మిక్కిలి సంతోషిస్తున్నాను. ధన్యుడను. నేటి తెలుగు కవులను ఎవరెన్నినా, చిటికెనవేలి

మీదికి ఎక్కెవారు మన తిరుపతివేంకటేశ్వరులే. యీ ఐకమత్యమునకు కారణము వారికావ్యములలో అందఱికీ స్పష్టముగా కనపడే గుణసంపదగాక మఱేమిటి?......... మన తిరుపతివేంకటేశ్వరులకు దేశభాష యెడల అభిమానము మెండుగా ఉన్నది. వీరు కావ్యములలో గ్రామ్యము వాడరు. "కేవల గ్రామ్య పదముల నేవగించి జనులు వాడెడి పదములు సమ్మతములు" అని స్పష్టముగా తెలియజెప్పినారు.

క. కేవల సంస్కృతమర్యా, దావిదులును గేవలాంధ్రతత్పరులును గా
కేవార లుభయభాషా, కోవిదులవ్వారు దీని గురువులు జగతిన్.

అని మనతిరుపతి వెంకటేశ్వరులు ప్రకటించినారు ...... ఆయుస్సు ఆరోగ్యము ఐశ్వర్యము గలవారై మన వెంకటశాస్త్రిగారు ఆంధ్రసారస్వతాభివృద్ధి కొరకు ఆయుశ్శేషము గడిపి ఆంధ్రుల కందరికి ఆంధ్రకావ్యామృతము దొరకేటట్టు చేతురుగాత అని కోరుచున్నాను.

(శ్రీముఖ సం॥ సదర్ తేదీనాటి కృష్ణాపత్రికనుండియేసంపాదకీయవ్యాసమునుండి.)

సరస్వతీపూజ.

మా పురమున క్రిందటి శని, ఆదివారములందు శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారికి షష్టిపూర్త్యుత్సవములను వేడుక నామమిడి ఆంధ్రకవికోకిలములు కావ్యగీతికానిస్వనములతో వాగ్దేవి నారాధించినవి. షష్టిపూర్త్యుత్సవ మనునది కేవలము నాకబలివంటి తంతుకాదు. అఱువదిమూఁడు వత్సరములు దాఁటిన యీ కవిసార్వభౌమునకు షష్టిపూర్త్యుత్సవము జరుపుట కొందఱికి వింతగఁ దోఁచవచ్చును! వేంకటశాస్త్రిగారి శిష్యసమూహము ఒక భారతసైన్యము "ధైర్యప్రభామేరువై" ఆంధ్రకవితాసామ్రాజ్యమునఁ గోటను కట్టుటాది బుధకోటి నుతింపఁగ" ఏలినట్టి యీ కవిసమ్రాట్టును, ఆయురారోగ్యముల నిచ్చి వేయొక్క షష్టి వర్షములు కాపాడుమని ఆదిశక్తి నారాధింపకుందురా! తిరుపతి లేనిది వేంకటేశ్వరుఁడు లేఁడు, వేంకటేశ్వరుండు లేనిది తిరుపతి లేడుగదా? తిరుపతి శాస్త్రి లేని కొఱంతకై సభికుల మనస్సు కొట్టుకొనినది! తిరుపతిశాస్త్రిగారి కుమారులు పితృదత్తమైన కవితామాధుర్యముతో "వేంకటేశ్వరు రూపమ్మున మున్న తండ్రికి నమోవాకమ్ము" లర్పించుచు కరములు ముకుళించి అశ్రువులతో ఆరాధించినంతనే తిరుపతిశాస్త్రిగారు వేదికపై ప్రత్యక్షమైనట్లయ్యెను. వెంక

టశాస్త్రిగారు తిరుపతిశాస్త్రిగారికి కవితాగురునట! శిష్యకోటి మొన్న వెంకటశాస్త్రిగారి కర్పించిన ముత్యాల సరమునందు తిరుపతిశాస్త్రిగారు శిష్యస్వరూపమున వెనుక సమర్పించిన యీ మౌక్తికము నాయక మణియై వెలుంగుc గాక?

మ. వితతాత్మీయయశోతావధానకవితావిద్యాపయోరాశిసం
భృతశిష్యాంబుదవాక్కృతామృతరస ప్రీతాఖిలాంధ్రప్రజా
ధృతగజ్యప్రదసికాపతంసకృతపంక్తిస్తోత్రమాలావిభూ
షితు నా వెంకటశాస్త్రినేc బొగడెదన్ శిష్యస్వరూపమ్మునన్.

తిరుపతి వేంకటేశ్వరులు పొందని గౌరవములేదు! నూతనముగ పొందc దగినదియు లేదు?

“అనుభవించితిమి దీవ్యాభోగములను రాజాధిరాజులకన్న నధికముగను”
“ఏనుcగు నెక్కినాము ధరణీశులు మ్రొక్కcగ నిక్కినాము”

అని చెప్పుకొనిన వెంకటశాస్త్రిగారికి నేడు ఆంధ్రలోకము నూతనముగc జేయcదగిన సత్కారము లేదు! భాషాప్రపంచమున నెక్కడc జూచినను తిరుపతి వేంకటేశ్వరుల సాక్షాత్కారము తప్పదు. వీరి కవిత్వము ప్రాచీన కవిత్వమునకు భరతవాక్యము నవీన కవిత్వమునకు నాంది. విద్యావివాదములందు వీరి వీరాధివీరత్వము అల భోజ కృష్ణరాయలనాcటి వాణీవిజయమును స్మృతికిc దెచ్చును. తిరుపతి వేంకటకవులు వారి నిశితకరవాలములను తాండవింపcజేసి ధరణీశ్వరుల యాందలలను ధారుణి నంటింపc జేసిరి. వీరి గాంగనిర్ఝరధార కవితాకన్యకు నూత్న విలాసము నొనcగూర్చినది! తిరుపతి వెంకటకవుల కవిత్వము ఆధునిక కవిత్వమునకును ప్రాచీన కవిత్వమునకును సేతువు వంటిది? ప్రాచీన కవిత్వమందలి దీప్తి గోచరించును, నవీన కవిత్వమందలి ప్రసాదము సౌలభ్యము పొడసూపును; వీరి రచనలు చిరకాలము వర్ధిల్లుననుటకు సందియము లేదు.

(సదరు తేదీ కృష్ణాపత్రికనుండియే, కొందఱు కవుల పద్యములనుండి కొన్నిమాత్రము.)

—: కుసుమాంజలి. :—

పువ్వాడ శేషగిరిరావుగారు, చోడవరపు జానకిరామయ్యగారు.

చ. తిరుపతిలేక ఆసనము తీర్చి వసింతునె షష్టిపూర్తికిన్ కొ
క్కరుcడనటంచు వెల్తిగొనcగాదగదార్య! నిలింపులెల్లc దా

మరదము వట్టి నింద్రుఁడనుయాయిగ బ్రహ్మపురోగముండుగా
తిరుపతిదివ్యరూపమరు దేరెను మీదగు షష్టిపూర్తికిన్......

సీ. తీయనేరెడు గుజ్జు తిని తేర్చుకొను బాలకులకు దోయిళ్ల జెల్లరస మునిచి
కోరిఁతికొమ్మచ్చు దూఁకులనాటితేజీన దుడుకుబొజ్జలఁ జెల్లు నుడుఁలు పోసి
వగరు క్రొమ్మావి పిందగమి మెక్కిన కోడిగపు గున్నలకుఁ జెల్లుకైత గఱపి
చెడుగుడు గ్రుక్కపట్టియు రాని మొఱకుటయ్యల నోళ్లఁబాండితి వెలయఁజేసి

తే. గీ. తాలుగరఁగించి యినుములోఁ బాలు దీసి
హైందవ కళాలయమునఁ దామాంధ్రభిక్షు
యిడిన తొలినాఁటి కతలు నేఁడెన్నికొనినఁ
గలఁగనినవయ్యె స్మరణయోగ్యతను గాంచి.

దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు

చ. పలికిన పల్కులెల్ల రసబంధురసుందరపద్యపంక్తులై
యలఘుతరప్రబంధములునై రసవత్తరనాటకంబులై
నలువగు చాటువుల్ ప్రహసనంబులునై యలరార నొప్పు ధీ
లలితుని వేంకటేశ్వరు విలక్షణలక్షణు బ్రస్తుతించెదన్......

చ. గురువులఁ గొల్చి పాండితిని గొందఱుగందురు దానికేమి? మా
తిరుపతివెంకటేశకవిధీరుల పాదసరోజయుగ్మసం
స్మరణముచేతనే మధురమంజులవాక్యము లల్లనేర్చి యెం
దఱో కవులైరి యెందుగలదా! మఱి యిట్టి మహత్త్వ మొజ్జలన్.......

జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు.

సీ. తలమీఁది వెండ్రుకల్ పలుచఁబడ్డవిగాని పలుకు కమ్మదనంబు పలుచఁబడదు
నడలలోఁ దడబాటు పొడసూపెనే గాని నుడులలోఁ దడబాటు నుడువరాదు
శారీర పటిమంబు జాఱుచున్నదిగాని ధారణాపటిమంబు జాఱలేదు
ఒడలిపై ముడుతలు పొడముచున్నవిగాని కవితలో ముడుతలు గానఁబడవు

తే. గీ. పరఁగ నొక్కొక్క యేఁడు పైఁబడ్డ కొలఁది
నీవు వృద్ధగుచుండఁగా నీదు కవిత
యంతకంతకు వయసుపిల్లగుచు నుండెఁ
జిత్ర మిది యార! సుకవితాచిత్రకార!......

ఉత్తరార్ధము

వేమూరి సీతారామశాస్త్రిగారు.

చ. చదువుటయందె యున్నదో? రసప్లుతి భావము దోఁచు దాననే
పొదలును చిత్తమాదకత మూర్తియొ, లోకవిమోహశక్తియో!
యిది యది యంచుఁ దేల్చి వచియింపఁగ నోపముగాని యెవ్వరున్
గదలఁగలేరు మాగురులు గల్గు సభాస్థలి జిత్రవైఖరిన్.

సామవేదము జానకీరామశర్మగారు.

ఉ. గ్రంథము చేతఁ బట్టి సరిగా పదినాళ్లు భవత్సకాశ సం
బంధము గల్గఁజేసికొన బాపురె! సత్కవితాలతాంగి ని
ర్బంధముఁ బెట్టి యాత్మ ననురాగముగూర్చి విడంగరాని సం
బంధము గల్గఁ జేయఁ నినుఁ బట్టిన శిష్యుల కెల్లఁ జిత్రమా.

మల్లంపల్లి భైరవమూర్తిగారు.

ఉ. రాజుల లెక్కసేయ పతి రాజసవృత్తి జరించి దేశవి
భ్రాజితకీర్తిచంద్రికలు పర్వఁగ సర్వదిగంతరంబులన్
భూజను లిచ్చు కాన్కలను బొందుచు వారికిఁ దుష్టి గూర్చునీ
తేజమె యాంధ్రలోకకవిధీరశరణ్యము వెంకటేశ్వరా.

వేలూరి శివరామశాస్త్రిగారు.

ద. జయజయ షష్టిపూర్తిపరివత్సరమేశ్వర! వేంకటేశ్వరా!
జయజయ భారతీవదన సద్మదివాకర! వేంకటేశ్వరా!
జయజయ భావనావిభవ సాగరశీకర! వేంకటేశ్వరా!
జయజయ పూర్వనవ్యకవిసంఘకృతాదర! వేంకటేశ్వరా!

ఉ. మోయఁగరాని వేదనను మూఁడు శతాబ్దులనుండి మూఁగయై
పోయిన యాంధ్ర భారతిని బుట్టినతోనె వసంతమాసపున్
గోయిలఁ జేసి యెల్లెడలఁ గ్రుమ్మరఁ జేసిన మేటి చెళ్లపి
ళ్లాయఁడు వేంకటేశకవిరాజు గ్రహించుత మా నమస్కృతుల్.

ఉ. ఎక్కడఁ జూచినన్ గవులె యెక్కడఁ జూడ శతావధానులే
యెక్కడఁ జూడ నాశుకవు లెక్కడఁ జూడఁ బ్రబంధకర్తలే
దిక్కరులంచుఁ బేర్వడిన తిర్పతి వెంకటసూరులేఁగు నా
ప్రక్కల నెల్ల నీకడుపు పండెఁదమ్మ! తెలుంగుదేశమా!

మ. నుదుటన్ కుంకుమబొట్టు పెట్టి పాడుమున్ దోరంబుగాఁ బట్టి యె
ట్టెదుటన్ బొల్చు మహేంద్రునిన్ గనక బ్రాహ్మీభావనాలోకపా
ర్షదులై తిర్పతి వేంకటేశు లవతారం బెత్తిరో నాఁగ బ
ల్లిదులౌ బాలకవీశశేఖరులు తల్లీ! యెందఁబో చెప్పుమా.

సీ. శ్రుతివేసినారు మీ శుభగానములకెల్ల యాంధ్రులు మగనార లాఁడువారు
తలదాల్చినారు మీ పలుకులు రసికులౌ కవులెల్ల రాజాజ్ఞకన్నమిన్న
చెవులొగ్గినారు మీ కవితలోఁజవులకై మకుటంబు లల్లాడ మనుజపతులు
పచ్చకప్పురముగా భావించినారు మీ మాటలు విజ్ఞానమహితులెల్ల

తే. గీ. వచ్చియున్నారు స్వాగత మిచ్చుకొనఁగ
నోలిఁ బండ్రెండు తెలుఁగు జిల్లాలవారు
వారి యనురక్తచిత్త భండాన మెల్ల
చూఱఁగొనితయ్యా! వెంకట సుకవివర్య!

"పిశుపాటి వెంకటరమణయ్యగారు"

సీ. రాజనరేంద్రుడు రాట్సభాంతరముల నన్నయ్యభట్టుతో వన్నె కెక్కె
తిక్కయజ్వప్రభాదీప్తి కాకరమయ్యె మనుమసిద్ధి సభాధి మంటపంబు
పెద్దనార్యుఁడు సాము గద్దె నెక్కెను నాఁగఁ గృష్ణరాయని సభఁ గీర్తిఁ బొంది
శ్రీనాథుఁ డొక కొంత సీమసీమల కేగి రాట్సభాంతరముల రాణకెక్కె

తే. గీ. నంతియేకాని మీవలె నాంధ్రదేశ
సకలభూపాలమస్తకమకుటరత్న
పరసమర్చితపాదసౌభాగ్యగరిమ
నందఁగల్గిరె? వారెవ్వరైన మున్ను.

సీ. గద్వాలపురి కేగి కైతఁ జెప్పించితి ఛాందసప్రవర వైష్ణవులచేత
ఆత్మకూరికి నేగ నందు గోడలుఁ గూడఁ గవితకుఁ దలలూఁచఁ గలిగె నంద్ర
వనపర్తిలో 'నహి' పలుకున కొకకొంత విలువ గల్గింపఁగాఁ గలిగితీవు
గుంటూరి కారంబు కొండొక తగ్గింప నుప్పు గల్పితి వింత మెప్పుఁ బొంద

తే. గీ. శిష్యులేరేని రిత్త దేశికుల దూఱు
ఫలము నీలోకమునఁ బొందగలుగునటులు
సాటి చెప్పితివయ్యా! విశాలదృష్టి
లేని యయ్యలు కినుక మీపైని బూన.

శ్రీముఖ సం॥ ఆశ్వయుజమాసభారతినుండి

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

పూజ్యపాదులగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవము మచిలీపట్టణమున నేడు జరుగుట మహానంద విషయము.

సీ. మోహనమ్మున జగన్మోహనంబుగఁ బద్యపఠనమ్ము నిచ్చోటఁ బాడుకొలిపె
మాధ్యశాంతేవాసి మండలమ్ముల కెల్ల పెద్దయై యిచ్చోట విద్యనేర్పె
తేటతేటగఁ దీయఁదీయఁగా సాహిత్యనిర్మాణ మిచ్చోట నిర్వహించె
ఉల్లాసవారాశి నోలలాడ్చ నల్లూరు జిల్లంబు నిచ్చోటఁ బేర్మిగనియె

తే. గీ. నెన్నటికి వీడరానట్టి యిట్టి యిట్టి
శాశ్వతానుబంధంబు లెసంగియుండ
నెట్లు నిబ్బరించెనో కదే! యిట్టిపురము
వీడనాడెంగ మా కవివీరవరుఁడు....

ఇరువదియైదేండ్లకుఁ బూర్వము నేను వేంకటశాస్త్రిగారి దగ్గఱ చదువుకొన నరిగిన నాఁడు,

“అలపతంజలికృతంబైన భాష్యమునకే పరిఢవిల్లును మహాభాష్యపదము.”
ఇత్యాదిపద్యమును మోహనరాగరసమును పద్యభావమున జీర్ణింపఁజేసి వారు చదువగా తన్మయత చెందితిని. రసస్ఫూర్తితోఁ దెలుఁగు పద్యములు చదువు చాతురికి నేఁ డాంధ్రదేశమున శ్రీశాస్త్రిగారే ఆచార్యపీఠము ఆనాఁటి నుండి ప్రతివిద్యార్థియు శ్రీశాస్త్రిగారిక్ బోలి పద్యములు చదువుటకు బ్రయత్నించువాఁడే. ఎందఱో వారి పద్యపఠనానుకరణద్వారమున నాంధ్రభాషాపండితులైరి.

ఉ. కొంతులువోని సత్కవనగుంభన మంతకు మించి బింకముక్
బొంకము గల్గఁగాఁ జవులు పొంపిరివోఁ బఠియించు నేర్పు మా
వెంకటశాస్త్రిపండితకవిప్రభు చక్కటిఁ దక్కఁదక్క వి
ద్యాంకుల యందు నెందుఁ గలదా? సకలాంధ్రమహామహీస్థలిక్....

ఆనాడు బందరులో శ్రీశాస్త్రిగారి యుపన్యాస సంపర్కములేని పౌర సభలుండెడివి గావు. వారి యుపన్యాస మన్నచో శ్రోతలు సభలోఁ గ్రిక్కిఱియ నిండెడివారు. వారి యుపన్యాసమునకు ముందు సందర్భము చక్కఁగఁ జూచుకొ

నుట మొదలైన జాగ్రత లక్కఱలేదు. జాగ్రత్తపడి వచ్చి చెప్పినవారి యుపన్యా సముకంటె శ్రీశాస్త్రులవారి యుపన్యాసముననే సంగతులు చమత్కారములు హెచ్చుగనుండెడివి. పూర్వము భోజరాజుముఖదర్శనమాత్రముననే పలువురు విద్వాంసులయిరని ప్రతీతి. నేడు శ్రీశాస్త్రులవారి ముఖదర్శనమున నది ప్రత్యక్షమైనది. స్కూలులో శ్రీశాస్త్రులవారు పాఠములు చెప్పకుండనే తాము పాఠములు చదువకుండనే పరీక్షలలో కృతార్థులగుచుండిరి. అంతేకాదు, కవులగుచుండిరి, మన లక్ష్మీకాంతకవి ప్రభృతులట్టి స్కూలు విద్యార్థులలో నాటితేలిన జగజెట్టులే! యిది వింతగాదు శ్రీశాస్త్రులవారిచే నెన్నఁడును చూడఁబడనివారును శ్రీశాస్త్రులవారి నెన్నడును చూడనివారును గూడ వారి శిష్యులై యెందఱో నేఁడు సరసకవితారచనము నేర్చి సర్వాంధ్రదేశమునఁ బ్రఖ్యాతి గనుచున్నవారున్నారు. ఈ విధముగా శ్రీశాస్త్రులవారు విద్యా వంశవృక్షమును తొలుత బందరు పురముననే ఆ నాఁ డంటుదొక్కిరి. అది యిప్పు డాంధ్రదేశమున సర్వత్ర బ్రబలి చెట్లు గట్టుచున్నది. శ్రీశాస్త్రి గారు నివసించి బహువర్షములు కవితామృతప్రపను సాగించిన భైరవపెన్న ప్రక్కయింటి పట్టు ధనాఢ్యపపత్తు లనుకూలించెనేని వారిపేర విద్యాస్థానముగా వెలయించుట యుక్తమని నా యెన్నిక. సభ్యులిది సమాలోచింతురు గాక. నా కీ సందర్భమున.........

చ. పరిణతపాండితీబల మభంగురధారణ మాధురీపరి
స్ఫురితకవిత్వముం గలిగి శుభ్ర యశంబు గడించుకొన్న మా
తిరుపతిశాస్త్రి సత్కవి గతించెనె యాంధ్రవచోవధూటికిన్
స్థిరతరకావ్యభూషణవిశేషపరిష్కృతి తీరిపోయెనే......

అని విచారము కొంత తొట్రుటు గల్గించినది. కాని వెంకటశాస్త్రిగారి కవితాగంగాప్రవంతిలో తిరుపతిశాస్త్రిగారి కవితా సరస్వతి యంతర్వాహిని గా నున్నది.

క. నుతకవితామృతవాహిని, నతిలోకయశశ్శరీర మగపడుచుండన్
మృతియటె తిరుపతికవికిన్, జతయగు వేంకటకవీంద్రు చాటయి యుండెన్

అని యూరడిల్లితిని. తిరుపతివేంకటకవులు ఎక్కడేని యవధానము చేసిరనఁగా నా చుట్టుపట్టుల వా రనేకులు ప్రతిభాసౌధమున పదిమెట్లు

శక్కిరన్న మాటే! మెదడు కమలిపోవునో, నరముల బిగువు సడలి శరీరము వకవక లాడునో యని సాధారణ బుద్ధిమంతులు సందేహించునట్లు పగలు శతావధానతంత్రము జరపి రాత్రి పదిగంటల దాక పరిపరి వినోదములఁ బాల్గొని తరువాత నిమ్మకు నీరెత్తినటులు నిశ్చలముగా నిద్రపోయి మఱునాఁటి ప్రొద్దుట మఱల మందహాసవదనముతో, అల్పాహారమునైన నారగింపక, అవధాన శేషములు పూరింప నారంభించు నీజంటకవుల యంతఃకరణములు మైత్రి కలసి ఒకే మనసు అయ్యెడివి. అది యొక వింత తీరు. ఆ సమయములందు వెంకటశాస్త్రిగారు విశ్వమూర్తులు. సభ్యులు వెంటాడు భక్తులు, తిరుపతి వేంకటేశ్వరుల కవితాధార ప్రాచీన సంప్రదాయ ఘట్టములు త్రవ్వి త్రివ్వి ఊటయూరిచి చేదిచేసి పాటించినది కాదు. స్వయము ఉద్బుద్ధమైన బుగ్గధార వారు ప్రాచీన గ్రంథముల కంటె హెచ్చుగా ప్రస్తుతపరిసర పరికరములనే చదివిరి. కావుననే సంప్రదాయమాత్రపరిజ్ఞాతలు కొందఱు వారి కవితను సంప్రదాయవిహీనమైన దానినిగా, క్రొత్తతీరు గలదానినిగాఁ దలఁతురు. నేఁటి యువకవులు వారి కవితను నవకవితామార్గోపదేశకమునుగా నారాధింతురు.

తిరుపతి వెంకటకవులు ప్రౌఢపండితప్రభు సభలలోనేగాదు, బాలపామర జారచోరాదుల గోష్ఠులలోఁగూడ కవితాచమత్కారములను గల్పించి సత్కారములనుబడయగలరు. వెంకటశాస్త్రిగారికి లల్లాయపదములు పాడ వేడుక, కొల్లాయిగుడ్డలువాడ వేడుక, వారికి భాషాడంబరము గిట్టదు. అట్లే వేషాడంబరమును గిట్టదు. కనుకనే వారి కవితాకన్య జనముద్దుగా వెలసినది. సమయస్ఫూర్తి, హాస్యయుక్తి ప్రయుక్తిచమత్కారము, వెంకటశాస్త్రిగారికి ఆజానజమగు నలవాటు. ఇట్టివారు సూత్రోండ్లకు ముందు నడిమింటి మంగళేశ్వరశాస్త్రిగారొకరని వింటిని. బ్రహ్మశ్రీ కళాప్రపూర్ణ వేదము వెంకటరాయశాస్త్రిగారి నింకొకరిని గంటిని. వెంకటశాస్త్రిగారి చమత్కారము లనేకములు, అవి యెల్ల సేకరింపఁ దగినవి. ప్రాచీనాంధ్రకవులలో, ప్రబంధముల కంటె శాశ్వతములగు పట్లు చాటు రచనలను సాగించినవాడు శ్రీనాథుడు. ఆతని చాటురచనలు నేఁటికిని నాంధ్రరసికుల నాలుకలపై నాట్యమాడుచున్నది. వర్తమానాంధ్ర కవులలో నట్టివారు మన తిరుపతి వెంకటేశ్వర కవీశ్వరులు. పదునైదేండ్లకు పూర్వము విశాఖపట్టణమండలమున రాత్రివేళ బండిమీఁద నేనేగుచుంటిని.

ప్రెక్కబండిలో నొక పట్నాయకుడు "ఇంజరం బోకసాక్షి, యేనాముదాసాక్షి, పల్లెపాలెంబుదా నెల్లసాక్షి" ఇత్యాది పద్యము పాడుచు నడుమ "శంకరుఁ డాతని సాని సాక్షి" అను పట్టున నాఁగి, యొక నవ్వు నవ్వి, మఱల నారంభించి పద్యము ముగియఁ జదువుట వింటిని. తిరుపతివెంకటకవుల చాటుధారలు మలయమారుతపుఁ బింజెలు. అవి యాహ్లాదజనకములై సర్వాంధ్ర ప్రపంచము నలముకొన్నవి. లక్షల కొలది గ్రంథసంఖ్య యుండునట్లు (ముప్పది రెండక్షరముల రచనమునకు గ్రంథమని పేరు) బహు గ్రంథములు రచించు కవీశ్వరులు పలువు రిప్పుడున్నారు గాని వారి పద్యములు గొన్నియేని హాయిమై పండితులుగాని, పామరులుగాని, పలువురు పలుమాఱులు పఠించునవిగా నున్నవా? యన్న ప్రశ్నకు సమాధానము సభ్యులారా! మీరే సమాలోచింప దగుదురు.

శ్రీవెంకటశాస్త్రిగారికి, అన్నవస్త్రములకు గొఱంతలేని స్థితి యేర్పడెను. వెంకటశాస్త్రిగారు గృహారామధనకనకవస్తువాహనసమృద్ధితోపాటు సత్సంతాన లాభమునుగూడ బడసిరి. ఆనందమయముగా జీవితయాత్రను గడుప ననువుపడెను. ఆ కాలమున నట్టి యానంద సందర్భమున నే నొక జాబులో శ్రీశాస్త్రులుగారికి వ్రాసిన పద్యమిది.

శా. గాటంపుం దమిఁ దోఁట నాటుకొన్నారు నిండారఁ బండెనె జహాంగీరుమావి?
అవధానములు నూడ నభ్యర్థితులు వేఁడ నేగుచుందురె? యిప్పు డెచటికేని?
సత్కవితా రహస్యము లభ్యసింపగా వచ్చుచున్నదె? శిష్యవర్గమిపుడు?
భగవత్పరములైన పరమార్థ రచనముల్ క్రొత్తవి యేవేని కూర్చినారె?

తే. గీ. కులుకుఁ గుఱ్ఱల నుసుదొక్కుఁ బలుకులందు
ప్రౌఢి మీఱిన సుకవితా ఫణితులందు
పరువుగల యంటుమామిడి పండులందు
చక్కఁగుఱితించు చందురే చవులవాసి?......

భగవదనుగ్రహమున శ్రీశాస్త్రిగారి కిదివఱకే యఱువది యేండ్లు నిండినవి. శ్రీశాస్త్రిగారి కిట్లే ఇంకొక షష్టిపూర్త్యుత్సవము గూడ జరుగునట్లు భగవానుఁ డనుగ్రహించుఁగాత.

వెంకటశాస్త్రిగారు విద్వద్రాజగోష్ఠు లందు వివిధ సత్కారముల బడసిరి. విద్యావివాదములందు విజయము లందిరి, రసవత్కావ్యములఁ జెక్కుఁటి రచి

యించిరి, చాలమంది శిష్యులకుఁ జదువు చెప్పిరి, సంతాన సమృద్ధిని బడసిరి. సకల సంపదల బడసిరి, సమానులలో నుత్తమశ్లోకులయిరి, ధర్మార్థకామములందు పరిపూర్ణమయిన పరితృప్తి వారికి దొరకినదనియే నా విశ్వాసము ఇఁకజీవిత శేషమున వారు పరమపురుషార్థ లాభమునకై పనిగొనుట బాగుగదా! భగవత్కృప, యిట్లు పరఁగుఁగాక! ఇది నా ప్రార్థనము......

(శ్రీముఖ సం॥ ఆశ్వయుజ బ॥ ౧౦ శనివారము నాటి కృష్ణాపత్రికనుండి)

—: పుష్పవర్షము :—

బ్రహ్మశ్రీ వెంకటశాస్త్రిగారి షష్ట్యబ్దపూర్తి మహోత్సవ సందర్భమున కురిసిన పద్యకుసుమములు

దివాకర్ల వెంకటావధానిగారు.

కీ॥ శే॥ బ్రహ్మశ్రీ తిరుపతిశాస్త్రిగారి కుమారులు.

సీ. తరతరంబులనుండి దాఁచి గోదావరి కానుక పెట్టిన తేనెవాఁక
తొలి జన్మముల నాంధ్రి తెలిమి బంగరుపూల సాగించుకొన్న పూజాఫలంబు
వాఙ్మయ సస్యమ్ము వర్ధిల్ల శిష్యుల కమృత మొసంగిన యంబురాశి
అన్యోన్య తేజంబు లలరించుకొని దివాకరున కాలంబమై పరగిన శిఖి

తే. గీ. కుకవిమదమత్తవారణకుంభదళన
విక్రమ పటిష్ఠమై నుంత విశ్రమించు
వృద్ధ కవిసింహ మియ్యది వేళయయ్యె
నంఘ్రులకు మ్రొక్కి యిపుడు ధన్యతను గాంతు......

ఉ. ఇది తగు వేళ గావున నహీనచరిత్రుని బ్రహ్మపండితున్
మది నొకసారి యెంచుట సమంజసకార్యము కాకపోదు స
ర్వదురితనాశకం బతని పావననామము సర్వతోరమా
భ్యుదయ మొసంగఁ జాలునదియున్ గద భక్తి భజించు వారికిన్.

ఉ. ధన్యుడ నైతి నాంధ్రకవితాగురుపీఠ మలంకరించు మూ
ర్ధన్యులు శిష్యులై పలు విధంబుల చెంతనుజేరి కొల్వ రా
జన్యుని పోల్కి నున్న కవి చంద్రుని గాంచి నమస్కరించి; యే
యన్యుల కింత వాఙ్మయమహోత్తరమైన కుటుంబ మబ్బెడిన్!

మ. భవ దాశీర్వచనం బమోఘమగుచుఁ బ్రాపించె నొక్కింత యీ
కవితావాసన నేఁడు త్వచ్చరణ సాంగత్యంబు సిద్ధించుటన్
భవసాఫల్య మెలర్చె నింక నధికప్రాముఖ్యమున్ గాంచి వై
భవ మార్జింపఁగ నీ మహత్తరమనోభావమ్మె తోడయ్యెడున్.

శా. ఈ సంతోషమహావకాశమున నా కేహేతువో గాని శం
కాసంసర్గము లేని చింత యొకఁడుచ్ఛండంబుగాఁ బర్వుచున్
గాసిన్ గూర్చెడి మానసమ్మునకు, సంకల్ప ప్రభావంబొ ? లే
దా, సాజమ్మగు భక్తిమూలకమొ ? క్షంతవ్యంబు మీబోంట్లకున్.

మ. స్మరణీయుండగుఁ గాక, స్వీయకవితాసామ్రాజ్యవిస్ఫూర్తికిన్
గురుతాస్ఫీతి వహించి తోడిపడుగై కూలంకషంబైన ది
క్తరుణీసేవితసద్యశోరమకు భాగస్వామియౌ వేంకటే
శ్వరు రూపమ్మున నన్న తండ్రికి నమోవాకమ్ము లర్పించెదన్.

ఉ. అంకిలి లేని దేహబల మవ్యయమైన మనోబలమ్ము నా
తంకము లేని శాసనము దాల్చి కవిత్వజగమ్ము నందు న
ల్వంకల నీకుమారుల విలాసములన్ గమనించుచుండఁగా
నింకొక షష్టిపూర్తి ఘటియించుత శాంకరినీకుఁ బేర్మిమై.

శ్రీకృష్ణ గాన చటుకా భాగవతులు.
అల్లమరాజు పేట్రాజు శర్మగారు

శ్లో. శ్రీచెళ్లపిళ్లకులశేఖర సార్వభౌమ
శ్రీషష్టికీర్తివిభవాయురుదారపుత్ర
శ్రీకృష్ణగానచటుకార్భటికావినోద
శ్రీవేంకటేశ్వరకవీంద్ర నమోనమస్తే.

ఉ. ఏగురుపాదమూలరజ మెప్డు సుపుత్రధనాది సంపదల్
వేగిర మిచ్చి నావ్యసన వేదన లెల్లను బాఱఁదోలునో
జేగురుపాదు తుల్యదరిఁ జెందిన యా కడియాన వాసమా
నా గురు నాశ్రయింతు మహితాత్మ శుభమ్ము సుఖమ్ము నొందగన్.

గేయము ఆనందభైరవి - ఆదితాళం

ఆనందభైరవి ఆవేశితరూపా అపర్ణాంబా కామేశ్వరీ
నా డెందమునను నిత్యానందపళితను ధ్యానము చేసెనిన్? గానమున భజియింతు—

గాన నీ వఖిలార్థముల నిడుదానవై నా ప్రాణసఖు డవసానము దనుక
వెనుక మును సంతాన గురు సఖుల దయ నేలుమి॥ ఆనందభైరవి॥

చెళ్లపిళ్లకుల శేఖర వెంకటశాస్త్రి భాగ్యకా...ము జీవనమై యెల్లవేళల కృష్ణ
చిటుకలను నుల్లమునను భజియించుచుండెడి అల్లమురాజు వేరిశర్మను
చల్లని కరుణ జూచి ప్రోవుమి॥ ఆనందభైరవి॥

మారువా - ఆది.

శ్రీచెళ్లపిళ్ల వెంకటకవి గురువర శాశ్వతాయుస్సుపుత్రధనబల॥
ఇల్లు, వొళ్లు, బంగారు, శిష్యులకు, బహుమోదమైన రీతినొసగితి॥
షష్టిపూర్తిసందర్శనమే మా షష్టితాపముల దీర్చెనహో॥
ఇష్టదేవతా స్వరూప గురువర ఈప్సితార్థశుభదా సుఖదా॥ శ్రీచె॥

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

తే. గీ. వీరి శుశ్రూష చేసిన కారణమున
గౌరవమున గద్వా లాత్మకూరు ముఖ్య
రాజసభలందు లాతి పురంబులందుఁ
బడసితి వధానకవితా విభవము వలన.

తే. గీ. శతవధానంబులను వెదఁజల్లినారు
శిష్యులకు సంస్కృతాంధ్రముల్ సెప్పినారు
సులభమా తెల్గు కవితను జూపినారు
పావనంబు మా గురువుల జీవనంబు.

జి. బాపుకవిగారు.

ఉ. గంటలు గొట్టి మీ మధుర కావ్యము లాంధ్రుల మేలుకొల్పి యిం
టింటను నాటుకొన్నవి కవీశ్వర! కోతకువచ్చియున్న మీ
పంటను గోసికొమ్మని తిరుపత్యభిధానుడు లేడు భాగముం
గొంటకు నీ విచారమున గుందెద వింతకు వెంకటేశ్వరా.

చ. తెలుగు జగాన నేఁడు గడిదేరిన బాలకవీంద్రు లెల్ల మీ
పలుకుల పందిటం జిగురు బట్టిన మొగ్గలు మీ వధానకా
శలమున మాగిపోయిన దిశావలయమ్ము ప్రపన్నబుద్ధిమై
వలగొని మీకొసంగెడు నుపాయనముల్ గొనుమయ్య సత్కవీ.

శా. 'రారయ్యా, యవధాన శక్తిఁ గని యారాధింపఁగా' నంచు మీ
రే రాజన్యుని రాజసంబు మెఱయన్ బృచ్ఛింప, రే రాజు మి
మ్మారేగింపఁడు కొమ్ము టేనుఁగులపై, నుర్వీస్థలింగల్గు స
త్కారంబుల్ మఱియాదలన్నియును మీకై పుట్టి వర్ధిల్లెనో.

శా. నీవున్ దిర్పతియున్ సభాంతరములన్ నేర్పున్ బ్రదర్శించి వి
ద్యావైశద్యము గల్గు పండితకవీంద్రశ్రేణితోడన్ 'సవాల్'
గావింపన్ గని పుల్కరించిన విశాలంబైన యాంధ్రోర్వి మీ
శ్రీవృత్తంబు పఠించి చెప్పుకొనఁజొచ్చెన్ దేశదేశాలతో.

సీ. ఇలు దాఁటి నీవు రావలెఁగాని నీ పదంబులు నమస్కృతులలో మునిఁగి తేలు
చే సాచి నీవు యాచింపఁగావలెఁ గాని మణులతో నీ యిల్లు దొణకిపోవు
తలఁపూని నీ చేఁత గల మందవలెఁగాని సిసలైన కవనంబు చెంగలించు
మన్నించి నీవు సమ్మతిఁ జూపవలెఁగాని బిరుదాళి నీఱొమ్ము కౌఁగలించు

ఆ. వె. నీకు షష్టిపూర్తిన్ నెఱపి మా బందరు
నిఖిల దిశలఁ బూజనీయమయ్యె
వార్ధకమున గౌరవకిరీటమును బూని
సంచరింపుమయ్య! సత్కవీంద్ర!.

కృత్తివెంటి వెంకటసుబ్బారావుగారు.

సీ. ఇతఁడెకా! పింగళివ్రతతీసుమముల బందరువీధి నమ్మ బాత్రతఁ దెచ్చె
ఇతఁడెకా! తెల్గుభారతికిఁ గ్రొంగ్రొత్త పోకడల గీరతము మేల్ నుడులఁ జాటె
ఇతఁడెకా! మనకెల్ల శతవధానకవిత్వ షడ్రసాన్నంబు బిచ్చంబు వెట్టె
ఇతఁడెకా! రాజరాజతతిన్ సమీపించి యేనుఁగు నెక్కి సన్మానమందె

తే. గీ. కయ్యమున వెనుదీయక కాలుదువ్వి
కవివిజయ భేరిరవము నల్దెసలఁ గ్రాల
నితఁడెకా! జంట మ్రోయించె నిద్ధగురుఁడు
వెరసి తిరుపతివెంకటేశ్వరుల నొకఁడు.

శా. కెంగేలన్ గల ఘంటికావలయమున్ గీర్త్యంగనాసేవ వీఁ
కం గాల్వట్టిన గండపెండెరమరీట్కాండంబు టుద్దండతన్
భంగం బొందఁగఁ జల్పెనీ తమదు దీవ్యత్సజ్జనశ్లాఘ్యమా
మాంగల్యమ్మున కేది లోటు కవితామాద్యన్మహావిక్రమా.

పొన్నాడ కృష్ణమూర్తిగారు.

ఆ. వె. ఏకలవ్యు లటు లనేకులు శిష్యులు
సవ్యసాచులట్టి ఘనులు పెక్కు
నస్త్రగురునిలీల నరుల కజేయుడు
శాస్త్రగురుడవు హితుడవు చదువు దితడు.

ఉదయగిరి నరసింహమూర్తిగారు, చెళ్లపిళ్ల దుర్గేశ్వరశాస్త్రిగారు.

తే. గీ. పుత్రులను మాకు శిష్యులఁ బూర్ణమైన
కరుణతోడను విద్యలఁ, గరపుచుండు
నిట్టి కవిచంద్రు సేవించునట్టి వట్టి
శుంఠయైనను సుకవియౌ, శోభ గనడె !

వడ్డాది సీతారామాంజనేయులుగారు.

శా. తాతాజీ! తమ షష్టిపూర్తి మహా ముద్యత్ప్రతీతి గా వేశ్వరీ
మాతృ శ్రీకరుణాకటాక్ష గరిమన్ మాకిట్టు లీక్షించు శో
భాతారుణ్యసమృద్ధి శ్రీముఖ మహాబ్దంబందుఁ జేకూరె మీ
ఖ్యాతిజ్యోత్స్న నిజాంతరంగములమం గానద్ది దీపించెడిన్.

చెరుకూరి కాళహస్తీశ్వరశర్మగారు

సీ. ఆంధ్రుల హృచ్చేతోంతరంబుల నూత్నచైతన్యభావ ముద్భూత మయ్యె
ఆంధ్రభాషయె భాషలందు లెస్సయటన్న దివ్యోక్తికిఁ బునః ప్రతిష్ఠయొదవె
ఆంధ్రభూమిపాల కార్యస్థానముల మాతృభాషాభిమానంబు పాదుకొనియె
ఆంధ్రుల ప్రతి పల్లె నాత్మీయ భాషావిలాసానుభూతి వికాసమొనసె

తే. గీ. చారు భవదీయ కవితా విహారకలన
నభినవాంధ్రోదయమ్మున కాది కాన
నమనిస్మరియింతు రాంధ్ర సంతతులు నిన్ను
వెంకటకవీంద్ర సారసంవిత్ఫణీంద్ర.

కొండపల్లి గోపాలరావు, హరి రామలింగశాస్త్రిగార్లు.

ఉ. అన్నము పెట్టి శిష్యులకు నాదట విద్యలఁ జెప్పువారిలో
మున్నగ మిమ్ము నెన్నవలెఁ బో యెటులన్నను? మీ గృహాంబులోఁ
దిన్న దినాలనుండియును దేవనిగా మతి నేఁటిదన్క నా
కన్నము పుట్టుచున్నది మహాకవిసత్తమ వేంకటేశ్వరా.

పండితారాధ్యుల నాగభూషణముగారు.

సీ. ఎవ్వారిపద్యంబు లెన్నిమార్లు పఠించినను గ్రమ్మఱ పఠింప మనసు పుట్టు
ఎవ్వారి గ్రంథమ్ము లెలమి పఠించినంతనె కవిత్వముఁ జెప్ప ననువుపడును
ఎవ్వారిపే రాలకించినంతటనె కాకవుల గుండియలు గ్రక్కదలిపోవు
ఎవ్వారి శిష్యుండ నేనంచు చెల్పినమాత్ర లోకమున సన్మానమొదవు

తే. గీ. ఎవరిమూర్తులు చంద్రదినేశులట్లుఁ
బ్రకృతకవిలోకగగనమార్గమున వెలుఁగు
నట్టి తిరుపతి వేంకటాఖ్యాకకవులు
గౌరవార్హులు గారె యెవ్వారికైన.

సదరు కృష్ణాపత్రికానుబంధమునుండి
శ్రీ కింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధి బాలసరస్వతీ
శతావధాని.
బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులుగారి

—: షష్టిపూర్తి మహోత్సవము :—

ఆంధ్రమహాజను లనేక దినముల నుండి మహోత్కంఠతో నెదురుచూచుచున్న బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారి షష్టిపూర్తి మహోత్సవము కడచిన శని ఆదివారములయందు నిర్విఘ్నముగ జరిగినది. శాస్త్రులుగారి ప్రఖ్యాతికి తావలమై వారిమూలమున ప్రఖ్యాతిగాంచిన బృందావనపురము తనకు ప్రేమాస్పదమగు మూర్తికి జరుగు సన్మానమును గాంచి మురిసినది. ఆంధ్రావని వివిధ ప్రాంతముల నుండి పండితులు కవులు, శిష్యులు, ప్రశిష్యులు, మిత్రులు, అభిమానులు, విచ్చేసి ఉత్సవమునందు పాల్గొనిరి. శనివారమునాఁటి యుదయమున 8 గం॥ ధర్మపత్నీ సమేతముగ శాస్త్రులవారిని మోటారులో నూరేగించిరి. శ్రీ రామాహైస్కూలు భవనములో సభ జరిగెను ఆహ్వాన సంఘము తరపున రావు బహదూరు శెడించి హనుమంతరావు పంతులుగారు సన్మానపత్రము చదివిరి. విలువగల సేలువు, ఖద్దరు ధోవతలు, చీర, వెండిపాదుము డబ్బి, వెండిపాందాను, వెండి సిరాబుడ్డి, కలము, చదరంగపు బరిణె, మొదలగునవి శాస్త్రులుగారికి సమర్పింపఁబడెను. వేదవిహితముగ బ్రాహ్మణులు, దంపతుల నాశీర్వదించిరి. శాస్త్రులవారియల్లుఁడగు వెంకటసుబ్రహ్మణ్యదీక్షితులుగారు (11 సం॥ బాలుఁడు)

ఆశీర్వచనపనస యొకటి ఘనజటలతో చెప్పి సభాసదుల కానందము గూర్చెను. కంచి ప్రాంతీయమునందలి తెన్నాంగూరుగ్రామ నివాసులగు ఘనాపాఠీ, వా॥ సుబ్బరామయ్య శాస్త్రిగారు ఆశీర్వదించుచు "శతాయుః" అను పదమునకు శిక్షానిరుక్తాదుల ననుసరించి అర్థము విశదీకరించిరి.

సాయంకాలము నాలుగుగంటలకు శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి యధ్యక్షతక్రింద మహాసభ జరిగినది. పంతులుగారు ఆంధ్రలోకమునకు శాస్త్రులువారివలన గలిగిన మహోపకృతిని వివరించుచు శ్రీకృష్ణదేవరాయలకాలమునకు తరువాత మాఱుమూలల దాఁగియున్న తెలుఁగు కవితను ప్రచారమునకు గొనివచ్చి శాస్త్రులుగారు నవీనాంధ్ర సారస్వతమునకు సృష్టికర్తయయ్యెననియు అట్టి మహాపురుషు ననువర్తించుట ఆంధ్రయువకుల కర్తవ్యమనియు నుపన్యసించిరి. ఉత్సవమునకు రాజాలని మిత్రులును శిష్యులును తాము వచ్చుట కవకాశము లేనందులకు చింతిల్లుచు జయప్రదముగ నుత్సవపరిసమాప్తి నభిలషించుచు జాబులు వ్రాసిరి. తరువాత పద్యరూపమునను గద్యరూపమునను అనేకులు శాస్త్రులుగారి నభినందించిరి. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ యభినందన పద్యములతో వజ్రపు టుంగరమును కానుకగా బంపుకొనిరి. శ్రీయుత కొల్లిపర వెంకటరమణయ్య నాయుడుగారు, రు. 116 లను, పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఒక సేలువును సమర్పించిరి.

మఱునాఁటి యుదయమున మహాసభ బ్రహ్మశ్రీ ప్రభల లక్ష్మీనరసింహము పంతులుగారి యధ్యక్షత క్రింద జరిగెను. పంతులుగారు తమ పాండితి కనుగుణముగ గంభీరోపన్యాసమునిచ్చిరి. శ్రీ శాస్త్రిగారి శిష్యులగు ప్రతాపకృష్ణమూర్తిగారు రు. 50 లను గురుదక్షిణగా సమర్పించిరి.

సాయంకాలము శాస్త్రులుగారి యుపన్యాసమగుటచే జనము మిక్కుటముగ వచ్చెను. శాస్త్రులుగారు తమకీయుత్సవము జరపినందులకు కొన్ని పద్యములు జదివి ఉపన్యాసము గావించిరి.

సాయంకాల మాఱుగంటలకు శ్రీ శాస్త్రిగారి గౌరవార్థము బ్రహ్మశ్రీ మారి నాగభూషణముగారు గానసభజరిపిరి. శ్రీయుత అళ్వధాటి రామమూర్తిగారు మృదంగము వాయించిరి. కార్యక్రమము జయప్రదముగ ముగిసినది.

—: గురుదక్షిణ :—

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రివారు తమ షష్టిపూర్తి మహోత్సవ సందర్భమున నందుకొనిన కానుకలలో వారిశిష్యవర్యులగు బ్రహ్మశ్రీ పింగళి లక్ష్మీకాంతము కాటూరి వెంకటేశ్వరరావు గార్లు తమ కృతియగు "సౌందరనందా" రూపమున సమర్పించిన గురుదక్షిణ సర్వోత్తమము. యీ క్రింది పద్యములు ఆ సందర్భమునఁ జెప్పఁబడినవి.)

క. శ్రీమత్తిరుపతికవిసుత్రామ సుహృత్త్వాభిరామ! రసవత్కవితో
ద్దామా! వేంకటశాస్త్రీ! స్వామీ! గురుదేవ! కొనుము సాష్టాంగనతుల్.

మ. జగదాశ్చర్యకరావధానకవితాసంపత్తికిన్ మ్రొక్కి మీ
యుగళస్నేహముఁ బ్రస్తుతించి భవదీయోదారభావప్రసా
దగుణోత్ఫుల్లకృతిప్రసూనవిగళన్మారందధారాసురా
పగనోలాడి రచించి తెచ్చితిమి దేవా! నీకు నీదక్షిణన్.

మ. వసుధాధీశులు కానుకలంప సుకవుల్ సద్యోపహారమ్ములం
ప సుధీశాళి శుభాభినందనమొనర్పన్ సంస్కృతాంధ్రాంగనల్
కుసుమోపాయన మీయఁగా నొదవె నీకున్ షష్టిపూర్త్యుత్సవం
బసదే! శిష్యులు కావ్యదక్షిణల నీకర్పించుటల్ దేశికా!

ఉ. కేతనతోడి పొత్తునకుఁ గేల్గలుపన్ దలపోసి కాదు నీ
చేతము మెచ్చఁగాఁ గవిత చెప్పఁగనేర్తు మటంచుఁ గాదు వి
ఖ్యాతికిఁ గా; దిఁకేమనిన, నద్యతనాంధ్రకవిప్రపంచని
ర్మాతకు భక్తిమై నుడుగఱల్ ఘటియించెడి పూనికయే సుమీ!

చ. గురుతరకావ్య మిర్గురునకున్ గృతియిచ్చి గడించినారు బల్
సిరినని యానుమాయితికిఁ జేకుఱె నీచియుకబ్బమొండెఁ, ద్వ
చ్చిరసుకృతంబు నేఁడు ఫలసిద్ధి సహింపఁగఁబోలు నొండె నా
దరమున మాయొసంగు గురుదక్షిణ ప్రీతిఁబరిగ్రహింపవే.

ఉ. సంచితపుణ్యకర్మము లొసంగు ఫలమ్ములవోలె వాసనల్
ముంచుకొనన్ నవప్రసవముల్ విరఁబూయుచునున్న దీవు క
ల్పించిన పాదులందుఁ బ్రభవించిన నూత్నకవిత్వవల్లి యీ
కొంచెపుఁ బూలమాల కయికొమ్ము గళాభరణమ్ముగా గురూ!

ఉ. భావవిశుద్ధితోఁ బఁగ భవత్పదముల్ భజియించునాఁటి మా
సేవలు మెచ్చి యాదరవిశేష మెలర్పఁగ నిచ్చినట్టి మీ
దీవెన నిక్కమై యొసఁగెఁ దీయని కావ్యఫలమ్ము నేటికిన్
నీ విడినట్టి భిక్ష యిది నీకె యొసంగెద మిష్టు విందుగాన్.

సీ. పుడమిఱేఁడులు తల లవుగులు వోసంగ నర్పించు కాన్కల నందువాఁడు
అత్యద్భుతంబైన యవధాన విద్యకుఁ బ్రథమకారణమైన ప్రతిభవాఁడు
వీనుదోయికి తేనెసోనలు వర్షించు వాగ్మాధురికిఁ బేరుపడినవాఁడు
చిననాఁడె వలచివచ్చిన కవితాకన్య నేకపత్ని నొనర్చి యేలువాఁడు
తే. గీ. పూర్ణకాముఁడు త్యాగియు భోగియైన
గురుని ఋణ మీఁగుకొంటె నీ చిఱుత కబ్బ
మర్పిత గడించుకొనుఁగాక యాంధ్రవాణి
కడకనుల జాల్గొను ప్రసాద కణలవాప్తి.

—:శశికళా స్వయంవరం:—

(బ్ర॥ శ్రీ సర్వా వేంకటశేషయ్యగారు శాస్త్రిగారికి కావ్యకన్యక క్రింది గద్యపద్యములతో నప్పగించిరి

సుదర్శనోపాఖ్యానమను నామాంతరము గల శశికళాస్వయంవర మైదాశ్వాసముల పద్యకావ్యము. షష్టిపూర్తి మహోత్సవసమయమున నీకావ్యకన్యకను మద్గురూత్తముల పాదసేవ సేయుటకు భక్తిపూర్వకముగా సమర్పించుకొనుచున్నాఁడను

క. గురు షష్టిపూర్తి మహమున, కరుదెంచిన యగ్రజాత నాయను పాత్రే
శ్వరుని గని మా "సుదర్శన", వరగున. చనుదెంచి పల్కె సంభ్రమ మొప్పన్.

చ. జనకి! మద గ్రజాత సురసత్తము శ్రీపతి వేంకటేశ్వరున్
దన పతిగా వరించి సముదార యశంబు గణించె మున్ను నా
కును దయమీఱ నాథునిగఁ గూర్పవె శ్రీపతి వేంకటేశ్వరా
ఖ్యునిఁ గవికవీంద్రమత్తగజకోటిసటాంకుని దేశికేంద్రునిన్.

ఆ పలుకుల కానందముఁ జెందియు నామె చిత్తశుద్ధి నెఱుఁగ దలచి యామె నుద్దేశించి.

క. కల్లయుఁ గపట మెఱుంగక, తల్లీ యుద్వాహ మాడఁ దలచెద? వయసున్
జెల్లిన యీ బహుపత్నీ, వల్లభునిన్ దతకుటుంబ భారార్దితునిన్.

తే గీ. అనిన నామాట విని యామె కినుక నొందఁ
బూర్వపక్షమ్ము చేయంగఁ బూని పలికె
నీవెఱుంగని ధర్మము ల్లేవుగాని
తండ్రి! వినుమమ్మ నా సంధానములను.

ఆ. వె షష్టిపూర్తి యయ్యె సత్కవీశ్వరునకు
షష్టిపూర్తి నాకు జరుగనుండె
స్వల్ప భేదమంత పరిగణనీయంబు
కాదు గాన వంత గాంచవలదు.

అదియును గాక రాజాధిరాజుల చెట్టవట్టిన వనితల కెన్నఁడును సవతి పోరు తప్పలేదు. కవిరాజు నపేక్షించు నాకు మాత్రమట్టి బేల కలుగకుండును. కలుగును గాక.

తే. గీ. అగజ కర్ధాంగ మర్పించి యాదరించి
నట్టి శివుఁ డంతకన్న నాకధిక మేమి
యొసఁగ గలఁడని శంకించు చున్న గంగ
నెలమిఁ దలఁ దాల్పలేదె మహేశ్వరుండు!

నాయందుత్తమగుణంబులు లేవని నన్నాతండు నిగ్రహించునేమో యని సంశయింపవలదు.

తే. గీ. ఏను శశికల నాతండు నిందుశేఖ
రుండు మాకెట్టి సంబంధ ముండె నదియు
ప్రాజ్ఞులగు లోకులకును సర్వజ్ఞుఁడైన
తత్కవీంద్రునకును విశదంబ కాదె!

ఇదియే నా మనోనిశ్చయము, ఆతని సేవ చేయుటొండె యోగినినై చరించుటొండె, ప్రాణత్యాగంబు చేసికొనుటొండె, యీ మూఁడు పద్ధతుల కన్న నాల్గవది లేదు లేదు, అని ఖండితమ్ముగాఁ బలుకు నామెఁ గాదనలేక, ఆమె యభీష్టంబు సమకూర్చుట కే సమ్మతించితి.

ఓ. కవిరాజశేఖరా!

శ్రీమంతు లనేకులు దివ్యసుందరవిగ్రహులైన కన్యకారత్నములను నవరత్నములతోఁ గూడ నర్పింప నున్నప్పుడు, అలంకార శూన్యయు, ఐశ్వర్య

హీనయు, ప్రాకృతవంశసంజాతయు, సకలంకయు, సంస్కారాపేక్షయు నగు నీమెను గ్రహించి మేమేమి లాభము పొందఁగలమని తిరస్కరింపఁ బోకుఁడు. భాగ్యవంతుల తనయుల కన్న నిర్ధనుల పుత్రికలే పతి సేవ చేయుట యందు మిన్నలను విషయమ్ము జగద్విదితము కదా ? నీ యీ వయస్సున నిట్టి నిరాడంబర, స్వార్థరహిత, వినయవిధేయతాసమన్విత, వాంఛనీయయని వేఱె నొక్కి వక్కాణింప నవసరము లేదుకదా ?

తే. గీ. పోయివచ్చెదనయ్యా నాపుత్రి ముక్కు
పచ్చ లారని బాల యప్రాజ్ఞురాలు
యౌను గాదన నేర దీ వాదరించి
యెట్లు ప్రోతువో ! నీ కప్పగించినాఁడ.

సర్వా వేంకటశేషయ్య (అని యున్నది)

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

నేను ఒంపరునకు రావలయునని మహాప్రయత్నము చేసితిని, కాని, కొన్ని కారణములచేత రాజాలనందుకు మిక్కిలి చింతించుచున్నాను. ఇది చె॥ వేం॥ శాస్త్రిగారికి చేసిన బహూకృతి గాక, ఆంధ్రలోకమున కంతకును చేసినదిగా విద్వల్లోక మంగీకరించెదు మని నా యభిప్రాయము. భగవంతుడు మనల ననుగ్రహించుగాక.

వడ్డాది సుబ్బారాయుఁడుగారు.

ఉ. జరుగగ నర్వదేండ్లు వరుసన్ బ్రభవాదులు వచ్చినట్లుగా
బురుషుఁడు షష్టిపూర్తి మహమున్ బొనరించుకొనంగ వానికిన్
మరల కిశోరతాదులగు మంత్రబలంబుననండ్రు; వేంకటే
శ్వరకవి చెళ్లపిళ్లకులవార్ధికళానిధి వానిఁ గాంచుతన్.

మ. రచియించెన్ బహుకావ్యనాటకముఖగ్రంథంబు లాంధ్రంబునం
దుచితప్రక్రియఁ బెక్కు రాజసభలన్ దొంటెన్ సుసత్కారముల్
మచిలీపట్నపుఁ బాఠశాల జిరకాలం బొజ్జయై తెల్గునన్
రుచిగల్గించెను వెంకటార్యుఁ, డదె, అందున్ గూర్చె నీపండుగున్.

మ. కవియేగాక శతావధాని యయి ప్రఖ్యాతిన్ బ్రకాశించుఁ గిం
కవికుండాలఘుటానటాంకబిరుదోద్ఘంబూని వర్తించు, పా

స్వవచోధాటి నలర్చు సభ్యుల నుపన్యాసంబులన్, బ్రజ్ఞఁ బు
ట్టువు ధన్యం బొనరించుకోఁగలిగె నిట్టుల్ వెంకటార్యుం డహో!

విశ్వనాథ సత్యనారాయణగారు.

ఉ. లంపులమారి ధూర్తకవులన్ గిసురింతలు సేయఁ జేర్చు వె
ల్లింపులు మీకె దక్కెనవి లే! తొలుకారు మెఱుంగు టందపున్
మంపెసలారు గొజ్జఁగి సుమాళిపు మీ కవనంపు నీటులో
జింపుల పల్లెకాపు నెఱజాణల యయ్యల లూఁపు లూఁగఁబో.

సీ. సొగసు మీ మేనఁ గస్తూరికావాసనాశ్రేణిక పరిమళించినది తెలుఁగు
మీ ముఖాంభోజాత రామణీయకములో దాఁగుకొన్నది శారదాహాసితము
విద్యానగర రాజవీధులలోఁబడి కదలి వచ్చినది మీ కడకుఁ గవిత
ఆంధ్రిమాతృక మీదు నల్లికలందున మురిసికొన్నది స్వీయ మూర్తి చూచి.

తే. గీ. ప్రకృతి సంపెఁగయైనది భవ దొహాను
చాతురీవాగ్వనంబున శత్రుమధుప
బాలురకు, శిష్యకోటి భావమ్ము తావి
యయ్యె దాన నంతర్లీనమగుచు బుధులు.

చ. పుడమిని బెక్కుసత్కవులు బుట్టిరి ముట్టిరి సత్కవిత్వపున్
దొడిమలు, చెళ్లపిళ్ల కవితోఁ దులఁదూఁగెడువారె! వానలోఁ
దడియనివారు మద్దుమ వధానమ్ము దూర్తి మరంద ధారలోఁ
గడుగని వారు మాకెచటఁ గానఁగరా రిలఁ దెల్గునాఁడునన్.

నందివాడ వెంకటరత్నముగారు.

(బ్రి॥శ్రీ॥ వెంకటశాస్త్రిలవారి విశాలహృదయమునకును, శిష్యవాత్సల్యమునకును, ఉదాహరణముగా, ఈ క్రిందిపద్యములుచెప్పిన కవిని బేర్కొనవచ్చును. ఇతఁడు పద్దెవాఁడు, అంధప్రాయుఁడు, వికార రూపి, అనేకులితని నసహ్యించుకొన్నను వాగ్దేవి ప్రేమతో నితని నోట నివాసమేర్పఱచుకొన్నది. ఈపద్దెము లతని నోటనే వినబడినవి.)

చ. అమృతము వల్కనేల, నిజమాడెద మద్గురువర్యుఁ బోలు ప్రే
మనిధి మఱొకఁ డుండునని మాత్రము నేను వచింపఁజాల; నం
ధునకు గురుత్వమొందుటయె దొడ్డ గుణంబుగ నెంచుకొన్న స
జ్జనుని దయామృతంబును విశాలమతుల్ గొనియాడ కుందురే.

తే. గీ. "ఏ వనలుకవినయ్య, మీకీతఁడు వద్ది
కవియగు" నటంచు నన్నొక్క యువని నేత
కే మహాత్ముండు చూపెనో యా మహాత్ము
నస్మదీయ గురూత్తము నాశ్రయింతు.

సీ. ఇంచుక సాహిత్య మెట్టులో కరుణించె కైవయం దొక కొంత కలిమి నిచ్చె
గానంబుపైనంత కాంతు నాకొనఁగూర్చె ఘటవాద్యమునకొంత పటిమ నిడిరి
నింక గృష్ణగాన చిటికెలను వాద్యమ్ములో నింత శక్తుని గానొనర్చె
నవనీశ్వరుల చెల్మి కాధారములు నూపి వారిచే జీవించు భాగ్యమిడిరి

తే. గీ. నన్ను మింటనె పెట్టి నఁ గన్నతండ్రి
కరణిఁ గాపాడినట్టి నా గురుఁడితండు
సద్గురూత్తముఁ గొల్చిన పద్దిమృగము
వంటివాఁడైన జ్ఞానినై వన్నెకెక్క.

హరి నాగభూషణము గారు.

ఉ. ద్వేషము లేనివాఁడవు వినీతుఁడ వాదువు పెద్దలందు స
ద్భాషలు సేతువెప్పుడును దాల్మి వహింతువు శత్రులందు ని
ర్దూషణవృత్తి దాల్తువు సిరీహుఁడుకోలెఁ జరింతు వేమృషా
వేషము వేయఁబోవు నిను విష్ణుఁడు ప్రోచుత వెంకటేశ్వరా.

—: సన్మానపత్రము :—

కింకవీంద్ర ఘటాపంచాననా.

మీ షష్టిపూర్తిసందర్భమున భవదీయ కవితావిహారభూమియగు నీ బందరు పురమున మీకు స్వాగతమొసంగు భాగ్యము మా కబ్బినందుల కెంతయు గర్వించుచున్నాము. యీ యిరువదవ శతాబ్దమున మూలమూలల నున్న కవితావిలాసినిని రంగస్థలమున నాట్యమొనర్పింప సాగించిన మహనీయులు మీరేకదా!

బాలకళానిధీ! అద్వితీయ ప్రతిభాశాలురౌ తిరుపతిశాస్త్రిగారి నీడు జోడుగా గూర్చుకొని దిగ్దేశరాజన్యసభాంతరాళంబులందు వివిధావధానంబుల నిర్వహించి బిరుదంబు లందఁజాలిన మహనీయుల మిమ్ముల నధిక సన్మానంబులందింపఁజాలువారము కాము.

విద్వత్కవిశేఖరా.

మీ యాంధ్రీకరణంబు లందెల్ల నగ్రగణ్యము దేవీభాగవత మహాకావ్యం బును మీ గురూత్తములగు చెళ్లపిళ్లసుధీంద్రుల కర్పించిన మీ ధన్యత మాకె న్నదరమే!

బాలసరస్వతీ!

పంచమవేదమగు మహాభారతమును దృశ్యప్రబంధ రూపమునందించి సుబోధముగావించిన మీ భాషాసేవ కాంధ్రలోకమెల్ల మీయెడఁ గృతజ్ఞతఁ జూపఁదగియున్నది.

శతావధాని శిరోమణీ!

ఈ బందరుపురమందలి హైందవోన్నత పాఠశాలలో నాంధ్రదేశిక పీఠము నధిష్ఠించిన పండితులందెల్ల మీ రగ్రగణ్యులనక తీరదు. ఇచ్చో మీరు నాఁటిన కవితా బీజములు మొలకలెత్తి పుష్పించిన తెఱంగును జూడవచ్చిన మీ శిష్యవాత్సల్య మెంతయుఁ బ్రశంసార్హము.

దిగంతవిశ్రాంతయశో విశారదా!

శ్రీ కామేశ్వరీ మహాదేవి మీకు సంపూర్ణాయురారోగ్యైశ్వర్యాహ్లాదంబు లొసంగి వృద్ధి నొందించుగావుతమని యాంధ్రలోక మెల్ల నర్థించుచున్నది.

ఇట్లు ఆహ్వానసంఘము.

మంచాళర్ఘుల సీతారామయ్యగారు.

చ. నొసటం గుంకుమబొట్టు, కేల నొక పొన్నుంగఱ్ఱ, పాదమ్ములన్
వెస పాపోసుల దాల్చి, మే ముతుకుటన్ వెల్లైన గుండంచుమేల్
వసన మ్మంచులుజారఁ గట్టుకొని శ్రీపన్ మేము రాఁ దోఁటకున్
బసరున్ సంజల నేగు మాగురుని రూపం బెట్లు భావించెదన్.

గీ ఎవని ఎఱ్ఱ్యాది మాముగ్ధహృదయసీమ
నడఁగి కాన్పించు నంధకారార్చి నార్చె
అట్టి జ్యోతి స్తమోఽతీతమైన యమృత
మస్మదాచార్యవీక్షణ మాత్మ నెంతు.

స్నేహలతా కవితాసంఘము కొల్లాపురం.

సీ. భారతి యెందాక వ్యాపించియున్నదో యందాక మీదు రాజ్యంపుహద్దు
హారిణలాంఛనచిత్ర వరముద్రితంబగు చంద్రబింబంబె మీజయపతాక

పండితుల్ లక్షణపారీణులును భవదీయరాజ్యంబునఁ దిరుగు ప్రజలు
పాటలోష్ఠికముగాఁ బడయుధనంబె మీ పరిజనుండిగొనెడు కప్పంపుసొమ్ము

తే. గీ. ధరను దినపతి వేంకటేశ్వరులకెవరు
నీడు రాఁగల్గ సత్కీర్తి నెసఁగునట్లు
సకలవిశ్వగలోకంబుఁ బ్రాకటముగ
నిలుఁ డాచంద్రతారార్క మెనయునట్లు.

బ్రా॥ రా॥ అప్పయ్యశాస్త్రిగారు.

లోకగీర్వాణాంధ్ర లలనలఁ జేపట్టి బడుగుఁదనమ్ము పోనడపినావు
ఇవనిత్రయమునందు నీ గెలుఁగని యవధానప్రక్రియఁ జాటించి ప్రబలినావు
సాహిత్యమున బహు సకలాంధ్రరాజుల సభల దిగ్విజయంబు సలిపినావు
విస్తృతంబైన కవిత్వ సామ్రాజ్యమ్ము నృపతులమాడ్కిఁ బాలించినావు

తే. గీ. వయసు ముదురకతానఁ బత్యాలనంబుఁ
బ్రాజ్ఞతములగు శిష్యుల వశమొనర్చి
సతత మవ్వారి మేల్గోరి జపమొనర్చు
వృద్ధ కవిరాజ! నినుఁగొల్తు వేంకటేశ!

వెంకటశాస్త్రిగారి ప్రత్యభినందనము.

ఉ. బందరుపట్టణంబు నను బంపె బహూకృతిఁ జేసి మున్న, యా
మం దొకసారి నెక్కుడుగఁ బూజితులన్ బొనరించె నిర్వురన్;
విందొనరించె నాకిపుడు వేవుర గల్గు సభాస్థలిన్ మహా
నందము గల్గె నీపురి కనంతసుఖమ్ములరాఁగావుతన్.

శా. నా సేమమ్మును గోరి నాకిపు డనన్యాదృక్షమౌ సత్కృతిన్
శ్రీసంపన్నముగా నొనర్చెడి నినున్ శ్రేయస్సు లెల్లప్పుడున్
భాసిల్లన్ దగఁజేయుఁగావుత! సదభ్యాసమ్ముచే నీ ప్రజల్
వాసిన్ గాంతురుగాత! బందరుపురీ! భాస్వద్యశోవైఖరీ.

చ. అఱువదియేండ్లు నిండె నను టట్టులె యున్నను బైని మూఁడు వ
త్సరములు దాఁటి నాలుగవదానను మాపము లొక్క రెండొగిన్
జరిగెను నాకు నేఁటి, కిది సర్వము సత్యమయాట నేఁడిటన్
జరిగిన షష్టిపూర్తియను సత్కృతి కేఁ దగియుంటి నెంతయున్.

తే.గీ. ఎన్నియో పత్రికల లోన నెందఱెంద
ఱో లిఖించిన యంశమ్ములున్న వెన్నొ
గ్రంథవిస్తరభీతిచేఁ గైకొనంగఁ
జాలక త్యజించుటకు వారు సైఁపవలయు 360

క. కృతి గయికొన్న నరపతికిఁ, గృతికర్తకు మేనుకరుణఁ గృతకృత్యత సం
తత భాగ్యం బాయువు, సతీసుతుల సుఖము సిరియు సంగతమగుతన్ .361

క. ఎవరో వ్రాసిన రీతిని, స్వవిషయమును జాతకపువిషయన్ వ్రాసినవాఁ
గవియగుట వేంకటేశ్వరుఁ, డవు నిదయు సశేష ముత్తరార్థంబందున్. 362

జాతకచర్య

ఉత్తరార్థము

సమాప్తం

శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

తప్పొప్పుల పట్టిక.

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	12	నే నితనిన్	యే నితనిన్
3	3	వార్థకము	వార్ధకము
32	26	జసు	జను
34	24	గొందటి	గొందలి
35	5	వృద్థి	వృద్ధి
,,	,,	గలంచుచు	గలచుచు
72	25	గాపురము	గాఁపురము
77	27	తోనిడ	తోడ
,,	28	శునివాస	శునినివాస
79	19	గృతి	కృతి
84	26	కొలుపి	కొలిపి
92	25	శత్రువుఞ	శత్రువుల్
102	3	టెనో	ట్టైనో
116	2	కక	కొక
,,	24	ననిపు	ననుపు
121	7	తీకులఁగు	తీకులగు
127	19	బాపులును	బాపులను
160	5	పింద	పింపె

జా. చ.